అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

బుధవారం 30-10-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 301 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



సెబీ చైర్మెన్‌ను రక్షిస్తున్నారు : ఖర్గే

ప్రధాని మోడీపై కాంగ్రెస్ చీఫ్ తీవ్ర ఆగ్రహం

జేపీసీ దర్యాప్తునకు డిమాండ్

న్యూఢిల్లీ : ప్రధాని మోడీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆయన సెబీ చైర్‌పర్సన్ మాధవి పూరీ బచ్‌ను రక్షిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఖర్గే స్పందించారు. "మోడీ గారూ.. మీరు నియమించిన చైర్‌పర్సన్ కింద సెబీలో జరిగిన తెగులును మీరు రక్షించలేరు. సాగుతున్న వాస్తవాల బట్టబయలు.. ఆమె స్థానాన్ని నిలబెట్టుకోలేనిదిగా చేస్తుంది. సంవత్సరాల శ్రమతో నిర్మితమైన భారతీయ మార్కెట్ రెగ్యులేటరీ సెబీ పవిత్రతను మీరు(ప్రధాని) దెబ్బ తీశారు. దీంతో కోట్లాది మంది చిన్న, మధ్యతరగతి పెట్టుబడిదారు కష్టార్జితమైన పొదుపులు ప్రమాదంలో పడ్డాయి" అని ఖర్గే పేర్కొన్నారు. ఈ విషయంలో జాయింట్ ... 13లో



అదానీ ప్రయోజనాల కోసమే..

సెబీ చైర్‌పర్సన్ మాధవి బచ్‌పై

కాంగ్రెస్ నేత రాహుల్ ఆరోపణలు

వివరాలు 13లో

మూసీపై తగ్గేదేలే..

•నవంబరు ఒకటిన ప్రాజెక్టుకు శంకుస్థాపన •ఆ వెంటనే టెండర్లను ఆహ్వానిస్తాం

ఈ అంశంపై త్వరలో అఖిలపక్షం

కేటీఆర్, హరీశ్, ఈటల... మీ ప్రతిపాదనలూ తెలపండి

దీపావళి అంటే చిచ్చుబుడ్లు.. కానీ ఫామ్‌హౌస్‌లోసారాబుడ్లు దొరికాయి

దావత్ అంటే విదేశీ మద్యం బాటిళ్లు, క్యాసినో కాయిన్లా?

రాజకీయాల్లో కేసీఆర్ పనైపోయింది

కేటీఆర్ కోసం హరీశ్‌ను వాడతా

పాత్రికేయులతో ఇష్టాగోష్టిలో ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూసీ ప్రక్షాళనపై వెనక్కు తగ్గేదే లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దానిపై ముందుకే వెళతామని ఆయన వ్యాఖ్యానించారు. మూసీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన పనులకు నవంబరు ఒకటిన శంఖుస్థాపన చేస్తామని వెల్లడించారు. అదే నెలలో టెండర్లను ఆహ్వానిస్తామని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రతిపక్షాలతో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. త్వరలోనే అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని వివరించారు. బీఆర్‌ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ నుంచి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు సైతం సిద్ధమని తెలిపారు. వారు తమ తమ ప్రతిపాదనలతో ముందుకు రావాలని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోగల తన నివాసంలో సీఎం రేవంత్... పాత్రికేయులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మూసీ ప్రక్షాళన, దానిపై ప్రతిపక్షాల విమర్శలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్‌ఎస్ హయాంలోని అప్పులు, అప్పట్లో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ తదితరాంశాలపై ఆయన ఈ సందర్భంగా తన అభిప్రాయాలను వెల్లడించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులపైన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వారిపై ముఖ్యమంత్రి ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

మూసీ పునరుజ్జీవానికి సంబంధించి హైదరాబాద్ బాపూఘాట్ నుంచి పనులను ప్రారంభిస్తామని సీఎం ఈ సందర్భంగా వెల్లడించారు. అక్కడి నుంచి 21 కిలోమీటర్లు వెనక్కి అభివృద్ధి చేస్తామని తెలిపారు. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీటిని తరలిస్తామనీ, ఇందుకోసం టెండర్లను ఆహ్వానిస్తామని అన్నారు. మూసీ అభివృద్ధిపై అధ్యయనం కోసం హైదరాబాద్ నగర ప్రజా ప్రతినిధులను, కార్పొరేటర్లను దక్షిణ ... 6లో

ఆ రాజకీయ బాంబు పేలేది నేడేనా?

గాంధీ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించనున్న సీఎం

అందుబాటులో ఉండాలంటూ మంత్రులు, ఉన్నతాధికారులకు ఆదేశాలు

13లో..



మరోసారి రెచ్చిపోయిన ఇజ్రాయిల్

గాజాపై మళ్లీ దాడి

109 మంది పాలస్తీనియన్ల మృతి.. పలువురికి గాయాలు

పదుల సంఖ్యలో పౌరులు అదృశ్యం

ఖండించిన ప్రపంచ దేశాలు

గాజా : గాజాపై ఇజ్రాయెల్ మరోసారి తన యుద్ధోన్మాదాన్ని ప్రదర్శించింది. ఉత్తర గాజాలోని బీట్ లాహియాలో ఒక ఐదోంతస్తుల భవనంపై ఎయిర్‌స్ట్రైక్స్‌తో విరుచుకుపడింది. ఈ ఘటనలో 109 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. ఇందులో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. మరోపక్క, శిథిలాల కింద చిక్కుకుని పలువురికి తీవ్ర గాయాలయ్యాయని పాలస్తీనా సివిల్ ఎమర్జెన్సీ సర్వీసెస్ తెలిపింది. దిక్కుతోచని పరిస్థితిలో పదుల సంఖ్యలో ప్రజలు అదృశ్యమయ్యారు. దీంతో బాధిత కుటుంబాలు కన్నీరుమున్నీరయ్యాయి. చనిపోయిన వారిలో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులేనని పాలస్తీనా న్యూస్ ఏజెన్సీ తెలిపింది.

గతేడాది అక్టోబర్ 7 నుంచి ఇజ్రాయిల్ తన యుద్ధ పైత్యాన్ని కొనసాగిస్తున్నది. దాడులతో అమాయకులైన పాలస్తీనియన్లను పొట్టన పెట్టుకుంటున్నది. ఇజ్రాయిల్ దాడులు ప్రారంభమైనప్పటి నుంచి గాజాలో 43,061 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 1,01,223 మంది గాయాలపాలయ్యారు.. ఇక ఇజ్రాయిల్ దాడులతో లెబనాన్‌లో 2710 మంది చనిపోగా, వీరిలో 127 మంది చిన్నారులున్నారు. అలాగే, 12,592 మంది గాయాలపాలయ్యారు.

ఇజ్రాయిల్ చర్య 'సహించరానిది'..

ఖండించిన పలు దేశాలు

'యునైటెడ్ నేషన్స్ రిలీఫ్ అండ్ వర్కర్స్ ఏజెన్సీ ఫర్ పాలస్తీనా రెఫ్యూజీస్ (యూఎన్ ఆర్‌డబ్ల్యూఏ)' ను నిషేధిస్తూ ఇజ్రాయిల్ తీసుకున్న నిర్ణయాన్ని ఐక్యరాజ్య సమితి (యూఎన్ఓ)తో పాటు ప్రపంచ దేశాలూ ఖండించాయి. ఇజ్రాయిల్ చర్య 'సహించరానిది', 'ప్రమాదకరమైన దృష్టాంతం' అని తప్పుబట్టాయి. పాలస్తీనా శరణార్థుల కోసం యూఎన్ ఏజెన్సీ 'యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ' ను ఉగ్రవాద బృందంగా పేర్కొనటంతో పాటు తమ స్వంత గడ్డపై ఆ సంస్థ మానవతా చర్యలు చేపట్టకుండా నిషేధించే రెండు చట్టాలను ఇజ్రాయిల్ పార్లమెంట్ సోమవారం ... 3లో

రీయింబర్స్‌మెంట్ రాక.. సర్టిఫికెట్లు లేక..

ఉద్యోగాలకు దూరంగా విద్యార్థుల అవస్థలు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు..

కాంగ్రెస్ ప్రభుత్వమూ సర్దుబాట్లతోనే సాగదీత..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అఫ్సర్ అనే విద్యార్థికి.. కాలేజీ ఫీజు కింద రూ.1.15 లక్షలు.. ఫీజు రీయింబర్స్ కింద రావాల్సి ఉంది. కానీ మైనార్టీ సంక్షేమ శాఖ వాటిని చెల్లించలేదు. అతని చదువు పూర్తయింది. అమెజాన్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. కానీ ఫీజు చెల్లించలేకపోవడంతో కాలేజీ యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వలేదు. దాంతో కంపెనీకి సకాలంలో సర్టిఫికెట్లను ఇవ్వకపోవ డంతో ఆ విద్యార్థి తన ఉద్యోగాన్ని కోల్పో యాడు. అఫ్సర్ తండ్రి టైల్స్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.



ఎస్ఎఫ్ఐ ఫీజు దీక్షలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

పేద కుటుంబం నుంచి వచ్చిన అఫ్సర్ చదువులో దిట్ట. సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో నష్టపోయాడు. ఇలాంటి ఉదంతాలెన్నో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రెండు, మూడేండ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను సకాలంలో విడుదల చేయకపోవ డంతో.. ఆయా ఫీజులు విద్యార్థులు పూర్తిగా చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని ... 13లో

తక్షణమే పెండింగ్ ఫీజులు విడుదల చేయాలి

ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుంటే పేదలు చదివేది ఎలా ?

విద్యాశాఖ మంత్రి లేకుండా సమస్యలు ఎవరితో చర్చించాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎల్.మూర్తి, టి.నాగరాజు

రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో "ఫీజు దీక్ష"

... 13లో



తల తాకట్టు పెట్టయినా

రుణమాఫీ చేసి తీరుతాం

• తరుగు తీస్తే తాట తీస్తా • రైతులను మోసం చేస్తే క్రిమినల్ కేసులు

అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఇబ్బందులున్నా తల తాకట్టు పెట్టయినా రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇటీవల భారీ వర్షాలకు మండలంలోని బీరోలు పెద్ద చెరువు పూర్తిగా తెగిపోవడంతో మూడు కోట్ల వ్యయంతో పునరుద్ధరణ, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గోల్‌తండా గ్రామ పంచాయతీలోని శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ మిల్‌లో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం తిరుమలాయపాలెం హైస్కూల్లో 8, 9, 10 చదువుతున్న విద్యార్థినీలకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు రూ.18 వేల కోట్ల రైతుల రుణాలు మాఫీ చేశామని, ఇంకా చేయాల్సి ఉన్న రూ.13 వేల కోట్లు మాఫీని డిసెంబర్‌లోగా పూర్తి చేసి తీరుతామన్నారు. జిల్లా వ్యాప్తంగా 2 లక్షల ... 13లో

పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా విద్యార్థినులకు ఉచిత సైకిళ్ల పంపిణీ



దిగుమతుల పైనే ఆధారం

ఎరువుల డిమాండ్, సరఫరాల మధ్య అంతరం

ఉత్పత్తిలో పెరుగుదల అంతంతే

ప్రభావం చూపుతున్న ఉక్రెయిన్, గాజా ఘర్షణలు

ధరలు పెరగవచ్చునని నిపుణుల ఆందోళన

వివరాలు 3లో



కాలం చెల్లిన మందులు

ఫిజీషియన్ల శాంపిళ్లు

ప్రభుత్వాస్పత్రుల్లో ప్రయివేటు మెడికల్ షాపుల దందా

డీసీఏ దాడుల్లో విస్తుపోయే నిజాలు

షాకాజ్ నోటీసులు

3లో..

ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్‌రెడ్డి

రైతాంగం నిరసనతో జంగు సైరన్ మోగింది : సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు

వనపర్తిలో రైతాంగ ప్రజా నిరసన సదస్సు

నవతెలంగాణ- వనపర్తి

రైతులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, విద్యార్థులకు చేసిన వాగ్దానాలను ఎగ్గొట్టిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఎనుముల రేవంత్ కాదు.. ఎగవేతల రేవంత్‌రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఇకపై అలాగే పిలుస్తామన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రం మర్రికుంటలో రైతాంగ ప్రజా నిరసన సదస్సు' నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలకు కట్టుబడకుండా ... 13లో



పంట తీపి.. బతుకు చేదు

•చెరకుకు మద్దతు ధర అరకొరే • టన్నుకు రూ.218 పెంచి చేతులు దులుపుకున్న కేంద్రం

"పంట తీపి.. బతుకు చేదు" ఇదీ చెరకు రైతుల పరిస్థితి. గిట్టుబాటు ధర లభించకపోవడం.. సాగు వ్యయం పెరగడంతో చెరకు సాగు ఏటేటా భారంగా మారుతోంది. టన్నుకు మద్ధతు ధరను అరకొర పెంచి కేంద్రం చేతులు దులుపుకుంటోంది. చక్కర కర్మాగారాలు చెరకు నాణ్యత పేర ఇష్టమొచ్చిన రేటు ఇస్తున్నాయి. పంట అమ్మిన మూడు నెలల తర్వాత చేతికి పైకమందుతోంది. వందల కిలో మీటర్ల దూరమెళ్లి పంటనమ్ముకోవాల్సి రావడంతో రవాణా ఖర్చులు తడిసిమోపడవుతున్నాయి. ఏడాదంతా కష్టపడి పండించిన పంట అమ్మితే పెట్టుబడులు రాకపోయే సరికి రైతు అప్పుల ఊబిలోకి నెట్టబడుతున్నాడు.

మూడు నెలల తర్వాత చేతికి పంట పైకం

రూ.4500 ధర ఇవ్వాలి: రైతు సంఘం



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలోని ఉమ్మడి నిజామాబాద్, కరీంన గర్, ఖమ్మం, మెదక్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో చెరకు సాగవుతోంది. కామారెడ్డి జిల్లాలోనూ అత్యధికంగా సాగవుతుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి, పత్తి తర్వాత అత్యధికంగా చెరకు పంట సాగవుతోంది. జహీరాబాద్, ఆందోల్, సంగారెడ్డి, నారాయణఖేడ్ నియోజ వర్గాల్లోని జహీరాబాద్, న్యాల్‌కల్, ... 6లో

క్రషింగ్ ఆలస్యంతోనూ రైతుకు నష్టమే

చెరకు సాగు విస్తీర్ణాన్ని బట్టి షుగర్ కేన్ కమిషనర్ చక్కెర మిల్లులకు అలాట్‌మెంట్ చేస్తారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో 10 లక్షల టన్నుల మేర చెరకు దిగుబడులు వస్తాయని అంచనా వేశారు. సంగారెడ్డి పట్టణంలోని గణపతి చక్కెర కర్మాగారానికి 4 లక్షల టన్నులు, కామారెడ్డి జిల్లాలోని మాగిలోని గాయత్రీ చక్కెర మిల్లుకు 3 లక్షల టన్నులు కేటాయించారు. కొత్తగా రాయికోడ్ మండలంలోని మాటూరు గోదావరి-గంగా చక్కెర కర్మాగారానికి 2.50 లక్షల టన్నుల క్రషింగ్‌కు ఒప్పందం చేశారు. ఈ మిల్లుకు కోహీర్, ఝరాసంగం, న్యాల్‌కల్, రాయికోడ్, రేగోడు, వట్‌పల్లి మండలాల్లోని 7212 ఎకరాల చెరకు పండించిన రైతులతో ఒప్పందం చేశారు. జహీరాబాద్, సంగారెడ్డి, సదాశివపేట ఇతర మండలాల చెరకు పంటను గణపతి మిల్లుకు కేటాయించారు. చెరకు పంట అక్టోబర్, నవంబర్‌లోనే ... 6లో

తెలంగాణ ఉద్యమ చరిత్ర భవిష్యత్ తరాలకు అందాలి

రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ చిన్నారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఉద్యమ తొలి, మలి దశ చరిత్ర భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ జి చిన్నారెడ్డి అన్నారు. తెలంగాణ సంస్కృతి, చరిత్ర, స్వరాష్ట్ర సాధన ఉద్యమ ఘట్టాల నేపథ్యాన్ని విస్తృత స్థాయిలో ప్రజలకు వివరించేందుకు సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ కృషి చేయాలని కోరారు. మంగళవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ)లో సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ విభాగం అధిపతిగా కెప్టెన్ పాండురంగారెడ్డి బాధ్యతలు తీసుకున్న కార్యక్రమానికి చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గొప్పతనం, చారిత్రక విశిష్టతను రాబోయే తరం తెలుసుకునే విధంగా రచనలు అందుబాటులో ఉండే విధంగా తెలంగాణ చరిత్రకారులు, కవులు, రచయితలు, సంస్థలు, ఉద్యమకారులు కృషి చేయాలని సూచించారు.

తెలంగాణ ఉద్యమ తొలి, మలిదశ ఘట్టాలు, మలిదశ ఉద్యమాన్ని రగిలించిన తన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల సంతకాల సేకరణ, ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకత గురించి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి వివరించిన ఘట్టాలను, చరిత్రను కూడా రాబోయే తరానికి అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ డైరెక్టర్ జనరల్ శశాంక్ గోయల్‌తో చిన్నారెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణ చరిత్రకు సంబంధించిన రచనలను ఈ సంస్థ ద్వారా ప్రచురించాలని చిన్నారెడ్డి కోరగా, అందుకు శశాంక్ గోయల్ సమ్మతించారు. ఈ కార్యక్రమంలో ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ అధికారి మాధవి రావులపాటి తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో బాణసంచా పేలుడు

- దంపతులు మృతి
- మనవరాలికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ - ధూల్‌పేట్

హైదరాబాద్ పాతబస్తీలోని ఓ ఇంట్లో దీపావళి పండుగ కోసం తెచ్చి పెట్టిన బాణసంచాపై నిప్పు రవ్వలు పడి పెద్దఎత్తున పేలాయి. ఈ ప్రమాదంలో భార్యాభర్తలు మృతిచెం దారు. వారి మనవరాలికి తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. ఇటీవల రామ్‌కోఠిలోనూ టపాసుల దుకా ణంలో భారీ అగ్ని ప్రమాదం జరిగిన విషయం విదితమే. రెయిన్ బజార్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..యాకుత్‌పుర రైల్వే స్టేషన్ సమీపంలోని చందానగర్ ప్రాంతానికి చెందిన ఉషాబాయి(50), మోహ న్‌లాల్(55) దంపతులు. వీరికి ముగ్గురు కుమార్తెలు. పెద్ద కూతురుకు వివాహమైంది. మోహన్‌లాల్ బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి. స్థానికంగా ఇడ్లీ సెంటర్ నడుపు కుంటూ కుటుంబాన్ని పోషించు కుంటున్నారు. దీపావళి పండుగ రావడంతో రెండు కాటన్ల టపాసులు ఇంట్లో తెచ్చి పెట్టుకున్నారు. సోమవారం రాత్రి ఉషాబాయి వంట చేస్తుండగా స్టవ్ న్యాబ్‌కు ప్రమాద వశాత్తూ మంటలు అంటుకున్నాయి. దాంతో ఉషాబాయి వెంటనే భర్తకు చెప్పడానికి కిందికి పరిగెత్తింది. వారు వచ్చేసరికే నిప్పు రవ్వలు ఎగిరి పక్కనే ఉన్న రెండు కాటన్ల టపాసులపై పడటంతో పెద్దఎత్తున పేలాయి. దీంతో పొగ కమ్ముకోవడంతో బయటికి వెళ్లే దారి కూడా కనిపిం చలేదు. అక్కడే ఉన్న మోహన్‌లాల్, ఉషాబాయితో పాటు వారి మనవరాలు శృతి గుప్త(15)కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి సహాయ చర్యలు చేపట్టారు. పొగలో చిక్కుకున్న వారిని బయటికి తీసుకొచ్చారు. ఆస్పత్రికి తరలించేలోపే మోహన్‌లాల్, ఉషాబా యి మృతిచెందారు. తీవ్రంగా గాయ పడిన శృతిగుప్తను యశోద ఆస్పత్రికి తరలించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉన్నట్టు పోలీసులు తెలిపారు. స్టవ్‌కు దగ్గరగా టపాసులు పెట్టడం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు డ్రగ్స్ టెస్టులు చేయాలి

- ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేందరికీ డ్రగ్స్ టెస్టులు చేయాలని ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'డ్రగ్స్ బయట పడిన ప్రతిసారి వాళ్లు బయటకు వచ్చి మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డ్రగ్స్ టెస్టులు చేయించుకోవాలి. రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని వెనుకేసుకరావడానికి కేటీఆర్‌కు సిగ్గుండాలి. గత ప్రభుత్వం డ్రగ్స్ కేసును ఏ విధంగా దారి మళ్లించిందో ప్రజలకు తెలుసు. జన్వాడ ఫామ్ హౌస్ అంటేనే వివాదాలకు కేంద్రం. ఒకసారి దీపావళి ఫెస్టివల్, ఇంకోసారి గృహ ప్రవేశం అంటు న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలం గాణను డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా చేస్తుంటే, వాళ్లు డ్రగ్స్‌ను ప్రేరేపిం చాలని చూస్తు న్నారు' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

పిఎన్‌బి విజిలెన్స్ వారోత్సవాలు



నవ తెలంగాణ -హైదరాబాద్

ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకు విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహిస్తోంది.

ఇందులో భాగంగా మంగళవారం ఆ బ్యాంక్ హైదరాబాద్ జోనల్ ఆఫీసు హెడ్ దీపక్ కుమార్ ఆధ్వర్యంలో మినీ మారథాన్ (వాక్‌థాన్) ఏర్పాటు చేశారు. సంజీవ్ పార్క్ సమీపంలో చేపట్టిన ఈ వాకథాన్‌లో ఆ బ్యాంక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. విజిలెన్స్‌పై అవగాహన కల్పించారు.

MTAR TECHNOLOGIES LIMITED

✓ Total Income of Rs. 191.6 Cr up by 48.8% QOQ ✓ EBIDTA of Rs. 36.8 Cr up by 122% QOQ

Extract of Un-Audited Financials Results for the Quarter and Half Year Ended September 30, 2024

(Amount in INR in Crores)

S. No	PARTICULARS	Standalone Quarter ended 30 Sept, 2024 Un-Audited	Standalone Half Year ended 30 Sept, 2024 Un-Audited	Standalone Quarter ended 30 Sept, 2023 Un-Audited	Consolidated Quarter ended 30 Sept, 2024 Un-Audited	Consolidated Half Year ended 30 Sept, 2024 Un-Audited	Consolidated Quarter ended 30 Sept, 2023 Un-Audited
1.	Total Income from Operations	191.77	320.68	167.72	191.64	320.42	167.68
2.	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items#)	25.33	31.66	26.13	25.31	31.52	25.69
3.	Net Profit/ (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items#)	25.33	31.66	26.13	25.31	31.52	25.69
4.	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items#)	18.78	23.33	20.83	18.77	23.2	20.46
5.	Total Comprehensive Income for the period [Comprising Profit/ (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	18.78	23.33	20.83	18.77	23.2	20.46
6.	Equity Share Capital	30.76	30.76	30.76	30.76	30.76	30.76
7.	Earnings Per Share (of Rs. 10/- each) (not annualised) (amount in INR)- 1. Basic:	6.11	7.58	6.77	6.10	7.54	6.65
	2. Diluted:	6.11	7.58	6.77	6.10	7.54	6.65

Note:
The above is an extract of the detailed format of Quarterly/Annual Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Annual Financial Results are available on the websites of the Stock Exchange(s) www.nseindia.com and www.bseindia.com and on company website www.mtar.in.

Place : Hyderabad
Date :29 October 2024

For and on Behalf of Board
Sd/-
Parvat Srinivas Reddy
Managing Director
DIN: 00359139

Registered and Corporate Office: 18, Technocrats Industrial Estate, Balanagar, Hyderabad 500 037, Telangana, India; Tel: +91 40 4455 3333; E-mail: naina.singh@mtar.in; Website: www.mtar.in;
Corporate Identity Number: L72200TG1999PLC032836

MEDINOVA DIAGNOSTIC SERVICES LIMITED
CIN: L85110TG1993PLC015481
Regd. Office : H.No. 7-1-58, Unit No. 1/Flat No.301, 3rd Floor, Amrutha Business Complex, Ameerpet, Hyderabad - 500 016. E mail - cs@medinovaindia.com, website- www.medinovaindia.com, Tel : 040-42604250

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	స్టాండ్‌అలోన్ ముగిసిన అర్ధ సం।నికి 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	కన్సాలిడేటెడ్ ముగిసిన అర్ధ సం।నికి 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	199.86	387.36	224.63	258.63	509.35	288.47
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	34.34	56.19	37.77	66.38	121.83	74.82
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	34.34	56.19	37.77	66.38	121.83	74.82
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)	24.77	41.40	29.76	49.76	92.00	66.41
5	ఇతర సమగ్ర ఆదాయం	-	-	-	-	-	-
6	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	24.77	41.40	29.76	49.76	92.00	66.41
7	ఈక్విటీ వాటా మూలధనం	995.68	995.68	995.68	995.68	995.68	995.68
8	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)	(1,202.28)	(1,202.28)	(1,278.77)	(1,308.14)	(1,308.14)	(1,509.25)
9	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-ల చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్: (రూ.)	0.25	0.41	0.30	0.50	0.92	0.67
	2. డైల్యూటెడ్: (రూ.)	0.25	0.41	0.30	0.50	0.92	0.67

గమనిక: పై నివేదిక అనునది, సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం. 30 సెప్టెంబర్, 2024తో ముగిసినత్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు బిఎస్ఇ వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.medinovaindia.com పై అందుబాటులో ఉంటాయి.

for MEDINOVA DIAGNOSTIC SERVICES LTD.
సం/-
డా.ఎస్.సురేంద్రనాథ్ రెడ్డి
చైర్మన్
DIN: 00108599
ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-10-2024

sillymonks RIDE ON DIGITAL
Silly Monks Entertainment Limited
CIN: L92120TG2013PLC090132
Registered Office: Survey No. 91, 3rd Floor, Technical Block, Sundarayya Vignana Kendram (SVK), Gachibowli, Rangareddi, Hyderabad - 500032, Telangana, India. Tele No.: 8008121236, Email: investor@sillymonks.com, Website: www.sillymonks.com

30.09.2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల (స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ రెండింటి) సారాంశం (రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్‌అలోన్ 30-09-2024 ఆడిట్‌చేయనివి	స్టాండ్‌అలోన్ 30-09-2023 ఆడిట్‌చేయనివి	స్టాండ్‌అలోన్ 31-03-2024 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ 30-09-2024 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ 30-09-2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ 31-03-2024 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల పూర్తి ఆదాయం	139.20	158.17	186.76	678.20	494.66	2223.18
నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	3.09	(2.93)	37.66	6.67	(2.74)	9.46
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు తర్వాత)	3.09	(2.93)	37.66	6.67	(2.74)	9.46
పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు తర్వాత)	3.71	1.55	21.45	7.30	1.74	-0.21
పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	2.10	1.55	24.40	5.06	1.33	-0.89
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటా ఒక్కింటికి రూ. 10/-)	1021.13	1021.13	1021.13	1021.13	1021.13	1021.13
వాటా ఒక్కింటికి రాబడులు (వార్షికం కానిది) ఎ) బేసిక్:	0.04	(0.14)	0.24	0.07	(0.10)	0.00
బి) డైల్యూటెడ్:	0.04	(0.14)	0.24	0.07	(0.10)	0.00

గమనికలు:
1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 సవరించినట్లు యొక్క రెగ్యులేషన్ 33 క్రింద నియమాలను అనుసరించి 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు పై పేర్కొన్న స్టాండ్‌లోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి & సిఫారసు చేయబడినవి మరియు 29 అక్టోబర్, 2024న నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశాల్లో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33ను అనుసరించి నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.sillymonks.com మరియు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్: www.nseindia.com నందు అందుబాటులో ఉన్నాయి.

For Silly Monks Entertainment Limited
వేములపల్లి సంజయ్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
DIN:00297272
ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-10-2024



దిగుమతుల పైనే ఆధారం

ఎరువుల డిమాండ్, సరఫరాల మధ్య అంతరం

ఉత్పత్తిలో పెరుగుదల అంతంతే

ప్రభావం చూపుతున్న ఉక్రెయిన్, గాజా ఘర్షణలు

ధరలు పెరగవచ్చునని నిపుణుల ఆందోళన

న్యూఢిల్లీ : ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిందన్నది ఓ సామెత. ఎక్కడో ఉక్రెయిన్, గాజాలో ఘర్షణలు కొనసాగుతుంటే మన దేశంలో పెట్రోలియం ఆధారిత ఎరువుల తయారీలో వాడే మూలకాల ధరలు మరింత పెరుగుతాయేమోనని నిపుణులు, పాలకులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో భారత్ తన ఎరువుల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉన్నదని ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ)కు చెందిన సీనియర్ ఆర్థికవేత్త నికొలస్ సిట్కో సూచించారు. రాష్ట్రం వద్ద పది రోజులకు సరిపడా ఎరువులు మాత్రమే ఉన్నాయని ఉత్తరప్రదేశ్ వ్యవసాయ మంత్రి సూర్య ప్రతాప్ షాహీ ఇటీవలే బాంబు పేల్చారు. దేశంలో అత్యధికంగా ఆహారధాన్యాలను ఉత్పత్తి చేసే రాష్ట్రంలోనే ఎరువుల లభ్యత అలా ఉంటే ఇక మిగిలిన రాష్ట్రాల సంగతి చెప్పేదేముంది?

డిమాండ్-సరఫరాల మధ్య వ్యత్యాసం

శీతాకాలపు రబీ పంటగా గోధుమ వేసే దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ ఇప్పటికే వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. గోధుమ పంట ఎదుగుదలకు డీఏపీ, ఎన్పీకే వంటి ఎరువుల అవసరం ఎంతగానో ఉంటుంది. ప్రస్తుతం ఎరువులను ఏ మేరకు దిగుమతి చేసుకుంటున్నామో తెలిపే తాజా సమాచారం వ్యవసాయ శాఖ వద్ద లేదు. అయితే రసాయనాలు, ఎరువులపై ఏర్పడిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ గత సంవత్సరం ఆగస్టులో ఉభయ సభల ముందు ఓ నివేదికను ఉంచింది. డిమాండ్, అవసరాలకు అనుగుణంగా దేశంలో ఎరువుల ఉత్పత్తి జరగడం లేదని అది ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కారణంగానే డిమాండ్, సరఫరాల మధ్య తలెత్తిన వ్యత్యాసాన్ని దిగుమతుల ద్వారా పూడ్చుకోవాల్సి వస్తోందని తెలిపింది. ఈ నివేదిక ప్రకారం దేశీయంగా యూరియా అవసరాలలో 20 శాతం, డీఏపీ అవసరాలలో 50-60 శాతం, ఎంఓపీ అవసరాలలో పూర్తిగా వంద శాతం మేర దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది.

ఉత్పత్తిలో పెరుగుదల నామమాత్రమే

2021-22లో దేశంలో ప్రధాన రసాయన ఎరువుల వినియోగం 579.67 లక్షల మెట్రిక్ టన్నులు (ఎల్ఎంటీ). ఇందులో యూరియా వినియోగం 341.73 ఎల్ఎంటీ, డీఏపీ వినియోగం 92.64 ఎల్ఎంటీ, ఎంఓపీ వినియోగం 23.93 ఎల్ఎంటీ, ఎన్పీకే వినియోగం 121.37 ఎల్ఎంటీగా ఉంది. ఆ సంవత్సరం ఎరువుల మొత్తం వినియోగం 629.83 ఎల్ఎంటీ కాగా 435.95 ఎల్ఎంటీ ఉత్పత్తి మాత్రమే జరిగింది. ఫలితంగా 143.72 ఎల్ఎంటీ కొరత ఏర్పడింది. ఎంఓపీని మన దేశంలో ఉత్పత్తి చేయడం లేదు. 2021-22లో మన దేశంలో 250.72 ఎల్ఎంటీ యూరియా, 42.22 ఎల్ఎంటీ డీఏపీ, 89.67 ఎల్ఎంటీ ఎన్పీకే, 53.34 ఎల్ఎంటీ సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్ఎస్పీ) ఉత్పత్తి జరిగింది. 2014-15లో 385.39 ఎల్ఎంటీ ఉత్పత్తి జరగగా అప్పటి నుండి ఏడు సంవత్సరాలలో కేవలం 50 ఎల్ఎంటీ ఉత్పత్తి మాత్రమే పెరిగింది.

ఏం చేయాలంటే...

భారత్ తన ఎరువుల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని, దిగుమతి చేసుకుంటున్న ఎరువులపై రైతులు ఎక్కువగా ఆధారపడకుండా చూడాలని, దేశంలో అందుబాటులో ఉన్న ఎరువులనే సమర్ధవంతంగా వినియోగించుకోవాలని సిట్కో వంటి నిపుణులు సూచించారు. నానో యూరియా వినియోగం, ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లడం, ఎరువుల ఫ్యాక్టరీల సామర్థ్యాన్ని పెంచడం వంటి సూచనలు కూడా వచ్చాయి. ఎరువుల ఉత్పత్తి, మార్కెటింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రభుత్వ, సహకార, ప్రైవేటు రంగంలో పెట్టుబడులు పెరిగేందుకు అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి విధానపరమైన చర్యలు చేపట్టాలని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా సూచించింది.

దిగుమతులపై ప్రభావం

ఉక్రెయిన్, గాజాలో నెలకొన్న పరిస్థితుల కారణంగా ఎరువుల మార్కెట్ స్థిరంగా ఉండే అవకాశాలు లేవని డాక్టర్ సిట్కో చెప్పారు. ప్రస్తుతానికి ఈ సంక్షోభ ప్రభావం చమురు ధరలపై మాత్రమే పడుతున్నప్పటికీ రాబోయే రోజులలో అది ఎరువుల వంటి ఉప ఉత్పత్తులపై పడే అవకాశమూ ఉంది.

చైనా, రష్యా, సౌదీ అరేబియా, యూఏఈ, ఒమన్, ఇరాన్, ఈజిప్ట్ వంటి దేశాల నుండి ఎరువులను దిగుమతి చేసుకుంటున్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న దుర్భర పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణల కారణంగా ఈ ప్రాంతం నుండి దిగుమతులపై ప్రభావం పడే అవకాశం ఉంది.

సబ్సిడీలు ఇలా...

రైతులు అధికంగా వినియోగించే యూరియా విషయానికి వస్తే 2019-20లో 244.58 ఎల్ఎంటీ ఉత్పత్తి జరగగా 336.96 ఎల్ఎంటీని వినియోగించారు. 2020-21లో దేశంలో 246.05 ఎల్ఎంటీ ఉత్పత్తి జరగగా 350.51 ఎల్ఎంటీని వినియోగించారు. 2021-22లో 250.72 ఎల్ఎంటీ ఉత్పత్తి జరగగా 341.72 ఎల్ఎంటీని వినియోగించారు. 2023-24 బడ్జెట్ అంచనాల కింద కేంద్రం రూ.1.79 లక్షల కోట్లను ఎరువుల సబ్సిడీగా కేటాయించింది. ఇందులో దేశీయ ఫాస్పరస్, పొటాషియం కోసం రూ.25,500 కోట్లు, దిగుమతి చేసుకున్న ఫాస్పరస్, పొటాషియం ఎరువుల కోసం రూ.18,500 కోట్లు కేటాయించారు. దేశీయ యూరియాకు రూ.1,04,053.20, దిగుమతి చేసుకున్న యూరియాకు రూ.31,000 కోట్ల సబ్సిడీని కేటాయించారు.



మీడియా రంగంలో విస్తరిస్తున్న రిలయన్స్

చేష్టలుడిగి చూస్తున్న సీసీఐ

న్యూఢిల్లీ : ఇటీవలి కాలంలో మీడియా రంగంలో విలీనాలు, భాగస్వామ్య ఒప్పందాలు పెద్ద ఎత్తున జరిగిపోతున్నాయి. దేశంలో పోటీతత్వాన్ని ప్రోత్సహించేందుకు, పోటీపై ప్రభావం చూపే కార్యకలాపాలను నియంత్రించేందుకు 2003లో ఏర్పడిన కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) చేష్టలుడిగి చూస్తుండి పోవడంతో విలీనాలు, ఒప్పందాలు అడ్డూ అదుపూ లేకుండా సాగుతున్నాయి. ఉదాహరణకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్)నే తీసుకుందాం. అది ఓ పారిశ్రామిక గ్రూపు. కానీ ఇప్పుడు మీడియా రంగంలో విస్తరిస్తోంది. ఇందుకు దేశాన్ని పరిపాలిస్తున్న ప్రభుత్వాలే కారణం. మీడియా రంగంలో ఆర్ఐఎల్ విస్తరణ సీసీఐ బలహీనతకు అద్దం పడుతోంది.



ఇటీవల ఆర్ఐఎల్, అతి పెద్ద అంతర్జాతీయ మీడియా సంస్థ డిస్నీకి చెందిన భారతీయ విభాగం చేతులు కలిపాయి. దేశంలోని వివిధ మీడియా సంస్థలను కొనుగోలు చేయడం, వాటితో ఉమ్మడి భాగస్వామ్యాన్ని నెలకొల్పుకోవడం లేదా వాటిలో విలీనం కావడం... పేరు ఏదైనా ఈ రంగంలో రిలయన్స్ వేళ్లూనుకుపోతోందని చెప్పడానికి ఇవి ఉదాహరణలు.

తాజాగా ఆర్ఐఎల్, వయాకామ్ 18, డిస్నీ చేతులు కలిపాయి. నూతన సంస్థలో వీటికి వరుసగా 16 శాతం, 46 శాతం, 36 శాతం వాటాలు ఉన్నాయి. కానీ ఇది రిలయన్స్ నియంత్రణలోనే ఉంటుంది. ఎందుకంటే వయాకామ్ 18లో మెజారిటీ వాటాలు రిలయన్స్‌వే. వాస్తవానికి గత దశాబ్ద కాలంగా మీడియా, కమ్యూనికేషన్ పరిశ్రమలలో ఆర్ఐఎల్ విస్తరిస్తూనే ఉంది. 2012లో టీవీ ప్రసారాలలో ప్రవేశించింది. బహు భాషా వ్యవస్థలను కలిగిన టీవీ-18, ఈటీవీని చేజిక్కించుకుంది. టీవీ వినోద విభాగంలో ముఖ్య భూమిక పోషిస్తున్న వయాకామ్ 18 యాజమాన్యం కూడా రిలయన్స్ చేతికే వచ్చింది. అయినప్పటికీ వార్త, వినోద విభాగాలలో ప్రత్యర్థి నెట్‌వర్క్‌ల ప్రాభవం ఏ మాత్రం మసకబారలేదు. అయితే ఇటీవలి ఒప్పందంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

2023లో దేశంలో మొదటి పది స్థానాలలో నిలిచిన ప్రసార సంస్థలలో వయాకామ్ 18, డిస్నీ 40 కూడా ఉన్నాయి. మొత్తం ప్రేక్షకులలో ఈ రెండింటి వాటా కలిపి 40 శాతం దాటింది. 2016లో రిలయన్స్ ఇండస్ట్రీస్ జియోని ప్రారంభించడం ద్వారా మొబైల్ టెలీకమ్యూనికేషన్స్ రంగంలో అడుగు పెట్టింది. ప్రభుత్వ లోపభూయిష్ట విధానాల కారణంగా జియో సామ్రాజ్యం విస్తరించింది. మొబైల్ టెలీకమ్యూనికేషన్ లైసెన్స్ పొందిన తర్వాత జియో ఇతర మొబైల్ ప్రొవైడర్ల నుండి వినియోగదారులను దూరం చేసింది. అటు సీసీఐ కూడా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో పడిపోయింది. రిలయన్స్, డిస్నీ సంస్థలకు సీసీఐ 100 ప్రశ్నలు సంధించినప్పటికీ అవి ఏమిటో, వాటికి ఆ సంస్థలు ఇచ్చిన సమాధానమేమిటో ఎవరికీ తెలియదు. తాజాగా మూడు సంస్థల మధ్య కుదిరిన భాగస్వామ్య ఒప్పందంతో వాటికి మార్కెట్‌పై పూర్తి ఆధిపత్యం వచ్చింది.

జియో జియో సినిమా, వయాకామ్ 18కి చెందిన వూట్, డిస్నీ హాట్‌స్టార్...ఆ మూడూ ప్రస్తుత వినియోగదారులలో 30 శాతం మందిని తమ వైపు తిప్పుకున్నాయి. వయాకామ్ 18, డిస్నీ సంస్థలు తమ వినియోగదారుల కోసం రూపొందించిన ఆన్‌లైన్ వీడియో కార్యక్రమాలను రిలయన్స్ తన జియో ద్వారా ప్రసారం చేస్తోంది. మీడియా రంగంలో భాగస్వామ్యాల ప్రభావంపై దర్యాప్తు చేయాల్సిన సీసీఐ ఆ పనిని ఇంకా ప్రారంభించలేదు. ఇటీవలి కాలంలో వయాకామ్ 18, డిస్నీ కలిసి టీవీ ప్రకటనల విభాగంలో 45 శాతం వాటా సంపాదించాయి.



ఆంక్షల్లోనూ క్యూబా సోషలిజాన్ని ఎలుగెత్తి చాటుతున్న అమెరికా

- యావత్ ప్రపంచానికి ఆ దేశం స్ఫూర్తిదాయకం : బీజింగ్‌లోని క్యూబా సంఘీభావ సదస్సులో సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

65 ఏండ్లుగా ఏకపక్ష ఆంక్షలు, దిగ్బంధనాలను ఎదుర్కొన్నప్పటికీ క్యూబా సోషలిజ పతాకాన్ని నిలబెట్టి యావత్ ప్రపంచ ప్రజలకు స్ఫూర్తినిస్తుందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు అన్నారు. మంగళవారం బీజింగ్‌లో ప్రారంభమైన పదో క్యూబా సాలిడారిటీ ఆసియా పసిఫిక్ ప్రాంతీయ సదస్సులో భారత ప్రతినిధి బృందానికి నాయకుడిగా నీలోత్పల్ బసు ప్రసంగించారు. జీవనోపాధి సమస్యలపై ప్రజా పోరాటాలతో, చివరికి అమెరికా సామ్రాజ్యవాద డిజైన్‌లను క్యూబా ఓడిస్తోందన్నారు. ప్రపంచ శాంతి, స్వాతంత్ర్య, జీవనోపాధి హక్కులను పరిరక్షించేందుకు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజల అభిప్రాయాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని ప్రతిబింబించేలా సదస్సులో ప్రతినిధులు ప్రసంగించారు. ఈ సమావేశం నేటితో ముగుస్తుంది. ఈ సదస్సుకు 14 దేశాల నుంచి 62 మంది ప్రతినిధులు హాజరయ్యారు.



ఏపీలో మహిళలపై పెరుగుతున్న అఘాయిత్యాలు

- జోక్యం చేసుకుని చర్యలకు ఆదేశించండి : ఎన్‌హెచ్‌ఆర్‌సీకి వైసీపీ ఫిర్యాదు

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని, జోక్యం చేసుకోవాలని వైసీపీ ఎన్‌హెచ్‌ఆర్‌సీని కోరింది. మంగళవారం నాడిక్కడ జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) చైర్‌పర్సన్ విజయ భారతిని కలిసి ఆ పార్టీ మహిళా నేతల బందం ఫిర్యాదు చేసింది. మహిళలపై దాడులను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. టీడీపీ నాలుగు నెలల పాలనలోనే 77 మంది మహిళలపై లైంగికదాడులు, హత్యలు జరిగాయని తెలిపారు. వరుస అఘాయిత్యాలు జరుగుతున్నప్పటికీ చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమ మద్యం, ఇసుక దందాల్లో ముఖ్యమంత్రి, హోంమంత్రి బిజీగా ఉన్నారని ఆరోపించారు. మహిళల రక్షణకు వైసీపీ ప్రభుత్వం తెచ్చిన దిశా యాప్‌ను నిరుపయోగం చేశారని తెలిపారు. దీంతో మహిళల భద్రత గాల్లో దీపంగా మారిందన్నారు. ఈ అంశాల్లో వెంటనే జోక్యం చేసుకుని, తగిన చర్యలు తీసుకునేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని విన్నవించారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్‌పర్సన్‌ను కలిసిన బృందంలో వైసీపీ మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ వరదు కళ్యాణి, ఎంపీ తనుజారాణి, మాజీ ఎంపీలు చింత అనురాధ, గొడ్డేటి మాధవి ఉన్నారు. వీరితో పాటు ఎంపీ మద్దిల గురుమూర్తి ఉన్నారు.

'రైతు నేస్తం' ప్రారంభం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల సహకారంతో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రారంభించింది. ఇందులో భాగంగా 566 రైతు వేదికల నుంచి వీడియో కాన్ఫరెన్స్‌ను వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి గోపి, అదనపు వ్యవసాయ సంచాలకులు కె. విజయకుమార్ నిర్వహించారు.

వ్యవసాయ, అనుబంధ శాఖల కార్యకలాపాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రతి మంగళవారం రైతు నేస్తం నిర్వహిస్తామని తెలిపారు. వరి, పత్తి కోతలకు ముందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారు రైతులకు వివరించారు. మొక్కజొన్న సాగులో ఆధునిక పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్న అభ్యుదయ రైతు కె. బాలకృష్ణారెడ్డి తన అనుభవాలను పంచుకున్నారు.

క్యూబాపై అమెరికా నిర్బంధాన్ని ఎత్తేయాలి

సామ్రాజ్యవాద విధానాలకు ముగింపు పలకాలి / సీఐటీయూ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీలు

క్యూబాపై అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య దిగ్బంధాన్ని వెంటనే ఎత్తేయాలని డిమాండ్ చేస్తూ.. సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. క్యూబాకు సంఘీభావంగా ర్యాలీలు జరిగాయి. అమెరికా సామ్రాజ్యవాద విధానాలకు ముగింపు పలకాలని నేతలు పిలుపునిచ్చారు..





నవతెలంగాణ- మొఫసిల్ యంత్రాంగం

క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాద నిరంకుశ నిర్బంధాన్ని ఎండగట్టాలని, క్యూబాకు అండగా నిలబడాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాదం విధించిన ఆక్షలను ఎత్తేయాలని ప్రపంచ వ్యాప్తంగా పోరాటాలు జరుగుతున్నాయని చెప్పారు. క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాదం ఆక్షలను ఎత్తేయాలని ఐక్యరాజ్య సమితిలో తీర్మానం చేయాలని కోరారు.

సంగారెడ్డిలోని స్థానిక సుందరయ్య భవన్ నుంచి న్యూ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ.. 31 సంవత్సరాలుగా క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య దిగ్బంధనానికి ముగింపు పలకాలని గతంలో జనరల్ అసెంబ్లీ అత్యధిక మెజార్టీతో తీర్మానాన్ని ఆమోదించిందన్నారు. క్యూబా దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత కార్మికవర్గంపై, దేశ ప్రజలపై ఉందన్నారు. సిద్దిపేట జిల్లాలో భారీ ర్యాలీ నిర్వహించారు.

హైదరాబాద్ గోల్కొండ క్రాస్ రోడ్డు వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు జె.వెంకటేష్, ఎం.పద్మశ్రీ, ఎం.వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎస్వీ రమ పాల్గొన్నారు. ఐఎస్‌సదన్ సంతోష్‌నగర్‌లో ధర్నా నిర్వహించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కుత్బుల్లాపూర్ షాపూర్‌నగర్ రైతు బజార్ నుంచి ర్యాలీ నిర్వహించారు. బాలానగర్ పారిశ్రామిక ప్రాంతం నర్సాపూర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. బాచుపల్లి, చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో ర్యాలీ నిర్వహించారు. ఘట్కేసర్‌లో ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ప్రదర్శన చేశారు. అల్వాల్‌లో తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలంలోని అంబేద్కర్ సెంటర్ అమరవీరుల స్థూపాల వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో మాజీ ఎంపీ బాబురావు పాల్గొన్నారు. దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో నిరసన తెలిపారు. ఇల్లందు మండల కేంద్రంలోని స్థానిక బిల్డింగ్ వర్కర్స్ అడ్డా వద్ద ప్లకార్డులతో సంఘీభావ ప్రదర్శన, సభ నిర్వహించారు. పాల్వంచలో నిరసన ప్రదర్శన జరిగింది.

మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో తహసీల్దార్ కార్యాలయ రోడ్డుపై ప్లకార్డులతో నిరసన తెలిపారు. జన్నారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయం ఎదుట రోడ్డుపై ప్లకార్డ్స్ పట్టుకుని క్యూబా ప్రజలకు సంఘీభావం తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్, గట్టు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. క్యూబా ప్రజలకు అండగా నిలబడదామని, క్యూబాపై అమెరికన్ సామ్రాజ్యవాద నిరంకుశ నిర్బంధాన్ని ఖండిద్దామని సీఐటీయూ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపునిచ్చారు.

నగరంలోని పులాంగ్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం నిరసన తెలియజేశారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో కార్మికులు ర్యాలీ చేపట్టారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు

ఇంజినీరింగ్, లా కాలేజీల మంజూరు

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ చిన్నారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఇంజినీరింగ్, లా కాలేజీలు మంజూరు అయ్యాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి చిన్నారెడ్డి తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో విద్యాభివృద్ధికి ఎంతో మేలు చేకూరుతుందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యా రంగంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చాలా వెనుకబడిందనీ, విద్యా రంగంలో ఇంకా పురోగతి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో దోహదపడు తుందని వివరించారు.

ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ సభ్యులకు చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

థ్రిఫ్ట్, నూలు సబ్సిడీ పునరుద్ధరించాలి



చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు చెరుపల్లి

నవతెలంగాణ-హాయత్ నగర్

చేనేత కార్మికులకు థ్రిఫ్ట్, నూలు సబ్సిడీ పథకాలను పునరుద్ధరించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ అధ్యక్షతన మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సహారా ఎస్టేట్స్‌లో మంగళవారం రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చెరుపల్లి మాట్లాడుతూ.. థ్రిఫ్ట్ పథకం కొనసాగాలని, నూలు రంగుల సబ్సిడీ పథకం అమలు చేసి నేరుగా నేతన్నకు నగదు బదిలీ చేయాలని కోరారు. వాయిదాలు వేస్తూ వస్తున్న చేనేత సహకార సంఘాల ఎన్నికలను తక్షణమే నిర్వహించి సహకార వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల ఉపాధి, సంక్షేమ అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి రూ.1000 కోట్లు కేటాయించాలన్నారు. ప్రతి చేనేత కార్మికునికీ రూ.5 లక్షలు పెట్టుబడి సాయం కింద అందించాలని డిమాండ్ చేశారు. చేనేత కుటుంబాలకు ఆరోగ్య బీమా పథకం అమలు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి చేనేత కార్మికుల సమస్యలను వివరించినట్టు చెప్పారు.

రాష్ట్ర గౌరవ సలహాదారులు కూరపాటి రమేష్ మాట్లాడుతూ.. చేనేత, పవర్ లూమ్ కార్మిక సంఘాల ప్రతినిధులు కమిషనర్ శైలజా రామాయ్యర్‌ను కలిసి. నేతన్న సమస్యలపై చర్చలు జరిపగా.. అన్ని సమస్యలనూ పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అందువల్ల 2024 జులై 7వ తేదీ నుంచి జరపాల్సిన నేతన్న పోరు యాత్రను వాయిదా వేసుకున్నామన్నారు. చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేయాలని, హౌస్ కమ్ వర్క్ షెడ్‌లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర కమిటీ తీర్మానం చేసిందన్నారు. డిసెంబర్ మొదటి వారంలో హైదరాబాద్‌లో చేనేత కార్మికుల సదస్సు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని చెప్పారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, రాష్ట్ర సలహాదారులు బడుగు శంకరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం ఉపేందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముసుం నరహరి, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్నాటి వెంకటేశం, ఈ.పెంటయ్య జి.శేఖర్ అయ్యా, వై.వెంకటేశ్వర్లు, జి.శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ చర్య 'సహించరానిది'..

(మొదటిపేజీ తరువాయి)

ఆమోదిం చింది. ఈ చట్టాలు గాజా, ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లోని పాలస్తీనియన్లకు ప్రాణాలను రక్షించే సహాయాన్ని అందించకుండా యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏను అడ్డుకుంటుంది. ఇజ్రాయిల్ చర్యను ఖండించిన, తప్పుబట్టిన వాటిలో యూఎన్‌ఓ, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ)లతో పాటు పాలస్తీనా, చైనా, రష్యా, బ్రిటన్, జోర్డాన్, ఐర్లాండ్, నార్వే, స్లొవేనియా, స్పెయిన్ సహా పలు దేశాలు ఉన్నాయి. యూఎన్‌నార్‌డబ్ల్యూఏ చర్యలు ఆవశ్యకమని యూఎన్‌ఓ స్పష్టం చేసింది. ఈ సంస్థకు ప్రత్యామ్నాయం లేదని యూఎన్‌ఓ సెక్రెటరీ జనరల్ అంటోనియో గుటెరస్ చెప్పారు. ఇజ్రాయిల్ చట్టాన్ని తిరస్కరించిన పాలస్తీనా.. దానిని తాము అనుమతించబోమని స్పష్టం చేసింది. ఇజ్రాయిల్ చర్యను 'దౌర్జన్యం'గా చైనా రాయబారి ఫు కాంగ్ అభివర్ణించారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ఇజ్రాయిల్ చర్య భయంకరమైనదనీ, ఇది గాజాలో పరిస్థితిని మరింత దిగజార్చుతుందని రష్యా యూఎన్‌ఓ రాయబారి వాసిలీ నెబెంజియా తెలిపారు. ఇజ్రాయిల్ చట్టం యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ చర్యలను అసాధ్యం చేసే ప్రమాదమున్నదని బ్రిటన్ ప్రధాని స్టార్మర్ అన్నారు. దీనిపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఇజ్రాయిల్ తీసుకున్న నిర్ణయం వినాశకర పరిణామాలను కలిగిస్తుందని డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ ట్రెడోస్ అధనామ్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ చర్య సహించరానిదనీ, ఇజ్రాయిల్ బాధ్యతలు, విధి విధానాలను ఉల్లంఘిస్తుందని వివరించారు.

కాలం చెల్లిన మందులు

- ఫిజీషియన్ల శాంపిళ్లు
- ప్రభుత్వాస్పత్రుల్లో ప్రయివేటు మెడికల్ షాపుల దందా
- డీసీఏ దాడుల్లో విస్తుపోయే నిజాలు
- షోకాజ్ నోటీసులు జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వాస్పత్రుల ప్రాంగాణాల్లో కొలువుదీరిన ప్రయివేటు మెడికల్ షాపుల్లో కాలం చెల్లిన మందులు బయటపడ్డాయి. ఫిజీషియన్ శాంపిళ్ల ఆ మెడికల్ షాపుల్లో దర్శనమిచ్చాయి. నిబంధనలను యధేచ్ఛగా ఉల్లంఘిస్తున్న ఆ మెడికల్ షాపులపై డ్రగ్ కంట్రోల్ అధికారులు జరిపిన దాడుల్లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. డ్రగ్ కంట్రోల్ అధికారులు హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్ జిల్లాల్లోని పలు ఆస్పత్రుల్లోని ప్రయివేటు మెడికల్ షాపులపై ఏకకాలంలో దాడులు చేశాయి. 15 మెడికల్ షాపులకు షోకాజ్ నోటీసులను జారీ చేశారు. ఉస్మానియా ఆస్పత్రిలో ప్రాంగణంలోని వైష్ణవి మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, జీవన్ ఉష స్రవంతి జెనరిక్ మెడికల్ స్టోర్స్, కులీ కుతుబ్ షా మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, జీవన్ ధారా ఫార్మసీ, అమ్రిత్ ఫార్మసీ (హెచ్ఎల్ఎల్ లైఫ్ కేర్ లిమిటెడ్ యూనిట్), నిలోఫర్ ఆస్పత్రిలో ప్రాంగణంలోని సాయి ఫార్మసీ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్, అమ్రిత్ ఫార్మసీ, పెట్లబురుజు ప్రసూతి ఆస్పత్రి ప్రాంగణంలోని జన జీవనీ జ్యోతి స్టోర్స్‌పై దాడులు నిర్వహించారు. సికింద్రాబాద్‌లో గాంధీ ఆస్పత్రి ప్రాంగణంలో తిరుమల మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, శ్రీసాయి మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, జీ.పీ.మొహిత్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి ప్రాంగణంలో ప్రజారోగ్య ఫార్మసీ (ఉమెన్ మెడికల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్) అమ్రిత్ ఫార్మసీ (హెచ్ఎల్ఎల్ లైఫ్ కేర్ లిమిటెడ్ యూనిట్), రాణి రుద్రమ దేవి జీవన్ ధారా ఫార్మసీ తో పాటు కరీంనగర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ జీవన్ ధారా ఫార్మసీ (జెనెరిక్ మెడికల్ షాప్), ప్రజారోగ్య ఫార్మసీ (ఉమెన్ మెడికల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్)లలో దాడులు చేసిన తనిఖీలు చేశారు. మెడికల్ షాపులపై దాడుల్లో ఈ దుకాణాలు అనేక విధాలుగా నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్టు బయట పడిందని డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ వీ.బీ.కమలాసన్ రెడ్డి తెలిపారు. మెడికల్ ప్రాక్టీషనర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందుల అమ్మకం, రిజిస్టర్డ్ ఫార్మాసిస్ట్ లేకపోవడం, షెడ్యూల్డ్ డ్రగ్స్‌కు సంబంధించిన రిజిస్టర్లు లేకపోవడం, సేల్స్ అండ్ పర్చేస్ బిల్లులను చూపించ లేకపోవడం, స్టోరేజ్ కండీషన్ల మేరకు మందులను స్టోర్ చేయకపోవడం, ఫిజిషియన్ల శాంపిళ్లు, ప్రభుత్వ సరఫరా మందులు, కాలం చెల్లిన మందులున్నట్టు దాడుల్లో వెల్లడైంది. షోకాజ్ నోటీసులకు సంబంధిత మెడికల్ షాపుల యాజమాన్యాలు వివరణ ఇచ్చిన తర్వాత డ్రగ్స్ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని కమలాసన్ రెడ్డి పేర్కొన్నారు.

సంపాదకీయం

ఏడవ గ్యారంటీ ఏది సారూ!?



తామిచ్చిన ఐదు గ్యారంటీలే కర్నాటకలో తమని వొడ్డుకు చేర్చాయని కాంగ్రెస్ నేతలకు బలమైన విశ్వాసం. అందుకే దానికి ఇంకొకటి కలిపి తెలంగాణలో ఆరు గ్యారంటీలు ఇస్తామన్నారు. కేసీఆర్ పాలనలో ఉక్కిరిబిక్కిరై ఊపిరాడని జనానికి ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తానన్నారు రేవంత్‌రెడ్డి. బహుశా ఇది అనఫీషియల్ గ్యారంటీ కావచ్చు! డిసెంబరు 7న 'గడీ'కి కంచెలు పగులకొడతామనడంతోనే, లేదా సింబాలిక్‌గా పగులకొట్టడంతోనే ఈ ఏడవ గ్యారంటీ కొండెక్కి పోయిందేమోననే సందేహం మొన్న అక్టోబరు 27న ఇచ్చిన ఆర్డర్ చూస్తే అర్థమవుతుంది. ప్రస్తుతానికి ఒక్క 30 రోజులపాటు పాత సీఆర్‌పీసీలోని 144వ సెక్షన్ కొత్త భారతీయ నాగరిక్ సురక్షా సంహితలోని సెక్షన్ 163 ప్రకారం ఆంక్షలు విధించబడ్డాయి. ఐదుగురు, అంతకు ఎక్కువమంది జమకూడినా, ధర్నాలు, రాస్తా రోకోలు, ప్రదర్శనలు చేసినా శ్రీకృష్ణ జన్మస్థానానికి పోతారు. ఇక్కడివరకు పాతదే. కొత్తగా కలిసిందేమంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా సైగలు చేసినా, అంటే బధిరుల భాష కూడా నిషిద్ధం, ఎలక్ట్రానిక్ మెసేజ్‌లు పంపినా, అంటే ఇంటర్నెట్ సేవలు కూడా నిషేధిస్తామని చెప్పకనే చెప్తున్నారు. ఎక్కడో కాశ్మీర్‌లో, మణిపూర్‌లో ఇంటర్నెట్ నిషేధించారంటేనే 'ఔరా' అనుకున్నాం. బాజాప్తా మన రాష్ట్ర రాజధానిలో కూడా నిషేధిస్తామని చెప్పడం దారుణాతి దారుణమైన విషయం కదా!

> రాష్ట్రంలో బీజేపీ తన టెంటకిల్స్ చొప్పిస్తూంటే ప్రజల్తో సంబంధంలేని వాటితో పాలక, ప్రధాన ప్రతిపక్షాలు బంతులాట ఆడుకుంటున్నాయి. ప్రతిపక్షపాత్ర పోషించా ల్సింది నేడు ప్రజా ఉద్యమాలే. తాము హిందువులంకాదు, క్రిష్టియన్లంకాదు "మా దేవుడు ప్రకృతి, మా మతం సర్నా మతం" అని జార్ఖండ్‌లోని గిరిజనులు తెగేసి చెప్పారు. దీనిపై రేపు జనాభా గణన జరుగుతున్న సందర్భంగా ఈ రాష్ట్ర గిరిజనులను ఆలోచింప చేయాలి. స్థానిక స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వర్గ పోరాటాలను సామాజిక సమస్యలతో కలగలిపి చేపట్టడమే నేటి స్థితిలో వర్గ, సామాజిక శక్తుల కర్తవ్యం.

పోరాటాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణలో ధర్నాలు, ప్రదర్శనలు, రాస్తారోకోలు, బంద్‌లు, బంద్‌చేయటం సాధ్యమయ్యే పనేనా? అప్పట్లో 'ధూంధాం'లతో దద్దరిల్లిన ధర్నాచౌక్‌లో ముగ్గురో, నలుగురో మూతికి గుడ్డలతో, చేతులు కట్టుకుని కూచోవాలట! ఐదుగురుండకూడదు కాబట్టి! ప్లకార్డులు పట్టుకోకూడదు. అది ధర్నా కాకూడదు. నినాదాలివ్వకూడదంటే అంతేకదా?! ధర్నాచౌక్ రద్దుచేసినాయన నేడు ఫామ్‌హౌస్‌లో ముసుగేసుకుని కూచున్న స్థితి చూసిన తర్వాత కూడా ఈ ఆర్డరేంటి "ప్రజాస్వామ్య" పరిరక్షకులారా!

ఇక రాష్ట్రంలో జరుగుతున్న మూడు ముక్కలాట చూసిన తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు అర్థంకానిది లేదా అర్థం కానట్టు నటిస్తున్న విషయం ఒకటుంది. 2022 నుండి కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఒకర్ని ఒకరు నువ్వు బీజేపీతో కుమ్మక్కయ్యావంటే నువ్వు కుమ్మక్కయ్యావని తిట్టుకున్నారు. బీజేపీనే కింగ్‌గా మిగిల్చారు. ఇది రాష్ట్రానికి పొంచి వున్న మతోన్మాద ముప్పును మాత్రం సూచిస్తోంది.

నేడు బీజేపీకి ఎనిమిది మంది ఎంపీలున్నారు. వారిలో ఇద్దరు కేంద్ర మంత్రులు. ఎనిమిది మంది శాసనసభ్యులున్నారు. వారిలో ఏడుగురు ఉత్తర తెలంగాణ జిల్లాలవారు. మొన్న 28వ తేదీ నవతెలంగాణ ప్రచురించిన బ్యానర్ స్టోరీ మన రాష్ట్రానికి వర్తింపజేసుకుంటే జైనూరులో గోండులకు ముస్లింలకు ఘర్షణ, మేడారంలో 'హలాల్' పేరుతో ఆదివాసీలకు ముస్లింలకు ఘర్షణలకు పునాది వేసుకోవడం, నిర్మల్ జిల్లాలో 'అడెల్లి' జాతరలో ఇదే 'హలాల్' సమస్యపై గిరిజనేతరులకు ముస్లింలకు ఘర్షణ వాతావరణం వంటివి మేము పేర్కొన్న "స్థానిక అల్లర్ల" కోవలోకి వస్తాయి. సాధారణంగా అనేక గిరిజన జాతర్లలో గొడ్డు మాంసం లేకుండా నడవదు. ముఖ్యంగా సమ్మక్క సారక్క జాతరలో ఇది కీలకం. ప్రస్తుతానికి బీజేపీ హలాల్ పేరుతో చొరబడే ప్రయత్నం చేస్తోంది తప్ప గొడ్డు మాంసం సమస్యను ముందుకు తేవడంలేదు. ఆ ఎత్తుగడలను కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు అసలు గమనిస్తున్నాయా అనేది సందేహమే.

ఈ నేపథ్యంలో రుణమాఫీపై రైతాంగంలో అసంతృప్తి, కనీస వేతనాలపై కార్మికుల్లో అసంతృప్తి, గ్రూప్ వన్ పరీక్షలు, జీఓ 29పై నిరుద్యోగ యువతలో అసంతృప్తి వంటి వాటిని బీజేపీ సంపూర్ణంగా వినియోగించుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ సమస్యల్ని వదిలేసి చర్చంతా నాగార్జునా, కొండా సురేఖ, ఫామ్‌హౌస్‌లు, డ్రగ్స్ చుట్టూ తిప్పడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ప్రయత్నించడం క్షంతవ్యం కాని విషయం.

ప్రజాస్వామ్యం గురించి కాంగ్రెస్ నేతలు చిన్న గొంతుకతోనే మాట్లాడటం మంచిది. 1975 నాటి ఎమర్జెన్సీకి ఎన్నో రెట్లు ఎక్కువ నిర్బంధం, దాదాపు పూర్తిస్థాయి నియంతృత్వం నేడు మోడీ నాయకత్వంలో నడుపుతూ కూడా దాన్ని కప్పిపుచ్చుకోవడానికా అన్నట్లు 2014 నుండి ప్రతి ఏడాదీ ఎమర్జెన్సీపై పాఠాలు వల్లె వేస్తున్నారు బీజేపీ నేతలు. 'ప్రజాస్వామ్యం' ఎన్నికల వాగ్దానం కాదు. పాలకులు ఇస్తే పాలితులు తీసుకునేది ప్రజాస్వామ్యం అసలే కాదు. ఈ విషయం రాష్ట్ర కాంగ్రెస్ నేతల దృష్టిలో ఉండటం అవసరం.

రాష్ట్రంలో బీజేపీ తన టెంటకిల్స్ చొప్పిస్తూంటే ప్రజల్తో సంబంధంలేని వాటితో పాలక, ప్రధాన ప్రతిపక్షాలు బంతులాట ఆడుకుంటున్నాయి. ప్రతిపక్షపాత్ర పోషించాల్సింది నేడు ప్రజా ఉద్యమాలే. తాము హిందువులంకాదు, క్రిష్టియన్లంకాదు "మా దేవుడు ప్రకృతి, మా మతం సర్నా మతం" అని జార్ఖండ్‌లోని గిరిజనులు తెగేసి చెప్పారు. దీనిపై రేపు జనాభా గణన జరుగుతున్న సందర్భంగా ఈ రాష్ట్ర గిరిజనులను ఆలోచింప చేయాలి. స్థానిక స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వర్గ పోరాటాలను సామాజిక సమస్యలతో కలగలిపి చేపట్టడమే నేటి స్థితిలో వర్గ, సామాజిక శక్తుల కర్తవ్యం.

అవినీతి సునామీలో జపాన్ పాలకపార్టీకి చావుదెబ్బ!



ఎం కోటేశ్వరరావు
8331013288

ఆదివారం నాడు జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో జపాన్ పాలక లిబరల్ డెమోక్రటిక్ పార్టీ(ఎల్‌డిపి)కి చావుదెబ్బ తగిలింది. అయితే దాని అధికారం పదిలంగా ఉంటుందని చెబుతున్నారు. పార్లమెంటులోని దిగువ సభలో ఉన్న 465 స్థానాలకు గాను గత ఎన్నికల్లో 34.66శాతం ఓట్లు, 259 సీట్లు తెచ్చుకున్న ఎల్‌డిపి ఈసారి 26.73శాతం ఓట్లు, 191 సీట్లతో సరిపెట్టుకుంది. మిత్రపక్షం కొమిటో పార్టీ పొందిన 24తో కలిపి 215 మాత్రమే తెచ్చుకుంది. సాధారణ మెజారిటీ 233 స్థానాలను ఏ పార్టీ కూడా గెలుచుకోలేకపోయింది. ఇరవై ఎనిమిది సీట్లు తెచ్చుకున్న డిపిపి కింగ్‌మేకర్‌గా మారిందని చెబుతున్నారు. దీంతో మరోసారి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడటం లేదా పార్టీలలో చీలిక అనివార్యంగా కనిపిస్తోంది. మద్దతు కూడగట్టేందుకు వివిధ పార్టీలతో ప్రధాని షిగెరు షిబా మంతనాలు జరుపుతున్నాడు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని పాలకపార్టీ పెద్దలు పెద్ద మొత్తంలో విరాళాల వసూలు, వాటిలో కొంత నొక్కేయటం వంటి విమర్శల సునామీలో పాలకపార్టీ ఓడిపోయింది. ఎల్‌డిపి జపాన్‌లో అవినీతికి పెట్టింది పేరు, అయినప్పటికీ అక్కడి ఓటర్లు దానికి దశాబ్దాల పాటు పట్టం కడుతూనే ఉన్నారు. ఈసారి ఓడించారంటే వారి సహనానికి అవినీతి పరులు పరీక్ష పెట్టినట్లుగా కనిపిస్తోంది. పాలకపార్టీకి చెందిన మాజీ ప్రధానులు షింజో అబే, ఫుమియో కిషిడాతో సహా 82 మంది ఎంపీలు స్వంత ఖాతాలకు నిధులు మళ్లించుకున్నట్లు విమర్శలొచ్చాయి. దీనికితోడు ఆర్థిక మాంద్యంతో దేశం కొట్టుమిట్టాడుతున్నది. దాన్నుంచి బయటపడవేసే మార్గం కనిపించటం లేదు. ఇవన్నీ పాలకపార్టీ, దాని మిత్రపక్షాన్ని దెబ్బతీశాయి. అవినీతి ఆరోపణలు ఉన్నవారిని దూరంగా పెడతామని చెప్పినప్పటికీ కొద్దిమందినే పోటీ నుంచి తప్పిం చటం, ఎక్కువమందికి నిధులు కూడా సమకూర్చారనే విమర్శలు వెల్లువెత్తాయి. జనంలో అనుమానం, ఆగ్రహం తమను దెబ్బతీశాయని ప్రధాని షిబా చెప్పాడు. అవినీతి ఆరోపణల పూర్వరంగంలో ఆగస్టు నెలలో కిషిడా రాజీనామా చేయగా అధికారానికి వచ్చిన షిబా మరుసటి నెలలోనే పార్లమెంటును రద్దు చేసి మధ్యంతర ఎన్నికలకు తెరతీశాడు. అయినప్పటికీ ఫలితం దక్కలేదు. 1955 నుంచి వరుసగా గెలుస్తున్న ఎల్‌డిపి 2009లో ఒకసారి ఓడిపోయింది. తిరిగి ఇప్పుడు మెజారిటీని కోల్పోయింది. ఎల్‌డిపి మిత్రపక్షం కొమిటో పార్టీ బలం 32 నుంచి 24కు పడిపోయింది. అయితే రెండూ కలిసినప్పటికీ 215 మాత్రమే, మరో పద్దెనిమిది సీట్లు అవసరం. పార్లమెంటును నవంబరు 26వ తేదీలోగా సమావేశపరచాల్సి ఉంది, పదకొండవ తేదీన బలపరీక్ష జరుగుతుందని భావిస్తున్నారు. ఆరోజు జరిగే ఓటింగ్‌లో సంపూర్ణ మెజారిటీ ఎవరికీ రాకపోతే తొలి రెండు స్థానాలలో ఉన్నవారితో రెండోసారి ప్రధాని పదవికి ఓటింగ్ జరుగు తుంది. సంపూర్ణ మెజారిటీ వచ్చినా, రాకున్నా ఎక్కువ ఓట్లు వచ్చిన వారు ప్రధాని అవుతారు. సబ్సిడీలు పెంచాలని, విద్యుత్ బిల్లులు తగ్గించాలనే అజెండాతో ఎన్నికల్లో పోటీచేసిన ఆ పార్టీ నేతలు చర్చలకు సుముఖత వ్యక్తం చేశారు. చర్చలకు సిద్ధపడితే తిరస్కరించాల్సిన కారణం కనిపించటం లేదని, అయితే ఏ అంశాలను చర్చిస్తారన్న దానిమీద ఫలితం ఆధారపడి ఉంటుందని డిపిపి నేత యుచిరో తమాకీ చెప్పాడు. వివిధ పద్దతుల్లో చర్చలు జరుగుతున్నాయన్నాడు. ఎల్‌డిపి పైకి మాత్రం బెట్టు ప్రదర్శిస్తోంది.

రోజూ గంటల తరబడి ఓవర్ టైమ్ చేస్తే తప్ప కార్మికులకు గడవని స్థితి. దీంతో రెండో ప్రపంచ యుద్ధం నాటి నుంచి అలాంటి వాతావరణానికి జనాన్ని అలవాటు చేశారు. దేశం దుస్థితి నుంచి బయటపడాలంటే వ్యక్తిగత జీవి తాలను త్యాగం చేయాలంటూ దేశభక్తి నూరిపోశారు. అయితే జపనీయులు ఎక్కువ గంటలు పనిచేస్తారంటూ ముద్దుపేరు పెట్టి సమర్థించుకుంటారు. అధికపని కారణంగా మరణాలు కూడా అక్కడ సర్వసాధారణమే. వాటిని కరోషీ అంటున్నారు. ప్రతి పదిమందిలో ఒకరు నెలకు 80గంటలు ఓవర్ టైమ్ చేస్తున్నారు. ప్రతి ఐదుగురిలో ఒకరు కరోషీ గుండెపోటు లేదా పని ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకనాటి అద్భుతంగా వర్ణించిన అంశం ఇప్పుడు జాతీయ ఆరోగ్య సమస్యగా మారింది. ఈ పరిస్థితిని మార్చాలని కొందరు డిమాండ్ చేస్తున్నప్పటికీ కార్పొరేట్లు అందుకు అంగీ కరించటం లేదు. ఓవర్ టైమ్ తగ్గించుకొనేందుకు కార్మికులే అంగీకరించటం లేదని, ఏడు గంటలకల్లా ఆఫీసు వదలాలని బలవంతం చేయాల్సి వస్తోందని కొన్ని సంస్థలు చెప్పుకుంటాయి. పనిఒత్తిడితో 2015లో ఆత్మహత్య



చేసుకున్న 24 ఏండ్ల తకహషి ఉదంతం దేశ వ్యాపితంగా తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది. తాను రోజుకు 20గంటలకు పైగా పనిచేస్తున్నానని, ఎందుకు జీవిస్తున్నానో అర్థం కావటం లేదని ఆమె ట్వీట్ చేసింది. ఆ తరువాత 50మందికి పైగా సిబ్బంది ఉన్న

> పాలకపార్టీ నిధుల కుంభకోణం గురించి కమ్యూనిస్టు పార్టీ, పార్టీ పత్రిక అకహటా పెద్ద ఎత్తున ప్రచారం చేశాయి. ఎన్నికల్లో ఇవి ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. వివిధ అంశాలపై విబేధాల కారణంగా ప్రతిపక్ష పార్టీల మధ్య సర్దుబాటు సాధ్యం కాలేదు. అనేక చోట్ల పరస్పరం పోటీపడ్డాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న అధికార పార్టీ అభ్యర్థులున్న చోట ప్రతి పక్షాల తరఫున ఒకే అభ్యర్థిని నిలపాలన్న ప్రతిపాదనను కమ్యూనిస్టు పార్టీ తిరస్కరించింది. భద్రతా చట్టాల రద్దు తదితర అంశాలపై ఏకాభిప్రాయం అవసరమని పేర్కొన్నది. అయితే రాజధాని టోకియో వంటి కొన్ని చోట్ల కమ్యూనిస్టు పార్టీ ప్రతిపక్ష అభ్యర్థులను బలపరిచింది. ఒకినావా నియోజకవర్గంలో ఉన్న అమెరికా మిలిటరీ కేంద్రాన్ని ఎత్తివేయాలని కోరుతున్న శక్తులన్నీ అక్కడ కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి అకామైన్‌ను బలపరచగా పాలక పార్టీపై విజయం సాధించాడు.

సంస్థలన్నీ స్వచ్ఛందంగా ఏడాదికి ఒకసారి తమ సిబ్బంది మానసిక ఆరోగ్య పరీక్షలు చేయించి నివేదికలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేయాల్సి వచ్చింది. అయితే ఎక్కువ కంపెనీలు తప్పుడు నివేదికలిచ్చినట్లు తేలింది. కార్మికులు నిజాలను దాస్తున్నట్లు కంపెనీలు చేతులు దులుపుకున్నాయి. అబెనోమిక్స్ పేరుతో మాజీ ప్రధాని షింజో అబె అనుసరించిన విధానాలు స్టాక్‌మార్కెట్లో మదుపు చేసిన వారికి లాభాలు తెచ్చాయి తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనమూ చేకూరలేదు. దీనికితోడు ద్రవ్యోల్బణం, కరెన్సీ విలువ దిగజారుడు, నిరుద్యోగ సమస్య కూడా తోడుకావటంతో కార్మికవర్గం ఆగ్రహించింది.

ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగిలినప్పటికీ తన పదవికి ఎలాంటి ఢోకా లేదని ప్రధాని షిగెరు షిబా చెప్పారు. ఏ పార్టీ లేదా కూటమికీ మెజారిటీ లేనందున ఎన్నికలు జరిగిన 30రోజుల్లోగా తమ బలాన్ని నిరూపించుకోవాల్సి ఉంటుంది. ప్రతిపక్షాలకు అంత బలం లేనందున మైనారిటీ ప్రభుత్వాన్ని ఎల్‌డిపి కొనసాగించ గలదని కొందరు భావిస్తున్నారు. ఇషిబా రెండవసారి మంత్రివర్గాన్ని ఏర్పాటుచేస్తే సరిలేకుంటే రెండో ప్రపంచ యుద్ధం తరువాత అతి తక్కువ రోజులు అధికారంలో ఉన్న ప్రధానిగా చరిత్రకు ఎక్కుతాడు. రెండో పెద్ద పార్టీగా అవతరించిన కానిస్టిట్యూషనల్ డెమోక్రటిక్ పార్టీ తన బలాన్ని 96 నుంచి 148కి మాత్రమే పెంచుకుంది. ఎల్‌డిపిలో మాజీ ప్రధాని షింజో అబే వర్గం ప్రస్తుత ప్రధాని షిబా పట్ల సానుకూలంగా లేదని, అధికార పార్టీలో చీలిక రావచ్చుని కూడా జోస్యం చెబుతున్నారు. వచ్చే ఏడాది జూలైలో ఎగువ సభ ఎన్నికలు జరగాల్సి వుంది. జపాన్ మిలిటరీ పాత్రను పెంచేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ తొమ్మిదిని సవరించాలని ఎల్‌డిపి ఎప్పటి నుంచో చెబుతున్నది. తద్వారా ప్రపంచ మార్కెట్లలో తనవంతు వాటాను పొందవచ్చని జపాన్ పాలకవర్గం భావిస్తున్నది. చైనాకు వ్యతిరేకంగా అమెరికా ప్రతిపాదిస్తున్న "ఆసియన్ నాటో" కూటమికి నాయకత్వం వహించాలని అది భావిస్తున్నది. అయితే అలాంటి సవరణను కమ్యూనిస్టు పార్టీతో సహా ప్రధాన ప్రతిపక్షాలన్నీ వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పుడు పాలక కూటమి మైనార్టీలో పడినందున ఆ అజెండాను పక్కన పెట్టవచ్చు. అమెరికాతో అంతకంతకూ దగ్గర అవుతూనే చైనాతో సంబంధాలను విడగొట్టుకొనేందుకూ జపాన్ పాలకవర్గం సిద్ధం కావటం లేదు. ఎందుకంటే చైనాతో వాణిజ్యం వారికి ఎంతో అవసరం. ఎన్నికలు జపాన్ అంతర్గత వ్యవహారమని తాము దాని గురించి చెప్పాల్సిందేమీ లేదని చైనా ముక్తసరిగా వ్యాఖ్యానించింది. ప్రతిపక్షాల్లో 148 సీట్లు తెచ్చుకున్న సిడిపి, 38, 28 చొప్పున సీట్లు పొందిన జెఐపి, డిపిపి పార్టీలు తాము చేతులు కలిపే అవకాశం లేదని అంశాల వారీగా ప్రభుత్వానికి మద్దతు లేదా వ్యతిరేకతను వెల్లడిస్తామని పేర్కొన్నాయి. అయితే స్వతంత్రులు, చిన్న పార్టీలను కలుపుకొని ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశమూ లేకపోలేదని భావిస్తున్నవారూ ఉన్నారు. అది జరగకపోతే మైనార్టీ ఎల్‌డిపి కూటమి అధికారంలో కొనసాగే అవకాశం ఉంది. అయితే ఎల్‌డిపిలోనే కుమ్ములాటలతో కొత్త నేత

> రోజూ గంటల తరబడి ఓవర్ టైమ్ చేస్తే తప్ప కార్మికులకు గడవని స్థితి. దీంతో రెండో ప్రపంచ యుద్ధం నాటి నుంచి అలాంటి వాతావరణానికి జనాన్ని అలవాటు చేశారు. దేశం దుస్థితి నుంచి బయటపడాలంటే వ్యక్తిగత జీవి తాలను త్యాగం చేయాలంటూ దేశభక్తి నూరిపోశారు. అయితే జపనీయులు ఎక్కువ గంటలు పనిచేస్తారంటూ ముద్దుపేరు పెట్టి సమర్థించుకుంటారు. అధికపని కారణంగా మరణాలు కూడా అక్కడ సర్వసాధారణమే. వాటిని కరోషీ అంటున్నారు. ప్రతి పదిమందిలో ఒకరు నెలకు 80గంటలు ఓవర్ టైమ్ చేస్తున్నారు. ప్రతి ఐదుగురిలో ఒకరు కరోషీ గుండెపోటు లేదా పని ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకనాటి అద్భుతంగా వర్ణించిన అంశం ఇప్పుడు జాతీయ ఆరోగ్య సమస్యగా మారింది.

ముందుకొచ్చినా ఆశ్చర్యం లేదు. ఏది జరిగినా అస్థిరత కత్తి వేలాడుతూనే ఉంటుంది. లాబీల బేరమాడే శక్తి పెరుగుతుంది. ఎవరు అధికారానికొచ్చినా అటు కార్మికవర్గం-ఇటు కార్పొరేట్ వర్గమూ తమ సంగతేమిటని పాలకుల మీద ఒత్తిడి పెంచుతాయి. తక్షణ సవాళ్లుగా ఆర్థికాంశాలే ఉంటాయని జపనీస్ బిజినెస్ ఫెడరేషన్ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

అవినీతిపరులుగా ముద్రపడిన కొందరిని పక్కనపెట్టి ఓటర్లను సంతుష్టీకరించేందుకు షిబా ప్రకటించినప్పటికీ ఎక్కువమందికి పెద్దపీట వేయటంతో ఓటర్లు అతని నాయకత్వాన్ని విశ్వసించలేదు. అందరి మాదిరే అని భావించారు. అవినీతి నిరోధానికి కొత్తగా తీసుకున్న చర్యలేవీ ఓటర్లకు కనిపించలేదు. వారి ఆగ్రహాన్ని పసిగట్టటంలో ఎల్‌డిపి నాయకత్వం విఫలమైంది. పాత ముఖాలనే షిబా కూడా మంత్రులుగా తీసుకున్నాడు. కార్పొరేట్ కంపెనీల నుంచి విరాళాలు తీసుకోవటాన్ని గట్టిగా సమర్థించాడు. పాలకపార్టీకి వస్తున్న రాబడిలో 60శాతం వరకు కార్పొరేట్ విరాళాలే ఉన్నాయి. వాటి నిషేధం పగటి కల అన్నాడు. ఓటర్లు ఎన్నికల పట్ల ఆసక్తి కోల్పోయినట్లు కేవలం 53.85శాతం మాత్రమే పోల్ కావటం తెలుపుతున్నది. గత ఎన్నికలతో పోలిస్తే 2.08శాతం తక్కువ. రెండో ప్రపంచ యుద్ధం తరువాత ఇంత తక్కువమంది పాల్గొనటం ఇది మూడవసారి. జపాన్‌లో రెండు రకాల నియోజకవర్గాలు ఉన్నాయి. మొత్తం 465కు గాను 289 సీట్లలో నియోజకవర్గాల ప్రాతిపదికన ప్రతినిధులు ఎన్నికవుతారు. 176 చోట్ల ఆయా పార్టీలకు వచ్చిన ఓట్ల దామాషా ప్రకారం సీట్లను కేటాయిస్తారు. నియోజకవర్గాలలో డబ్బున్న పార్టీలు తప్ప మరొకరు పోటీపడలేరు. కమ్యూనిస్టు పార్టీ గెలిచిన ఎనిమిదింటిలో ఒకటి మాత్రమే నియోజకవర్గాల జాబితా నుంచి ఉంది. పార్టీ గతంకంటే రెండు సీట్లను, 7.25 నుంచి 6.16శాతానికి ఓట్లను కోల్పోయింది. సింగిల్ సీటు నియోజకవర్గాలలో కమ్యూనిస్టులు 213 చోట్ల పోటీ చేశారు. పాలకపార్టీ నిధుల కుంభకోణం గురించి కమ్యూనిస్టు పార్టీ, పార్టీ పత్రిక అకహటా పెద్ద ఎత్తున ప్రచారం చేశాయి. ఎన్నికల్లో ఇవి ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. వివిధ అంశాలపై విబేధాల కారణంగా ప్రతిపక్ష పార్టీల మధ్య సర్దుబాటు సాధ్యం కాలేదు. అనేక చోట్ల పరస్పరం పోటీపడ్డాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న అధికార పార్టీ అభ్యర్థులున్న చోట ప్రతి పక్షాల తరఫున ఒకే అభ్యర్థిని నిలపాలన్న ప్రతిపాదనను కమ్యూనిస్టు పార్టీ తిరస్కరించింది. భద్రతా చట్టాల రద్దు తదితర అంశాలపై ఏకాభిప్రాయం అవసరమని పేర్కొన్నది. అయితే రాజధాని టోకియో వంటి కొన్ని చోట్ల కమ్యూనిస్టు పార్టీ ప్రతిపక్ష అభ్యర్థులను బలపరిచింది. ఒకినావా నియోజకవర్గంలో ఉన్న అమెరికా మిలిటరీ కేంద్రాన్ని ఎత్తివేయాలని కోరుతున్న శక్తులన్నీ అక్కడ కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి అకామైన్‌ను బలపరచగా పాలక పార్టీపై విజయం సాధించాడు.

మెయిల్ @ నవతెలంగాణ

బాల్య వివాహాలను అరికట్టాలి

దేశంలో బాల్య వివాహాలను అరికట్టడానికి చేస్తున్న ప్రయత్నాలు నేటికీ ఫలించడం లేదు. బాల్య వివాహాల నిరోధ చట్టం ఉన్నా, వాటిన అరికట్టేందుకు ఎన్ని విధానాలు రూపొందించినా, సామాజిక అవగాహనా కార్యక్రమాలు చేపట్టినా ఫలితం లేదంటే ఇది ముమ్మాటికీ పాలకుల నిర్లక్ష్యమే. ఎందుకంటే జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ 2023-24లో విడుదల చేసిన నివేదికను చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఈ ఏడాది దేశంలో దాదాపు పదకొండు లక్షల మంది మైనర్‌లకు వివాహాలు జరిపినట్టు నివేదిక తెలిపింది. ఈఏడాది ముగియడానికి మరో రెండు నెలల సమయం కూడా ఉన్నది. అంటే ఈ కాలంలో మరెన్ని వివాహాలు జరుగుంటాయో చెప్పనక్కర్లేదు! ఈ నేపథ్యంలో రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు బాల్య వివాహాలను నిరోధించేందుకు గాను సుప్రీంకోర్టు కొన్ని మార్గదర్శకాలను సూచించింది. ప్రతి జిల్లాకు బాల్య వివాహాల నిరోధక అధికారి ఉండాలని, మైనర్ వివాహం జరగబోతుందన్న విషయం తెలిసినా, అనుమాన మొచ్చినా పోలీసులు, అధికారులు, కలెక్టర్లు జోక్యం చేసుకో వాలని ఆదేశించింది. ముఖ్యంగా సామూహిక వివాహాలు జరిగే శుభ దినాలలో, జ్యుడీషియల్ మేజిస్ట్రేట్లు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరింది.

ఎవరైనా బాల్యవివాహాన్ని చేయడం, లేదా ప్రోత్సహించడం, నిరోధించకపోవడం, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకపోవడం చేస్తే గనుక విచారణ ద్వారా చర్యలు చేపట్టాలని పేర్కొంది. అయితే ఇన్ని కఠినమైన నిబంధనలు, పర్యవేక్షించే అధికారులు ఉన్నప్పటికీ బాల్య వివాహాలు ఆగకపోవడం విచారించదగ్గ అంశం. ఇది కచ్చితంగా అధికార యంత్రాంగం పట్టించుకోక పోవడం వల్లేనని విమర్శలు కూడా వ్యక్తమవు తున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో మైనర్ వివాహాల రేటు అత్యధికంగా ఉందని నివేదిక ద్వారా తెలిసింది. ఇది బాల్య వివాహాల నిషేధ చట్టం- 2006 వైఫల్యాల్ని ఎత్తిచూపుతున్నది. దీనికి ప్రధానమైన కారణం, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక స్తోమత లేని తల్లిదండ్రులు తమ కూతుళ్లను చదివించలేకవడం, ప్రాథమిక విద్య తర్వాత స్కూల్ మాన్పించడం, ఉన్నత విద్యకు ఇతర ప్రాంతాలకు పంపేందుకు సుముఖంగా లేకపోవడం, అలాగే ఆడపిల్లలకు బయట భద్రతలేని పరిస్థితులు ఉండటం బాల్య వివాహాలకు తోడవుతున్నాయి. ఈ నేపథ్యంలో బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని మరింత పటిష్టం చేయాలని సుప్రీంకోర్టు చెప్పింది. కానీ దాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉంది. బాల్యవివాహాలు పెరుగుతున్న సందర్భంగా పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వాలు బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలి. అలాగే గ్రామీణ ప్రాంతాల నుంచి మొదలుకుని పట్టణాల వరకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను తీసుకెళ్లి బాల్య వివాహాలు ఎలాంటి నష్టాన్ని కలగజేస్తాయో వివరించగలగాలి.

- ఆర్.సి.ఆర్

కేంద్రం అనాలోచిత విధానం 'అప్రెంటీస్‌షిప్'




జి.తిరుపతయ్య
9951300016

తేనె పూసిన విధానాలతో కేంద్ర ప్రభుత్వం భారత ఉపాధి ఆశవాహుల గొంతుకోసే ప్రయత్నాలకు అధికారికంగా శంకుస్థాపన చేసింది. పాపం నిరుద్యోగులు!! అశనిపాతంగా పరిణమించనున్న అప్రెంటీస్‌షిప్ విధానాన్ని పసిగట్టలేనంతగా కేంద్రం తన పాచికను విసిరింది. ఇది కార్పోరేట్ కంపెనీల దోపిడీకి అధికారిక రహదారి. అప్రెంటీస్‌షిప్ విధానాల ద్వారా నిరుద్యోగ సమస్యను ఎదుర్కోవాలని కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనల ద్వారా జరుగుతున్న ప్రయత్నాలు విషపూరిత ఫలితాలను ఇవ్వనున్నాయి. ఈ అప్రెంటీస్‌షిప్ ప్రతిపాదనలపై కనీసం మాట వరుసకైనా కేంద్ర కార్మిక సంఘాలతో చర్చించకపోవడం సంఘాలపై కేంద్రానికున్న నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం. అప్రెంటీస్‌షిప్ నియామకాలపై కేంద్రం మార్గదర్శకాలను విడుదల చేయడం, అనేక కంపెనీలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని అవకాశవాదానికి పాల్పడటం చకచకా జరిగిపోతున్నాయి. ఈ అప్రెంటీస్‌షిప్ విధానం కొనసాగితే ఎగువ మధ్య తరగతి మధ్య తరగతిగా, మధ్య తరగతి పేదలుగా క్షీణించిపోయే ప్రమాదమున్నది.

కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం జూలై 22న ప్రస్తుత ఆర్థిక ఏడాది పూర్తి కాలపు బడ్జెట్‌కు ముందస్తుగా అందించే ఆర్థిక సర్వేను పార్లమెంటుకు సమర్పించింది. ఆ సందర్భంగా భారతదేశంలో నిరుద్యోగం పెరగడానికి ప్రధాన కారణాలు రెండు అని పేర్కొన్నది. అందులో ఒకటి, భారత యువత నైపుణ్యలేమితో బాధపడుతున్నదని; రెండవది పెరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అని తెలిపింది. అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఎదుర్కోవడానికి, నైపుణ్యలేమిని కూడా అధిగమించడానికి స్కిల్‌ఇండియా పేరు మీద యువకులలో నైపుణ్యాన్ని పెంపొందించే దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టాలని, దానికోసం ప్రత్యేకమైనటువంటి మంత్రిత్వశాఖను కూడా ఏర్పాటు చేసింది. జూలై 23వ తారీఖున ప్రవేశపెట్టిన పూర్తి సమగ్ర బడ్జెట్‌లో ఈ నిరుద్యోగాన్ని ఎదుర్కోవడానికి కొన్ని ప్రతిపాదనలు చేశారు. అవి ఏమంటే, నైపుణ్యాభివృద్ధి కోసం గుర్తించబడినటువంటి 500 కంపెనీలలో ట్రెయినింగ్ ఇచ్చి, ఆ తర్వాత నియామకాలు చేపట్టాలని. అంతేకాకుండా కంపెనీలు కొత్త నియామకాలు చేపడితే కేంద్రం ప్రోత్సాహకంగా ప్రతినెలా రూ.3వేలు ప్రతి ఉద్యోగికి అలా 24 నెలల పాటు చెల్లిస్తుంది. ఇలా చెల్లించడానికి కొలమానంగా పీఎఫ్ అకౌంట్‌లో నమోదు కాబడినటువంటి పేర్లను ఆధారం చేసుకుంటారు. ఇవన్నీ కూడా చాలా ఆహ్వానించదగిన ప్రతిపాదనలే. గతేడాది పారిశ్రామికవేత్తలంతా కలిసి ఈ దేశంలో నిరుద్యోగానికి కారణం యువతలో కొరబడినటువంటి నైపుణ్య మని కూడా చెప్పడం జరిగింది. అదే సందర్భంగా అనేక స్వచ్ఛంద సంస్థలు ఇచ్చినటువంటి రిపోర్టు చెప్పిందేమంటే "దేశంలోని 14 నుండి 18 ఏండ్ల వయసు కలిగిన విద్యార్థులలో 42 శాతం మంది కనీసం రెండో తరగతికి సంబంధించిన సాధారణ లెక్కలు కూడా చేసే స్థితిలో లేరు" అని. ఇది భారత విద్యా విధానంలోని లోపాల్ని స్పష్టం చేసింది. విద్యా విధానాల్లో జరగవలసినటువంటి మార్పులకు ఇవి హెచ్చరికగా కూడా గుర్తుచేసింది.

ఇక పర్మినెంట్ ఉద్యోగాలు లేనట్టే!

పై విషయాల్ని మనం గమనించి అర్థం చేసుకున్నది ఏమిటంటే? నిరుద్యోగం హెచ్చుస్థాయిలో ఉన్నది. అదే సందర్భంలో నైపుణ్య యువకుల కొరత కూడా ఉన్నది. ఈ రెండింటిని తదనిగుణంగా (సైమల్టేనియస్)గా మనం పరిష్కరించాలి. అయితే రోగనిర్ధారణ సరిగ్గా చేసినటువంటి కేంద్రం పరిష్కారాన్ని మాత్రం తిరోగమన ఫలితం ఇచ్చేలా చూపిస్తున్నది. నైపుణ్యాభివృద్ధి జరిగిన తర్వాత ఉద్యోగాల కల్పన చేయాలన్న ఆలోచన నుంచి పుట్టినదే అప్రెంటీస్‌షిప్. దీని ద్వారా కంపెనీలు నిరుద్యోగులను చేర్చుకోవాలనే ప్రతిపాదన. ఈ ప్రతిపాదనకు అంకురార్పణ చేసి కేంద్రం సరాసరి కంపెనీలను ఆదేశించడంతో ఇప్పుడు కంపెనీలన్నీ ఉద్యోగాల కల్పన పక్కన పెట్టేసి అప్రెంటీస్‌షిప్ పేరుపైన నిరుద్యోగులను ఏడాది కాలానికి కేవలం రూ.11,500తో నియమించుకుంటున్నాయి. దీని ద్వారా ఏడాది కాలం పాటు ఆ నిరుద్యోగి గొడ్డుచాకిరి చేసి ఆ తర్వాత తిరిగి ఇంటికెళ్లాల్సిందే. మళ్లీ సదరు అప్రెంటీస్‌షిప్ వాళ్లని కొనసాగిస్తారా, కొనసాగించరా? ఇలాంటి వివరాలు లేవు. గత రెండేండ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా తీసుకొచ్చిన 'అగ్నివీర్' అనే మిలిటరీ నియామకాల పథకానికన్నా ఇది అత్యంత దుర్మార్గమైనది. పర్మినెంట్ ఉద్యోగాల కల్పనకు చరమగీతం పాడి కేవలం అప్రెంటీస్‌షిప్‌ల ద్వారా అత్యధిక పనిని పూర్తి చేయించుకోవాలని ప్రయివేటురంగ పెట్టుబడిదారులకు ఇది మంచి అవకాశాన్ని కూడా ఇస్తోంది.



> నైపుణ్యాభివృద్ధి జరిగిన తర్వాత ఉద్యోగాల కల్పన చేయాలన్న ఆలోచన నుంచి పుట్టినదే అప్రెంటీస్‌షిప్. దీని ద్వారా కంపెనీలు నిరుద్యోగులను చేర్చుకోవాలనే ప్రతిపాదన. ఈ ప్రతిపాదనకు అంకురార్పణ చేసి కేంద్రం సరాసరి కంపెనీలను ఆదేశించడంతో ఇప్పుడు కంపెనీలన్నీ ఉద్యోగాల కల్పన పక్కన పెట్టేసి అప్రెంటీస్‌షిప్ పేరుపైన నిరుద్యోగులను ఏడాది కాలానికి కేవలం రూ.11,500తో నియమించుకుంటున్నాయి. దీని ద్వారా ఏడాది కాలం పాటు ఆ నిరుద్యోగి గొడ్డుచాకిరి చేసి ఆ తర్వాత తిరిగి ఇంటికెళ్లాల్సిందే. మళ్లీ సదరు అప్రెంటీస్‌షిప్ వాళ్లని కొనసాగిస్తారా, కొనసాగించరా? ఇలాంటి వివరాలు లేవు. గత రెండేండ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా తీసుకొచ్చిన 'అగ్నివీర్' అనే మిలిటరీ నియామకాల పథకానికన్నా ఇది అత్యంత దుర్మార్గమైనది.

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కన్నా ప్రమాదం

అప్రెంటీస్‌షిప్ చట్టం 1961ను ఉటంకిస్తూ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వమే సరాసరి కంపెనీలకు అవకాశం కల్పించడంతో కంపెనీలన్నీ ఎగిరి గంతేసి వేలమందిని అప్రెంటీస్‌షిప్‌లుగా నియమించుకోవడానికి సిద్ధమయ్యారు. సదరు చట్టం ప్రకారం అప్రెంటీస్‌షిప్‌లందరికి పర్మినెంట్ ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుంది. కానీ ఇప్పుడు ప్రతిపాదించిన ఈ అప్రెంటీస్‌షిప్‌నియామకాలలో అలాంటి వెసులుబాటు గాని లేదా నిర్బంధంగాని ఎక్కడ పేర్కొనలేదు. ఈ ఏడాది అక్టోబర్ మూడు నుండి అక్టోబర్ 13 వరకు గడువు విధిస్తూ కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా దాదాపు 300కు పైగా కంపెనీలు వేల మందిని అప్రెంటీస్‌షిప్‌లుగా చేర్చుకోవడానికి ఆహ్వానాలు పలికాయి. ఈ అప్రెంటిసులకు ఇచ్చే ట్రెనింగు కన్నా వారి ద్వారా పూర్తి చేయించుకనే పని కచ్చితంగా ఎక్కువ మోతాదులోనే ఉంటుంది. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానాల కన్నా అప్రెంటీస్‌షిప్ విధానం అత్యంత ప్రమాదకరమైనదే కాదు నష్టదాయకమైనది కూడా. ప్రభుత్వరంగ బ్యాంకు కెనరా బ్యాంకు 3వేల మందిని అప్రెంటీస్‌షిప్‌లుగా తీసుకోవడానికి జాతీయ స్థాయిలో నోటిఫికేషన్ జారీ చేసింది. వారికి నెలకు రూ.15వేల పారితోషికాన్ని ప్రకటించింది. ఇందులో కేంద్రం నుండి నెలకు 4500 నేరుగా అప్రెంటిస్ ఖాతాకి జమ అవగా, మిగతా 10,500 బ్యాంకు చెల్లిస్తుంది.

పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమేనా?

ఒక ప్రభుత్వరంగ బ్యాంకు ఇలా నిరుద్యోగులను వినియోగించుకుంటే ఇక ప్రయివేటు వారి సంగతేంటి? సాధారణంగా అప్రెంటీస్‌షిప్ సేవారంగాల్లో దాదాపు శూన్యమనే చెప్పాలి. ఇవన్నీ పారిశ్రామిక రంగం, నిర్మాణాల కేంద్రాల్లో జరుగుతుంటాయి. అలా కాకుండా నిరుద్యోగులకు ఉపాధి పేరున అప్రెంటీస్‌షిప్ అవకాశాలను అంటగట్టడమంటే వారి ఎదుగుదలను ట్రెనింగుతో సరిపెట్టినట్టే! గుర్తించబడిన టాప్ 500 కంపెనీలు అప్రెంటిషన్లకు 11,500 చెల్లించే విధంగా విధానాలు రూపొందించారు. వీరందరూ ప్రస్తుతం కేంద్ర పెద్దలను సంతృప్తి పరిచే ఆ పనిలో నిమగ్నమయ్యారు. అయితే ఈ కంపెనీలు అప్రెంటీస్‌షిప్ విధానాన్ని అమలు పరిచేందుకు కేంద్రం మరో బొనాంజా కూడా ప్రకటించింది. ప్రతి కంపెనీ కూడా కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (సిఎస్ఆర్) కింద సాలీనా తమ లాభాలలో రెండు శాతం సామాజికాభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందులో భాగంగానే వైద్య విద్యాలయాలు, స్వచ్ఛంద సేవా సంస్థల్లో అలాంటి కార్యక్రమాలు కనిపిస్తుంటాయి. అప్రెంటీస్‌షిప్‌లను నియమించుకునే కంపెనీలు ఈ నిబంధనను పాటించనక్కర్లేదని కేంద్రం మార్గదర్శకాలను విడుదల చేసింది. నామమాత్రంగానైనా కడుపేదలకందే వెసులుబాటు కూడా లేకుండా పోయింది. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానంలో కనీసం స్థిరమైన ఉపాధి అయినా కనిపించేది. అయితే ఇందులో సెమిస్కిల్డ్ ఉపాధిలో నియమితులైన వ్యక్తులు జీవితాంతం అదే పనిలో ప్రమోషన్లు కూడా లేకుండా మగ్గిపోవడం విచారకరం. అయితే ఈ అప్రెంటీస్‌షిప్ విధానంలో అది కూడా లేదు. ఇది ఒకరకంగా నిరుద్యోగ, కార్మికుల శ్రమను దోచి పెట్టుబడిదారులకు లాభాలు కట్టబెట్టేలా కేంద్రం చేసిన కుట్ర!



ఎం.వేణుగోపాల్‌రావును సన్మానిస్తున్న టీజీఈఆర్‌సీ చైర్మెన్, సభ్యులు.

నవంబర్ 5, 6న జరిగే గిరిజన సమ్మేళనంను జయప్రదం చేయండి

- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ధర్మానాయక్, ఆర్. శ్రీరామ్ నాయక్



నవతెలంగాణ-షాద్ నగర్

వచ్చే నెల 5, 6వ తేదీల్లో ఖమ్మంలో జరిగే గిరిజన సమ్మేళనం జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ధర్మానాయక్, ఆర్.శ్రీరామ్ నాయక్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో గిరిజనులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని గిరిజనుల హక్కులను కాపాడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు పది శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్‌లో చేర్చి రాష్ట్రంలోనూ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలిపారు. గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్, హిరునాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 588 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో మొత్తం 588 దరఖా స్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు 221, పంచాయతీ రాజ్, గ్రామీ ణాభివృద్ధి శాఖకు 98, విద్యుత్ శాఖకు 84,రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 55, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 4,ఇతర శాఖలకు 126, దరఖా స్తులు అందాయి. రాష్ట్ర ప్రణా ళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ చిన్నా రెడ్డి, ప్రజా పాలన ప్రత్యేకాధికారి దివ్య ఈ కార్య క్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీక రించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఈ మేరకు సమాచార,పౌరసంబంధాల శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.

డ్రగ్స్ టెస్ట్‌కు మేము సిద్ధం : బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

- ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ సవాల్‌కు ప్రతి సవాల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డ్రగ్స్ టెస్ట్ చేయించుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ సవాల్‌ను స్వీకరిస్తున్నట్టు తెలిపారు. ఎక్కడికి రావాలో చెప్పాలని కోరారు. తమ ఎమ్మెల్యేలతో వస్తామనీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు టెస్టుకు సిద్ధమా అని ప్రశ్నించారు. రెండు పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపీలకు టెస్టు చేస్తే ప్రజలకు నిజం తెలుస్తుందని అభిప్రాయపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. డ్రగ్స్ కేసులో తనను ఇరికించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నించారని ఆరోపించారు. కౌశిక్ రెడ్డి మందు తాగడనే విషయం వారికి తెలియదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్, దుబాయిలో ఏం చేశారో చెప్తే ఇంటికి వెళ్ళలేవని హెచ్చరించారు. డ్రగ్స్ టెస్టులకు రాకపోతే కాంగ్రెస్ నాయకులు వాటిని తీసుకుంటున్నట్టు తాము భావిస్తామని స్పష్టం చేశారు.

గత సర్కార్ హయాంలో భారీగా పెరిగిన విద్యుత్ ఛార్జీలు

- ప్రజలపై రూ.20 వేల కోట్ల భారం


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గడిచిన పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపుతో తెలంగాణలోని అన్ని వర్గాలపై భారం మోపిందని ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. 2015-2016లో డొమెస్టిక్, నాన్ డొమెస్టిక్, అన్ని కేటగిరీల నుంచి విద్యుత్ ఛార్జీల ద్వారా రాష్ట్రంలోని డిస్కంలు (ఎన్పీడీసీఎల్, ఎస్పీడీసీఎల్) రూ.18,845 కోట్లు వసూలు చేశాయని తెలిపింది. 2023-24లో బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి విద్యుత్ ఛార్జీల ద్వారా డిస్కంలకు వచ్చిన రాబడి రూ.43,439 కోట్లు కాగా, ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీల భారం రూ. 24594 కోట్లుగా వెల్లడించింది. ఇందులో పెరిగిన కనెక్షన్లు.. పెరిగిన విద్యుత్ వినియోగం పక్కన పెట్టినా, దాదాపు రూ.20 వేల కోట్ల భారం పడిందని తెలిపింది.. 2015-16లో 5 శాతం, 2016-17లో 8 శాతం, 2022-23లో ఒకేసారి 16 ఛార్జీల పెంపుతో వినియోగదారులపై రూ. 6 వేల కోట్లకుపైగా భారం పడిందని పేర్కొంది. 2020కి ముందు ఫిక్స్ ఛార్జీల ప్రస్తావన లేక పోగా, గృహ వినియోగదారుల నుంచి ఫిక్స్ ఛార్జీలను వసూలు చేయటం మొదలు పెట్టిందని తెలిపింది. బీఆర్ఎస్ ప్రభుత్వం. విద్యుత్ ఛార్జీలు పెంచలేదంటూ ప్రజలను మోసం చేసిందని వివరించింది. పేదలను, మధ్య తరగతి ప్రజలను ఏ ఒక్క వర్గాన్ని కూడా వదిలి పెట్టకుండా గత ప్రభుత్వం ఒక్కో యూనిట్ పై 50 పైసల నుంచి ఒక రూపాయి చొప్పున వడ్డించిందని తెలిపింది. డిస్కంల సంస్థల లాభనష్టాలను వెల్లడించకుండా గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిందని ఆందోళన వ్యక్తం చేసింది.

తెలంగాణ సర్కారుకు వెంకన్న ఆశీస్సులు : మంత్రి కొండా సురేఖ

- కుటుంబ సమేతంగా దర్శించుకున్న మంత్రి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్




తెలంగాణ సర్కారుకు తిరుమల తిరుపతి వెంకన్న ఆశీస్సులుంటాయని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మంగళవారం తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని కుటుంబ సమేతంగా ఆమె దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాధి కారులు తీర్థప్రసాధాలు అందజేసి పట్టువస్త్రాలతో ఆమెను సత్కరించారు. అనంతరం ఆలయం వెలుపల కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. మనవడి పుట్టు వెంట్రుకలు శ్రీవారికి సమర్పించామన్నారు. తన వివాహం సైతం తిరుమలలో జరిగిందని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం మీద స్వామివారి కృప ఉండాలని ప్రార్థించానని తెలిపారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మంత్రి సురేఖతో సెల్ఫీలు దిగారు.

విద్యాసంవత్సరం మరింత ముందుకు

ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలు ఆలస్యం

- నవంబర్ వరకు కొనసాగుతున్న వైనం
- సెప్టెంబర్ నాటికి పూర్తి చేసేలా ప్రణాళిక
- ఉన్నత విద్యామండలి సమాలోచన
- వీసీలతో త్వరలో సమావేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉన్నత విద్యారంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టాలని ఉన్నత విద్యామండలి భావిస్తున్నది. విద్యార్థులు కేంద్రంగా పలు చర్యలు చేపట్టాలని ఆలోచిస్తున్నది. ముఖ్యంగా అందరికీ నాణ్యమైన విద్యను అందించడంతోపాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ప్రణాళిక రూపొందించాలని భావిస్తున్నది. అయితే రాష్ట్రంలో ప్రతి ఏటా జూన్‌లో విద్యాసంవత్సరం ప్రారంభమవుతుంది. జూన్ ఒకటిన జూనియర్ కాలేజీలు, 12న పాఠశాలలు ప్రారంభమవుతాయి. విద్యార్థులకు తరగతులు జరుగుతాయి. కానీ ఉన్నత విద్యారంగానికి సంబంధించి డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ, బీఎడ్, సహా వృత్తి విద్యా కాలేజీలు ఎప్పుడు ప్రారంభమవుతాయో తెలియని పరిస్థితి ఉన్నది. ఎప్‌సెట్, ఐసెట్ సహా పలు ప్రవేశ పరీక్షలను ఏప్రిల్, మేలో నిర్వహించి ఫలితాలను వెంటనే విడుదల చేస్తారు. కానీ ఇంజినీరింగ్ సహా వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ఆలస్యమవుతున్నది. ప్రతిఏటా నవంబర్ వరకు ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతున్నది. లా కోర్సుల ప్రవేశాలు కొన్నిసార్లు డిసెంబర్‌లో కూడా జరుగుతాయి. లా కాలేజీలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) అనుమతులు ఆలస్యం కావడమే ఇందుకు కారణం. దీనివల్ల విద్యాసంవత్సరం ఆలస్యం కావడంతోపాటు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రవేశాల ప్రక్రియ ఆలస్యం కావడానికి స్వస్తి పలకాలని ఉన్నత విద్యామండలి భావిస్తున్నది. ఈ నేపథ్యంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి ప్రవేశాలపై దృష్టిసారించారు. విద్యాసంవత్సరాన్ని మరింత ముందుకు తేవాలని భావిస్తున్నారు. నవంబర్ వరకు ప్రవేశాలను చేపట్టకుండా సెప్టెంబర్ వరకే చేపట్టాలని సమాలోచన చేస్తున్నారు. దానివల్ల విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. ఇంకోవైపు సెమిస్టర్ పరీక్షలు కూడా ఆలస్యం కాకుండా ప్రణాళికా బద్ధంగా జరుగుతాయి. వాటి ఫలితాలు కూడా సకాలంలో విడుదల చేయడానికి వీలు కలుగుతుంది. అందుకే ఉన్నత విద్యారంగంలో ఇంజినీరింగ్ సహా వృత్తివిద్యాకోర్సులతోపాటు డిగ్రీ, పీజీ ప్రవేశాలను త్వరగా చేపట్టేందుకు ఉన్నత విద్యామండలి ప్రణాళిక రూపొందిస్తున్నది. వచ్చే విద్యాసంవత్సరం నుంచే అమలు చేయాలని భావిస్తున్నది. త్వరలోనే విశ్వవిద్యాలయాల ఉపకులపతుల (వీసీ)తో సమావేశాన్ని నిర్వహించే అవకాశమున్నది. వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పకడ్బందీగా అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించాలని ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి సమాలోచన చేస్తున్నారు.

నీట్, జేఈఈ ప్రవేశాలపైనా దృష్టి

దేశంలో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్), ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్‌ఐటీల్లో ప్రవేశాల కోసం జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ రాతపరీక్షలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఏటా నిర్వహిస్తుంది. నీట్, జేఈఈ ప్రవేశాల ప్రక్రియపైనా ఉన్నత విద్యామండలి దృష్టి సారించనుంది. ఆ ప్రక్రియ పూర్తయ్యే వరకు రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ, లా వంటి అన్ని వృత్తి విద్యా కోర్సులకు అనుమతులు తీసుకోవాలని భావిస్తున్నది. జులై, ఆగస్టు, సెప్టెంబర్ నాటికి ఎప్‌సెట్, ఐసెట్, ఈసెట్, ఎడ్‌సెట్, పీజీఈసెట్, పీఈసెట్, లాసెట్ పరీక్షలను పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందిస్తున్నది. పీజీ ప్రవేశాలు చేపట్టాలంటే డిగ్రీ ఫైనల్ సెమిస్టర్ పరీక్షల నిర్వహణ కూడా ఆలస్యమవుతున్నది. ముఖ్యంగా ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల్లో ఎక్కువ మంది విద్యార్థులు చదువుతారు. అందుకే వీసీల సలహాలు, సూచనలు తీసుకోవాలని ఉన్నత విద్యామండలి భావిస్తున్నది. అందులో భాగంగానే త్వరలోనే సమావేశాన్ని నిర్వహించే అవకాశమున్నది.

ప్రవేశాలు ఆలస్యమైతే విద్యార్థులకు నష్టం



ఇంజినీరింగ్ సహా వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ఆలస్యమైతే విద్యార్థులు నష్టపోతారు. విద్యాసంవత్సరం మధ్య వరకు ప్రవేశాలు కొనసాగితే తరగతులు ఎప్పుడు జరుగుతాయి, పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారు, ఫలితాలు ఎప్పుడు ప్రకటిస్తారు. ప్రవేశాలు చేపట్టిన మొదటి విద్యాసంవత్సరం ప్రభావం చివరి ఏడాది వరకు కొనసాగుతుంది. ఆ ప్రభావం విద్యార్థులపై పడుతుంది. అందుకే ప్రవేశాల ప్రక్రియ ఆలస్యం కాకుండా విద్యాసంవత్సరం ప్రారంభంలోనే చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నాయి. కాలేజీలకు రావాల్సిన అనుమతులను ముందే తీసుకోవడానికి ప్రయత్నాలు చేపడతాం. విద్యార్థులకు ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటాం.

\- వి బాలకిష్టారెడ్డి, చైర్మెన్, ఉన్నత విద్యామండలి

మహారాష్ట్రలో ముగ్గురు సీపీఐ(ఎం) అభ్యర్థుల నామినేషన్



నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

మహారాష్ట్రలో మూడు స్థానాలకు సీపీఐ(ఎం) అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇండియా బ్లాక్ (ఎంవీఏ)లో భాగంగా దహను, కల్వాన్, షోలాపూర్ సిటీ సెంట్రల్ నియోజకవర్గాల్లో అభ్యర్థులు పోటీలో నిలిచారు.

దహను (ఎస్టీ) నియోజకవర్గంలో ఇండియా బ్లాక్ పార్టీల నేతృత్వంలో 10,000 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీపీఐ(ఎం) సిట్టింగ్ ఎమ్మెల్యే వినోద్ నికోల్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్ ధావలే, నేతలు కిసాన్ గుజార్, మరియం ధావలే, కిరణ్ గహలా, రడ్కా కలంగ్డా, లక్ష్మణ్ డోంబ్రే, లహనీ దౌదా, సునీతా షింగ్డా, ఎన్సీపీ నేతలు మిహిర్ షా, వరుణ్ పరేఖ్, తన్మయ్ బారి, కాశీనాథ్ చౌదరి, కాంగ్రెస్ నేతలు సంతోష్ మోరే, హఫీజు ఖాన్, సుధాకర్ రౌత్, శివసేన నేతలు అజయ్ ఠాకూర్, సంజయ్ కాంబ్లే, సంజయ్ పాటిల్, ఉజ్వల దామ్షే, కష్టకారి సంఘటన నేతలు బ్రియాన్ లోబో, మధు ధోడి, భారత్ జోడో అభియాన్ నాయకులు రాజు భిసే, రమాకాంత్ పాటిల్ పాల్గొన్నారు.

కల్వాన్ (ఎస్టీ) నుంచి పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జేపీ గవిట్ నామినేషన్ దాఖలు చేశారు.

వేలాది మందితో ర్యాలీ

నాసిక్ జిల్లాలోని కల్వాన్‌లో సుర్గానా తహసీల్‌ల నుంచి వేలాది మంది ప్రజలు, గిరిజన, గిరిజనేతర రైతులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావలే, ఎన్సీపీ లోక్‌సభ ఎంపీ భాస్కర్ భాగారే, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే శిరీష్ కొత్వాల్, శివసేన రూరల్ జిల్లా అధ్యక్షుడు జయంత్ దిండే, ఎన్సీపీ నేత రవీంద్ర దేవ్రే, కాంగ్రెస్ నేత శైలేష్ పవార్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సునీల్ మలుసరే, రాష్ట్ర కమిటీ సభ్యులు సుభాష్ చౌదరి, భికా రాథోడ్, ఇర్ఫాన్ షేక్, ఇంద్రజిత్ గావిత్, ఇంకా సావ్లిరామ్ పవార్, నీలేష్ షిండే పాల్గొన్నారు.షోలాపూర్ కలెక్టరేట్‌కు పార్టీ మాజీ ఎమ్మెల్యే నరసయ్య ఆదాం 12,000 మందికి పైగా కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. బీడీ, పవర్‌లూమ్, నిర్మాణ, రవాణా, అంగన్ వాడీ, ఆశా తదితర రంగాల్లోని కార్యకర్తలు ఉత్సా హంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ నార్కర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎంహెచ్ షేక్, రాష్ట్ర కమిటీ సభ్యులు నసీమా షేక్, నళిని కల్‌బుర్గి, యూసుఫ్ మేజర్, మాజీ మున్సిపల్ కార్పొరేటర్లు కామిని ఆడమ్, వ్యాంకటేష్ కొంగరి, అడ్వకేట్ అనిల్ వాసం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పోరుతోనే తప్పిన కరెంట్ చార్జీల ముప్పు

- ఈఆర్సీ డిస్కంల ప్రతిపాదనలు తిరస్కరించడం అభినందనీయం
- కేసీఆర్ సంస్కరణలతోనే విద్యుత్ వెలుగులు : బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'బీఆర్ఎస్ పోరాటంతోనే ప్రజలకు కరెంట్ చార్జీల పెంపు ముప్పు తప్పింది.. ఇది ముమ్మాటికీ మా పార్టీ విజయమే' అంటూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జీ.జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ సర్కారు విద్యుత్ సంస్కరణలు తెచ్చి వెలుగులు నింపితే, కాంగ్రెస్ సర్కారు కోతలతో ప్రజలను ఆగం చేస్తున్నదని మండిపడ్డారు. మంగళవారం ఈ మేరకు ఆయన హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో విలేకరులతో మాట్లాడారు. కొంతకాలంగా ఈఆర్సీ ఎదుట వాదనలు వినిపించి చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై కరెంట్ భారం మోపకుండా కాపాడుకున్నామని చెప్పారు. కేసీఆర్ నేతృత్వంలో ఏటా 17 నుంచి 18 శాతం ఆదాయం పెంచినట్టు చెప్పారు. కాంగ్రెస్ సర్కారు తెలివి తక్కువ నిర్ణయాలతో పోయిన ఆరు నెలల్లో రాష్ట్ర ఆదాయం రూ. నాలుగు వేల కోట్లు తగ్గిందని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు ఖజానాను దెబ్బతీసి జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. వృద్ధులకు ఇవ్వాల్సిన రూ.నాలుగు వేల పింఛన్, మహిళలకు ప్రతినెలా ఇవ్వాల్సిన రూ. 2500, ఆడబిడ్డల పెండ్లిండ్ల కు ఇవ్వాల్సిన తులం బంగారం కాంగ్రెస్ నాయకులు తమ ఖాతాల్లో వేసుకుంటున్నారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వడ్లకు కూడా బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు కేవలం సన్నాలకే వర్తింపజేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. గుజరాత్‌లో క్వింటాకు రూ. 8వేలకు పైగా కొంటూ, మన పత్తికి మాత్రం కేవలం రూ. 7521 మద్దతు ధర ఇవ్వడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు.సీఎం రేవంత్‌రెడ్డి తన పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకొనేందుకే డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో పండుగలప్పుడు నలుగురు కలిస్తే ఈ ప్రభుత్వం వణికిపోతున్నదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా వడ్లతో పాటు పత్తికి కూడా మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. పండుగల వేళ ప్రజలు ఇండ్లలో దావత్‌లు చేసుకోవద్దా? విందులకు కూడా పర్మిషన్లు తీసుకోవాలా? అంటూ జగదీశ్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

పకడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే

- అన్ని అంశాలనూ చేర్చండి
- సామాజిక, ఆర్థిక కులగణన సర్వేపై డిప్యూటీ సీఎం భట్టి
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లకు దిశానిర్దేశం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి -హైదరాబాద్, మధిర

రాష్ట్రంలో నవంబర్ 6 వ తేదీ నుంచి సామాజిక, ఆర్థిక, కులగణన సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో అన్ని విషయలనూ చేరుస్తామన్నారు. మంగళవారం సచివాలయం కేంద్రంగా జరిగిన కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఖమ్మం జిల్లా నుంచి పాల్గొన్నారు. ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందులో వివిధ జిల్లాల కేంద్రాల నుంచి రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, డి.అనసూయ (సీతక్క), జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయా, ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి కృష్ణభాస్కర్, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ డాక్టర్ ఎస్.హరీష్ తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం మన సమాజంలో సమానత్వాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకుందనీ, ఆ మేరకు రాష్ట్రంలో వివిధ జాతుల సామాజిక, ఆర్థిక, ఆదాయ, విద్యా, రాజకీయ స్థితిగతులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే మనం మన సమాజంలో సమానత్వం కోసం విధానాలను రూపొందించగలమని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో సామాజిక సర్వే గొప్ప లక్ష్యాన్ని సాకారం చేయనుందన్నారు. కలెక్టర్లందరికీ ప్రాధాన్యత ఉన్నదనీ, ఆయా జిల్లాల్లో లక్షలాది మంది ప్రజానీకానికి న్యాయం చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఎన్యూమరేటర్లుగా ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వ్యక్తిగతంగా పర్యవేక్షించించడం, ప్రతి ఎన్యూమరేటర్‌కు ఎన్యుమరేషన్ బ్లాక్ మ్యాప్, గృహ సర్వే షెడ్యూల్, మాన్యువల్ అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. సర్వే షెడ్యూల్‌లో చేర్చబడిన 50 ప్రశ్నలపై ఎన్యూమరేటర్లకు పూర్తి అవగాహన ఉండేలా జిల్లా కలెక్టర్లు వారికి శిక్షణ ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు.

ఎన్యూమరేటర్లు ముందుగా ఇంటి జాబితాలను పూర్తి చేసి, పాఠశాలల వేళల తర్వాత ప్రతిరోజూ ఐదు నుంచి ఏడు ఇండ్లను సందర్శించాలని చెప్పారు. సర్వేలో నిర్వహణను పటిష్టంగా చేపట్టి నాణ్యమైన అవుట్‌పుట్ పొందడానికి అవసరమైన సమయాన్ని కేటాయించాలని కోరారు. ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బందికి ఆకర్షణీయమైన వేతనం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. సర్వేను నిర్వహించడంలో క్షేత్రస్థాయిలో గ్రామాలు, పట్టణాలను సందర్శించాలని కలెక్టర్లను ఆదేశించారు. సర్వే నిర్వహణపై ప్రతి రోజూ పర్యవేక్షక సిబ్బందితో సమీక్ష నిర్వహించాలని చెప్పారు. సర్వే గురించి టామ్ టామ్ బీట్ ద్వారా ప్రతి గ్రామంలో ప్రకటించాలని సూచించారు. సామాజిక కులగణనను ప్రచారం చేయడానికి మీడియాను సమర్థవంతంగా ఉపయోగించు కోవాలని ఉప ముఖ్యమంత్రి కలెక్టర్లను కోరారు.

ప్రభుత్వావసరాలకు వస్త్రాన్ని టెస్కో ద్వారానే కొనాలి

- నేత కార్మికులకు పని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి తుమ్మల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలకు, కార్పొరేషన్లకు, ఇతర సంస్థలకు అవసరమైన వస్త్రాన్ని టెస్కో ద్వారానే తప్పనిసరిగా కొనుగోలు చేయాలని చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో చేనేత, జౌళి శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల నుంచి టెస్కోకు ఇప్పటి వరకు వచ్చిన ఆర్డర్లు, వాటి పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2025-26 సంవత్సరానికి అవసరమగు వస్త్ర ఇండెంట్‌ను టెస్కోకు నవంబర్ 15లోగా సమర్పించాలని వివిధ సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. చేనేత కార్మికుల ఉపాధికి తోడ్పాటు అందించేందుకు కృషిచేయాలని సూచించారు. ప్రభుత్వం నేత కార్మికులకు నిరంతరం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఒకటో నెంబర్ జీవోను తీసుకొచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ జీవో ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలకు, కార్పొరేషన్లకు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలకు అవసరమగు వస్త్రాన్ని తప్పనిసరిగా టెస్కో ద్వారానే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. టెస్కో "నాన్ అవైలబిలిటీ సర్టిఫికెట్" జారీ చేసినప్పుడు మాత్రమే ఇతర సంస్థల నుంచి కొనాలని సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా ఎవరైనా ప్రయివేటు సంస్థల నుంచి కొనుగోలు చేస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. కొన్ని సంక్షేమ శాఖలు ఏటా యూనిఫాం, ఇతర వస్త్ర డిజైన్ల రంగులు మార్చడం వలన సప్లయ్‌లో ఆలస్యం జరుగుతున్న విషయం తన దృష్టికి వచ్చిందనీ, కనీసం ఐదేండ్లకు ఒకసారి డిజైన్ మార్చకుండా స్థిరంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు, 2025-26 సంవత్సరానికి అవసరమగు వస్త్ర ఇండెంట్‌ను టెస్కోకి నవంబర్ 15లోగా ఇవ్వాలని టెస్కో ఎమ్‌డీ, జౌళిశాఖ ప్రధాన కార్యదర్శి శైలజారామయ్యర్‌ను ఆదేశించారు. నేత కార్మికులకు నూలు కొనుగోలు, వస్త్ర ఉత్పత్తి, టెస్కోకి డైయింగ్, ప్రాసెసింగ్‌కు 3 నుంచి 6 నెలల సమయం పడుతుందనీ, ఆరు నెలల ముందే టెస్కోకు ఆర్డరిస్తే సప్లయ్‌లో ఇబ్బందులు రావని తెలిపారు. టెస్కోకు వివిధ సంక్షేమశాఖలు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయా శాఖ అధికారులను కోరారు.

సమగ్ర కుటుంబ సర్వేలో అప్పులపైనే ఫోకస్

- భూముల నుంచి ఉపాధి వరకు వివరాలు సేకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో గతానికి భిన్నంగా కుటుంబం యొక్క ఆర్థిక స్థితిని తెలుసుకునేందుకు అప్పుల వివరాలపై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. కుటుంబానికి ఉన్న అప్పులు, ఏ అవసరం నిమిత్తం తీసుకున్నారు.. ఎక్కడి నుంచి పొందారు.. లాంటి వివరాలతో పాటు వ్యవసాయ అనుబంధ కార్యక్రమాల్లో పాల్గొన్నారా? పశుసంపద వివరాలు, రేషన్ కార్డు నెంబర్, నివాస గృహానికి సంబంధించిన వివరాలు, తాగునీటి వనరులు, వంట కోసం ఉపయోగించే ప్రధాన ఇంధనం లాంటి వివరాలను సేకరించనున్నారు. అలాగే రోజువారి వేతనం, వార్షిక ఆదాయం, పన్ను కడితే వాటికి సంబంధించిన సమచారం, బ్యాంక్ అకౌంట్ డిటెయిల్స్ కూడా తీసుకోనున్నారు.వీటితో పాటు కుటుంబానికి ఉన్న భూముల వివరాలు కూడా ప్రభుత్వం సేకరించనుంది. ధరణి పాస్ బుక్ ఉన్నట్టయితే దాని నెంబర్, ఆ భూమిని ఏ రూపంలో పొందారు, భూమి ఏ రకం సంబంధించిన వివరాలను అధికారులు సేకరించనున్నారు. దీంతో పాటు.. రిజర్వేషన్‌కు సంబంధించిన ప్రయోజనాలు ఇతర వివరాలు సేకరించనున్నారు. కుటుంబ సభ్యుల రాజకీయ నేపథ్యం, వలస కార్మికులుంటే వారి వివరాలు కూడా అధికారులు నమోదు చేయనున్నారు.

ఆయుష్ డైరెక్టరేట్ మంజూరు

- మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆయుష్ డైరెక్టరేట్‌ను మంజూరు చేస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ ఎర్రగడ్డలోని అయుర్వేద మెడికల్ కాలేజీలో నిర్వహించిన 9వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్, వరంగల్‌లోని కాలేజీల్లో ఆయుష్ యూజీ, పీజీ సీట్ల సంఖ్యను పెంచనున్నట్టు చెప్పారు. విద్యార్థుల కోసం కొత్త హాస్టల్ భవనం నిర్మిస్తామనీ, వారం రోజుల్లో విద్యార్థుల ఉపకారవేతనాలను చెల్లించనున్నట్టు వెల్లడించారు స్టైఫండ్ పెంపు అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల ప్రభుత్వం నియమించిన 628 మంది పార్ట్ టైమ్ యోగా ఇన్‌స్ట్రక్టర్లకు అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేసిన మంత్రి, ఇంకా 214 యోగా ఇన్‌స్ట్రక్టర్లను త్వరలో నియమిస్తాని చెప్పారు. యోగా, ఆయు ర్వేదం మతానికి సంబంధించిన అంశాలు కాదనీ, మానవశరీరం, జ్ఞానం, మనస్సుకు సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. వీటిని గ్రామాల్లోకి తీసుకెళ్లాలనీ, వీటి ప్రాముఖ్యతను పిల్లలకు నేర్పించాలనీ, ప్రకృతితో మమే కమై జీవించాలని సూచించారు. వైద్యారోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టీనా జెడ్ చొంగ్తూ మాట్లాడుతూ 421 అయుర్వేద మందిరాల్లో యోగా టీచర్లను నియమించినట్టు తెలిపారు.

ఐకేపీ వీఓఏలకు శ్రీనిధి ప్రోత్సాహకం ఇవ్వాలి

- పెండింగ్ వేతనాలివ్వాలి
- నవంబర్ 11,12 తేదీల్లో

కలెక్టరేట్ల వద్ద 48 గంటల ధర్నాలు : ఎస్వీ.రమ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం వీఓఏలకు శ్రీనిధి ప్రోత్సాహకాలివ్వాలనీ, పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ.రమ కోరారు. ఇవే డిమాండ్లపై నవంబర్ 11,12 తేదీల్లో కలెక్టరేట్ల ఎదుట 48 గంటల ధర్నాలు చేయనున్నట్టు ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కె. రాజ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమ మాట్లాడుతూ..వీఓఏల సమస్యలను పరిష్కరించాలనీ, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విఓఏలకు ఎన్నికల హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలనీ, రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఐడీ కార్డులు, యూనిఫాం ఇవ్వాలని విన్నవించారు. రాజకీయ వేధింపులను అరికట్టాలని కోరారు. వీఓఏల హక్కుల కోసం దశలవారీగా పోరాటాలు చేస్తామని చెప్పారు. నవంబర్ నాలుగో తేదీన మండల సమైక్య ఆఫీసుల వద్ద ధర్నాలు, నవంబర్ 11, 12 తేదీల్లో కలెక్టరేట్ల ఎదుట ధర్నాలకు పిలుపునిచ్చారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే శ్రీనిధి సహాయ నిరాకరణ చేస్తూ ఇతర సమస్యల పరిష్కారం కోసం దశలవారీ పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఓఏల సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ఎం. నగేష్, సుమలత, వెంకటయ్య, రమేష్, జ్యోతి, దుర్గయ్య, రాములు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్‌గా హరీష్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్‌గా డాక్టర్ ఎస్. హరీష్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సమాచార్ భవన్‌లో సమాచార శాఖ అదనపు డైరెక్టర్ నాగయ్య, జెడి జగన్, ఏడీలు యామిని, శ్రీనివాస్, హష్మి తదితరుల సమక్షంలో ఫైలుపై సంతకం పెట్టారు. ఐఏఎస్ అధికారి అయిన హరీశ్ గతంలో పలు జిల్లాల్లో కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం రెవెన్యూ శాఖ సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తూ సమాచార శాఖ కమిషనర్‌గా బదిలీపై వచ్చారు.

కెనడాలో తెలుగు విద్యార్థి ఘనత



హైదరాబాద్: కెనడాలో తెలుగు విద్యార్థి ఘనత సాధించాడు. మానాప్రగడ సాయికృష్ణ సందీప్.. ఏడేండ్ల క్రితం ఇంజనీరింగ్‌లో గీతం యూనివర్సిటీ టాపర్‌గా నిలిచి, విద్య మీద మమకారంతో ఇండి యాలో మంచి ఉద్యోగాన్ని వదులుకుని కెనడాలో మాస్టర్స్ చేయడానికి వెళ్లాడు. వాటర్ లూ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ విభాగంలో చేరాడు. ఫైనల్ ఇయర్‌లో ఆ యూనివర్సిటీ టాపర్‌గా నిలిచాడు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన సందీప్ ఎవరిమీదా ఆధారపడకుండా పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తూ యూనివర్శిటీ టాపర్‌గా నిలవడం దేశానికే గర్వకారణం.

మూసీపై తగ్గేదేలే...

(మొదటిపేజీ తరువాయి)

కొరియలోని సియోల్‌కు పంపుతామని చెప్పారు. మూసీ ప్రక్షాళన వల్ల రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తం 55 కిలోమీటర్ల మేర మూసీని ప్రక్షాళన చేస్తే మరింత అందమైన, అద్భుతమైన నగరంగా హైదరాబాద్ రూపుదిద్దుకుంటుందని చెప్పారు. ఈ ప్రాజెక్టుపై కావాలనే చర్చకు తెరలేపామని అన్నారు. ఈ క్రమంలో మూసీని బాగుచేసే నాయకుడు దొరికాడంటూ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నేతలకు తనను కలిసేందుకు ఇబ్బందిగా ఉంటే మంత్రులు, అధికారులను కలిసి అభిప్రాయాలను చెప్పొచ్చని సూచించారు. మూసీ కోసం భూములిచ్చేవారిని వందశాతం సంతృప్తి పరిచేలా ప్యాకేజీలు ఇస్తామని హామీనిచ్చారు. అంతేతప్ప ప్రజలను కష్టపెట్టి భూములు తీసుకోబోమని భరోసానిచ్చారు. ప్రాజెక్టును ఎన్జీవోలు వ్యతిరేకిస్తే అర్థం చేసుకోవచ్చు, కానీ పదేండ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ఎందుకు వ్యతిరేకిస్తోందో అర్థం కావటం లేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళన లాంటి మంచి పనులకు మీడియా సహకరించాలని కోరారు. ఆ నదీ పరివాహక ప్రాంతంలో వాడపల్లి నుంచి వికారాబాద్ దాకా అవసరమైతే తాను పాదయాత్ర చేపడతానని సీఎం తెలిపారు.

బీఆర్ఎస్ హయాంలోని ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ళ తదితరాంశాలపై విచారణ కొనసాగుతోందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు. అయితే విచారణ సమయంలో కక్ష సాధింపు చర్యలుండబోవని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగానే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ అంశంలో రాజకీయంగా నష్టం జరిగినా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వ్యాఖ్యానించారు. పదేండ్ల కాలంలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాల్జేశారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని తమ ప్రభుత్వం రైతుల రుణాలను మాఫీ చేసిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున్నే జీతాలేస్తున్నామని గుర్తు చేశారు.

జన్వాడ ఫామ్‌హౌస్‌పై బీఆర్ఎస్ కట్టుకథలు చెబుతోందని సీఎం ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. దీపావళి అంటే ఎవరైనా చిచ్చుబుడ్లు కాలుస్తారు, కానీ జన్వాడ ఫామ్‌హౌస్‌లో సారాయి బుడ్లు బయటపడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దావత్ అంటే లైసెన్సు లేని విదేశీ మద్యం బాటిళ్లా? క్యాసినో కాయిన్లా? అని ప్రశ్నించారు. ఏ తప్పూ చేయకపోతే కేటీఆర్ బావ మరిది రాజ్ పాకాల ఎందుకు పారిపోయారు? ముందస్తు బెయిల్‌కు ఎందుకు అప్లై చేశారని నిలదీశారు. గతంలో పోగేసుకున్న అక్రమ సంపాదనతో బీఆర్ఎస్ తన సోషల్ మీడియాలో రాష్ట్ర ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా తమకు మంచే జరిగిందనీ, బీఆర్ఎస్ వల్ల హైడ్రాపై దేశవ్యాప్తంగా చర్చ కొనసాగిందని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత నెలకొందనీ, అంతే తప్ప హైడ్రా వల్ల తెలంగాణలో ఆ రంగం పడిపోలేదని విశదీకరించారు.

గేమ్‌ప్లాన్‌పై నాకు స్పష్టత ఉంది...

తాను ఫుట్‌బాల్ ప్లేయర్‌నంటూ సీఎం ఈ సందర్భంగా చెప్పుకొన్నారు. అందువల్ల ఆటను ఎలా మొదలెట్టాలో, ఎలా ముగించాలో తెలుసునని వ్యాఖ్యానించారు. సినిమాల్లో రాజమౌళి, రామ్‌గోపాల్ వర్మ... ఇద్దరూ అగ్రశ్రేణి దర్శకులు, అయినా ఎవరి స్టైల్ వాళ్లదంటూ చెప్పుకొచ్చారు. అదే మాదిరిగా రాజకీయాల్లో కేటీఆర్ స్టైల్ కేటీఆర్‌ది, తన స్టైల్ తనదని అన్నారు. రాజకీయాల్లో కేసీఆర్ పనైపోయిందని ఎద్దేవా చేశారు. పాలిటిక్స్‌లో ఆయన ఉనికే లేకుండా చేస్తామని హెచ్చరించారు. ఇందుకోసం ఆయన తనయుణ్నే (కేటీఆర్) వాడుకున్నానని అన్నారు. భవిష్యత్‌లో కేటీఆర్‌కు కూడా రాజకీయ భవిష్యత్ లేకుండా చేస్తామనీ, అందుకోసం మాజీ మంత్రి హరీశ్‌ను వాడుకుంటామని తెలిపారు. ఆయన్ను (హరీశ్‌ను) ఎలా వాడుకోవాలో తమకు బాగా తెలుసునంటూ సెటైర్లు విసిరారు. రాజకీయంగా మిగతా వారితో పోలిస్తే తాను చాలా చిన్న వయస్కుడినని, ఇంకా తనకు ఎంతో భవిష్యత్తు ఉందని చెప్పారు. అయితే ముఖ్యమంత్రి కావాలన్న తన కోరిక నెరవేరిందని సీఎం సంతోషం వెలిబుచ్చారు. అంతకు మించిన పెద్ద కోరికలేవీ తనకు లేవన్నారు. ఏ విషయంలోనైనా అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోవాలని భావించటం లేదని తెలిపారు. అందరితోనూ ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తామని సీఎం ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఓఆర్ఆర్- ట్రిపుల్ఆర్‌కు మధ్య

రేడియల్ రోడ్లు

ఆర్అండ్‌బి, హెచ్ఎండీఏ ప్రతిపాదన | 916 ఎకరాల భూమి అవసరం

- ఇప్పటికే ఆర్ఆర్ఆర్‌కు రైతుల నుంచి వ్యతిరేకత
- అయినా వెనుకడుగు వేయని సర్కారు
- రియల్ఎస్టేట్‌కు ఊపు తేవడానికేనా ?



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రెండు ప్రధాన రోడ్లను అనుసంధానం చేయాలంటే రెండు లైన్ల లేన్ రోడ్డు లేదా నాలుగు లేన్ల రోడ్డు సహజంగానే నిర్మించాల్సి ఉంటుంది. కాగా సర్కారు ఔటర్ రింగు రోడ్డు(ఓఆర్ఆర్), రీజనల్ రింగురోడ్డు(ఆర్ఆర్ఆర్)ను కలపడానికి ఏకంగా 300 అడుగుల రేడియల్ రోడ్డు నిర్మించాలని భావిస్తున్నది. ఇది దాదాపు ఔటర్ రింగు రోడ్డు అంత వెడెల్పు ఉంటుంది. అలాగే వ్యవసాయ పొలాల మధ్య నుంచి ఈ రోడ్డును ఏర్పాటు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ట్రాఫిక్‌తోపాటు ఇతర అవసరాల కోసం ఎలాంటి అధ్యయనం లేకుండానే ఈ భారీ రోడ్డును నిర్మించనుండటం గమనర్హాం. ఇది రియల్ ఎస్టేట్‌కు ఊపు తేవడానికా ? హైడ్రా చర్యల నేపథ్యంలో పడిపోతున్న సర్కారీ ఆదాయాన్ని పెంచుకోవడానికా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవు తున్నాయి.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిపాదిత ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టుపై ఇప్పటికే వ్యతిరేకత వ్యక్తమవుతున్న విషయం విదితమే. రెండు భాగాలుగా నిర్మించతలపెట్టిన ఈ రోడ్డుకు సంబంధించి ఉత్తరభాగం అలైన్‌మెంటు ఇప్పటికే ఖరారు కాగా, దీన్ని జాతీయ రహదారుల శాఖ(ఎన్‌హెచ్ఏఐ) ఆధ్వర్యంలో నిర్మించనున్నారు. సుమారు 1000 ఎకరాల భూములు దీనికోసం సేకరించాల్సి ఉండగా, రైతులు మాత్రం వ్యతిరేకిస్తున్నారు. కోర్టులో కేసులు కూడా దాఖలయ్యాయి. దీంతో టెండర్ల ప్రక్రియను సైతం చేపట్టలేని పరిస్థితి నెలకొంది. ఈ తరుణంలో ప్రభుత్వం ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నది. జాతీయ రహదారుల శాఖతో సంబంధం లేకుండా ప్రపంచ బ్యాంకు నిధులతో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఈ రోడ్డు నిర్మాణానికి దాదాపుగా నిర్ణయించినట్టు సమాచారం. ఓ వైపు దక్షిణ భాగం అలైన్‌మెంటు అష్టవంకరలు తిరుగుతూ ఇంకా తుదిరూపు రాని పరిస్థితుల్లో, మరోవైపు ఆర్ఆర్ఆర్‌కు మధ్య తొమ్మిది గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లు నిర్మించాలని ఆర్అండ్‌బీ, హెచ్ఎండీఏ నిర్ణయించి ప్రతిపాదించాయి. ఇందులో ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం-13 నుంచి ఏర్పాటు చేయనున్న రేడియల్ రోడ్డును ఏకంగా 300 అడుగుల వెడెల్పుతో నిర్మించాలని నిర్ణయించడం సర్వత్రా చర్చనీయాంశమవుతున్నది.

ల్యాండ్ పూలింగ్ తరహాలో భూసేకరణ

రెండు దశల్లో అభివృద్ధి చేయనున్న ఈ రేడియల్ రోడ్డు ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీ మీదుగా స్కిల్ యూనివర్శిటీ వరకు సాగనుంది. ఈ మేరకు హెచ్ఎండీఏ ప్రతిపాదించింది. 41.5 కిలోమీటర్ల పొడవైన ఈ రోడ్డు ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెంబరు 13(రావిర్యాల)నుంచి రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్ మండలంలోని ఆకుతోటపల్లి వరకు నిర్మించనున్నారు. ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య ప్రతిపాదిత తొమ్మిది గ్రీన్‌ఫీల్డ్ రోడ్లలో ఇదీ ఒకటి. మొదటి దశలో కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట్ వరకు 18 కిలోమీటర్లమేర దీన్ని నిర్మించనుండగా, మిగిలింది రెండో దశలో పూర్తిచేస్తారు. ఈ రోడ్డు నిర్మాణం కోసం ఆరు మండలాల్లోని 15 గ్రామాల పరిధిలో 916 ఎకరాల భూములు సేకరించాల్సిన అవసరం ఏర్పడుతుందని గుర్తించారు. మహేశ్వరం మండలంలోని కొంగ రఖుర్ద్, కందుకూరు మండల ంలోని లేమూర్, తిమ్మాపూర్, రాచులూర్, గుమ్మడవెల్లె, పంజాగూడ, మీర్‌ఖాన్‌పేట్, కడ్తాల్ మండలంలోని కడ్తాల్, ముద్విన్, ఆమన్‌గల్ మండలంలోని ఆమన్‌గల్, ఆకుతో టపల్లె, యాచారం మండలం లోని కుర్మిద్ద, ఇబ్రహీంపట్నం మండలంలోని ఫిరోజ్‌గూడ, కొంగ రకలాన్ తదితర గ్రామాల పరిధిలో మొత్తం 916 ఎకరాల భూములు సేకరించాలని ప్రణాళికలు రూపొందించగా, ఇందులో 568 ఎకరాలు ప్రయివేటు భూములుగా గుర్తించారు. మిగిలిన భూముల్లో 156 ఎకరాలు టీజీఐఐసీ, 169ఎకరాలు రిజర్వు ఫారెస్టు, 23 ఎకరాలు ప్రభుత్వ అసైన్డ్ భూములు ఉన్నాయి. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో స్పెషల్ టౌన్‌ప్లానింగ్ స్కీమ్ కింద ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో భూములు సేకరించాలని ప్రతిపాదించారు. ఇందులో 60శాతం భూయజమానులకు, 40 శాతం హెచ్ఎండీఏకు భాగం ఉండేలా ప్రతిపాదించారు.

అధ్యయనం చేయరా ?

సహజంగా ఎక్కడైనా రోడ్డు నిర్మించాలంటే ముందుగా సమగ్రంగా ట్రాఫిక్ సమస్యలు, ఇతర అంశాలపై అధ్యయనం చేస్తారు. రానున్న 20-30 ఏండ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రోడ్డును డిజైన్ చేస్తారు. అయితే, ఆర్ఆర్ఆర్ రేడియల్ రోడ్ల విషయంలో ఆర్అండ్‌బీ, హెచ్ఎండీఏ అధికారులే బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

ప్రతిపాదిత రేడియల్ రోడ్డు ముఖ్యాంశాలు

- ఆరు మండలాల్లోని 15 గ్రామాల పరిధిలో 916ఎకరాల భూమిని ఈ రోడు ్డకోసం సేకరించనున్నారు.
- 916 ఎకరాల్లో 568 ఎకరాలు ప్రయివేటువి కాగా, 156 ఎకరాలు టీజీఐఐసీ, 169 ఎకరాలు రిజర్వు ఫారెస్ట్ పరిధిలో ఉన్నాయి.
- రోడ్డుకు ఇరువైపులా నికర అభివృద్ధి ప్రాంతం(నెట్ డెవలపబుల్ ఏరియా) 519 ఎకరాలు ఉండగా, ఇందులో 354 ఎకరాలు రోడ్లు, పార్కులు, ఇతర అవసరాలకు వినియోగించనున్నారు.

రోజూ రెండు స్కూళ్లను సందర్శించాలి

నాణ్యమైన విద్య అందించే బాధ్యత మీదే

- విద్యాభివృద్ధికి కృషిచేసిన ఎంఈవోలకు అవార్డులు : విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మండల విద్యాధికారి (ఎంఈవో) ప్రతిరోజూ రెండు పాఠశాలల చొప్పున సందర్శించాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఆదేశించారు. విద్యార్థుల్లో చదువుతోపాటు సంపూర్ణ మూర్తిమత్వం, వ్యక్తిత్వం పెంపొందేలా వినూత్న కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. పాఠశాలల పర్యవేక్షణ ద్వారా విద్యారంగంలో నాణ్యతను పెంచడంలో కీలకపాత్ర పోషించాలని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో 624 మంది ఎంఈవోలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్రా వెంకటేశం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్కౌట్స్, గైడ్స్ లేదా జూనియర్ రెడ్‌క్రాస్‌లో చేరేలా ప్రోత్సహించాలని చెప్పారు. ప్రతి పాఠశాలలో ఐదు, ఆరు విద్యార్థి క్లబ్బులను ఏర్పాటు చేసి వారు చర్చించుకునేలా పదిమందిలో వేదికపై నిర్భయంగా మాట్లాడేలా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని సూచించారు. మండల స్థాయిలో పనిచేస్తున్న వివిధ శాఖల అధికారులను పాఠశాలకు ఆహ్వానించి వారితో విద్యార్థులకు ఆయా రంగాల పట్ల అవగాహన, స్ఫూర్తిని, ప్రేరణను కలిగించాలని కోరారు. పాఠశాల స్థాయిలో అలవడే క్రమశిక్షణ జీవితాంతం కొనసాగుతుందనీ, విద్యార్థుల్లో క్రమశిక్షణ, సున్నితత్వాన్ని పెంపొందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తే చదువులో వెనుకబడిన విద్యార్థులు కూడా వివిధ రంగాల్లో రాణించగలరనీ, వారిని గుర్తించి అవకాశాలు కల్పించాలని చెప్పారు. దేశంలో అధిక యువ జనాభా ఉందన్నారు. రాబోయే 20 ఏండ్లలో ఆర్థికంగా, సమానత్వ, సమగ్రత, ప్రగతిశీల దేశంగా పరివర్తన చెందడం కోసం విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఎంఈవోలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. వినూత్న ఆలోచనలతో విద్యాభివృద్ధికి కృషి చేసిన ఎంఈ వోలకు రాష్ట్రస్థాయిలో అవార్డులను అందజేస్తామన్నారు. పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖకు ఎంఈవోలు కండ్లు, చెవులు అని చెప్పారు. నాయ కత్వ లక్షణాలతో బృందంగా కలిసి పనిచేయడం ద్వారా మండల విద్యావ్యవస్థకు మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్, లిప్ వంటి గుణాత్మక విద్యా కార్యక్రమాల అమలు ద్వారా నాణ్యత సాధన జరగాలని కోరారు. ఎంఈవోలు అన్ని రంగాల్లో 360 డిగ్రీల పాత్ర పోషించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ (ఏఏపీసీ)కి సంబంధించిన పరిపాలన, నాణ్యత, బాధ్యత, సందర్శన, నివేదికలపై దృష్టిసెట్టాలని అన్నారు. డిసెంబర్ నాలుగున నిర్వహించే న్యాస్‌లో రాష్ట్రస్థాయి మెరుగుదలకు కృషి చేయాలని కోరారు. విద్యాకమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంచడానికి ఎంఈవోలు ముఖ్యపాత్ర పోషించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ జి రమేష్, పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు లింగయ్య, ఉషారాణి, సమగ్ర శిక్ష ఏఎస్పీడీ రాజీవ్, జాయింట్ డైరెక్టర్లు మదన్ మోహన్, వెంకట నర్సమ్మ, సోమిరెడ్డి, ఆర్జేడీలు విజయలక్ష్మి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ సబ్ రిజిస్ట్రార్ అరెస్ట్

14 రోజులు రిమాండ్

నకిలీ పత్రాలతో స్థలం రిజిస్ట్రేషన్‌కు సహకారం

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సికింద్రాబాద్ సబ్ రిజిస్ట్రార్ జ్యోతిని జీడిమెట్ల పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. నకిలీ పత్రాలతో ల్యాండ్ రిజిస్ట్రేషన్ కోసం నిందితులకు సహకరించారన్న ఆరోపణలతో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెను మేడ్చల్ కోర్టులో హాజరుపర్చగా.. 14 రోజుల రిమాండ్ విధించింది. పూర్తి వివరాల్లోకెళ్తే.. ఉప్పుగూడ హనుమాన్‌నగర్‌కు చెందిన లెండ్యాల సురేష్‌కు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్‌లోని సుభాష్‌నగర్ ప్రాంతంలో 200 గజాల ఖాళీ స్థలం ఉంది. ఆ స్థలంపై సుభాష్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ మహిళా నేత పద్మజారెడ్డి కన్నుపడింది. ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు హయత్‌నగర్‌కు చెందిన కరుణాకర్‌ను సంప్రదించి, అతనికి రూ.3.50 లక్షలు ఇచ్చి నకిలీ డాక్యుమెంట్లు తయారు చేయించారు. ఈ స్థలం యజమాని 1992లోనే మృతిచెందినట్టు డెత్ సర్టిఫికెట్ సృష్టించారు. అలాగే, రవిశంకర్ అనే వ్యక్తిని లెండ్యాల సురేష్‌కు కుమారుడిగా చూపారు. ఆధార్ కేంద్రం ఆపరేటర్ నరేంద్ర సాయంతో హరీశ్ అనే వ్యక్తిని రవిశంకర్‌గా చూపించి ఫేక్ పాన్‌కార్డు తయారు చేశారు. ఈ పాన్ కార్డు సాయంతో ఆధార్‌లో మార్పులు చేశారు. 2023 ఫిబ్రవరిలో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన జ్యోతి సహకారంతో బీఆర్ఎస్ నేత పద్మజారెడ్డి సోదరికి ఈ స్థలాన్ని రవిశంకర్ అమ్మినట్టు రిజిస్ట్రేషన్ చేయించారు. ఆ తర్వాత తన స్థలం కబ్జా చేశారని యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. అసలు విషయం వెలుగుచూసింది. పద్మజారెడ్డితో పాటు సబ్ రిజిస్ట్రార్ జ్యోతిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇటీవల పద్మజారెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు తాజాగా ప్రస్తుతం సికింద్రాబాద్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న జ్యోతిని అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కోర్టులో హాజరుపర్చగా.. 14 రోజుల రిమాండ్ విధించింది. నకిలీ పత్రాలు, ల్యాప్‌టాప్‌లు, స్కానర్ ఇతర పరికరాలను పోలీసులు సీజ్ చేశారు.

పంట తీపి.. బతుకు చేదు

(మొదటిపేజీ తరువాయి)

ఝరాసంగం, రాయికోడ్, వట్‌పల్లి, కోహీర్, మనురు, ఖేడ్, మొగుడంపల్లి, సదాశివపేట, కొండాపూర్, సంగారెడ్డి, కంది, హత్నూర, పుల్కల్, మెదక్ జిల్లాలోని టేక్మాల్, పాపన్నపేట, మెదక్‌తో పాటు సిద్దిపేట, గజ్వేల్ ప్రాంతాల్లోని పలు ప్రాంతాల్లో చెరకు సాగవుతోంది. సంగారెడ్డి జిల్లాలో 22 వేల ఎకరాలు, మెదక్, సిద్దిపేట జిల్లాలో మరో 20 వేల ఎకరాల్లో చెరకు సాగువుతుంది. 15 లక్షల టన్నుల వరకు చెరకు దిగుబడులు వస్తాయని కేన్ కమిషనర్ అంచనా వేశారు.

పెరిగిన సాగు వ్యయం

చెరకు పంట కాలం తొమ్మిది నెలలు కావడంతో ఏడాదంతా ఒకే పంట సాగు చేయాల్సి వస్తుంది. విత్తనం, దున్నకం, ఎరువులు, కూలీల వేతనాలు, క్రిమిసంహారక మందులు, కలుపుతీత, బోదలు పోయడం, రవాణా ఖర్చుల వ్యయం భారీగా పెరిగింది. లేబర్ ముఠాలకు చెల్లించే వేతనాలు పెరిగాయి. ఎరువులు, పురుగుమందులతో పాటు ట్రాక్టర్, కటింగ్ మిషన్ల ధరలు పెరగడానికి కేంద్రం పెంచే డీజిల్, ఎరువుల ధరలే కారణంగా ఉన్నాయి. చెరకు పంటను నరికాక 60 నుంచి 100 కిలోమీటర్ల దూరం తీసుకెళ్లి కర్మాగారాలకు అమ్ముకోవాలి. దాంతో రైతులపై రవాణా చార్జీల భారం పడుతోంది. సంగారెడ్డి జిల్లాలో 10 చెరకు కోత మిషన్లు వచ్చాయి. కూలీలు రోజుకు 1500 టన్నుల మేర చెరకును కటింగ్ చేస్తారు. మిషన్ అయితే రోజుకు 900 టన్నుల వరకు కటింగ్ చేయగలదు. ఎకరా పొలంలో చెరకు కటింగ్‌కు రూ.10 నుంచి రూ.15 వేల వరకు ఖర్చవుతుంది. పొలం నుంచి మిల్లు వరకు రవాణా చేసేందుకు టన్నుకు రూ.900 ట్రాక్టర్, ఎడ్ల బండ్ల కిరాయి చెల్లించాల్సి వస్తుంది. ఎకరం సాగు ఖర్చులు రూ.50 నుంచి రూ.70 వేల వరకు అవుతున్నట్టు రైతులు తెలుపుతున్నారు. కంపెనీలు తమకు నచ్చిన వంగడాలనే విత్తనంగా ఇస్తున్నాయి. వాటితో దిగుబడులు తగ్గిపోతున్నాయి. ఎకరాకు 40 నుంచి 50 టన్నులు రావాల్సి ఉండగా ఈ ఏడాది 25 టన్నులే దిక్కవుతోందని రైతులంటున్నారు. ఈ సారి పంట సాగుకు అనేక ఆటంకాలెదురయ్యాయి. జహీరాబాద్‌లోని ట్రైడెంట్ కర్మాగారం మూసేసి వంద కోట్ల బకాయిల్ని ఎగవేసింది. ఏ మిల్లుకు క్రషింగ్ ఆర్డర్స్ ఇస్తారో తెలవక సాగు ఆలస్యమైంది. అధిక వర్షాల వల్ల పంట దెబ్బతిన్నది. క్రషింగ్ ఆలస్యమైంది. దాంతో ఎకరాలకు 25 టన్నుల దిగుబడి కూడా రాదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

గిట్టుబాటు కాని మద్దతు ధర

చెరకు పంటకు కేంద్రం మద్దతు ధర పెంచడంలో తాత్సారం చేస్తోంది. గతేడాది చెరకు టన్ను ధర రూ.3464 ఉండగా ఈ సారి కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.218 మాత్రమే పెంచింది. దాంతో టన్ను రూ.3682గా మద్దతు ధరను ప్రకటించారు. సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, కర్నాటక వంటి ప్రాంతాల్లోని చక్కర కర్మాగారాలు రైతులు పండించే చెరకు నుంచి వచ్చే చక్కర శాతాన్ని బట్టి రేటు చెల్లిస్తుంటాయి. చెరకు క్రషింగ్ తర్వాత చక్కర శాతాన్ని బట్టి రైతు పంటకు ధర చెల్లిస్తుంటారు. దాంతో కంపెనీలు తమ లాభాపేక్ష కోసం రైతుల్ని దోపిడీ చేస్తున్న పరిస్థితి కూడా ఉంది. వివిధ పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి రైతులకు గిట్టుబాటు అయ్యేలా చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం చెరకు రైతుల పట్ల కక్షపూరితంగా ఉంటోంది. టన్ను చెరకు పండించేందుకు అయ్యే ఖర్చులు రెండింతలు పెరిగితే మద్దతు ధర మాత్రం రూ.218 మాత్రమే పెంచారు. ఎకరం చెరకు సాగు చేసిన రైతు ఏడాదంతా తన పొలంలో మరో పంట సాగు చేయడానికి వీల్లేదు.

టన్నుకు రూ.4500 ధర ఇవ్వాలి: గొల్లపల్లి జయరాజు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు

చెరకు పంట పండించే రైతులకు టన్నుకు రూ.4500 మద్దతు ధర చెల్లించాలి. కేంద్ర ప్రభుత్వం చెరకు ధర నిర్ణయంలో రైతులకు అన్యాయం చేసింది. కలెక్టర్లు జోక్యం చేసుకుని చక్కెర కర్మాగారాల యజమానులతో చర్చించి టన్నుకు రూ.4500 ధర ఇచ్చేలా ఒప్పందం చేయాలి. ఇప్పటికే ఆలస్యమైనందున వెంటనే క్రషింగ్ ప్రారంభించాలి.

క్రషింగ్ ఆలస్యంతోనూ రైతుకు నష్టమే

(మొదటిపేజీ తరువాయి)

క్రషింగ్ చేయాలి. పంట 9 నెలల్లోపే కటింగ్ చేయాలి. ప్రస్తుత సీజన్ పంట 11 నెలలు కావస్తున్నా ఇంకా క్రషింగ్ ప్రారంభించలేదు. 10 నెలలు దాటడడంతో చెరకు బెండుగా మారి నాణ్యత, బరువు తగ్గి దిగుబడులు పడిపోతాయి. నవంబర్ 14 తర్వాత క్రషింగ్ ప్రారంభిస్తారని సంగారెడ్డి షుగర్ కేన్ కమిషనర్ రాజశేఖర్ తెలి పారు. పంటను మిల్లుకు తెచ్చిన మూడు నెలలకు రైతుకు డబ్బులిస్తున్నారు. పెట్టుబడుల కోసం చేసిన అప్పులకు వడ్డీ భారం పెరిగి మరింత నష్టపోతున్నారు.

ఆరోగ్యశ్రీ రోగులకు రవాణా చార్జీలు మొత్తం ఇప్పించండి

- గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు రోగి కుమారుని ఫిర్యాదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆరోగ్యశ్రీ రోగులకు రవాణా చార్జీలను పూర్తిగా చెల్లించడం లేదనిగాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు రోగి వెంకయ్య కుమారుడు కాంపాటి ధనుంజయ ఫిర్యాదు చేశాడు. గ్రామాల నుంచి వచ్చి ఆరోగ్యశ్రీ కింద చికిత్స చేయించుకున్న వారికి రానుపోను చార్జీలను చెల్లించాలని నిబంధనలున్నాయి. అయితే గాంధీలో మాత్రం అలా జరగడం లేదు. ఆ ఆస్పత్రి సిబ్బంది అతి తక్కువగా ఇస్తున్నారని మంగళవారం ఫిర్యాదు అందింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం, సిరిపురం గ్రామానికి చెందిన వెంకయ్య గాంధీ ఆస్పత్రిలో యూరాలజీ విభాగంలో చికిత్స చేయించుకున్నాడు. డిశ్చార్జి సమయంలో ఆరోగ్యశ్రీ నిబంధనల ప్రకారం వారికి రానుపోనూ చార్జీలు చెల్లించాల్సి ఉంది. గాంధీ ఆస్పత్రి నుంచి వారి గ్రామం 250 కిలోమీ టర్లకుపైగా దూరం ఉంటుంది.

ఒక మనిషి రావడానికి, వెళ్లడానికి మొత్తం రూ. 700 ఖర్చు అవుతుంది. పెరిగిన చార్జీల నేపథ్యంలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్‌లో కూడా రోగులకు ఇచ్చే రవాణా చార్జీలను పెంచారు. అయితే గాంధీ ఆస్పత్రిలోని ఆరోగ్యశ్రీ విభాగంలో మాత్రం రూ.150 మాత్రమే చెల్లిస్తు న్నారు. దీంతో బాధితుని కుమారుడు సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై విచారణ జరిపి పేద రోగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్‌పై రాజకీయ వేధింపుల ప్రహసనం

- ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం..
- ప్రజల పక్షాన కొట్లాడుతాం : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ వైఫల్యం చెందటంతో సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఒత్తిడి, కుంగుబాటుకు లోనవుతున్నారనీ, అందులో భాగంగానే బీఆర్ఎస్‌పై రాజకీయ వేధింపుల ప్రహసనం మొదలైందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. రానున్నరోజుల్లో తమపై మరిన్ని వేధింపులుంటాయని పేర్కొన్నారు. తమకు మద్దతుగా నిలుస్తున్న పార్టీ శ్రేణులకు, సోషల్‌మీడియా వారియర్లకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వ్యక్తిగత దాడులను, కుట్రలను, అబద్ధపు ప్రచారాలను ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.

కాంగ్రెస్ కుట్రపూరితంగా పెయిడ్ ఆర్టిస్టులతో దుర్మార్గపూరిత కుట్రలు చేయిస్తున్నదని వాపోయారు. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ, వాటి కనుసన్నల్లో నడుస్తున్న సోషల్‌మీడియా అంతా కలిసి బీఆర్ఎస్‌ను టార్గెట్ చేయబోతున్నదని పేర్కొన్నారు. ఇలాంటి కుటిల ప్రయత్నాలను చూసి బీఆర్ఎస్ శ్రేణులు ఆయోమయానికి గురికావొద్దని సూచించారు. ప్రజాసమస్యలపై పోరాటాల నుంచి పక్కకు తప్పొద్దని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అవినీతిని, అసమర్థతను, హిపోక్రసీని ఎత్తిచూపుదామనీ, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలు కోసం పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

గణనీయంగా తగ్గిన కొత్త కంపెనీల రిజిస్ట్రేషన్లు

- ప్రశ్నార్థకంగా తెలంగాణ ఆర్థికాభివృద్ధి : టి.హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో కొత్త కంపెనీల రిజిస్ట్రేషన్లు గణనీయంగా తగ్గుముఖం పట్టాయనీ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు క్రమం తగ్గుతున్నాయని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. దీంతో తెలంగాణ ఆర్థికాభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజా నివేదిక ప్రకారం 2023-24తో పోలిస్తే 2024-25 జూలై నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో కొత్త కంపెనీల రిజిస్ట్రేషన్లు తెలం గాణలో గణనీయంగా తగ్గాయని వివరించారు. ఈ తగ్గుదల రాష్ట్ర మూల ధన పెట్టుబడులపై ప్రభావం చూపిస్తూ, ఉద్యోగ అవకాశాలు తగ్గడం, తద్వారా ప్రత్యక్ష, పరోక్ష పన్నుల వసూళ్లు క్షీణించిందని నివేదిక తెలపడాన్ని ప్రస్తావించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్టార్టప్ తెలంగాణ కార్య క్రమాలను ప్రోత్సహిస్తున్నట్టు చెబుతున్నప్పటికీ పరిస్థితి వాస్తవానికి భిన్నంగా ఉన్నాయని పేర్కొన్నారు.

కొత్త కంపెనీల సంఖ్య పడిపోవడం, లక్ష్యాన్ని చేరుకోకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని తెలిపారు. ఇది తెలంగాణలో కాంగ్రెస్ తెచ్చిన అసలైన "మార్పు" అని విమర్శించారు.

పోలీసులకు ఆ హక్కు లేదు

- స్థిరాస్తుల స్వాధీనంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

న్యూఢిల్లీ : పౌరులకు చెందిన స్థిరాస్తులను ఎట్టి పరిస్థితులలోనూ పోలీసులు స్వాధీనం చేసుకోరాదని, వారికి ఆ హక్కు లేదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఓ కేసులో మధ్యప్రదేశ్ హైకోర్టు విధించిన బెయిల్ షరతును తోసిపుచ్చుతూ అది చాలా 'భారమైనద'ని వ్యాఖ్యానించింది. స్థిరాస్తులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం న్యాయ సమ్మతం కాదని, ఆ చర్య పౌర హక్కులను హరిస్తుందని జస్టిస్ సీటీ రవి కుమార్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన బెంచ్ తెలిపింది. కేసు పూర్వాపరాలలోకి వెళితే... ఫిర్యాదుదారు ఒక భవనాన్ని నిర్మించగా అందులోకి ఎవరూ ప్రవేశించకుండా కొందరు వ్యక్తులు దానికి అడ్డుగా ఓ గోడను నిర్మించారు. పోలీసులు వారిని అరెస్టు చేసి జైలులో ఉంచారు. తమకు బెయిల్ మంజూరు చేయాలంటూ వారు హైకోర్టును ఆశ్రయించారు. జూలై 25న హైకోర్టు వారికి బెయిల్ మంజూరు చేసింది. అందుకు అనేక షరతులు విధించింది. వివాదాస్పద ఆస్తిని పోలీసులు స్వాధీనం చేసుకోవాలని, నిందితుల ఖర్చుతో గోడను కూల్చాలని, ఆ తర్వాత స్వాధీనం చేసుకున్న ఆస్తిని సదరు యజమానికి అప్పగించాలని షరతు పెట్టింది. కాగా ఈ బెయిల్ నిబంధనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. స్థిరాస్తిని స్వాధీనం చేసుకునే హక్కు పోలీసులకు లేదని, అది న్యాయ సమ్మతం కాదని తేల్చింది.

రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి. నారాయణ రెడ్డిని తెలంగాణ పంచాయతీ రాజ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి శ్రీనివాస్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత పుష్ప గుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో పలువురు పంచాయతీ కార్యదర్శిలు తదితరులు ఉన్నారు.



బాణాసంచా వ్యాపారులు తగు జాగ్రత్తలు పాటించాలి

మలక్‌పేట్ ఫైర్ స్టేషన్ ఇన్‌చార్జి అంజిరెడ్డి



నవతెలంగాణ - చంపాపేట్

దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా అమ్మకాలు జోరుగా సాగుతాయని.. అందుకే షాపులు నిర్వహించే యజమానులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని మలక్‌పేట్ ఫైర్ స్టేషన్ ఇంచార్జి సారెడ్డి రెడ్డి అంజిరెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న బాణాసంచా దుకాణాల యజమానులకు అగ్నిమాపక శాఖ అధికారి ఇంచార్జి పలు సూచనలు చేశారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్నవారికి అనుమతి ఇచ్చినట్టు తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరైనా బాణసంచా (పటాసులు) విక్రయిస్తే వాటిని జప్తు చేసి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రెండు షాపుల మధ్యల 10 ఫీట్ల దూరం ఉండాలని సూచించారు. అంతేకాదు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

దోసపాటి రాముకు
యంగ్ ఇండియన్ సేవా పురస్కార్ అవార్డు

నవతెలంగాణ -ఎల్బీనగర్

ఎల్బీనగర్‌కు చెందిన సామాజిక కార్యకర్త, రైస్ ఏటీఎం అధినేత దోసపాటి రాముకు యంగ్ ఇండియన్ సేవా పురస్కార్–2024 అవార్డును యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా దోసపాటి రాము మాట్లాడుతూ ముఖ్య అతిథి తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ ఐపీఎస్ చేతుల మీదగా అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

కరోనా సమయం నుండి నేటి వరకు రైస్ ఏటీఎం ద్వారా వేలాది మంది పేదలకు చేస్తు న్న అవిశ్రాంత సేవలు గుర్తించి ఇచ్చారని తెలిపారు. ఈ అవా ర్డు ఇవ్వడానికి సహకరించి, తనను ప్రోత్సహించిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు అంకితం చేస్తున్నానని తెలిపారు. ఇలాంటి అవార్డులు మరింత భాధ్యతలను పెంచుతుందన్నారు.



'క్యూబాపై అమెరికా విధించిన ఆంక్షలు
ఎత్తివేస్తూ ఐక్యరాజ్యసమితిలో తీర్మానం చేయాలి'



నవతెలంగాణ - ఎల్బీనగర్

క్యూబాపై అమెరికా విధించిన ఆంక్షలు ఎత్తివేస్తూ ఐక్యరాజ్యసమితి తీర్మానం చేసి ఎత్తివేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి ఎల్లయ్య, మల్లెపాక వీరయ్యలు కోరారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యూబాపై ఉన్న ఆంక్షలను ఎత్తివేయాలని, క్యూబా ప్రజలపై అమెరికా సాగిస్తున్న నియంతృత్వ పోకడలను అరికట్టాలని డిమాండ్ చేశారు.

క్యూబాపై అమెరికా విధించిన ఆంక్షలు ఎత్తివేస్తూ ఐక్యరాజ్యసమితి తీర్మానం చేసి ఎత్తివేయాలని కోరారు. గత 31 సంవత్సరాలుగా జనరల్ అసెంబ్లీ క్యూబా వ్యతిరేకంగా అమెరికా విధించిన ఆర్థిక వాణిజ్య మరియు ఆర్థిక దిగ్బంధాన్నికి ముగింపు కావాలి అనే తీర్మానాన్ని అత్యధిక మెజార్టీతో ఆమోదించిందని అన్నారు. అయినా అమెరికా గత 63 సంవత్సరాలుగా దిగ్బంధనం చేసిందన్నారు. కావున తక్షణమే అమెరికా దురహంకారం మానుకోవాలని అన్నారు.క్యూబా యొక్క ఆర్థిక మరియు బ్యాంకింగ్ లావాదేవీలు విదేశీ వాణిజ్యం ఆదాయ వనరులను ఎనర్జీ మరియు క్రెడిట్ లావాదేవీలకు తీవ్రంగా అవ రోధంగా మారిందని అన్నారు. వ్యతిరేక చర్యలను మానుకొని ఆరోగ్య సంరక్షణకు ఆహారం మరియు వ్యవసాయ రంగాలకు వర్తించే విధంగా అమెరికా ఉద్దేశపూర్వకంగా నిషేధాలు మరియు పరిమితులను అమలు చేస్తున్నది, వీటన్నింటిని తొలగించాలని డిమాండ్ చేశారు.

ప్రస్తుతం ఉన్న వ్యవసాయ యంత్రాల నిర్వహణకు అవసరమైన ఇంధనం నూనెలు మరియు లూబ్రికేట్లు కొరత ఎరువులు మరియు పురుగుల మందుల కొరత టన్నుల కొద్దీ ఉత్పత్తులను శీతలీకరించే సామర్థ్యం కోల్పోవడం జరిగింది అన్నారు. ఆహార ఉత్పత్తి తగ్గిపోయింది కావున తక్షణమే వాటన్నింటిని నిషేధాల నుండి ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అక్టోబర్ 17న దాని ప్రధాన ఎలక్ట్రిక్ పవర్ ప్లాంట్ యొక్క సేవలను నిలిపి వేయడంతో మొత్తం విద్యుత్ వ్యవస్థ పతనమైందని చెప్పారు. దీనికి ప్రధాన కారణం ఇంధనం లేకపోవడం, ఇంధన ఓడ రాకుండా అడ్డుకొనడం, ఇంధనం సకలానికి అందక పవర్ ప్లాంట్ ఉత్పత్తిని నిలుపుదల చేసిందని తెలిపారు. వీటన్నింటికీ అమెరికా ప్రధాన కారణంగా ఉండి నిషేధాలను కొనసాగించడమని, ఇది చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. ఆ దేశ అవసరాలకు కావాల్సిన ఔషధాలు, ఆహార వస్తువులను అడ్డుకోవడం ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. తక్షణమే ఐక్యరాజ్య సమితిలో అనుకూలంగా తీర్మానం చేసి, క్యూబా ప్రజలను ఆదుకోవాలని సీఐటీయూ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ అడ్డా అధ్యక్షులు పాట్ల లక్ష్మణ్, హెచ్ఎండీఏ పార్కు కార్మికులు సత్తయ్య కృష్ణ, శ్రీరాములు కాశయ్య, ధనంజయ, ఏ. లచ్చయ్య, లింగమ్మ రాజు, ప్రేమలత, సైదులు, శంకర్, లక్ష్మీ పద్మ, మంగమ్మ వినోద్, రాజేశ్వరి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం



• జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, అందుకోసం మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ సహకరించాలని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ బి. వెంకట్రామ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో ఉన్న జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మరుసటి రోజు నుండే పలు కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపుల ఉన్న చెత్తను తొలగించి, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. రోడ్లకు ఇరువైపుల ఎక్కడ చెత్త, చెదారం ఉన్న వెంటనే మున్సిపల్ వాహనంలో తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పలు కాలనీలలో రోడ్లు, డ్రైనేజీలు తాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు లేకపోవడంతో కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారుల, ప్రజా ప్రతినిధుల సహకారంతో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇంటి చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని కాలనీవాసులకు సూచించారు. ఆయన వెంట ఎన్విరాన్మెంట్ అధికారి ఎం.శ్రీనివాస్, శానిటేషన్ సూపర్వైజర్ హరినాథ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూల్‌లో
ఓపెన్ హౌస్ కార్యక్రమం



నవతెలంగాణ-చంపాపేట్

పోలీస్ సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గోపాలపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్కూల్లోని విద్యార్థులకు మంగళవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి శంకర్ రాజు మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వాడే పరికరాలు, సిగ్నల్స్ గురించి, రోడ్డు దాటేటప్పుడు పాటించాల్సిన నియమాలు, ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలనే వాటిపై విద్యార్థులకు వివరించినట్టు తెలిపారు.

అలాగే పిల్లలు కూడా చిన్నతనం నుండే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జి. సతీష్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ప్రశాంత్ రెడ్డి, ఏఎస్ఐ, జాన్ బాబు, ఏఎస్ఐ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ గోపాలపురం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997–98బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ద్వారా 27 సంవత్సరాల తరువాత కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తర్వాత ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయులకు, తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నరసింహాచారి, బల్వంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అరుణ, టీచర్ లలిత పూర్వపు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా సరస్వతి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రజల, ప్రజా ప్రతినిధుల, అధికారుల సహకారంతో తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

అగ్గిపై నిర్లక్ష్యం వద్దు..

రంగారెడ్డి జిల్లా ఫైర్ అధికారి కేశవులు



నవతెలంగాణ-హయత్‌నగర్

అగ్గిపై నిర్లక్ష్యం వద్దు అని రంగారెడ్డి జిల్లా ఫైర్ అధికారి కేశవులు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ అగ్ని మనకు ఎన్ని విధాలుగా ఉపయోగపడుతుందనేది ఎంత నిజమో..దానిని ఉపయోగించడంలో ఏ మాత్రం పొరపాటు చేసిన అది మనకు ఎంతో ప్రమాదం కలగజేస్తుందనేది అక్షర సత్యం అని అన్నారు. ఒక చిన్న నిప్పు రవ్వను నిర్లక్ష్యం చేసినా అది మనకు అతి ఘోరమైన ప్రమాదాన్ని కల్గిస్తుంది. అగ్నిమాపక శాఖ అగ్ని ప్రమాదం సమయంలోనే కాకుండా వరదలు, రోడ్ ప్రమాదాలు, రైలు ప్రమాదాలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరిత్యాల సమయంలో కూడా ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. దీపావళి అంటే దివ్వెల పండుగ.. ఆరోజు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్యం పెరుతుందనే ఉద్దేశ్యంతో కొందరు పటాసులకు దూరంగా ఉంటారన్నారు. మరికొందరు ఏడాదికి ఒక సారి వచ్చే పండుగ అని టపాసులు పేలుస్తూ సంతోషంగా గడుపుతారన్నారు. అయితే టపాసులు కాల్చే క్రమంలో కొందరు ప్రమాదాలకు గురై గాయపడుతూ ఉంటారన్నారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు గాబరపడిపోకుండా, జాగ్రత్తతో వ్యవహరించి వెంటనే మీకు దగ్గరలోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని సూచించారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో30, ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో26 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

టపాకులు కాల్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

చిన్న పిల్లలకు లైటర్‌లు, మండే వస్తువులు, పెద్ద శబ్దాలు వచ్చే టాపాకులు అందుబాటులో ఉంచకూడదన్నారు. టాపాకులు కాల్చే సమయంలో కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలని చెప్పారు. టాపాకులు కాల్చే సమయంలో అందుబాటులో నీరు, ఇసుకను నిల్వ ఉంచుకోవాలని సూచించారు. ఇటీవల భర్కత్‌పురలో క్రకర్స్ దుకాణంలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారని గుర్తుచేశారు. క్రకర్స్ అమ్మే వారు షాపులను జనావాసాలకు దూరంగా పెట్టుకోవాలన్నారు. విదేశీ క్రకర్స్‌కు అనుమతి లేదన్నారు. ఏడాదికి ఒక సారి జరుపుకునే ఈ పండుగలో విషాదం లేకుండా చూసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఫైర్ అధికారి కేశవులు కోరారు.

పిల్లలతో పాటు తల్లి అదృశ్యం

నవతెలంగాణ-హయత్ నగర్



ఇంట్లో భర్తతో గొడవ పడి తన ముగ్గురు పిల్లలను తీసుకుని తల్లి ఇంట్లో నుండి వెళ్లి పోయిన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..వారి స్వస్థలం గురుద్వారా, నాందేడ్ మహారాష్ట్ర. కిరణ్ కౌర్ తన భర్త, పిల్లలతో కలిసి హయత్‌నగర్‌లోని జి స్కూల్ సమీపంలో నివాసం ఉంటుంది. వారి పిల్లలు అమన్ జీత్(09), జాస్మిత్ (07), సిమ్రాన్(04). భార్య భర్తల మధ్య కుటుంబ తగాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పది రోజుల కిందట భార్య తన పిల్లలతో కలిసి ఇంట్లో నుంచి చెప్పకుండా వెళ్లిపోయింది. దీంతో ఆమె భర్త హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సాఫ్ట్‌వేర్ కోచింగ్‌కు వచ్చి..
మత్తు మందుకు అలవాటు..

నవతెలంగాణ-హయత్‌నగర్

సాఫ్ట్ వేర్ కోచింగ్ కు వచ్చిన ఓ యువకుడు మత్తు మందుకు బానిసయ్యాడు. ఇతడిని హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరుకు చెందిన తోటపల్లి జయ పృథ్వి.. బీటెక్ మధ్యలో మానివేసి, లాంగ్ టర్మ్ సాఫ్ట్ వేర్ కోచింగ్ కోసం నగరానికి ఏడాది కిందట వచ్చాడు. కూకట్ పల్లిలోని ఓ హాస్టల్ లో ఉంటున్నాడు. ఆన్లైన్ లో మత్తు మందుకు సంబంధించిన దాని వివరాలు ఆరాతీసి.. నెల్లూరు కు చెందిన అతని స్నేహితుడు అయిన జాన్ తో కలిసి 7గ్రాముల మత్తు మందు(ఎండీఎంఏ)ను బెంగుళూరులో తీసుకుని వనస్థలిపురం పనామా వద్ద ఓయో గదిలో ఉండగా.. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని అతని వద్ద నుండి ఒక ద్వి చక్ర వాహనం, ఒక సెల్ ఫోన్, 7గ్రాముల గంజాయి (మత్తు మందు)ను స్వాధీనం చేసుకున్నారు. వెంటనే అతన్ని రిమాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ధన్వంత్ రెడ్డి, ఎస్ఐ సరళాదేవిలు తెలిపారు.

కమ్యూనిటీ హాల్ పనుల పరిశీలన



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 20వ డివిజన్ ఉద్యోగ్ నగర్ కాలనీలో చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మంగళవారం స్థానిక కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి పూర్తి చేయాలి. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లలో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండు నాయక్, నయనా చారి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



నాగోల్ పోలీసులకు అభినందనలు



నవతెలంగాణ -నాగోల్

సామాజిక అంశాలలో పోలీసులు మరిన్ని సేవలు అందించి, ప్రజలకు మరింత చేరువ కావాలని సురక్ష సేవా సంఘం సభ్యులు కోరారు. వృద్ధ అంధ దంపతులను అక్కున చేర్చుకొని, మానవత్వం చాటుకున్న నాగోలు ఇన్‌స్పెక్టర్ ఏ. సూర్యనాయక్‌ను, సబ్ ఇన్‌స్పెక్టర్ శివ నాగ ప్రసాద్‌లను మంగళవారం సురక్ష సేవా సంఘం సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైపూర్ కాలనీలో బ్లైండ్ కమ్యూనిటీలో నివాసం ఉంటున్న వృద్ధ అంధ దంపతుల కుమారుడు నాలుగు రోజుల కిందట అస్వస్థతతో మరణించాడని తెలిపారు. దీంతో మృతదేహం కుళ్లి దుర్వాసన వస్తున్నా.. తెలుసుకోలేని స్థితిలో ఆ వృద్ధ దంపతులు ఉన్నారన్నారు.

ఈ ఘటనపై సమాచారం అందుకున్న నాగోల్ ఇన్‌స్పెక్టర్ సూర్యానాయక్, సబ్ ఇన్‌స్పెక్టర్ శివ నాగ ప్రసాద్‌లు అక్కడికి చేరుకుని ఆ మృతదేహాన్ని మార్చురీకి తరలించారని వెల్లడించారు. తర్వాత ఆ వృద్ధ అంధ దంపతులకు ధైర్యం చెప్పి, వారికి అన్నం పెట్టి, అవసరాలు తీర్చి మానవత్వం చాటుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్, సురక్ష సభ్యులు యంజాల ప్రహ్లాద్, నాయర్ భాయ్, అవనిగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి అధ్యక్షన నిర్వహించిన రంగారెడ్డి జిల్లా క్రియాశీల సభ్యత్వ నమోదు వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు రంగారెడ్డి అర్బన్ జిల్లా క్రియాశీల సభ్యత్వ నమోదు ఇంచార్జి గంగా రెడ్డి, తదితరులు..

నవతెలంగాణ-హయత్‌నగర్



లైఫ్ లైన్ తులసి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ ఈసీఐఎల్ ఎక్స్ రోడ్డులో లైఫ్ లైన్ తులసి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో చికిత్స కోసం వచ్చేవారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆస్పత్రి నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, నేమూరు మహేష్ గౌడ్, డాక్టర్ ఎనుముల శ్రావణ్, డాక్టర్ ఆర్. మదన కుమార్, డాక్టర్ కే. రామచంద్రరావు డాక్టర్ ఏ. వరుణ్ తేజ డాక్టర్ కే .సాయి వివేక్, ఇందుమతి, శ్రీనివాస్ రెడ్డి, హాస్పిటల్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఘట్కేసర్



మృతుడు బర్ల శివ (ఫైల్)

ఒంటిపై పెట్రోల్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్కేసర్‌లో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఘట్కేసర్ మున్సిపాలిటీ ఈడబ్ల్యూఎస్ కాలనీకి చెందిన బర్ల శివ జీవితంపై విరక్తి చెంది చిన్న చెరువు సమీపంలోని చింత చెట్టు వద్ద ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు శివ గత కొంతకాలంగా ఆర్థిక, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

అండర్ గ్రౌండ్ డ్రయినేజీ లైన్ ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ గ్రామంలో నూతనంగా అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పైపులైన్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. కుషాయిగూడ ప్రాథమిక పాఠశాల వెనుక వీధిలోని ప్రజలు గత కొన్నేండ్లుగా ఇబ్బందులు పడుతుండడంతో రూ.17లక్షలతో నిర్మించబోయే నూతన డ్రయినేజీ పనులను ప్రారంభించి మాట్లాడారు. అతి త్వరలో పనులు పూర్తి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. కుషాయిగూడలో మరో మూడు డ్రయినేజీ లైన్లు మంజూరు కావడంతో టెండర్లు పిలిచామన్నారు. త్వరలోనే ఆ మూడు డ్రయినేజీ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం సతీష్, ఏఈ సందీప్, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ముఖ్య సలహాదారులు పండాల శివకుమార్ గౌడ్, అసోసియేషన్ సభ్యులు పనగట్ల చక్రపాణి, స్థానిక నాయకులు మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి,జై కృష్ణ, క్రాంతి పాల్గొన్నారు.

డాక్టర్ ఏఎస్‌రావు బయోపిక్ ప్రదర్శన



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక, విజ్ఞాన దర్శిని వారి ఆధ్వర్యంలో హెచ్ బీ కాలనీ ఫేజ్-2 గ్రౌండ్‌లో సెయింట్ పాల్స్ పాఠశాల విద్యార్థులకు డాక్టర్ ఏఎస్‌రావు జీవిత చరిత్ర చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ హాజరై మాట్లాడుతూ..ఏఎస్‌రావు నిరుపేద కుటుంబంలో జన్మించి ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారని చెప్పారు. ఈసీఐఎల్ కంపెనీని స్థాపించి దేశానికే గొప్ప పేరు తీసుకొచ్చారని కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను చూసిన ప్రతి విద్యార్థి ఆయన చేసిన సేవలను, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆయన ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసేవారని తెలిపారు. ప్రస్తుతం ఎన్నికలలో వాడుతున్న ఈవీఎం మిషన్స్‌ఈ కంపెనీ ద్వారానే తయారు చేయబడ్డాయని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి ఏఎస్‌రావు మార్గంలో నడుస్తూ ఆయనను ఆదర్శంగా తీసుకొని మీ జీవితాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నసీమా, పాఠశాల నిర్వాహకులు సత్యారెడ్డి, విజ్ఞాన దర్శిని, విజ్ఞాన వేదిక నిర్వాహకులు రమేష్, ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక అధ్యక్షులు యాదగిరి, హెచ్ బీ కాలనీ ఫేజ్-2 అధ్యక్షులు వెంకటాచారి, స్థానిక నాయకులు జగదీశ్, వెంకటేశ్, చంద్ర మోహన్, నరేందర్ రెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి



నవతెలంగాణ-ఉప్పల్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల ఉప్పల్‌లో జరిగిన అండర్ 14 మరియు 17 జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా స్థాయి పోటీలకు ఉప్పల్ ప్రాతినిధ్యం వహించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు, పద్మావతి, రమేష్‌రెడ్డి, ముష్యం శ్రీను, మధుసూధన్ రెడ్డి, రమేష్ గుప్తా, బాలకృష్ణ, సుక్క కిరణ్, నిరంజన్, శేఖర్, రాంరెడ్డి, భరత్ పాల్గొన్నారు.

ఆల్ ఇండియా క్రాస్ కంట్రీలో రాణించాలి



- మహేంద్ర హిల్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్నేహలత
- ఓయూ క్రాస్ కంట్రీ టీం చాంపియన్‌షిప్‌లో మహేంద్ర హిల్స్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ
- 10 కిలో మీటర్ల పరుగు పందెంలో స్వర్ణం, రజత పతకం కైవసం

నవతెలంగాణ-ఘట్కేసర్

జాతీయ స్థాయిలో జరిగే క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్‌లో ప్రతిభ కనబరిచి పతకం సాధించాలని మహేంద్ర హిల్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్నేహలత అన్నారు. ఈనెల 27న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 10 కిలో మీటర్ల క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీలలో మహేంద్ర హిల్స్ డిగ్రీ కళాశాల బాలికలు పాల్గొన్నారని చెప్పారు. ఎం.మల్లిక స్వర్ణ పతకం, ఎస్.అనుష రజత పతకం సాధించినట్టు తెలిపారు. ఓయూ కళాశాల క్రాస్ కంట్రీ మహిళల టీం చాంపియన్ షిప్ టైటిల్‌ను సొంతం చేసుకున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన వారిని అభినందిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ ఛాంపియన్‌షిప్ ప్రదర్శన సర్టిఫికెట్‌ను అందజేశారు. వచ్చేనెల 18, 19 తేదీలలో మంగుళూరు యూనివర్సిటీ కర్ణాటకలో జరిగే ఆలిండియా యూనివర్సిటీ పోటీలలో మల్లిక, అనుష పాల్గొంటారని చెప్పారు. లక్ష్య సాధనకు శ్రద్ధ ఓర్పు, ఏకాగ్రత, పట్టుదల ఎంతో అవసరం అన్నారు. ప్రతి ఒక్కరూ నిర్దిష్ట లక్ష్యం పెట్టుకుని సాధన చేస్తే ఏదైనా సాధించవచ్చు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ స్వరూపరాణి, డాక్టర్ అనురాధ, డాక్టర్ మోహిని, విజయలక్ష్మి, డాక్టర్ రామ లక్ష్మణ్ జి.సుమలత, కె.శ్వేత.కవిత, డాక్టర్ సరోజ, డాక్టర్ సీహెచ్ ఎల్వీ శివకుమార్, డాక్టర్ వి.జ్యోతి, డాక్టర్ వసంత, డాక్టర్ శిరీష, రజిత, అథ్లెటిక్స్ కోచ్ భిక్షపతి కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

ఇక్కడి నిర్మాణాలకు అనుమతులు వద్దా..?

- చర్యలు తీసుకోవాల్సిన అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?
- 21 వ డివిజన్‌లో అక్రమ నిర్మాణాలపై చర్యలుంటాయా..





నవతెలంగాణ-బోడుప్పల్

టీజీ బీ పాస్ ప్రకారం అన్ని రకాల అనుమతులు తీసుకోవాలని ఓ వైపు ప్రభుత్వం చెప్తుంటే అవి మాకెందుకు.. మా పని మాదే.. మీ పని మీదే అన్నట్టుగా ఉంది పీర్జాదిగూడ కార్పొరేషన్ అధికారుల తీరు. పీర్జాదిగూడ కార్పొరేషన్ 21వ డివిజన్‌లో రోడ్డు సెట్ బ్యాక్‌లతో పాటు ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపడుతుంటే వాటిని నిలువరించాల్సిన అధికారులు అస్సలు పట్టించుకోవడం లేదు. దీంతో కార్పొరేషన్‌కు రావాల్సిన ఆదాయం కాస్తా ప్రయివేట్ వ్యక్తుల జేబుల్లోకి వెళ్తుందనే వాదనలు వినిపిస్తున్నాయి.

టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

నగరంలో అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన నగర ప్రణాళిక విభాగం అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తున్నది. టీజీ బీపాస్ ప్రకారం అన్ని రకాల అనుమతులు పొందేలా ప్రజలను చైతన్యవంతం చేసి కార్పొరేషన్‌కు ఆదాయం పెంచాల్సిన అధికారులు ఇష్టానుసారం వ్యవహరించడం వలన సదరు శాఖపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. 21వ డివిజన్ పరిధిలోని బుద్ధనగర్‌లో 40 ఫీట్ల రోడ్డు లైన్‌లో పాత ఇంటిని కూల్చివేసి మరో నిర్మాణం చేపడుతున్న సదరు నిర్మాణదారుడు కనీసం అనుమతులు తీసుకోవడం లేదంటే అతడి వెనకాల ఉన్న రాజకీయ నాయకుడు ఎవరో తెలియాల్సి ఉంది. అదే విధంగా వెంకటేశ్వర బార్ పక్కనే పాత ఇంటిని రెన్యువేషన్ చేసి దాని పై ఫ్లోర్‌లో పెద్ద షెడ్ వేసిన సదరు బిల్డింగ్ పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటే టౌన్ ప్లానింగ్ విభాగం ఉన్నట్లా.. లేనట్లా అనేది తెలియాల్సి ఉంది.

చర్యలు తీసుకుని అక్రమాలు అరికట్టాలి



కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోని అక్రమాలను అరికట్టాలి. ఓ వైపు నిర్మాణాల అనుమతుల విషయంలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని, ఎక్కడ కూడా అనుమతులు లేని నిర్మాణాలను ప్రోత్సాహించొద్దని పదే పదే చెప్తున్నా అధికారులు ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదంటే అక్రమ నిర్మాణాల వెనక రాజకీయ నాయకుల వత్తిడిలు ఉన్నాయనే విషయం అర్థం అవుతోంది. -ఎన్.సృజన, సీపీఐ(ఎం) మేడిపల్లి మండల కార్యదర్శి

విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం



21 వ డివిజన్‌లో చేపడుతున్న నిర్మాణాలకు సంబంధించిన అంశంలో సంబంధిత శాఖ అధికారులతో దర్యాప్తు జరిపించి ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం. ఎక్కడ ఎవరైనా అనుమ తులు లేకుండా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా ఉంటాయి. -త్రిలేశ్వర్ రావు, కమిషనర్ పీర్జాదిగూడ కార్పొరేషన్

మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నరసింహారావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ. నరసింహారావు పిలుపునిచ్చారు. మల్కాజిగిరి సర్కిల్ ఓల్డ్ నేరేడ్‌మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యతిథులుగా డీజీ నరసింహారావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి సత్యం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి హాజరయ్యారు. కమిటీ సభ్యులు గుంటి లక్ష్మణ్, మంగా అధ్యక్షత వహించగా, సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఐద్వా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు వినోద పాల్గొని సౌహార్ద సందేశంను ఇచ్చారు. అంతకుముందు ఏచూరి చిత్ర పటానికి డీజీ నర్సింహరావు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం డీజీ మాట్లాడుతూ.. కమ్యూనిస్టులు కనుమరుగయ్యారని చర్చ జరుగుతున్న ఈరోజుల్లో అంతర్జాతీయంగా అనేక దేశాలు కమ్యూనిజాన్ని కోరుకుంటున్నాయన్నారు. శ్రీలంక, నేపాల్, లాటిన్ అమెరికా దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు అధికారంలోకి వచ్చాయన్నారు. అమెరికా కంటే చైనా అగ్రగామిగా ఎదుగు తున్నదని తెలిపారు. రష్యా-ఉక్రెయిన్, మధ్య ఇజ్రాయిల్-పాలస్తీనా మధ్య జరుగుతున్న యుద్ధాలను వ్యతిరేకించి ప్రపంచశాంతి కోసం కృషి చేయాలన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులకు, గిరిజనులకు, మైనారిటీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కాలేదని, పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయన్నారు. దీంతో సామాన్య మధ్య తరగతి కుటుంబాలకు భారంగా మారిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదన్నారు. కార్మిక హక్కులను కాల రాస్తున్నారని వాపోయారు. పాలకులు సమస్యలు పక్కన పెట్టి కేవలం మతోన్మాద ఎజెండాను అమలు చేయాలని కుట్రచేస్తున్నదని చెప్పారు. శాస్త్ర సాంకేతిక రంగాలకు ప్రోత్సాహం లభించడం లేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను అమలు చేసి పేదలకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. విద్యా వైద్యం, ప్రభుత్వ రంగంలోనే అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కార్యదర్శి ఎం. కృపాసాగర్ మండల కమిటీలో మూడేండ్ల రిపోర్టును మహాసభలో ప్రవేశపెట్టారు. వీటితోపాటు ఎనిమిది తీర్మానాలను ప్రవేశపెట్టారు. రైల్వే గేట్ల వద్ద అండర్ బ్రిడ్జి లు నిర్మించాలని, ప్రభుత్వ విద్యా వైద్య సదుపాయాలు పెంచాలని, అసంగిటిత కార్మికులకు పని కల్పించాలని, అన్ని కాలనీల్లో రోడ్లు వేయాలని, చెరువులను సుందరీకరించాలనీ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

8 మందితో మల్కాజిగిరి మండల కమిటీ ఎన్నిక



మల్కాజిగిరి మండల నూతన కార్యదర్శిగా గుంటి లక్ష్మణ్ ఎన్నిక య్యారు. కమిటీ సభ్యులుగా పి.మంగ, కొండల్, విజయ్ కుమార్, శ్రీనివాస్, నాగమణి, బంగారు నర్సింగరావులను ఎన్నుకున్నారు. లక్ష్మణ్ మాట్లాడుతూ.. మల్కాజిగిరిలో ప్రజా సమస్యల పట్ల తమ వంతు పనిచేస్తానన్నారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. పార్టీ రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపుల మేరకు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలను నిర్వహిస్తానని తెలిపారు.

ఘనంగా సాయిపేట శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు, కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని ఊర్జిత -3 క్లబ్ హౌస్‌లో జరిగిన జన్మదిన వేడుకల్లో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ శాలువాతో సత్కరించి పూల బొక్కే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేడ్చల్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలోని పేషెంట్లకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయిపేట శ్రీనివాస్ తన సొంత డబ్బులు డాక్టర్లకు ఇచ్చి ఎక్స్‌రే మిషన్‌ను మరమ్మతులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చాపరాజు,బత్తుల శివ కుమార్ యాదవ్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కొడే మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు,మాజీ జడ్పీటీసీ శైలజా హరినాథ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గర్దాస్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న రూ.8,300 కోట్ల.. ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్

నవతెలంగాణ-ఘట్కేసర్



రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.8,300 కోట్ల ఫీజురీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. మంగళవారం ఘట్కేసర్ మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 500 విద్యార్థులతో అంబేద్కర్ విగ్రహం నుండి బస్ డిపో వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆరేండ్ల నుండి ఫీజు రీయంబర్స్‌మెంట్స్, స్కాలర్ షిప్స్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వాటిని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు సర్టిఫికెట్స్ కోసం ప్రయివేటు, కార్పొరేట్ యాజమాన్యాలకు డబ్బులు కట్టి తమ సర్టిఫికెట్స్ తెచ్చుకుంటున్నారని చెప్పారు. దీంతో ఉన్నత చదువులకు వెళ్లలేని దుస్థితి ఏర్పడిందన్నారు. విద్యార్థులను పట్టించుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేల జీతాలు మాత్రం క్రమం తప్పకుండా తీసుకుటుంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల వ్యతిరేక ప్రభుత్వమని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక విద్యార్థులను మోస్తుందన్నారు. ఇప్పటికైనా స్కాలర్‌షిప్ విడుదల చేకుంటే విద్యార్థులతో కలిసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

డిమాండ్స్:

1. తక్షణమే పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి.
2. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్ షిప్స్ పెంచి ఇవ్వాలి.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్ రావు, ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, మనీష్, భాను ప్రకాష్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగారంలో ఏఎస్‌రావు బయోపిక్ ప్రదర్శన



నవతెలంగాణ-కీసర

డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక, విజ్ఞాన దర్శిని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ సంయుక్తంగా డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞానోత్సవాలలో భాగంగా నాగారం ఈస్ట్ గాంధీ నగర్ స్ట్రీట్ నెంబర్ 8, గణేష్ కమ్యూనిటీ హాల్లో డాక్టర్ ఏఎస్ రావు బయోపిక్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి. రమేష్ పలు వియాలు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు రామచంద్రారెడ్డి ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ డాక్టర్ ఏఎస్‌రావు ఈ ప్రాంతం అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. ఈసీఎల్ ఏర్పాటుతో చుట్టుపక్కల పరిశ్రమలు అభివృద్ధి చెందాయన్నారు. విజ్ఞానదర్శిని వ్యవస్థాపకులు రమేష్ మాట్లాడుతూ డాక్టర్ ఏఎస్ రావు కడు పేదరికంలో జన్మించి ఉన్నత చదువు చదివారని చెప్పారు. అమెరికా స్టాంఫ్వార్డ్ యూనివర్సిటీలో పట్టాను పొందారని తెలిపారు. అయినా అక్కడే స్థిరపడకుండా దేశ స్వావలంబన కొరకు కృషి చేశారని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో భారతదేశానికి ఉన్నత స్థానం కల్పించారని చెప్పారు. విజ్ఞానపరంగా సైంటిఫిక్ టెంపర్‌ను ముందుకు తెచ్చారని తెలిపారు. మనం ఆయన అడుగుజాడల్లో నడుస్తూ మూఢనమ్మకాలను పారదోలాలన్నారు. అనంతరం డాక్టర్ ఏఎస్ రావు బయోపిక్ ప్రదర్శించారు. అనంతరం వాసుదేవరావు మాట్లాడుతూ డాక్టర్ ఏఎస్ రావుకు సన్నిహితుడైన వీకే ప్రేమచంద్ గురించి చెబుతూ ఆయనే నేరుగా దీనిలో నటించడం ఎంతో ఉన్నతంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చౌదరి, రామచంద్రా రెడ్డి, లింగారెడ్డి,నాగరాజు, శ్రీనివాస్, గౌరయ్య, చక్రపాణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్యూబాపై ఆర్థిక ఆంక్షలను ఎత్తేయాలని సీఐటీయూ ర్యాలీ



నవతెలంగాణ-కాప్రా

క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాద దేశం విధించిన ఆర్థిక ఆంక్షలను ఎత్తేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా సీఐటీయూ అఖిలభారత కమిటీ పిలుపుమేరకు చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన క్యూబాపైన 63 ఏండ్లుగా అమెరికా ఆర్థిక ఆంక్షలను విధించిందన్నారు. దీంతో క్యూబా ఆర్థికంగా 1.499 ట్రిలియన్ డాలర్లు నష్టపోయిందన్నారు. పర్యాటకంగా క్యూబాలో అమెరికా ప్రయాణికులు ప్రయాణించకుండా ఆంక్షలు విధించిందని తెలిపారు. దీని వలన ఆర్థిక వాణిజ్య, విదేశీ బ్యాంకింగ్ లావాదేవీలు జరగక ఆర్థికంగా నష్టపోయిందని చెప్పారు. ఆరోగ్య, ఆహార, వైద్య సాంకేతిక అవసరాలు తీర్చుకోలేక క్యూబా ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వ్యవసాయ యంత్రాలకు చమురు నిల్వలు లేకపోవడం, ఆహార ఉత్పత్తులైన ఎరువులు, రసాయనాలు, వ్యవసాయ పరికరాల శీతల గిడ్డంగుల యంత్రాలు మీద ఆంక్షలు విధించడంతో ఆహార కొరత ఏర్పడిందని వాపోయారు. క్యూబా ఇంధన చమురు సంక్షోభాన్ని ఎదుర్కొంటుందన్నారు. దాదాపు క్యూబా దీపంలో 11 మిలియన్ల జనాభాలో 10 మిలియన్ల జనాభాకు కరెంటు సౌకర్యం నిలిచిపోయిందని తెలిపారు. ఈ విధంగా క్యూబాపై అన్ని రకాల ఆర్థిక ఆంక్షలు విధించడంతో దేశం మొత్తం సంక్షోభంలో కూరుకుపోయి ఆకలితో ప్రజలు చనిపోతే ప్రభుత్వం పై, అధికారులపై ప్రజలు తిరగబడతారని క్యూబాలోని సోషలిస్టు ప్రభుత్వాన్ని కూల తోస్తారని అమెరికా ఎదురుచూస్తోందన్నారు. కానీ అది నెరవేరలేదని చెప్పారు. ఇప్పటికైనా అమెరికా తన దుర్బుద్ధిని వీడి క్యూబాపై విధించిన ఆర్థిక ఆంక్షలను ఎత్తివేసేలా ఐక్యరాజ్యసమితిలో తీర్మానాలు చేయాలని సీఐటీయూ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జే. చంద్రశేఖర్,గండూరి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జె. వెంకటేష్, గండూరి ఫుడ్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి వి సత్యనారాయణ, శివప్రా క్రెన్స్ ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్,ఆసీస్ ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాస్,ఎస్ పి ఎం ప్రధాన కార్యదర్శి టి.నరసింహ మూడో ఫోమ్ కట్ ప్రధాన కార్యదర్శి బి.ఆదాం హైక్విప్ ప్రధాన కార్యదర్శి సంతోష్ మరియు కార్మిక నాయకులు గోవిందు,కిష్టి ఆంజనేయులు, వీరయ్య, మునిస్వామి సోమా చారి, గోవిందు, కృష్ణ రెడ్డి, భీమా తదితరులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడంలో స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయం



- మదర్ థెరిస్సా కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్
- సుఖినోభవంతు ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-జవహర్‌నగర్

పేదలను ఆదుకోవడంలో స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయమని మదర్ థెరిస్సా కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్‌లో సుఖినో భవంతు ట్రస్ట్ సహకారంతో 80మంది దివ్యాంగులకు, వితంతువులకు దుప్పట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చలికాలంలో పేదలు ఇబ్బంది పడకూడదని దుప్పట్లు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ట్రస్ట్ పెద్దలు మాట్లాడుతూ.. ప్రతీ ఏడాది లాగా ఈసారి కూడా దుప్పట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తుండడంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రంలో ట్రస్ట్ సభ్యులు వెంకటరమణ, నారాయణ శర్మ ప్రవీణ్, హారిక, విజయ, సునీత, లక్ష్మి, రాణి, రత్న ప్రభ, సోషల్ వర్కర్ మంజుల పాల్గొన్నారు.

క్యూబాపై అమెరికా దౌర్జన్యం నశించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-ఘట్కేసర్



క్యూబాపై అమెరికా దౌర్జన్యం నశించాలని ఘట్కేసర్ మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ట్రాన్స్‌పోర్టు యూనియన్ నిరసన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఘట్కేసర్ మండల కార్యదర్శి ఎన్. సబిత మాట్లాడుతూ క్యూబాపై అమెరికా ఆకాంక్షలను నిరసనగా అక్టోబర్ 29న దేశవ్యాప్తంగా నిరసన చేపట్టామని తెలిపారు. క్యూబాపై అమెరికా ఆంక్షలు ఇలాగే కొనసాగిస్తే కోట్లాదిమంది కార్మికవర్గం క్యూబాకు అండగా నిలబడతారని చెప్పారు. ఆహారం, వ్యవసాయ రంగాల ఉత్పతులపై అమెరికా ఉద్దేశపూర్వకంగా నిషేధం విధించిందన్నారు. ఆకలితో క్యూబా జనాభా మరణిస్తే ప్రజలు అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి కూలగొట్టాలని అమెరికా ఆలోచిస్తుందన్నారు. క్యూబా ప్రజలు నిత్యవసరాల కొరత వల్ల అంతులేని కష్టాలు ఎదుర్కొంటున్నారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ నాయకులు ఎస్ శ్రీనివాసు కే వెంకటేష్ కొయ్యడ చంద్రమోహన్ ఏసుబాబు వెంకయ్య శ్రీను స్వామి గణేష్ పాల్గొన్నారు.

రోగికి వీల్ చైర్ అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

నల్లగొండ జిల్లా నాంపల్లి గ్రామానికి చెందిన కమిశెట్టి చంద్రకళ తొమ్మిదేండ్లుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ వారానికి మూడు రోజులు డైయాలిసిస్ కోసం నిమ్స్‌కు వస్తున్నారు. అయితే ఇటీవల ఆమెకు పక్షవాతం రావడంతో రెండు కాళ్ళు పని చేయకపోవడంతో ఆమెకు వీల్ చైర్ అవసరం ఉన్నా.. ఆమె ఆర్థిక పరిస్థితి బాగా లేనందున కొనే పరిస్థితి లేదు. దాతల కోసం ఎదురు చూస్తున్న సమయంలో నిమ్స్‌లో పీఆర్ఓగా విధులు నిర్వర్తిస్తున్న ఆశారాణి స్వతహాగా వీల్ చైర్‌ను అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు.



నాచారం జాన్సన్ గ్రమ్మెర్ స్కూల్ (సీబీఎస్‌ఈ)లో మంగళవారం సోసియో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ఆసక్తితో పాల్గొనగా.. తల్లిదండ్రులు వీక్షించి సంతోషం వ్యక్తం చేశారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో

అభ్యున్నతి కోసమే కుటుంబ సర్వే



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ప్రధాన ఉద్దేశం రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే అని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి శేఖర్‌తో కలిసి అదనపు కలెక్టర్ సూపర్ వైజర్లకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. సీపీఓ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్వే ఎలా నిర్వహించాలి..? డేటాను ఎలా సేకరించాలి..? సర్వేలో ఎదురయ్యే సాధారణ సమస్యలను ఎలా పరిష్కరించాలి..? అనే విషయాలపై వివరంగా అదనపు కలెక్టర్ సూచనలు అందించారు. ఎన్యూమరేటర్లు వారికి కేటాయించిన ఈబీలో ప్రతి కుటుంబాన్నీ క్రమపద్ధతిలో జాబితా తయారు చేసి ప్రతి కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం సేకరించాలనీ, అనంతరం హౌజింగ్ లిస్ట్ అయిన ప్రతి ఇంటి ముఖ్య ద్వారానికి పక్కన స్టిక్కర్‌ని అతికించాలన్నారు. ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిలోని వారితో గౌరవంగా, మర్యాదగా మాట్లాడాలని సూచించారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబ యజమాని నుంచి సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామన్నారు. ఎన్యూమరేషన్‌లో నింపిన షెడ్యూల్ ఫారాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. ఎన్యుమరేటగర్ నిర్దేశించిన డేటా ఎంట్రీ కేంద్రానికి వచ్చి ఆపరేటర్‌తో డేటా ఎంట్రీని పూర్తి చేయించాలన్నారు. సూపర్ వైజర్లు ఫీల్డ్‌లో ఎన్యుమరేటర్ల పని తీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. ఎన్యుమరేటర్లు సేకరించిన డేటాలో 10 శాతం రాండమ్ కుటుంబాలను ఎంచుకుని ఇండ్లను సందర్శించి డేటాను మళ్లీ తనిఖీ చేయాలన్నారు. సర్వే ప్రక్రియలో కిందిస్థాయి ఎన్యూమరేటర్లకు మార్గదర్శకంగా వ్యవహరిస్తూ సహాయం అందించాలన్నారు. సర్వే సమర్థవంతంగా నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సర్వేకు సంబంధించిన నిర్ణీత ఫారాలను ఏ విధంగా పూరించాలనే అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
నవతెలంగాణ-కూకట్‌పల్లి

పెండింగ్ పనులను పూర్తి చేయాలి అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మూసాపేట డివిజన్ పరిధిలోని రామారావు నగర్, కబీర్ నగర్ ప్రాంతాల్లోని నాలా పనుల పురోగతిని ఎమ్మెల్యే పరిశీలించారు. మంగళవారం డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్‌తో కలిసి, డివిజన్ పరిధిలోని మురుగునీటి నాల పరిస్థితిపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అధికారులతో నాలాపై స్లాబ్‌లు నిర్మించాలని సూచించారు. డీఈ శ్రీదేవి, ఏఈలతో పాటు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారిణి ప్రభావతిలతో కలసి స్థానికంగా ఉన్న సమస్యలను సత్వరం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలలన్నారు. నాలా పెండింగ్ పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని సూచించారు. సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్, సత్యం, బోడ శ్రీనివాస్ మజీద్, డిఈ.శ్రీదేవి, ఏ.ఈ.రంజిత్, వాటర్ వర్క్స్ మేనేజర్ విలియం ప్రకాష్ పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌కు పార్కుల్లో ఆహ్లాదకరమైన వాతవరణం..



కాంగ్రెస్ యువ నాయకులు శివ చౌదరి
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సీనియర్ సిటిజన్స్ కోసం పార్కుల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలాగా ఎప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివ చౌదరి అన్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీలో 3వ ఫేజ్‌లో గల పార్కులలో ఆయనతో పాటు బచ్చుమల్లిలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్కుల అపరిశుభ్రత, నిర్లక్ష్యం పై మెయింటెనెన్స్ టీం, వర్కర్లను మందలించి, సూచనలు సలహాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉదయం, సాయంత్రం వచ్చే వాకర్స్‌కి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అలాగే పిల్లల ఆట స్థలాలు పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. వర్షాల కారణంగా పార్కు స్థలాల్లో గడ్డి విపరీతంగా పెరగటం వలన వెంటనే కలుపు మందు కొట్టాలని మెయింటెనెన్స్ టీం వారికీ సూచించారు. మెయింటెనెన్స్ టీంకి రావాల్సిన పెండింగ్ బకాయిలను అధికారులతో మాట్లాడి.. వారం రోజుల్లోగా వారి అకౌంట్లోకి వచ్చేలాగా బిల్స్ ప్రాసెస్ కోసం చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి రెండు వారాలకు ఒకసారి ప్రతి పార్కు సందర్శిస్తానని యువ నాయకులు తెలియజేశారు. జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి మట్టి కుప్పలను, విరిగిపోయిన చెట్ల కొమ్మలను తొలగించాలన్నారు. అధికారులు వెంటనే స్పందించి, తక్షణ చర్యలు చేపట్టారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న అన్ని సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందేలా చూస్తామన్నారు. నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలకు చెందిన నాయకులు, పద్మా నగర్ ఫేస్ 1 నూతన కమిటీ అధ్యక్షులు కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు మాజీ ఎమ్మెల్యేని కలిసి పలు వినతులు సమర్పించారు. వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి ఆయన భరోసా ఇచ్చారు. పలువురు పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందజేశారు.

పద్మనగర్ ఫేజ్ - 1 కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే..

కుత్బుల్లాపూర్ 131 డివిజన్, పద్మనగర్ ఫేజ్ - 1 కాలనీ సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సంక్షేమ సంఘాలతోనే కాలనీల అభివృద్ధి సాధ్యమవుతుందని, కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, కాలనీ అభివృద్ధికి తాను కృషి చేస్తానని వారికి మాజీ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ చైర్మెన్, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీనివాస్ గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు సత్తిరెడ్డి, దయాకర్, ముత్యాలు, వెంకటేశ్వరరావు, శివ నాగిరెడ్డి, ఖాసీం పీరా, జై సింహా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులున్నారు



క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి





- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అశోక్, కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు అశోక్, సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. క్యూబాపై అమెరికా ఆంక్షలకు నిరసన గా.. దేశ వ్యాప్తం గా క్యూబా సంఘీభావ ప్రదర్శనలలో భాగంగా.. సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో.. మంగళవారం ఉదయం 9 గం॥లకు షాపూర్ నగర్ రైతు బజార్ నుంచి సాగర్ హోటల్ చౌరస్తా వరకు అమెరికా సామ్రాజ్యవాదా నికి వ్యతిరేకంగా క్యూబా ప్రజలకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... క్యూబాపై అమెరికా అనేక సంవత్సరాలుగా నిర్బంధాన్ని ఆంక్షలను విధిస్తూ ఆర్థిక వాణిజ్యాన్ని దెబ్బతీస్తుందన్నారు. దీంతో క్యూబా ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతురని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాదం విధించిన నిర్బందాన్ని ఆక్షలను ఎత్తి వెయ్యాలని.. గతంలో క్యూబాకు అండగా మనదేశం లో ఉన్న వామపక్ష లౌకిక పార్టీల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను క్యూబా ప్రజలకు అందించడం జరిగిం దన్నారు.2024 అక్టోబర్ 28, 29 తేదీలలో ఐక్యరాజ్య సమితి సాధారణ సమావేశాలు జరుగు తున్నాయి. ఈ నేపథ్యంలో.. 'క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాదం విధించిన ఆక్షలను ఎత్తి వేయాలని ఐక్యరాజ్య సమితిలో తీర్మానం చేయాలని సీఐటీయూ జాతీయ కమిటీ క్యూబా సంఘీభావ ర్యాలీలకి పిలుపు నిచ్చిందన్నారు.' దాంట్లో భాగంగానే మంగళవారం ర్యాలీల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రానున్న కాలంలో క్యూబాపై అమెరికా ఆంక్షలు ఇలాగే కొనసాగితే సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ ంలో ఉన్న కోట్లాది మంది కార్మికవర్గం క్యూబాకు అండగా నిలబడతారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు పసుల అంజయ్య, ఈ.దేవ దానం, ఆది, నాగరాజు, బి.సత్యం, పి.శంకర్, సందీప్, జాకీర్ హుస్సేన్, ముక్తార్ నాగేశ్వరరావు, వివిధ కంపెనీల కార్మికులు పాల్గొన్నారు.

సోషలిస్ట్ క్యూబాకి అండగా నిలబడదాం : సీఐటీయూ...

దుండిగల్ : క్యూబా పై అమెరికన్ సామ్రాజ్యవాద నిరంకుశ నిర్బంధాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ.. బాచుపల్లి మండల సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి.. సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్ర శేఖర్ మాట్లాడుతూ సోషలిస్ట్ క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాదం విధించిన ఆంక్షలు అన్ని ఎత్తివేయాలని ఐక్యరాజ్యసమితిలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సంఘీభావంగా దేశవ్యాప్తంగా రాష్ట్రంలో మంగళవారం నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ట్రంప్ అధికారంలో ఉన్నప్పుడు అమెరికన్లు క్యూబాకు ప్రయాణించడానికి అడ్డంకులు కల్పిస్తూ.. అనేక కొత్త కొత్త నిబంధనలను జారీ చేశారన్నారు. అదే ఆంక్షలు నిబంధనలు అమెరికా అధ్యక్షుడు బైడెన్ పాలనలో కూడా కొనసాగుతున్నాయన్నారు. ఈ నిబంధనల కారణంగా ఆహార దిగుమతులు తగ్గిపోయాయన్నారు. అమెరికా క్యూబాను తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశంగా పరిగణిస్తున్నందున.. ఇది క్యూబా యొక్క ఆర్థిక బ్యాంకింగ్ లావాదేవీల పై విదేశీ వాణిజ్యం, ఆదాయ వనరులు, ఎనర్జీ క్రెడిట్ లావాదేవీలకు తీవ్ర అవరోధంగా మారిందని తెలిపారు. క్యూబా ఆరోగ్య సంరక్షణ, ఆహారం వ్యవసాయ రంగాలకు వర్తించే విధంగా అమెరికా ఉద్దేశపూర్వకంగా నిషేధాలు మరియు పరిమితులను అమలు చేస్తుందన్నారు. ఈ నియంత్రణల కారణంగా క్యూబా ప్రజానీకం ఆహార సంక్షోభాన్ని, వ్యవసాయరంగ ఉత్పత్తులకు కావలసిన పరికరాలు, విడిభాగాలు, ట్రాక్టర్లు ,హార్వెస్టర్లు, ఇతర రవాణా సాధనాలు అందుబాటులో లేక వ్యవసాయం స్తంభించిపోయిందన్నారు. ఈ దిగ్బంధనం యొక్క ప్రధాన లక్ష్యం ఆకలితో క్యూబా జనాభా మరణిస్తే ప్రజలు వారి అధికారులకు వ్యతిరేకంగా తిరగబడతారని సోషలిస్ట్ క్యూబా వ్యవస్థ నాశనమవుతుందని ఈ దుష్టపన్నాగం నెరవేరలేదన్నారు. కానీ క్యూబా ప్రజలు దైనందిన జీవితాన్ని గడపటానికి నిత్యవసరాలు కొరత వల్ల అంతులేని కష్టాలు ఎదుర్కొంటున్నప్పటికీ సోషలిస్టు వ్యవస్థను కాపాడుకోవడమే లక్ష్యంగా పోరాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ప్రభుదాస్, ప్రకాష్, వెంకటేష్, యూనియన్ అధ్యక్షులు సయ్యద్, జమీల్, ఎండి కలీం, ఎండి ఖలీల్ నరసింహ చారి అఫ్రోజ్ పాల్గొన్నారు.

క్యూబాపై అమెరికన్ సామ్రాజ్యవాద నిరంకుశ నిర్బంధాన్ని ఖండిద్దాం: సీఐటీయూ సీనియర్ నాయకులు బీఎన్ సుదర్శన్, జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్..

బాలానగర్ : బాలానగర్‌లో పారిశ్రామిక ప్రాంతంలోని నర్సాపూర్ చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో.. క్యూబా దేశానికి సంఘీభావంగా మంగళవారం సీఐటీయు కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ప్ల కార్డ్‌లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ సీనియర్ నాయకులు బీఎస్ సుదర్శన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 31 సంవత్సరాలుగా జనరల్ అసెంబ్లీ క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య ఆర్థిక దిగ్బంధనానికి ముగింపు పలకాలనే తీర్మానాన్ని అత్యధిక మెజార్టీతో ఆమోదించింది. ఈ మేరకు గత 63 సంవత్సరాలుగా దిగ్బంధనం వల్ల క్యూబా ఆర్థికంగా 164.14 బిలియన్ డాలర్లను నష్టపోయిందని తెలిపారు. ద్రవయోల్బణం రీత్యా చూస్తే ఇది మొత్తం 1.499 ట్రిలియన్ డాలర్లు ట్రంపు అధికారంలో ఉన్నప్పుడు అమెరికన్లు క్యూబాకు ప్రయాణించడానికి అడ్డంకులు కల్పిస్తూ అనేక కొత్త కొత్త నిబంధనలు జారీ చేసిందని.. అవే ఆంక్షలు, నిబంధనలు అమెరికా అధ్యక్షుడు జోబైడెను పరిపాలనలో కూడా కొనసాగుతున్నాయన్నారు. ఈ నిబంధనల కారణంగా దిగుమతులు తగ్గిపోయాయని.. అమెరికా, క్యూబాను తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశంగా పరిగణిస్తున్నందున.. ఇది క్యూబా ఆర్థిక బ్యాంకింగ్ లావా దేవీలు, విదేశీ వాణిజ్యం, ఆదాయం వనరులు, ఎనర్జీ మరియు క్రెడిట్ లావా దేవీలకు తీవ్ర అవరోధం మారిందన్నారు. ప్రస్తుతం ఉన్న వ్యవసాయం యంత్రాల నిర్వహణకు అవసరమైన ఇంధనం, నూనెలు మరియు లూబ్రికెట్ల కొరత, ఎరువులు, పురుగు మందుల కొరత టన్నులకొద్దీ ఉత్పత్తులను శిథిలికరించే సామర్థ్యం కోల్పోవడం వంటి కారణాలవల్ల ఆహార ఉత్పత్తి తగ్గింది. క్యూబా దేశాన్ని కాపాడుకోవడం కార్మిక వర్గంపై దేశ ప్రజలపై ఉన్నదన్నారు. కరోనా లాంటి విపత్తు కాలంలో అతి చిన్న దేశమైన క్యూబా 52 దేశాలకు వారి దేశాల నుండి వైద్యులు వెళ్లి కరోనాతో పోరాడి ఎంతో మంది కరోనాతో పోరాడుతున్న వారిని కాపాడిన గొప్ప మనసున్న దేశంగా నిలిచిందన్నారశ్రీను. అలాంటి దేశంపై అమెరికా సామ్రాజ్యవాదం నిర్బంధాన్ని ముగింపు పలకాలని ఐక్య రాజ్యసమితిలో తీర్మానం జరిగేలా సంఘీభావంగా ప్రపంచ దేశాలు నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమిత్ కెపాసిటర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ మల్లేష్, లక్ష్మి, సబిత, నాని, వనిత, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.



అక్షిత విద్యా ఫౌండేషన్ కృషి అభినందనీయం







- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేద విద్యార్థుల బంగారు భవితకు అక్షిత విద్యా ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని కుత్బు ల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అన్నారు. మంగళ వారం గాజులరామారం డివిజన్ పరిధి గాజులరామా రం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. పదవ తరగతి విద్యార్థు ల పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై.. విద్యార్థులకు నోట్ బుక్ పుస్తకాల కిట్లను ఫౌండేషన్ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేయూతనందించేందుకు స్వచ్ఛందసంస్థలు, దాతలు ముందుకు రావాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థు ల విద్యాభివృద్ధి కోసం అక్షిత ఫౌండేషన్ ఫౌండర్, చైర్మెన్ సురేష్ కుమార్ చేపడుతున్న సేవ కార్యక్రమాలను కొనియాడారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు అశోక్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరిశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దొండేటి విజయ రాంరెడ్డి, సీనియర్ నాయ కులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్,నవాబ్ భాయ్, మూసా ఖాన్, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి..

కుత్బుల్లాపూర్: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మంగళవారం పేట్‌బషీ రాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కలిశారు. పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సానుకూలంగా స్పందించారు.

భూగర్భ డ్రయినేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..

దుండిగల్: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 20వ వార్డులోని జెఎన్ఎన్ యుఆర్ఎం లక్ష్మీ నగర్ కాలనీలో కౌన్సిలర్ మురళి యాదవ్ ఆధ్వర్యంలో.. సుమారు రూ.80లతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ పనులకు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, మున్సిపల్ చైర్ పర్సన్ శంభీపూర్ కృష్ణవేణి క్రిష్ణతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ శివారు ప్రాంతాలలో కొత్త కొత్త కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని, జనాభా అభివృద్ధికి అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని రానున్న రోజుల్లో అబ్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డిల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, సలహాదారులు కామేశ్వర్ రావు, కాలనీ వాసులు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి డైరెక్టర్ రాములు పదవీ విరమణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలో చీఫ్ ఇంజినీర్/ఐపీసీ అండ్ డైరెక్టర్ (కమర్షియల్, ఆర్ఏసీ అండ్ అస్సెస్మెంట్, ఈఏ) గా పని చేస్తున్న కావలి రాములు మంగళ వారం పదవీ విరమణ చేశారు. ఆగస్టు 16, 1986లో కేటీపీఎస్-బీలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా నియమితులయ్యారు. విధాన పరంగా అతి ముఖ్య విభాగాల్లో దాదాపు 38 ఏండ్లు వివిధ హెూదాల్లో పని చేసిన విశేష అనుభవం ఉన్నది. 2018లో రాష్ట్ర ప్రభుత్వం వీరిని డైరెక్టర్ కమర్షియల్‌గా నియమించింది. అప్పటి నుంచి 2024 వరకు డైరెక్టర్ కమర్షియల్‌గా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాములు భార్య సుజాత స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియాలో చీఫ్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె మేఘన ఐఏఎస్ (మహారాష్ట్ర క్యాడర్), అల్లుడు స్వాప్నిల్ మహాజన్ (ఐపీఎస్) (కేరళ క్యాడర్), ఎస్ఐఏ, హైదరాబాద్‌లో పని చేస్తున్నారు. చిన్న కుమార్తె డాక్టర్ వర్షిత, ఎంబీబీఎస్, ఎండీ పిడియాట్రిక్ పూర్తి చేసి, నిలోఫర్ దవాఖానలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.

మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నాం

- కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్



నవతెలంగాణ-బంజారాహిల్స్

బండారు బాల్ రెడ్డి నగర్ రోడ్డు నిర్మాణ పనులు గత కొన్ని నెలలుగా వాయిదా పడుతున్న సంగతి తెలిసిందే.. రూ. 40 లక్షల బడ్జెట్‌తో నిర్మించనున్న ఈ రోడ్డు నిర్మాణ పనులు మంగళవారం స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మౌనిక వసతులు కల్పనలో ఎటువంటి అలసత్వం ఉండదని నాణ్యతతో కూడిన రోడ్డు నిర్మాణ పనులు వెంటనే మొదలుపెట్టాలని, బస్తీ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, బస్తీ ప్రజలు, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జేబీఎస్ ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన సదస్సు



నవతెలంగాణ-కంటోన్మెంట్

జూబ్లీ బస్టాండ్‌లో ఆర్టీసీ డ్రైవర్లకు మంగళవారం ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని ఆర్.టి.సి. డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు నివారణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. కార్యక్రమంలో సుమారు 70 మంది డ్రైవర్లు, మేడ్చల్ డిపో మేనేజర్ సుధాకర్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ కూకట్‌పల్లి కవిత, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కాళేశ్వర్, వెంకట ప్రసాద్ హెచ్.జీ. అధికారి పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలి

- అడిషనల్ కమీషనర్ స్నేహ శబరీష్
- 10 శాతం ర్యాండం కుటుంబాలు చెక్ అప్
- సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సమర్థవంతంగా నిర్వహించాలని, అందుకు సర్వే నిర్వహణ చేయడంపై ఎన్యూమరేటర్‌లు, సూపర్వైజర్లు పూర్తి అవగాహన ఉండాలని అడిషనల్ కమీషనర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం గ్రేటర్ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పై డిప్యూటీ కమిషనర్లు, సర్కిల్ లెవల్ మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహ శబరీష్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవంబర్ లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) నవంబర్ నెలలో చేపడుతున్నట్టు తెలిపారు. ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక స్థితి, విద్యా స్థాయి, ఉపాధి పరిస్థితులు, రాజకీయ ప్రయోజనం కుటుంభం ఆర్థిక పరిస్తితి వివరణాత్మక సమాచారం సేకరించడమే ఈ సర్వే ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలోని ప్రజల జీవనస్థితి, అవసరాలు, సమగ్ర సమాచారం చేసి వాటి పరిష్కార మార్గాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్నారు. సర్వే డేటా సేకరణలో అవలంబించాల్సిన నైతిక ప్రమాణాలు, వ్యక్తిగత గోప్యతా హక్కులను కాపాడటం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. సర్వే కోసం ఎన్యూమరేటర్స్ ను, సూపర్ వైజర్స్ ను నియమించుకోవాలని, ఎన్యూమరేటర్స్ సర్వే నిర్వహించి తమకు కేటాయించిన అన్ని కుటుంబాల డేటా సేకరించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం సేకరించాలన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్ లలో అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదుపై పూర్తి స్థాయిలో శిక్షణా కల్పించాలని ఎన్యూమరేటర్లు మార్గదర్శకాల మేరకు సర్వే నిర్వహించాలని తెలిపారు. సర్వే పూర్తైన ఇంటికి స్టిక్కర్ వేయాలని సూచించారు. సూపర్వైజర్లు ఎన్యుమరేటర్ సేకరించిన డాటాలో 10 శాతం ర్యాండం కుటుంబాలను చెక్ అప్ చేయాలన్నారు. ఎన్యూమరేటర్ పనితీరు పర్యవేక్షించి, సర్వే ప్రక్రియలో అవసరమైన మార్గదర్శకం, సహాయం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఫైనాన్షియల్ అడ్వైజర్ శరత్ చంద్ర హౌస్ హెూల్డ్ షెడ్యూల్ సర్వే ఫారం, హౌస్ లిస్టింగ్ ఫారం, ఎన్యూమరేటర్ మార్గదర్శకాలు, స్టిక్కర్ తదితరాల గురించి వివరించారు. శిక్షణలో భాగంగా పి పి టి ద్వారా సర్వే ఏ విధంగా చేయాలి, ఫారం నింపే విధానం, ఇతర ముఖ్య వివరాలను సవివరంగా వివరించారు. మాస్టర్ ట్రైనర్స్ కు సర్వే నిర్వహణ సంబంధిత పద్ధతులు, సాంకేతికతలు, ప్రామాణిక పద్ధతులు వివరించడంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. సర్వే సమయంలో ఎదురయ్యే పలు సమస్యలు, వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై వివరించారు. అనంతరం సర్వే విషయమై పలువురు అడిగిన సందేహాలకు నివత్తి చేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు అలివేలు మంగతాయారు, సరోజ, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ్ చౌహాన్, రవి కిరణ్, వెంకన్న, చీఫ్ అర్బికల్చర్ అధికారి సునంద, డిప్యూటీ కమిషనర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు, ఏఎంసీలు, సర్కిల్ స్థాయి మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ ఉన్నవారికే అనుమతి

- అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- ఎస్ఆర్ నగర్ ఏసీపీ వెంకటరమణ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

అన్ని అనుమతులు ఉన్నవారు మాత్రమే బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా షాపు యజమానులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ అధికారుల వద్ద నుంచి అనుమతి తప్పకుండా తీసుకోవాలని ఎస్ఆర్ నగర్ ఏసీపీ వెంకటరమణ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. దుకాణాల వద్ద ఇసుక బస్తాలు, మంటలు ఆర్పే సిలిండర్లు, నీరు డ్రమ్ములలో నిల్వ ఉంచుకోవాలని, నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్ఆర్ నగర్, బోరబండ పోలీస్ స్టేషన్ల పరిధిలో దీపావళి మందులు విక్రయించే దుకాణాలు ఎన్ని ఉన్నాయో, ఇన్‌స్పెక్టర్లు వద్ద లిస్టు ఉండాలని, ప్రతి ఒక్క దుకాణం వద్దకు సెక్టార్ ఎస్సైలు వెళ్లి వారి వివరాలు సేకరించాలని, అన్ని అనుమతులు ఉన్నాయో లేదో? పరిశీలించాలని సూచించారు. బాణాసంచా కోసం వచ్చే వాహనదారులు, దుకాణాల వద్ద సూచించిన పార్కింగ్ ఏరియాలో పార్క్ చేసుకోవాలని, రోడ్లపై పార్కు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చిన్నపిల్లలను కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొని రావద్దని, కొనుగోలు చేసిన దీపావళి మందులను అదే రోజు కాల్చివేయాలని, ఇంట్లో నిలువ ఉంచుకోవద్దని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఇండ్ల ముందు బాణాసంచా కాల్చేవారు రోడ్లపై కాల్చవద్దని, అటు- ఇటు నడుచుకుంటూ, వాహనాలపై వెళ్లే వారిని గమనించి బాంబులు కాల్చాలని, భారీ శబ్దంతో కాల్చే బాంబులు నిషేధమని తెలిపారు. పండగ రోజు సాయంత్రం 8 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే దీపావళి బాంబులు కాల్చుటకు పోలీస్ అధికారులు అనుమతి ఇచ్చారని, ఆ తరువాత ఎవరైనా దీపావళి మందులు కాల్చిన యెడల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రశాంతంగా, ఆనందంగా పండుగ నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఫీజు రీయంబర్స్మెంట్ సమస్యపై సీఎంకు పోస్టు కార్డులు



నవతెలంగాణ-ఓయూ

విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం హబ్సిగూడా శ్రీ మేధా కళాశాల, బిజినెస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పోస్ట్ కార్డ్స్ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు తక్షణమే ఫీజు రియంబర్స్‌మెంట్స్ చెల్లించాలనే ఉద్దేశంతో తలపెట్టిన పోస్ట్ కార్డు ఉద్యమంలో విద్యార్థులు భాగస్వామ్యం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యువ వికాసం పథకంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి రూ. ఐదు లక్షల విద్య భరోసా కార్డును కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సర కాలం గడుస్తున్నా ఇప్పటివరకు విద్యా భరోసా కార్డును కల్పించకపోవడమే కాకుండా ఈ సంవత్సరం విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదని విమర్శించారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో కొన్ని డిగ్రీ కళాశాలలు ఆర్థిక ఇబ్బందులతో తమ కళాశాలలను అర్ధాంతరంగా మూసివేసే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను చెల్లించకుండా ఇలాగే వ్యవహరిస్తే విద్యా సంవత్సరం పూర్తయిన తర్వాత విద్యార్థులు తమ సర్టిఫికెట్లను పొందలేని పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో విద్యార్థులందరినీ కూడగట్టి రాష్ట్ర ప్రభుత్వం పై బీఆర్ఎస్ విద్యార్థి విభాగం తరుపున ఒత్తిడి తీసుకొస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మేధా కళాశాల, హైదరాబాద్ బిజినెస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

క్రాకర్ షాపులకు అనుమతులుంటున్నాయా..?



నవతెలంగాణ-బంజారాహిల్స్

దీపావళి పండుగ సందర్భంగా నగరవ్యాప్తంగా క్రాకర్ షాపులు వెలుస్తున్నాయి. అయితే వాటికి అనుమతులు తీసుకుంటున్నారా అనే ప్రశ్నలు వస్తున్నాయి. ఎందుకంటే జనావాసాల్లో వీటిని ఏర్పాటు చేయడం సరైనది కాదు. కానీ జనావాసాల్లో చాలా క్రాకర్స్ షాపులు వెలుస్తున్నాయి. దాంతో వాటికి అనుమతులు ఎలా ఇస్తున్నారు. ఎవరి ఆధీనంలో ఈ అనుమతులు జారీ చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవలే అబిడ్స్ లోని క్రాకర్ షాపులో అగ్ని ప్రమాదం ఏర్పడి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరిగిన సంగతి తెలిసిందే. పోలీసులు, ఫైర్ సేఫ్టీ అధికారుల పర్మిషన్లతో బంజారాహిల్స్ లోని సాగర్ సొసైటీ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలోని క్రాకర్ షాపులు, ఫిలింనగర్‌లోని ఓ మైదాన ప్రాంతంలో పర్మిషన్లు స్థానిక పోలీస్ స్టేషన్‌ల నుంచి ఫైర్ సేఫ్టీ అధికారులతో జారీ చేసినట్టు సమాచారం. కానీ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నంది నగర్, ఉదయ నగర్, ఎన్బిటి నగర్‌తో పాటు ఇతర పోలీస్ స్టేషన్ పరిధిలైన ఫిలింనగర్ 18 బస్తీలు, ఖైరతాబాద్, పంజాగుట్ట పోలీస్ స్టేషన్ల పరిధిలోని జనావాసాల మధ్యనున్న చిన్న చిన్న కిరాణా షాపులు, జనరల్ స్టోర్లలో, రహదారులపై యధేచ్ఛగా క్రాకర్ షాపులను ఏర్పాటు చేశారు. చింతల్ బస్తీ గ్రౌండ్‌తో పాటు ప్రధాన రహదారులు ఖైరతాబాద్ ఐమాక్స్ గ్రౌండ్, డబుల్ బెడ్ రూమ్ ఇతర బస్తీల్లో షాపుల ఏర్పాటు చేసి అమ్మకాలు జరుపుతున్నారు. అయితే అమ్మకాలను కొనసాగించవద్దని స్థానిక పోలీసు హెచ్చరించినా స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో షాపులను అలాగే నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఎంత మాత్రం సమంజసం కాదని ప్రజా సంఘాల నాయకులు, సామాజికవేత్తలు, స్థానికంగా నివసించే వివిధ కాలనీల అసోసియేషన్ నాయకులు, బస్తీ పెద్దలు అంటున్నారు. వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకుంటే ప్రమాదాలను అరికట్టే అవకాశం ఉంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. క్రాకర్స్ కొన్ని గంటలకు పరిమితం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్న ప్రజలు క్రాకర్స్ షాపులు ఏర్పాటుపై కూడా ఓ నిర్ణయాన్ని ప్రకటిస్తే బాగుంటుందని అభిప్రాయాన్ని వెల్లడించారు. ప్రాణ నష్ట ఆస్తి నష్టం జరిగితే ప్రభుత్వానికి చెడ్డ పేరు అని, ఆ కుటుంబానికి తీరని లోటు రెండు జరుగుతాయని ప్రభుత్వం పునరాలోచించి పండగ కంటే ముందే ఓ నిర్ణయాన్ని ప్రకటిస్తే బాగుంటుందని ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజలు చెబుతున్నారు. ఫైర్ సేఫ్టీ అధికారి రఘు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనసాగే షాపులకు ఎటువంటి ఆటంకాలు ఉండవని, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగే షాపులు సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రాకర్ షాపులు ఏర్పాటు చేసన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలతో పాటు ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



కాలేజీ భవనాల నిర్మాణానికి నిధుల కొరత శోచనీయం

- ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గంలో వివిధ అభివద్ధి పనులను చేపడుతున్నామని, ప్రస్తుత ప్రభుత్వ హయంలో సితాఫలమండీ ప్రభుత్వ కాలేజీ భవనాల నిర్మాణానికి నిధుల కొరత ఎదురు కావడం శోచనీయమని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సితాఫలమండీ డివిజన్ పరిధిలో వివిధ అభివద్ధి కార్యక్రమాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. జోషీ కాంపౌండ్‌లో రూ.33 లక్షల ఖర్చుతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను, టీ.ఆర్.టీ. కాలనీ పార్కులో రూ.7 లక్షల ఖర్చుతో ఓపెన్ జిమ్ సామగ్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఉపకరించే కార్యక్రమాలను, అభివద్ధి పనులను తాము చేపడుతున్నామని తెలిపారు. ప్రోటోకాల్ నిబంధనలను పాటించక పోవడం సరికాదన్నారు. జోషి కాంపౌండ్, టీ.ఆర్.టీ. క్వార్టర్స్ ప్రాంతాలను సమస్యల రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దితున్నామని తెలిపారు. సితాఫలమండీ కార్పొరేటర్ సామల హేమ మాట్లాడుతూ.. డివిజన్‌లో అన్ని సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించామని తెలిపారు. బీఆర్ఎస్. నేత కరాటే రాజు, జోషి కాంపౌండ్ అధ్యక్షుడు రాజ సుందర్, ప్రధాన కార్యదర్శి సుబాష్, టీ.ఆర్.టీ. కాలనీ సంఘం నేతలు జుగ్ను శేఖర్, రాజేష్ సింగ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులపై వాహనదారుడు బూతు పురాణం

- నిందితుడిపై కేసు నమోదు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు



నవ తెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36లో మంగళవారం జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా భార్యాభర్తలు టు వీలర్ వాహనంపై వచ్చారు. వాహనాన్ని ఆపి తనిఖీ చేసి చలాన్లు ఉన్నట్టు గుర్తించారు. ఈ మేరకు చలాన్లు చెల్లించి వాహనం తీసుకుని వెళ్లాలని బండి తాళాన్ని పోలీసులు తీసుకున్నారు. అందుకు ఆగ్రహించిన వాహన దారుడు తాళం తీసుకునే అధికారం ఎవరిచ్చారుని, చలాన్ వేయండి అన్ని చెల్లిస్తాను అంటూ బూతులు తిడుతూ వాహనాన్ని కాలుతో తన్ని కింద పడవేసి వెళ్లిపోవాలని ప్రయత్నం చేశాడు. వెంటనే ట్రాఫిక్ పోలీసులు 100 నెంబర్‌కు కాల్ చేసి నిందితుడిపై జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల విచారణలో నిందితుడిని గాజుల రామా రామ్‌కు చెందిన మంగళ శ్రీనివాస్‌గా గుర్తించారు. అతని వాహనం నెంబర్ టీఎస్ 34 ఈ 9001 అని దానిపై 8 చలాన్లు, రూ. 1600 ఫైన్ పెండింగ్‌లో ఉంది. ఫైన్ చెల్లించాలని అడిగిన పోలీస్ అధికారులపై తిరగబడి బూతులు తిట్టినందున జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

డ్రగ్స్‌ను ప్రోత్సహిస్తారా..ఇదేమి వైఖరి.?

- కాంగ్రెస్ సనతనగర్ ఇన్‌చర్జి కోట నీలిమ



నవతెలంగాణ-బేగంపేట్

డ్రగ్సను ప్రోత్సహిస్తారా..ఇదేమి వైఖరి.? అని కాంగ్రెస్ సనత్ నగర్ ఇన్‌చార్జి కోట నీలిమ ప్రశ్నించారు. జన్వాడ ఫామ్‌హౌస్ ఘటనపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న కామెంట్స్‌పై ఆమె తనదైన శైలీలో స్పందించారు. అనుమతి లేకుండా పార్టీ జరుగుతుందని సమాచారంతో పోలీసులు చర్యలు తీసుకోగా దానికి రాజకీయ కోణాన్ని ఆపాదించి పబ్బం గడుపుకునేందుకు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అది కుటుంబ పార్టీ అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మద్యం సీసాలు, మత్తుమందు పరీక్షలో ఓ వ్యక్తికి పాజిటివ్ అని తేలినా దానిని కవర్ చేసుకునేందుకు బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు మనం ఇచ్చే సందేశం ఇదేనా అని ప్రశ్నించారు. గ్రేటర్ హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా మార్చుకునేందుకు అంతా కలిసి రావాల్సింది పోయి వారికి మద్దతు ఇచ్చేలా మాట్లాడటం సరికాదన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎవరికి అనుకూలంగా మాట్లాడుతున్నారో తెలుసన్నారు. గత పదేండ్లలో గ్రేటర్ హైదరాబాద్‌లో చట్ట విరుద్ధంగా డ్రగ్స్, రేవ్ పార్టీలు జరిగినా చర్యలు తీసుకోలేదు కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంటే దానిలో తప్పును వెతకడం సరికాదని పేర్కొన్నారు. రాజకీయ నాయకుల నుంచి ప్రజల కోరుకునేది ఇదేనా? ఆలోచించాలన్నారు. డ్రగ్స్‌తో పిల్లల జీవితాలు నాశనం కాకుడదనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నమని ప్రతి ఒక్కరూ ఇందుకు కలిసి రావాలన్నారు. ఈ మహమ్మారిని రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి తరిమికొట్టాల్సింది పోయి...వారికే మద్దతు ఇచ్చేలా తలసాని మాట్లాడటం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు చేసే కామెంట్స్‌ని ప్రజలు హర్షించడం లేదని, ప్రజలు వారిని నిలదీయాలని కోరారు.

నిలకడగా 'మోమో' బాధితుల ఆరోగ్యం

నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్ నంది నగర్ లోని ప్రదుల సంఖ్యల ఆ మోమోస్ తిని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. అయితే సోమవారం ఓ నలుగురు, మంగళవారం మరో ముగ్గురు డిశ్చార్జయ్యి ఇంటికి వెళ్లగా మరో 15 నుంచి 20 మంది బాధితులు ఇంకా చికిత్స పొందుతున్నారని తెలిసింది. హైదరాబాద్ ఆరోగ్య శాఖ అధికారి వెల్లడించిన లెక్కల ప్రకారం నగరంలోని అపోలో, విజయ్ మేరీ, తస్నీర్, స్వాతి, ప్రాథమిక ప్రభుత్వ ఆస్పత్రులతో పాటు రిలీఫ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితి కొంత నిలకడగా ఉందని తెలిపారు. పూర్తి చికిత్స అనం తరం వారిని నివాసాలకు తరలిస్తామని, తరలించిన అనంతరం కూడా ఆరోగ్య పరిస్థితి నిలకడగా లేకుంటే తిరిగి ఆస్పత్రిలో చేరి చికిత్స చేయించుకోవాలని సలహా ఇచ్చారు. వారందరూ కోలుకునేలా చూడాలని ఆస్పత్రి యజమాన్యాలకు సూచించారు.

బైక్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఓయూ

హైదరాబాద్ నగర మార్కెట్‌లో కొత్తగా ప్రవేశించిన 'ఏ.డీ.ఎం.ఎస్' 'ఈ బైక్' ను సితాఫలమండిలోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మోటార్ వాహనాల వాడకంలో విప్లవాత్మక మార్పులు అవసరమని, సమకాలీన పరిస్థితుల్లో ఎలక్ట్రిక్, బ్యాటరీ చార్జింగ్ వాహనాలకు ప్రాముఖ్యత ఉందన్నారు. వాయు, శబ్ద కాలుష్య రహిత వాహనాల వాడకం వల్ల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సామల హేమ, నేతలు కుమార్ యాదవ్, కరాటే రాజు,ఈ బైక్ సంస్థ ప్రతినిధులు డాక్టర్ రాజ్ వీర్, బలరాజ్, కత్తి మురళి గౌడ్, దిలీప్ రెడ్డి, సంపత్, పాల్గొన్నారు.

'కిమ్ సన్ షైన్'లో అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ-బేగంపేట్

వరల్డ్ స్ట్రోక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ బేగంపేటలో స్ట్రోక్ లక్షణాలను గుర్తించడం, సకాలంలో వైద్య సేవలు ఎలా తీసుకోవాలనే ప్రాముఖ్యతను తెలియజేస్తూ మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. హాస్పిటల్ సీనియర్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సీహెచ్ గోపాల్, డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ నివేదిత సాయి చంద్ర ల ఆధ్వర్యంలో స్ట్రోక్ లక్షణాలు ఎలా ఉంటాయి, ఎలా గుర్తించాలి, ఎంత త్వరగా వైద్య సేవలు అందించాలనే విషయాలపై అవగాహన కల్పించడంతో పాటు స్ట్రోక్ తో బాధపడుతూ చికిత్స అనంతరం కోలుకున్న పేషంట్‌కు అందించిన చికిత్సలను ఈ సందర్భంగా తెలియజేశారు. నిర్ధారణ కంటే నివారణ చాలా ముఖ్యమని ఈ సందర్భంగా వైద్యులు తెలిపారు. రోజువారి వ్యాయామం, జీవనశైలిలో మార్పుల ద్వారా బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలను గుర్తిస్తే బి ఫాస్ట్ అమలు చేయాలని సూచించారు. బి-బ్యాలెన్స్ తప్పడం, ఈ- ఆకస్మిక దష్టిలోపం, ఎఫ్- ముఖం ఒక వైపు వంగిపోవడం, ఏ- చేతులు బలహీన పడడం, ఎస్- మాట్లాడడంలో ఇబ్బంది, టీ - వెంటనే స్పందించడం. స్ట్రోక్ చికిత్సలో ప్రతి నిమిషం చాలా ముఖ్యమైనది. ప్రతి నిమిషానికి మెదడులో మిలియన్ల కొద్ది నరాలు దెబ్బ తినడం, జ్ఞాపక శక్తిని, పనితీరు శాశ్వతంగా కోల్పోయేలా చేస్తుంది. సరైన చికిత్స కోసం 24/7 అత్యవసర సేవలు, ఎంఆర్ఐ/ సీటీ స్కాన్, ఐసీయూ సేవలతోపాటు న్యూరాలజిస్ట్, న్యూరో సర్జన్, సపోర్ట్ సిబ్బంది సిద్ధంగా ఉన్న ఆస్పత్రికి తీసుకువెళ్లాలి. యాంజియోగ్రఫీ, క్లాత్ రిట్రైవల్‌తో సహా ఆధునిక చికిత్సల ఎంపికలు కలిగిన క్యాత్ ల్యాబ్, న్యూరో ఇంటర్వెన్షనల్ నైపుణ్యంతో కూడిన ప్రత్యేక స్ట్రోక్ సెంటర్ అందుబాటులో ఉండాలని తెలిపారు. స్ట్రోక్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే గోల్డెన్ అవర్‌లో రోగిని హాస్పిటల్‌కు తీసుకురావాలని తెలిపారు.

యశోద ఆస్పత్రిలో 'బ్రెయిన్ స్ట్రోక్'పై అవగాహన



నవతెలంగాణ-బేగంపేట

వరల్డ్ బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భంగా సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మంగళవారం బ్రెయిన్ స్ట్రోక్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు బ్రెయిన్ స్ట్రోక్ పేషెంట్లలో కొత్త చికిత్స విధానాలు, అందుబాటులోకి వచ్చిన సాంకేతికతలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రమేష్ మస్తీపురం, కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ మాట్లాడారు. "పక్షవాతం(బ్రెయిన్ స్ట్రోక్) అనేది మనిషిని తెలియకుండానే కుంగదీసే ప్రమాదకరమైన వ్యాధి. అప్పటి వరకు ఆరోగ్యంగా కనిపించే వ్యక్తిని అకస్మాత్తుగా వికలాంగుడిగా మారుస్తుంది. కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. మహిళలతో పోలిస్తే పురుషుల్లో పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మద్యం తాగడం, పొగతాగడం, దీర్ఘకాలిక వ్యాధులు, మధుమేహం, అధిక రక్తపోటు, స్థూలకాయం వంటి సమస్యల వల్ల పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువ కాబట్టి వయసు పెరిగే కొద్దీ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి ముఖ్యంగా బ్రెయిన్ స్ట్రోక్ పట్ల అందరిలో మరింత అవగాహన రావడం ఎంతో అవసరం " అని అన్నారు. యశోద హాస్పిటల్స్ గ్రూప్, డైరెక్టర్, డా.పవన్ గోరుకంటి మాట్లాడుతూ.. బ్రెయిన్ స్ట్రోక్ ట్రీట్మెంట్ కోసం అందుబాటులోకి తెచ్చిన అత్యాధునిక చికిత్స విధానం "మెకానికల్ థ్రోంబెక్టమీ" చాలా మంది రోగులను వైకల్యం, ప్రాణాపాయం నుంచి కాపాడుతోందని తెలిపారు. మెదడుకు రక్త సరఫరా నిలిచిపోయినప్పుడు స్ట్రోక్ సంభవిస్తుందని.. ఫలితంగా మెదడు కణాలకు తాత్కాలిక లేదా శాశ్వత నష్టం జరుగుతుందని చెప్పారు. మెకానికల్ థ్రోంబెక్టమీ ప్రక్రియ రక్త నాళాలలో గడ్డలను క్లియర్ చేయడంలో సహాయపడుతుందని, మెదడుకు రక్త ప్రసరణను తిరిగి ఏర్పాటు చేస్తుందని చెప్పారు.. యశోద హాస్పిటల్స్ ఈ చికిత్సను అందించడంలో ముందంజలో ఉందన్నారు. ఈ చికిత్స బ్రెయిన్ స్ట్రోక్ ప్రారంభ లక్షణాల తర్వాత 24 గంటల వరకు చేయవచ్చు అని పేర్కొన్నారు. యశోద హాస్పిటల్స్ సీనియర్ న్యూరాలజిస్ట్, డాక్టర్. ఆర్. ఎస్. కోమల్ కుమార్ మాట్లాడుతూ.. "బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన తరువాత రక్త నాళాలను తిరిగి తెరవడానికి రెండు చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ముందుగా, థ్రోంబోలిసిస్ ఇంజెక్షన్: ఇది పక్షవాతం ప్రారంభమైన 4-5 గంటల వరకు ఉపయోగపడుతుంది. రెండోది థ్రోంబెక్టమీ - పక్షవాతం వచ్చిన 24 గంటల వరకు చేయగలిగేది, ఇది స్టెంట్ ద్వారా రక్తనాళంలో రక్తప్రసరణకు అడ్డుగా ఉన్న దానిని తొలగించే పద్ధతి. పక్షవాతం వచ్చిన వెంటనే ఆస్పత్రికి వెళ్లగలిగితే, పక్షవాతం వచ్చినా యథావిధిగా జీవించగలుగుతారు. వైద్యరంగంలో అత్యుత్తమ వైద్య సేవలను అందించడంలో ఎప్పుడూ ముందుండే యశోద హాస్పిటల్స్ డీటీఏఎస్‌తో "బై-ప్లేన్ న్యూరో యాంజియో ప్రొసీజర్ సూట్" అనే అత్యాధునిక సాంకేతికతను ప్రారంభించి ఎంతో మంది బ్రెయిన్ స్ట్రోక్ పేషెంట్లను కాపాడగలిగాం. పక్షవాతం వచ్చిన వ్యక్తులు వ్యాధి లక్షణాలు కనిపించిన తర్వాత స్ట్రోక్ సెంటర్‌కు చేరుకోగానే, ఎంత త్వరగా చికిత్స అందిస్తే అంత మెరుగైన ఫలితం వచ్చే అవకాశం ఉంటుంది. ఈ "బై-ప్లేన్ న్యూరోఆంజియో ప్రొసీజర్ సూట్"తో బ్రెయిన్ స్ట్రోక్ రోగికి చేయవలసిన స్కానింగ్ పరీక్షలు, వాటి ఫలితాలు, తదుపరి చికిత్స నిర్ణయాలు, చికిత్సలు (థ్రాంబోలైసిస్, థ్రాంబొక్టెమి) లాంటివన్నీ కూడా ఒకే గదిలో, ఒకే మెషీన్ మీద చేస్తారు, తద్వార అమూల్యమైన గోల్డెన్ అవర్ సమయంలో, రోగికి సమయం వృథా కాకుండా థ్రాంబోలైసిస్, థ్రాంబొక్టెమి చికిత్స సత్వరంగా అందిస్తారు. సమయానుసారం చేసే ఈ చికిత్స వల్ల పక్షవాతం నుంచి త్వరగా కోలుకొనే అవకాశం ఉంటుంది. ఈ సూట్ అధునాతన ఇమేజింగ్ సామర్థ్యాలను కలిగి ఉండి రోగి చుట్టూ 360 డిగ్రీలు కదలగలదు. బై-ప్లేన్ సిస్టమ్ అత్యంత వేగం, కచ్చితత్వంతో రోగి ప్రాణాలను రక్షించే సంరక్షణను అందించడానికి మా బందాన్ని సన్నద్ధం చేస్తుంది" అని తెలియజేశారు.

సివిల్స్ ప్రిలిమ్స్ ఉచిత శిక్షణకు అప్లికేషన్స్ ఆహ్వానం

- సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ డా. కొండ నాగేశ్వర్

నవతెలంగాణ-ఓయూ

2024-25 విద్యా సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీలో క్యాంపస్ కళాశాలలో పీజీ, పీహెచ్డీ చదువుతున్న విద్యార్థులకు సివిల్స్‌లో ఉచిత శిక్షణను అందించేందుకు సివిల్ సర్వీస్ అకాడమీ విద్యార్థుల నుంచి అప్లికేషన్స్ కోరుతున్నదని సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండ నాగేశ్వర్ తెలిపారు. వీసీ ఆదేశాల మేరకు సర్క్యులర్‌ను విడుదల చేసినట్టు పేర్కొన్నారు. అప్లికేషన్‌కు సంబంధించిన వివరాలు ఓయూ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని, ఆసక్తిగల అభ్యర్థులు ఉచితంగా అప్లికేషన్‌ను డౌన్లోడ్ చేసుకొని పని దినాలలో సివిల్ సర్వీస్ అకాడమీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఉచిత శిక్షణకు అప్లికేషన్ సమర్పించేందుకు చివరి తేదీ 8 నవంబర్ 2024 అని, మరిన్ని వివరాలకు యూనివర్సిటీలోని సివిల్ సర్వీస్ అకాడమీ కార్యాలయాన్ని అన్ని పనివేళల్లో సంప్రదించవచ్చని తెలిపారు. అత్యంత నాణ్యంగా బోధించే ఈ శిక్షణ తరగతులను ఓయూ విద్యార్థులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రశాంతంగా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

డీఎస్సీ-2024లో ఎస్జీటీ (స్పెషల్ ఎడ్యుకేషన్) పోస్టు కోసం ఎంపికయిన మెరిట్ అభ్యర్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రశాంతంగా ముగిసింది. మంగళవారం గవర్నమెంట్ ఆలియా ఉన్నత పాఠశాలలో అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. మొత్తం 33 నోటిఫైడ్ పోస్టులకు గాను 1:3 లిస్టులో 34 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. 31 మంది సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు హాజరైనట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి తెలిపింది.

నేషనల్‌లో సత్తా చాటిన తెలంగాణ క్రీడాకారిణి రత్నిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 26, 27 తేదీల్లో ఢిల్లీలో ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ ట్రాక్ నేషనల్ పోటీలు జరిగాయి. తెలంగాణ నుంచి రత్నిక పోటీల్లో పాల్గొని జాతీయస్థాయిలో (బ్రౌన్సు) మెడల్ సాధించింది. సైక్లింగ్ (ట్రాక్ పోటీల్లో) జాతీయ స్థాయిలో తెలంగాణ నుంచి అడుగుపెట్టిన మొట్టమొదటి మహిళా క్రీడాకారిణి కావడం విశేషం. ఈ సందర్భంగా రత్నిక స్కూల్ మేట్స్, పేరెంట్స్ బంధువులు సంతోషం వ్యక్తం చేశారు.

ముగుస్తున్న ఓటీఎస్ గడువు

- ఈ నెల 31 చివరి తేదీ
- చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలన్న ఎండీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓటీఎస్ పథకం వినియోగించుకోవడానికి ఇదే చివరి అవకాశమని ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. పథకం ఈ నెల 31 వరకు అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. కాబట్టి వినియోగదారులు ఈ అద్భుత అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. పెండింగ్ బిల్లుల అసలు మొత్తం కట్టి.. ఆలస్య రుసుం, వడ్డీపై రాయితీ పొందాలని విజ్ఞప్తి చేశారు.

దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న నీటి బిల్లులను చెల్లించడానికి ప్రభుత్వం ఈ ఓటీఎస్ పథకాన్ని ప్రకటించింది. దీని ప్రకారం వినియోగదారులు అసలు మొత్తాన్ని చెల్లిస్తే.. ఆలస్య రుసుం, వడ్డీపై రాయితీ పొందవచ్చు. ఎంతో కాలంగా బిల్లు చెల్లించకుండా పేరుకుపోయిన మొండి బకాయిల క్లియర్ చేసుకోవడానికి ఇదో మంచి అవకాశం. కాబట్టి, ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ 1న ప్రారంభమైన ఓటీఎస్ పథకం.. ఈ నెల 31 వరకు అమల్లో ఉంటుంది. ఓటీఎస్ పథకం కింద వినియోగదారులు తమ పెండింగ్ బకాయిలు చెల్లిస్తున్నారు. కొందరు తమ దగ్గర్లోని జలమండలి కార్యాలయంలో చెల్లిస్తే.. ఇంకొందరు తమకు అనుకూలమైన విధానంలో, ఆన్ లైన్ లో చెల్లింపులు చేస్తున్నారు. ఓటీఎస్ పథకంపై ఏవైనా సందేహాలుంటే.. జలమండలి కస్టమర్ కేర్ నంబర్ 155313 కు ఫోన్ చేసి వాటిని నివృతి చేసుకోవచ్చు. ఈ పథకంపై అధికారులు ఇప్పటికే అన్ని మాధ్యమాల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నారు.

జీహెచ్ఎంసీ ఆహార విభాగం అధికారుల ప్రత్యేక డ్రైవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

బంజారాహిల్స్‌లో మోమోస్ తిని ఓ మహిళ మృతి చెందగా పదుల సంఖ్యలో బాధితులు అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. దీనిపై జీహెచ్ఎంసీ ఆహార విభాగం అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ముందుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి.. వారి నుంచి వివరాలు సేకరించారు. అనంతరం నగరంలో మోమోస్ తయారు చేసే 110 చోట్ల తనిఖీలు చేశారు. పరిశుభ్రత పాటించని దుకాణాలకు అధికారులు నోటీసులు జారీ చేశారు. 69 నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించారు. సేకరించిన నమూనాల్లో కల్తీ జరిగినట్టు నిర్ధరణయితే తయారీదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.







దీపావళి పండుగ సందర్భంగా మార్కెట్లు కిక్కిరిసిపోతున్నాయి. ప్రజలు పండుగకు కావాల్సిన ప్రమిదలు, పూజ సామగ్రిలు, కొనడానికి మార్కెట్లకు వస్తున్నారు. అందుకు సంబంధించిన దృశ్యాలు



IN THE COURT OF THE HON'BLE XIth JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT: SECUNDERABAD.
O.S.NO.812OF 2024

BETWEEN:
(1).PUTHOTA INNAIAH SUSHEELA W/o.Late.P.J.INNAIAH Age:66Yrs, Occ: House-wife, R/o.H.No.11-1-43, Seethapalmandi Secunderabad, Telangana.
(2).PUTHOTA INNAIAH JOSEPH SHANTH S/o. Late. P.J.INNAIAH, Age:36Yrs. Occ:Private Employee, R/o.H.No.11-1-43, Seethapalmandi Secunderabad, Telangana.
(3).PUTHOTA INNAIAH JYOTHI SHALINI D/o.Late.P.J.INNAIAH, Aged: 34Yrs, Occ:Private Employee, R/o.11-1-43, Seethapalmandi Secunderabad, Telangana. ...PLAINTIFF

AND

1.The Tahsildar, Marredpally.
2.All concerned ...DEFENDANTS

To
ALL CONCERNED
Please take notice that the Plaintiff has filed above suit for Declaration of Legal Heirs against you for declaring the Plaintiff as the sole and whole legal heirs of deceased Late. P.J.INNAIAH the same is coming for your appearance on 07.11.2024. If anyone has any objections, you are hereby directed to appear before the court either in person or through Advocate on 07.11.2024 at 10.30 AM failing which the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/-
P.Vinayaka Rao, D.N.Rao, B.Ramesh, K.Sheshikala, A.R.Daniel Raj Advocates,
Vidya Nagar, Hyderabad.
Phone: 6304556495

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR MEDCHAL–MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL.
A.A.C.F.NO 365 OF 2024

BETWEEN:
M/s.SHRIRAMCHANDRA CHITS PVT LTD.,Rep.by itsOcc: FOREMAN Sri.P.MANGA RAO, S/O.LATE, P.SUBBAIAH, aged44yrs, R/O. MALKAJGIRI, HYDERABAD. ...DISPUTANT

AND

NALLAPURAM SRINIVAS, & Others ....OPPONENTS

TO,
1.NALLAPURAM SRINIVAS, S/O N.GIRI, AGED ABOUT 59YRS, OCC: RECORD ASSISTANT, EMP.NO.14 1011, O/O. RWS & SMB, INTRA DIVISION DEPT., COLLECTARATE OFFICE, MEDCHAL, R/O.N.GIRI, R/O.1-C.201, ERRAMANZIL COLONY KHAIRATABAD, HYDERABAD-04.
2.DURGA BAI JAKKULA, W/O. J. SRINIVAS, AGED ABOUT 57 YRS, OCC:WORK INSPECTOR, EMP. NO. 1806736, O/O. RWS & S DEPARTMENT, COLLECTARATE OFFICE, MEDCHAL, R/O.H.NO.12-66, SETA HOMES, BADANGPET, R.R.DIST. 500058
3.PARVEEN BANU, W/O.J.LENIN BABU, AGED ABOUT 41YRS, OCC: ASST. ENGINEER, EMP. NO. 26100 41, O/O MISSION BHAGIRITA DEPT. PANCHAYAT RAJ DEPT., ERRAMANZIL, HYDERABAD, R/O.H.NO. 14-20-32/4/A, SHIVAJINAGAR, OPP. SARASWATHI SCHOOL, BALANAGAAR, HYDERABAD, PIN 500080

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.1,15,016 /- the same is posted to Date:14-11-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Medchal-Malkajgiri District, At:PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2 nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
B.BHUPESH VARDHAN, P.DAYAKAR, P.RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1 st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27.
CellNo: 9948664234

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE : RANGA REDDY DISTRICT, AT: RAJENDRA NAGAR
O.S.No.710 OF 2023

BETWEEN:
Sanjay Rameshlal Khatri and another ...Plaintiff

AND

1.MRO, Gandipet, Gandipet Mandal, R.R.District.
2.All Concern ...Defendants

To,
All Concern ...Defendant no. 2

Please take notice that the above suit is filed for declaration of legal heirs and same is posted on 08-11-2024 @ 10:30 a.m for appearance of Defendant no.2 i.e., All concern in the above suit either in person or through counsel, failing which exparte orders will be passed against you.

//by the order of the court//
G.NANDA GOPAL S.DALJITH SINGH, P.SHRAVAN KUMAR GOUD ADVOCATES
308, MALLIK CHAMBERS, HYDERGUDA MAIN ROAD, HYDERABAD - 29.
Ph.9849619912

IN THE COURT OF THE HON'BLE M.A.C.T. cum Ist ADDL, DISTRICT JUDGE, AT: KAMAREDDY
M.V.O.P.No. 09 of 2024

Between:-
Bandi Kavitha & others ...PETITIONERS

And

Viswa Kharma Rathan Singh @ Rathan Singh & others ...RESPONDENTS

To, Respondent No.1
Viswa Kharma Rathan Singh @ Rathan Singh S/o Mothi Singh, aged about 42 years, Caste: Avusula, Occ: Driver of Fortuner Car bearing No.TS-06-ER-0001. R/o H.No.3-07. HS Dharga, Golkonda. Hyderabad- 500008.

Take notice that the petitioners have filed the above M.V.O.P against you and notices sent to you several times; same were unserved as unclaimed. The above case is posted on **08-11-2024** for your appearance in the above court. You respondent No.1 is hereby informed to appear in the above court on **08-11-2024 at 10.30 am** in person or through Advocate, failing which the matter will be heard and decided in exparte.

// BY ORDER OF THE COURT //
T. BALAKRISHNA
Advocate Kamareddy
Cell: 9440024382

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
I.A.No.6532 OF 2023 IN AS.SR.No.27858 OF 2023

BETWEEN:
Ms.M.Gayathri Devi ...Petitioner/Appellant

AND

Saketa Consultants Limited, rep. by its Managing Director T.Naveenchandra ....Respondent/Respondent

To,
Saketa Consultants Limited, rep. by its Managing Director T.Naveen chandra, 3-4-66/1 & 2nd Floors, Narayanaguda, Hyd-500029. ...Respondent

Please take notice that the above named Petitioner/Appellant has filed the Condone Delay petition vide I.A.No.6532/2023 in the above Appeal vide ASSR No.27858 of 2023 and the same is stand posted to 19-11-2024 for your counter if any before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.

//By crder of the Hion'ble Court//
Sri RAM SHARMA SUSARLA
Advocate
Office at #1-9-317, Vidya Nagar, Hyderabad-500044, T.S.
Cell No.93476 15085

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, REDHILLS, HYDERBAD
ABR.C.F.NO.556 OF 2024

BETWEEN:
M/s.SHRIRAMCHANDRA CHITS PVT LTD.,Rep.by itsOcc: FOREMAN, Sri.P.MANGA RAO, S/O.LATE, P.SUBBAIAH, aged 48 yrs, R/O. MALLAPUR, HYDERABAD. ...DISPUTANT

AND

SHYAM SUNDER SINGH &Others ...OPPONENTS

TO,
1.SHYAM SUNDER SINGH S/O. BAJRANG SINGH, AGED ABOUT 58YRS, OCC:ACP, EMP.NO.2587838 O/O ASSITANT COMMISSIONER OF POLICE, CCS, DD, HYDERABAD, R/O.H.NO.PLOT NO.7, KHARMAN GHAT, HYDERABAD.
2.P.SRINIVASULU, S/O.P.KRISHNAIAH, AGED ABOUT 40YRS, OCC: SUB. INSPECTOR OF POLICE EMP. NO.2598477, O/O.ASST.COMMISSIONER OF POLICE, CCS., DD., HYDERABAD. R/O.H.NO.3-13-110/ 10/D, RAMANTHAPUR, HYD
3.RAMAVATH RAMESH R S/O. R.BALAJI, AGED ABOUT 34YRS, OCC: POLICE CONSTABLE EMP. NO.2602971, O/O.ASST.COMMISSIONER OF POLICE, CCS., DD., HYDERABAD. R/O.H.NO.1-8-1/A, NEW NALLAKUNTA, HYDERABAD.
4.R.PRAVEEN KUMAR, S/O.R. SWAMY, AGED ABOUT 57YRS, OCC: HEAD CONSTABLE EMP. NO. 2582822, O/O. ASST. COMMISSIONER OF POLICE, CCS., DD.,HYDERABAD. R/O. H.NO. 2-1-275/282, NALLAKUNTA, HYDERABAD.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.1,70,720 /- the same is posted to Date: 14-11-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, MedchalMalkajgiri District, At: PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
B.BHUPESH VARDHAN, P.DAYAKAR, P.RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1 st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27.
CellNo: 9948664234

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, REDHILLS, HYDERBAD
ABR.C.F.NO.558 OF 2024

BETWEEN:
M/s.SHRIRAMCHANDRA CHITS PVT LTD.,Rep.by itsOcc: FOREMAN, Sri.P.MANGA RAO, S/O. LATE, P.SUBBAIAH, aged 48 yrs, R/O.MALLAPUR, HYDERABAD. ...DISPUTANT

AND

BAPATLA VENKATA RAMANA & Others ....OPPONENTSTO,

1.BAPATLA VENKATA RAMANA, S/O.CHINNA ANKAIAH BAPATLA, AGED ABOUT 43 YRS, OCC: A.C. MECHANIC-1, EMP.NO.2421605 066, O/O SCR.,SECUNDERABAD RAILWAY STATION. R/O.PLOT NO.79, EAST ANANDABAGH MALKAJGIRI, HYDERABAD.
2.B.NAGASWAPNA, W/O.BAPATLA VENKATA RAMANA, AGED ABOUT 43YRS, OCC: HOUSE WIFE, R/O.PLOT NO.79, EAST ANANDABAGH MALKAJGIRI, HYD
3.B.SRINIVAS, S/O.CHINNA ANKAIAH BAPATLA, AGED ABOUT 33YRS, R/O.PLOT NO.54, EAST JAWAHAR NAGAR, MOULA-ALI, HYDERABAD.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.44,781/- the same is posted to Date: 14-11-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator MedchalMalkajgiri District, At:PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
B.BHUPESH VARDHAN, P.DAYAKAR, P.RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1 st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27.
CellNo: 9948664234

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: CHEVELLA
I.A.No.737of 2019 IN O.S.No.139 of 2022

Between:
K.Vikram Reddy @ Sri K.Vikram Kumar Reddy ...Petitioner/Plaintiff

AND

Ravi and 4 others. ...Respondents/ Defendants

To,
Sri.Rathod Lachu, S/o.
Sri.R.Sankar, aged about 32 yrs, Occ: Agriculture, R/o. Kondakal Thanda, H/o. Kondakal Village Shankarpally Mandal, Ranga Reddy District (R-3)

Take notice that above named Petitioner/Plaintiff filed the above IA.No.737 of 2019 to grant an Ad-interim Injunction to restrain the respondents, their agents, henchmen, and any person or persons claiming through them from interfering with the peaceful possession and enjoyment of the petitioner over the petition schedule property. The above said I. A is stand posted to 21.11.2024, Therefore, you are directed to appear in person or through advocates on 21.11.2024 at 10:30 AM, before this Hon'ble Court. Failing which, the matter will be heard and decided in your absence by setting you ex-parte.

//BY ORDER OF THE HON'BLE COURT//
M/s.M.Mahesh
Rajnandani Singh
ADVOCATES
Plot No. 332-B, Phase-III, Filmnagar, Jubilee Hills 500096
Phone: 91-9391019754
Counsel for the Petitioner/Plaintiff.

IN THE COURT OF II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-VI ADDL.METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: L.B.NAGAR
O.S.No.209/2023

BETWEEN
CANARA BANK, Uppal Branch, Hyderabad

AND

1.Premchand Naik Dheyaravath, S/o D.Srinivas Naik (Borrower) Aged: Not known, Occ: Self Employed, Plot No.87, Flat No.G-1 Sri Laxmi Residency, Srinivas Colony, Uppal, Hyd-500 039. Cell No.9032222635
2.P.K.Athender Babu, S/o.P. V.Kuppuswamy Naidu (Guarantor) Aged about 64yrs, Occ: Business, H.No.12-11-1257, Boudha Nagar, Warasiguda, Secunderabad-500361. Cell No.8143173316.

Take Notice that the Plaintiff Bank have filed the said suit against you for recovery of Rs.1,95,001/- with Interest at 10.20% per annum thereon from 01-02-2023.The suit is posted to 28-11-2024 for your appearance before the II Addl. Junior Civil Judge-Cum- VI Addl. Metropolitan Magistrate, Medchal-Malkajgiri DistrictAt L.B.Nagar. If you fail to appear in person or through an Advocate on 28-11-2024 at 10.30 am before the above court, you will be set ex-parte and the suit may be decided by the Court in your absence.

(BY ORDER OF THE COURT)
Y.M.KANTAIAH
Advocate
H.No.8-1-18/49/2, Kranthinagar, Karmanghat, Hyderabad - 500 0079

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT, AT: CHEVELLA
O.S.No.139 of 2022

Between:
K.Vikram Reddy @ Sri K.Vikram Kumar Reddy ...Plaintiff

AND

Sri.Ravi and 4 others. ...Defendants

To,
Sri.Rathod Lachu, S/o.
Sri.R.Sankar, aged about 32 yrs, Occ: Agriculture, R/o.Kondakal Thanda, H/o.Kondakal Village Shankarpally Mandal, Ranga Reddy District (D-3)

Take notice that above named plaintiff filed the above suit for Perpetual Injunction against the defendants in respect of the land admeasuring AC.05-23 Gts in Sy.No.368 of Kondakal Village, Serilingampally Mandal, Ranga Reddy District. The above suit is stand posted to 21.11.2024, for your appearance Therefore, you are directed to appear in person or through advocates on 21.11.2024 at 10:30 AM, before this Hon'ble Court. Failing which, the matter will be heard and decided in your absence by setting you ex-parte.

//BY ORDER OF THE HON'BLE COURT //
M/s.M.Mahesh
ADVOCATES
Plot No. 332-B, Phase-III, Filmnagar, Jubilee Hills 500096
Phone: 91-9391019754
Counsel for the Plaintiff.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE; AT; ZAHEERABAD.
I.A.No.186 of 2023 In O.S.No. 32 OF 2023

Between:
K.Rajalaxmi and others ...Ptr/Plaintiffs

And

Krishnamurthi and others ...Respt/Defendants

To,
1. Krishnamurthi s/o. late. Nagaiah, age; 62 yrs, occ;labour, r/o. Namtabad villege, Nyalkal mandal, sangareddy dist.TS. presently r/o. H.No.5-28-378/1, Sri Sai nagar, I.D.A. Jeedimetla, Hyderabad-500055.
2. Veeresham s/o. late. Nagaiah, age; 54 yrs, occ;labour, r/o. Namtabad villege, Nyalkal mandal, sangareddy dist.TS..
3. Singa Saritha w/o. late. Ravinder, age;45 yrs, occ;agri, r/o. Namtabad villege, Nyalkal mandal, sangareddy dist.TS

Please take notice, that the above named plaintiffs has filed the said case against you for partition and separate possession and the said matter is posted for your appearance and W.S/ counter if any on 14/11/2024, if you have failed to appear before the Hon'ble court on above said date at 10:30 A.M either in person or though advocate the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT//
Yours sincerely
B.GOPAL
Advocate
Counsel for the plaintiffs
9849551109

IN THE COURT OF I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-I ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.S.NO.16/2023

BETWEEN
CANARA BANK, Karmanghat Branch, Hyderabad

AND

Smt.Megavath Dasli W/o Megavath Ramchand, Aged about 34yrs, Occ: Self Employed, H.No.6-14/2-A, Annapurna Nagar, Badangpet, Hyd -500 058. Cell No.9010777130 & 9676685351

Take Notice that the Plaintiff Bank have filed the said suit against you for recovery of Rs.14,07,862/- with Interest at 11.25% per annum thereon from 01-12-2022. The suit is posted to 18-11-2024 for your appearance before the I Addl. Junior Civil Judge-Cum-IAddl. Judicial Magistrate of First Class, Rangareddy DistrictAt L.B.Nagar. If you fail to appear in person or through an Advocate on 18-11-2024 at 10.30 am before the above court, you will be set ex-parte and the suit may be decided by the Court in your absence.

(BY ORDER OF THE COURT)
Y.M.KANTAIAH
Advocate
H.No.8-1-18/49/2, Kranthinagar, Karmanghat, Hyderabad - 500 0079

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, REDHILLS, HYDERBAD
ABR.C.F.NO.527 OF 2024

BETWEEN:-
M/s.DHANWAN Chit Funds Pvt.Ltd., Rep.by its Foreman, Sri. LAXMINARAYAN KOLARIYA, S/o.Sri. SHANKAR LAL, aged 58yrs, R/o. General Bazar, Secunderabad. ....DISPUTANT

AND

CH.BHARATHI,, & Others ....OPPONENTS

TO,
1.CH.BHARATHI, W/O.GEORGE, AGED ABOUT 55YRS, OCC;ATTENDER, O/O.COMERCIAL TAX OFFICER, MAHABOOBNAGAR, R/O.16-1 -556, SAIDABAD, HANUMANTEMPLE, SAIDABAD, HYDERABAD.
2.S.KISTAIAH, S/O.S.MALLAIAH, AGED ABOUT 54YRS, OCC; EMPLOYEE, CARD.NO.3834, PERSONAL NO.8475, O/O.ORDINANCE FACTORY, MEDAK, YEDDUMAILARA-T.S, R/O.Q.NO.2223, TYPE-2, ODF,ESTATE, O.D.F, YEDDUMAILARAM, MEDAK-502202.
3.G.SAMBASIVA RAO, S/O. G.SREENU, AGED ABOUT 48YRS, OCC; EMPLOYEE, CARD.NO.1100, PERSONAL NO.21061, O/O.ORDINANCE FACTORY, MEDAK,YEDDUMAILARA-T.S,502205, R/O.Q.NO. 22 23, TYPE-2, ODF,ESTATE, O.D.F, YEDDUMAILARAM, MEDAK-502202.
4.K.PRABHAKAR, S/O.K.SHIVAIAH, AGED ABOUT 54YRS, OCC; LEADING FIRE MAN, PERSONAL NO.50 4055, O/O. ORDINANCE FACTORY, MEDAK, YEDDUMAILARA-T.S,5022 05. R/O.Q.NO. 2223, TYPE-2, ODF,ESTATE, O.D.F, YEDDUMAILARAM, MEDAK-502202.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.4,92,500/- the same is posted to 14/11/2024 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, RED HILLS, HYDERABAD at 11-00AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided ex parte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
B.BHUPESH VARDHAN, P.DAYAKAR, P.RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1 st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27.
CellNo: 9948664234

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, REDHILLS, HYDERBAD
ABR.C.F.NO.525 OF 2024

BETWEEN:-
M/s.DHANWAN Chit Funds Pvt.Ltd. ,Rep. by its Foreman, Sri.LAXMINARAYAN KOLARIYA, S/o.Sri. SHANKAR LAL, aged 58yrs, R/o. General Bazar, Secunderabad. ....DISPUTANT

AND

SARDAR SWARAN SINGH, & Others ....OPPONENTS

TO,
1.SARDAR SWARAN SINGH, S/O. SARDAR KARTAR SINGH LATE, AGED ABOUT 50 YRS, OCC; BUSINESS, R/O.7-1-205/7, GURUDWARA LANE, NEAR SATYAM CINEMA HALL, AMEERPET, HYDERABAD.
2.P.VENKATESHWAR RAO, S/O. LATE P.MANASANANDA RAO, OCC; POLICE CONSTABLE-8032, O/O. HYDERABAD CITY POLICE GOVT. OF ANDHRA PRADESH, COMMISSIONER OF POLICE HYDERABAD, R/O.H.NO.6-3-424/3, PUNJAGUTTA, KHAIRATABAD, HYDERABAD.
3.GADDAM SUNITHA LATHA, W/O. R.XAVIER, AGED ABOUT 59 YRS, OCC;ASSISTANT EC NO. NRSC 1119, O/O. GOVT. OF INDIA,DEPT OF SPACE NATIONAL REMOTE SENSING CENTER, SHADNAGAR, MAHBUBNAGAR DIST,
4.SARDAR SURENDER SINGH, S/O. SARDAR GURUMUKH SINGH, AGED ABOUT 65YRS, R/O.H.NO. 8-3-228/64/1, RAHMATH NAGAR, YOUSUF GUDA, HYDERABAD.
5.ARCOTI VIJAYA MUNIDRA, S/O. LATE, ARCOTI MADHAVA RAO, OCC; EMP ID.01059588, OS, O/O. TRANSMISSION CORPORATION OF TELANGANA LTD, AO/CPR/VS/ HYDERABAD, R/O. 10-04-146, FATHENAGAR, BALANAGAR, RANGAREDDY-500018.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.1,50,000 /- the same is posted to 14/11/2024 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, RED HILLS, HYDERABAD at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided ex parte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
B. BHUPESH VARDHAN, P.DAYAKAR, P.RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1 st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27.
CellNo: 9948664234

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR MEDCHAL – MALKAJGIRI DISTRICT AT: MEDCHAL.
A.A.C.F.NO.366 OF 2024

BETWEEN:
M/s.SHRIRAMCHANDRA CHITS PVT LTD.,Rep.by itsOcc: FOREMAN, Sri.P.MANGA RAO, S/O.LATE, P.SUBBAIAH, aged44yrs, R/O. MALKAJGIRI, HYDERABAD. ...DISPUTANT

AND

P.VENKATA RAM REDDY, & Others ....OPPONENTS

TO,
1.P.VENKATA RAM REDDY, S/O. P.VEERA REDDY, AGED ABOUT 37YRS, R/O.H.NO. 2-51, ADLUURU KODADA MANDAL, GUDI BANDA, SURYAPET DISTRICT.
2.K.LINGAIAH, S/O.K.JAGANNADHAM, AGED ABOUT 44YRS, OCC: SGT, EMP.NO.1956676, O/O ZPPS, JAJIREDDY GUDEM, KOTHAGUDEM, SURYAPET (DT). T.G., R/O. H.NO.45-45, KOPPURU, S.C. COLONY, NALGONDA.
3.R.JOJESHWARA RAO, S/O. R.PITCHAIAH, AGED ABOUT 48YRS OCC: SGT.,EMP.NO.0517360 HINDI PANDIT. O/O MPPS., RAMANNAPETA, GUDIMETLA, NTR (DT), A.P., R/O.GOLDEN PLAZA, FLAT NO.205, BESIDE, L.P.THEATER, RITHUPET, NANDHIGAMA, KRISHNA DIST-AP.
4.SHAIK PULLA SAHEB, S/O. UDDANDU SAHEB, AGED ABOUT 47 YRS, OCC:SGT., EMP.NO.0517 318, O/O MPPS, VENGANAYAKUNI PALEM, PENUGANCHIPROLU(M), KRISHNA (DT), A.P., R/O.29/61, NEAR MGH SCHOOL, NANDHIGAMA, KRISHNA DIST.
5.S.RAMAKRISHNA, S/O. S.ADISHESHU, AGED ABOUT 46YRS, OCC: SGT., EMP.NO.19477 04, O/O ZPHS, VELPUCHERLA, JAJIREDDY GUDEM (M), NALGONDA(DT).T.G., R/O.1-6-141/48/D/1, BALAJINAGAR, SURYAPET, DIST SURYAPET.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.6,61,651 /- the same is posted to Date: 14-11-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Medchal-Malkajgiri District, At:PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2 nd Floor, Beside Venkate shwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
B.BHUPESH VARDHAN, P.DAYAKAR, P.RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1 st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27.
CellNo: 9948664234

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, REDHILLS, HYDERBAD
ABR.C.F.NO.555 OF 2024

BETWEEN:
M/s.SHRIRAMCHANDRA CHITS PVT LTD.,Rep.by itsOcc: FOREMAN, Sri.P.MANGA RAO, S/O.LATE, P.SUBBAIAH, aged48yrs, R/O. MALKAJGIRI, HYDERABAD. ...DISPUTANT

AND

BHOMMAREDDY SHIRISHA, & Others ....OPPONENTS

TO,
1.BOMMAREDDY SHIRISHA, W/O M.KIRAN KUMAR, AGED ABOUT 43 YRS, OCC: HOUSE WIFE, R/O. FLAT NO.406, ROAD NO.2,BADHRA RESIDENCY, BESIDE SKYMAL CZECH COLONY, SANATHNAGAR, HYDERABAD.
2.KAROOR VENKATESH, S/O BEEMAIAH, AGED ABOUT 53 YRS, OCC: SORTING POSTMAN EMP. 10105939, ROAD NO.6, O/O POST OFFICE, KOTHAPET, HYDERABAD. R/O.H.NO.2-3-720/1A/25/1, GANGA NAGAR, AMBER PET, HYD-13.
3.PULI SRINIVASA RAO, S/O P.PITCHAIAH, AGED ABOUT 54YRS OCC: SECONDARY GRADE TEACHER EMP.NO.0549471, O/O M.P. P.SCHOOL, MOGULURU, NTR (DT.), A.P., R/O.4-119, KETARI KONDA, NEAR KETARI KONDA CHURCH,
4.RAMISETTY JOJESHWAR RAO, S/O R.PITCHAIAH, AGED ABOUT 48YRS, OCC: SCHOOL ASSISTANT EMP.NO.0517360, HINDI PANDIT. O/O MPPS., RAMANNAPETA, GUDIMETLA, NTR (DT), A.P.,R/O. H.NO.19-26/1, GANDHI CENTER, NANDHIGAMA, KRISHNA DIST.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.4,96,023 /- the same is posted to Date: 14-11-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Medchal-Malkajgiri District, At: PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
B.BHUPESH VARDHAN, P.DAYAKAR, P.RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1 st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27.
CellNo: 9948664234

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR MEDCHAL–MALKAJGIRI DISTRICT AT: MEDCHAL.
A.A.C.F.NO.554 OF 2024

BETWEEN:
M/s.SHRIRAMCHANDRA CHITS PVT LTD.,Rep.by itsOcc: FOREMAN, Sri.P.MANGA RAO, S/O. LATE, P.SUBBAIAH, aged 44 yrs, R/O.MALKAJGIRI, HYDERABAD. ...DISPUTANT

AND

KETHAVATH HANMA, & Others ...OPPONENTS

TO,
1.KETHAVATH HANMA, S/O. K.BALU, AGED ABOUT 52 YRS, OCC: SGT, EMP.NO.2500460 O/O GGPS, ANDRASON KARWAN, AMBEDKAR NAGAR, LANGAR HOUZ, HYDERABAD. R/O. H.NO. 9-1-1/C/46DEFENCE COLONY, LANGHAR HOUSE, HIMAYATH SAGAR, HYDERABAD.
2.MOHAMMED MUJEEBUDDIN, S/O.MD.RAFIUDDIN, AGED ABOUT 45 YRS, OCC: SGT, EMP. NO.2500425, O/O GPS, MARWADI LANE, LANGER HOUSE, HYDERABAD.R/O. H.NO.1-332/3/ A/200, FLAT NO.302, MAZVIN RESIDENCY, ARVINDNAGAR, TOLICHWKI, HYDERABAD.
3.CH.JEEVAN REDDY, S/O.KISTA REDDY, AGED ABOUT 56YRS OCC: SGT., EMP. NO.2521880, O/O GPS, RASULPURA, C.B. NAGAR, SECUNDERABAD. R/O. PLOT NO.356,DEFENCE-COLONY, SAINIKPURI, HYD
4.P.OM.SAIPRAKASH, S/O. P.BUGGAIAH, AGED ABOUT 35YRS, OCC: SGT., EMP.NO.259 7400, O/O GPS, BRAHMANWADI, NANAL NAGAR, RETHI BOWLI, HYDERABAD. R/O. 9-5-33/GF-11, VWEEKER SECTION, IBRAHIM BAGH, HYDERABAD.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.1,79,519 /- the same is posted to Date: 14-11-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Medchal-Malkajgiri District, At: PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
B.BHUPESH VARDHAN, P.DAYAKAR, P.RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1 st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27.
CellNo: 9948664234

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, REDHILLS, HYDERBAD
ABR.C.F.NO.557 OF 2024

BETWEEN:
M/s.SHRIRAMCHANDRA CHITS PVT LTD.,Rep. by itsOcc: FOREMAN, Sri.P.MANGA RAO, S/O. LATE, P.SUBBAIAH, aged48 yrs, R/O.MALLAPUR, HYDERABAD. ....DISPUTANT

AND

GUMMADI SURYANARAYANA, &Others ....OPPONENTSTO,

1.GUMMADI SURYANARAYANA, S/O.G.RAJAKOMURIAH, AGED ABOUT 51 YRS, OCC: POLICE CONSTABLE-356, EMP. NO. 2592 651, JUBILEE HILLS POLICE STATION, JUBILEE HILLS, HYD. R/O.H.NO.6-1-585/B/19, MARUTHINAGAR,KHAIRATABAD, HYDERABAD-04.
2.A.MURALIDHAR, S/O A.BABAIAH, AGED ABOUT 53YRS, OCC: POLICE CONSTABLE-6433, EMP. NO.2507474, O/O ASST.COMMISSIONER OF POLICE, CCS, DD, HYDERABAD, R/O.H.NO.18-07-84, SHISHUMANDIR BACK SIDE, GOULUPURA, AMBERPET, HYDERABAD-13.
3.NANGUNURE PANDU, S/O N. NARSIMHA, AGED ABOUT 52YRS , OCC: POLICE CONSTABLE EMP.NO.2582440, BADICHOWDI POLICE STATION, SULTAN BAZAR, HYDERABAD. R/O. H.NO.15-113/297/SP, 298P, SRI SAI BALAJI HOMES, DEVATHALAGUTTA, SAROORNAGAR, HYDERABAD-35.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 64,600 /- the same is posted to Date: 14-11-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, MedchalMalkajgiri District, At: PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
B.BHUPESH VARDHAN, P.DAYAKAR, P.RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1 st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27.
CellNo: 9948664234

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, HYDERABAD
O.S.No.481 OF 2024

BETWEEN:
1.Sri.Shailendra Kulkarni
2.Smt.Veena Kulkarni
3.Smt.Uma Kollegal
4.Smt.Nanda Kulkarni
(Plaintiffs 1 to rep. through their GPA holder Sri. Nilesh Kulkarni)
5.Sri.Nilesh Kulkarni ...Plaintiff/s

AND

1.The Mandal Revenue Officer, Musheerabad
2.All concerned ...Defendant/s

To,
All Concerned,

Please take notice that the above suit is filed for declaration and permanent injunction to declare the plaintiffs as the legal heirs to the deceased B.Raghunath Kulkarni @ Raghunath Rao Kulkarni and Smt. Usha Kulkarni and to declare the plaintiff No.1 as the successor and possessor of the suit schedule property by virtue of the Release deed / Relinquishment deed dated 30.06.2024 executed by the plaintiffs 2 to 5 in favour of plaintiff No.1 and the same is posted to 02/12/2024 for appearance in the above said court at 10:30AM. If anyone wants to defend the said suit shall attend the Court in person or through counsel. Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined exparte.

SUIT SCHEDULE PROPERTY

All that the Flat No.C3 on 3rd Floor (PTI No.10901224455) admeasuring 760 Sft. along with 1/20th undivided share of land admeasuring 22.4 Sq.Yards out of 448 Sq.Yards in SHREEPADA ENCLAVE, situated at H.No.1-1-188/20 to 33, Chikkadpally, Hyderabad-500020 and bounded by:

BOUNDARIES OF LAND

North:30'-0"Road, **South** :Neighbour's house, **East** :Dewan Balram & Dewan Jyothi, **West** : Neighbour's house.

BOUNDARIES OF FLAT NO.C3

North : Vendors Property & Road
South : Staircase/Corridor, **East:** Dewan Balram & Dewan Jyothi
West : Neighbours

(BY ORDER OF COURT)
Smt.Gayathri
Sri.B.Balaji Sukumar
Advocates
Flat-103, 1-10-186, Rajeswari Castle Apartments, Street No. 7, Ashok Nagar, Hyderabad- 500020.
Ph: 9391327107
Counsel for Plaintiffs

నవతెలంగాణ
హైదరాబాద్
బుధవారం | అక్టోబర్ 30, 2024 | www.navatelangana.com

'వరద బాధితులను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలి'

● ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు చెక్కు అందజేత





నవతెలంగాణ-ముషీరాబాద్

ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన వరద ప్రభావానికి నష్టపోయిన రెండు తెలుగు రాష్ట్రాల బాధితుల ను ప్రతి ఒక్కరు ఆదుకోవాలని భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూపు కార్యదర్శి తులసి కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి బొలిశెట్టి జయబాబు కోరారు. ఈ మేరకు మంగళవారం భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూపు సభ్యుల తరపున రెండు తెలుగు రాష్ట్రాలకు ఒక్కో రాష్ట్రానికి రూ.1,18,670/- చొప్పున, ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. ఈ చెక్కును ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుకు అందజే శారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ శ్రీ ఆర్‌వి. నెహ్రూ, శ్రీపివి నాగరాజారావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'బాపుగారితో నేను' పుస్తకావిష్కరణ..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

బాపుగీత, ఆయన రాత తెలుగు వారి సంస్కృతిలో భాగంగా ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారుడు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్. కె.వి. రమణాచారి అన్నారు. బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్తులోని దేవుల పల్లి రామానుజరావు కళా మందిరంలో బాపు రమణ అకాడమీ (ఆత్రేయపురం-హైదరాబాద్) సౌజన్యంతో అక్షజ్ఞ పబ్లికేషన్స్, హాస్యానందం నిర్వహించిన కళారత్న బ్నిం పుట్టిన రోజు వేడుకల్లో ఆయన రచించిన 'బాపుగారితో నేను' పుస్తకావిష్కరణ జరిగింది. ఇదే వేదికపై 'నామ రామాయణం' తెలుగు, ఆంగ్ల వ్యాఖ్యానం, అదేవిధంగా కార్టూనిస్ట్ కమల్ 'గిరీశం కార్టూన్లు' పుస్తకావిష్కరణలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బాపు వ్యక్తిత్వాన్ని, ఆయన సంధించే చమత్కారాలను గురించి రమణాచారి ప్రస్తావించారు. రచయిత యండమూరి వీరేంద్రనాథ్, ప్రముఖ కవి డాక్టర్.ఓలేటి పార్వతీశం, రచయిత్రి డాక్టర్. ఉప్పలపాటి కుసుమ, ఆధ్యాత్మికవేత్త దైవజ్ఞ శర్మ, డాక్టర్ ముదునూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

క్యూబాపై అమెరికా విధించిన ఆంక్షలను ఎత్తివేయాలి

● అమెరికన్ సామ్రాజ్యవాద నిరంకుశ, నిర్బంధాన్ని ఖండిద్దాం
● క్యూబా ప్రజలకు అండగా నిలబడదాం..
● ఆంక్షలు ఎత్తివేసేలా ఐక్యరాజ్య సమితిలో తీర్మానం చేయాలి
● సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్



నవతెలంగాణ-సిటీబ్యూరో

క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాద విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని, నిరంకుశ, నిర్బంధాన్ని ఖండిద్దామని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆ సంఘం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో గోల్కొండ క్రాస్ రోడ్డు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. దీనికి రాష్ట్ర కార్యదర్శి ఎం. వెంకటేష్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా జె.వెంకటేష్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితిలో జరుగుతున్న సమావేశాల్లో క్యూబాపై అమెరికా చేస్తున్న దిగ్బంధాన్ని, నిరంకుశ విధానాలన్ని అరికట్టాలనీ, కూబ్యాకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించేలా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 31 ఏండ్లుగా జనరల్ అసెంబ్లీ 'క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య, ఆర్థిక దిగ్బంధనానికి ముగింపు పలకాలి' అనే తీర్మానాన్ని అత్యధిక మెజారిటీతో ఆమోదించిందని ఆయన గుర్తు చేశారు. గత 63 ఏండ్లుగా దిగ్బంధనం వల క్యూబా ఆర్థికంగా 164.14 బిలియన్ డాలర్లను నష్టపోయిందని, ద్రవ్యోల్బణం రీత్యా చూస్తే ఇది మొత్తం 1.499 ట్రిలియన్ డాలర్లను అని ఆయన తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం.పద్మ శ్రీ మాట్లాడుతూ ట్రంప్ అధికారంలో ఉన్నప్పుడు అమెరికన్లు క్యూబాకు ప్రయాణించటానికి అడ్డంకులు కల్పిస్తూ.. అనేక కొత్త కొత్త నిబంధనలను జారీ చేసిందన్నారు. అవే ఆంక్షలు, నిబంధనలు అమెరికా అధ్యక్షులు బైడెన్ పరిపాలనలోనూ కొనసాగుతున్నాయన్నారు. ఈ నిబంధనల కారణంగా ఆహార దిగుమతులు తగ్గిపోయాయనీ, అమెరికా క్యూబాను తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశంగా (ఎస్ఎస్‌ఏటీ)గా పరిగణిస్తున్నందున, ఇది క్యూబా, ఆర్థిక, బ్యాంకింగ్ లావాదేవీలు, విదేశీ వాణిజ్యం, ఆదాయ వనరులు, ఎనర్జీ, క్రెడిట్ లావాదేవీలకు తీవ్ర అవరోధంగా మారిందన్నారు. ఆ దేశ ఆరోగ్య సంరక్షణ, ఆహారం, వ్యవసాయ రంగాలకు వర్తించే విధంగా అమెరికా ఉద్దేశపూర్వకంగా నిషేధాలు, పరిమితులను అమలు చేస్తుందని మండిపడ్డారు. వీటిఫలితంగా ఆరోగ్య సంరక్షణలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు, ఆపరేటింగ్ రూమ్‌లలో వినియోగించే విడిభాగాల బ్లడ్ గ్యాస్ ఎనలైజర్లు, ఇమ్యునో డెఫిషియెన్సీ వ్యాధులను నిర్ధారించే రియాజెంట్లు, క్యాన్సర్ చికిత్సలకు ఉపయోగించే మందులు, ఔషధాలు, విడి భాగాలు, నవజాత శిశువుల సంరక్షణకు వాడే కొత్త పరికరాలు మొదలైనవాటి సురక్షిత సరఫరాకు వాడే వస్తువుల కొరత ఏర్పడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న వ్యవసాయ యంత్రాల నిర్వహణకు అవసరమైన ఇంధనం, నూనెలు, లూబ్రికెంట్ల కొరత, ఎరువు, పురుగు మందుల కొరత టన్నుల కొద్దీ ఉత్పత్తులను శీతలీకరించే సామర్థ్యం కోల్పోవడం వంటి కారణాల వల్ల ఆహా ఉత్పత్తి తగ్గిందన్నారు. ఈ దిగ్బంధనం వల్ల సహకార సంఘాలు, రైతులు వాడే యంత్రాల కోసం విడి భాగాలు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, ఇతర రవాణా సాధనాలు అందుబాటులో లేక వ్యవసాయం స్తంభించి పోయిందన్నారు. అలాగే సాగులో లేని భూమి ఉత్పత్తికి ఉపయోగించేందుకు వాడే ముడి పదార్థాలు లేక ఇతర ఉత్పత్తులు నిలిచిపోయన్నారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ క్యూబా నేడు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, దాదాపు మొత్తం ద్వీపంలోని 11 మిలియన్ల జనాభాలో 10 మిలియన్ల ప్రజలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందన్నారు. అక్టోబర్ 17న దాని ప్రధాన థర్మో ఎలక్ట్రిక్ పవర్ ప్లాంట్ సేవలను నిలిపివేయటంతో మొత్తం విద్యుత్ వ్యవస్థ పతనమైందన్నారు. ఈ సంక్షోభానికి ముఖ్య కారణం థర్మో ఎలక్ట్రిక్ పవర్ ప్లాంట్లకు శక్తినిచ్చే ఇంధనం లేకపోవడమేన్నారు. ఇంధన చమురుతో కూడిన ఓడ రాక ఆలస్యమవటం వల్ల పరిస్థితి మరింత జటిలమైందన్నారు. దీనికి అంతిమ కారణం క్యూబాపై అమెరికా విధించిన వాణిజ్య, దిగ్బంధనమేన్నారు. అంతేగాక ఆకలితో క్యూబా జనాభా మరణిస్తే, ప్రజలు వారి అధికారులకు వ్యతిరేకంగా తిరగబడతారనీ, అమెరికా ఈ దుష్ట పన్నాగం నెరవేరలేదన్నారు. కానీ, క్యూబా ప్రజలు దైనందిన జీవితాన్ని గడపటానికి నిత్యావసరాల కొరత వల్ల అంతులేని కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. కావునా క్యూబాపై విధించిన క్రిమినల్ దిగ్బంధనాన్ని తొలగించేలా ఐక్యరాజ్యసమితిలో తీర్మానించాలని ఎస్వీ రమ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు జె.కుమార స్వామి, ఉపాధ్యక్షులు అజయ్ బాబు, రాములు, మహేందర్, సత్యనారాయణ, తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ జిల్లా నాయకులు చారి, ఐకేపీ-వీవోఏ యూనియన్ రాష్ట్ర నాయకులు, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వం సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం

● రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం సదర్ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా సీఎం ఎ.రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలు యాదవ సంఘాల నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సదర్ సమ్మేళన ఉత్సవాలను ఉమ్మడి పది జిల్లాలలో నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ ఉత్సవాల నిర్వహణకు రూ.కోటి 50 లక్షలు మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా సదర్ సమ్మేళనాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించలేదని పలుమార్లు యాదవ సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని తెలిపారు. దీపావళి నుంచి వారం రోజుల పాటు 10 జిల్లాల్లో షెడ్యూల్ వారిగా సదర్ సమ్మేళనాలు జరుగుతాయని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో పలు యాదవ సంఘాల నేతలు శంకర్ యాదవ్, పాండు యాదవ్, మహేందర్ యాదవ్, బాలరాజు యాదవ్, నిరంజన్ యాదవ్, అనిల్ యాదవ్, అరవింద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మ్యారేజ్ బ్యూరోలకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

మ్యారేజ్ బ్యూరోలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని గౌడ మ్యారేజి బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డమీది రాధా హరినాథ్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గౌడ మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులకు సర్టిఫికెట్ల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాధా హరినాథ్ గౌడ్ మాట్లాడుతూ మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులకు ప్రభుత్వం ఈఎస్ఐ, పీఎఫ్, ఉచిత బస్సు ప్రయాణం వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. సంఘం తరపున సభ్యులకు ఉచితంగా గుర్తింపు కార్డులు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ఆల్ ఇండియా మ్యారేజ్ బ్యూరో వేసి చైర్మెన్ ఎంబి.అర్జున్ రావు మాట్లాడుతూ మ్యారేజి బ్యూరోలు సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా పెండ్లిండ్లు కొలుచుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గౌడ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలుగా ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొరకప్పుల విజయ గౌడును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సభ్యులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

ఇంజినీరింగ్ విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకుంటే ప్రపంచ వ్యాప్తంగా మంచి అవకాశాలు లభిస్తాయని రిటైర్డ్ వింగ్ కమాండర్ అనీష్ ఆంథోని, ప్రము ఖ విద్యావేత్త భరణి కుమార్‌లు అన్నారు. మంగళవారం నగరంలో జతాధార ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జట్ ఇంజనీర్స్ క్లబ్స్‌ను ప్రారంభించారు. క్లబ్‌ను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ ఈ క్లబ్ ద్వారా ఇంజ నీరింగ్ విద్యార్థులు తమ ఉద్యోగాలకు అవసరమయ్యే నైపుణ్యాన్ని నేర్చుకోవ చ్చని తెలిపారు. ఆ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నిరంతరం అభివృద్ధి చెందే టెక్నాలజీపై పట్టు సాధించడానికి ఈ క్లబ్ దోహదపడుతుందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రసిద్ధి చెందిన కంపెనీలలోని పారిశ్రామిక నిపుణులచే మార్గదర్శకం పొందవచ్చన్నారు.

దేవాదాయ శాఖ నూతన డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జడంగే హనుమంతు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

దేవాదాయ ధర్మాదాయ శాఖ నూతన డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జండగే హనుమంతును జేఏసీ కన్వీనర్ పరాచారం రవీంద్రాచార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్రం చంద్రశేఖర్ శర్మ ఉద్యోగ సంఘం అధ్యక్షులు కాండూరి కృష్ణమాచార్యులు, కొమరవెల్లి దేవస్థానం ముఖ్య అర్చకులు మల్లికార్జున తదితరులు కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఇండ్ల కేటాయింపు త్వరగా పూర్తి చేయాలి

● బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ లోని శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీలోని పేదల ఇండ్లను గత జనవరి 29వ తేది 2024న అన్యాయంగా కూల్చివేసిన అనంతరం పది నెలలు గడిచిపోయిన ఇంత వరకు పేద దళిత కుటుంబాలకు పునర్నివాసం కల్పించలేదని అందుకు సంబంధించిన ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయిం ట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు ముషీరాబాద్ తహసీల్దార్ కె.రాణా ప్రతాప్ సింగ్‌ని బస్తీ వాసులతో కార్యాలయంలో కలిసి విన్నవించారు. ముషీరాబాద్ నియోజకవర్గం లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను (డబుల్ బెడ్ రూమ్) లను కేటాయించి న్యాయం చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ జరిగిన సంఘటన పట్ల ప్రత్యేక దృష్టి వహించి సంబంధించిన బస్తీ ఇండ్ల వివరాలను సేకరించి ఇళ్ళ కేటాయింపు అనుమతి కొరకు కలెక్టర్‌కు తన తరపున వివరాలను పంపుతామని త్వరలో ఇండ్ల కేటాయింపు ప్రక్రియ మొదలు పెడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బస్తీ వాసులు ఎం.బి.కృష్ణ, జ్ఞానేశ్వర్, ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

క్యూబాపై అమెరికన్ సామ్రాజ్యవాద నిరంకుశత్వాన్ని విడనాడాలి

● క్యూబా ప్రజలకు అండగా సీఐటీయు
● ధర్నాలో సీఐటీయు సౌత్ కార్యదర్శి ఎం.శ్రవణ్ కుమార్



నవతెలంగాణ-ధూల్ పేట్

క్యూబాపై అమెరికన్ సామ్రాజ్యవాద నిరంకుశత్వాన్ని విడనాడాలని సీఐటీయు సౌత్ కార్యదర్శి ఎం.శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. సీఐటీయు హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో క్యూబాపై నిరంకుశ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఐఎస్ సదన్ సంతోష్ నగర్ సీఐటీయు కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా విధించిన ఆర్థిక వాణిజ్య, ఆర్థిక దిగ్బంధానికి ముగింపు పలకాలన్నారు. అక్టోబర్ 17న ప్రధాన థర్మో ఎలక్ట్రానిక్ పవర్ ప్లాంట్ యొక్క సేవలను నిలిపివేయడంతో క్యూబాలో మొత్తం విద్యుత్ వ్యవస్థ పతనమైందన్నారు. ఈ సంక్షోభానికి ముఖ్య కారణం థర్మో ఎలక్ట్రిక్ పవర్ ప్లాంట్లకు శక్తినిచ్చే ఇంధనం లేకపోవడమన్నారు. ఇంధన చమురుతో కూడిన ఓడ రాక ఆలస్యం అవ్వడం వల్ల పరిస్థితి మరింత జటిలమైందన్నారు. వీటన్నిటికీ కారణం క్యూబాపై అమెరికా విధించిన వాణిజ్య, ఆర్థిక దిగ్బంధనమేనన్నారు. చర్యలకు పాల్పడుతున్న అమెరికాపై ఐక్యరాజ్యసమితి తగిన విధం గా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కిషన్, జిల్లా ఉపాధ్యక్షులు వి.రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేనారెడ్డి అంత్యక్రియలు



నవతెలంగాణ-అంబర్‌పేట

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ ఎస్. ఇంద్రసేన రెడ్డి అనారోగ్యంతో యశోద ఆస్పత్రిలో చికిత్సలు పొందుతూ ఈ నెల 27న కన్నుమూసిన విషయం విధితమే. ఇంద్రసేన రెడ్డి మనుమరాలు, ఇతర కుటుంబ సభ్యులు విదేశాల నుంచి రావడంతో ప్రజలు, ఆత్మీయుల సందర్శనార్థం ఆయన భౌతికకాయాన్ని సోమవారం సాయంత్రం నల్లకుంట శంకరమఠం మార్కెట్ రోడ్డులో గల ఆయన స్వగృహానికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న బంధువులు, సన్నిహితులు, కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీల నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఇంద్రసేన్ రెడ్డి పార్థివ దేహం వద్ద నివాళులర్పించారు. మంగళవారం ఉదయం హై హోమ్ అధినేత జూపల్లి రామేశ్వర్ రావు దంపతులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీవి. హనుమంత రావు, మాజీ రాజ్యసభ సభ్యుడు ఎంఏ. ఖాన్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రామ్, భాను ప్రసాద్, మాజీ మంత్రి జి. సమ్మాని చంద్రశేఖర్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి, సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞ శర్మ, బీసీ కమీషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్, టామ్ కామ్ మాజీ చైర్మెన్ బి. రంగారెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు లక్ష్మి యాదగిరి గౌడ్, అజయ్ కుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, టీపీసీసీ ఓబీసీ విభాగం వైస్ చైర్మెన్ కట్టెల సుభాష్, ఏపీసీసీ ఎస్సీసెల్ మాజీ అధ్యక్షుడు జేబీ శ్యామ్ రావు, టీపీసీసీ సేవాదళ్ మాజీ చీఫ్ ఆర్గనైజర్ పొన్నాడ సుబ్రహ్మణ్యం, నల్లకుంట కార్పొరేటర్ వై. అమృత, మాజీ కార్పొరేటర్లు దిడ్డి రాంబాబు, పులి జగన్, గరిగంటి శ్రీదేవి రమేష్, సన్ షైన్ ఆసుపత్రి ఎండీ డాక్టర్ గురవా రెడ్డి, రెడ్డి సంఘాల ప్రతినిధులు దేవిరెడ్డి విజితా రెడ్డి, నాయకులు రామ్మోహన్ రావు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఇంద్రసేన్ రెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. భారీగా తరలి వచ్చిన ఆత్మీయుల నడుమ జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ఇంద్రసేన్ రెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు.

రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వి.కర్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ డాక్టర్ నరహరి, సెక్రటరీ జనరల్ డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్, ట్రెజరర్ డాక్టర్ రవూఫ్, సెక్రటరీ డాక్టర్ మురళి, ఈసీ మెంబర్ డాక్టర్ సుధాకర్ తదితరులు
నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

● పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర కమిటీ



నవతెలంగాణ-ముషీరాబాద్

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆజాద్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పీడీఎస్‌యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యానగర్ మార్క్స్ భవన్‌లో సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆజాద్‌లు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావాల్సిన రూ.6,350 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు నేటికీ విడుదల చేయకుండా కాలయాపన చేయడం విడ్డూరమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని, అధికారంలోకి వస్తే రాష్ట్రంలో విద్యారంగాన్ని గాడిలో పెడతానని తెలంగాణ విద్యార్థి లోకానికి హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం అనుసరించిన విద్యార్థి వ్యతిరేక విధానాలనే కొనసాగిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విద్యకు అధిక నిధులు కేటాయించకుండా , ఫీజు బకాయిలు విడుదల చేయకుండా విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నడని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, సమస్యలను పరిష్కారం చేయకుంటే పీడీఎస్‌యు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు ,మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని, ప్రజాప్రతినిధులను రాష్ట్రంలో ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, నరేందర్, అనిల్ సహాయ కార్యదర్శులు సాయి,అఖిల్ కోశాధికారి సురేష్ రాష్ట్ర నాయకులు సంధ్య ,వెంకటేష్, అజయ్, గణేష్, అనిల్, అశుర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

జూలో అర్థరైటిస్‌తో బసంత్ జిరాఫీ మృతి

● ఎన్‌క్లోజర్ వద్ద సంతాపం తెలిపిన అధికారులు



నవతెలంగాణ-ధూల్ పేట్

నెహ్రూ జూలాజికల్ పార్క్ లో సునామీ బసంత్ అనే మగ జిరాఫీ వృద్ధాప్య సమస్య, అర్థరైటిస్ తో బాధపడుతూ గత రాత్రి మృతి చెందిందని క్యూరేటర్ డాక్టర్ సునీల్ ఎస్. హిరేమత్ తెలిపారు. మంగళవారం అధికారులు, సిబ్బందితో కలిసి జిరాఫీ ఎన్‌క్లోజర్ వద్ద సంతాపం ప్రకటించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎన్‌క్లోజర్ వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బసంత్ జూలోని ప్రధాన ఆకర్ష ణలలో ఒకటని, తన అందమైన నడకతో పెద్ద సంఖ్యలో సందర్శకులను తన వైపుకు ఆకర్షిస్తుందేవారన్నారు. జూ దాని సేకరణ నుండి ఒక ప్రధాన జంతువును కోల్పోయిందన్నారు. 2004లో సునామీ విపత్తు సమయంలో న్యూ ఢిల్లీలోని నేషనల్ జూలాజికల్ పార్క్‌లో బసంత్ జన్మించా డన్నారు. 2009లో జూలమధ్య జం తువుల మార్పిడిలో భాగంగా హైదరాబాద్ లోని నెహ్రూ జూలాజికల్ పార్కుకు తీసు కొచ్చారన్నారు. బసంత్ వెనుక భాగంలో అర్థరైటిస్‌తో బాధపడుతుందని, గత రెండు ఏండ్లుగా కాళ్లకు డిప్యూటీ వెటర్నరీ డైరెక్టర్ డాక్టర్ ఎం.ఏ.హకీమ్ మార్గదర్శకత్వంలో చికిత్సలు అందించామన్నారు. ప్రస్తుతం జూలో ఒకే ఒక మగ జిరాఫీ (సన్నీ) ఉందని, బసంత్ మరణంతో జూ ఓ జిరాఫీని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ వీబీఆర్ఐ వెటర్నరీ కళాశాల, సీసీఎంబీ లాకోన్స్ మొదలైన వాటి పశువైద్య నిపుణులతో మరణానికి అసలు కారణాన్ని నిర్ధారించడానికి పోస్ట్‌మార్టం నిర్వహిం చామన్నారు. అన్ని నమూనాలను సేకరించి తదుపరి పరీక్ష కోసం వీబీఆర్ఐకి పంపామని తెలిపారు.

'జనాభా గణనలో కులగణనను చేపట్టాలి'

● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-హిమాయత్ నగర్

2025 సంవత్సరంలో జాతీయ స్థాయిలో జనాభా గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినందున ఇందులో కులగణన కూడా చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యకులు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ కులగణన చేయాలని ఎన్డీయే ప్రభుత్వంలోని భాగస్వామ్య పక్షాలు, జనతాదాల్, టిడిపి, అప్నా దళ్, రిపబ్లిక్ అండ్ పార్టీ, జనశక్తి పార్టీ తదితర పార్టీలతో పాటు ఆర్ఎస్ఎస్ కులగణన చేయాలని డిమాండ్ చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీలు, వామపక్షాలు, దేశంలోని ప్రజా సంఘాలు అన్ని కులగణన చేయాలని డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడుతో సహా అనేక రాష్ట్రాల్లో కులగణన చేశారన్నారు. మండల కమిషన్ తో సహా అనేక రాష్ట్ర స్థాయి 265 బీసీ కమిషన్లు కులగణన చేయాలని సిఫార్సు చేశాయన్నారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ రైల్వే, ఎల్.ఐ.సి, బీ.హెచ్.ఈ.ఎల్, బీ.డీ.ఎల్, బ్యాంకింగ్, రక్షణ సంస్థలు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేయరాదని, అన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు పార్లమెంటులో ఏకమై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరారు. పై రెండు ప్రధాన డిమాండ్ల సాధనకై పార్లమెంటులో ఉన్న 34 రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి డిసెంబర్ నెలలో జరిగే పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ సంఘం నేతలు జిల్లపల్లి అంజి, లాల్ కృష్ణ, వేముల రామకృష్ణ, నంద గోపాల్, కోలా జనార్దన్, నందగోపాల్, గొరిగె మల్లేష్, పగిళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలి



● తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో రిటైర్డ్ ఉద్యోగులకు ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సదస్సులో దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు కరువు భత్యాన్ని పూర్తి వాయిదాలు చెల్లించాలని, పదవీ విరమణ సందర్భంగా ప్రభుత్వానికి అమ్మిన పెన్షన్లను 15 సంవత్సరాలకు బదులు 12 సంవత్సరాలకు తగ్గించాలని, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, రెండవ పే కమీషన్ రిపోర్టును వెంటనే ప్రకటించి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సెక్రటరీ జనరల్ సి.చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, కోశాధికారి పి. పెంటయ్య, ఉపాధ్యక్షులు విశ్వనాథం, ఆర్.సీతారామయ్య, భాగ్యలక్ష్మి, సహాయ కార్యదర్శి విజయలక్ష్మి పాల్గొన్నారు.

లైన్‌మెన్ శ్రీనివాస్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

● టీజీఎస్పీడీసీఎల్ - సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్



నవతెలంగాణ-ధూల్‌పేట్

విధి నిర్వహణలో ఉన్న లైన్‌మెన్ శ్రీనివాస్‌పై దాడి చేసి గాయపరిచిన వారిని చట్ట రీత్యా శిక్షించాలని టీజీఎస్పీడీసీఎల్ - సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ డిమాండ్ చేశారు. దాడికి నిరసనగా తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్(సీఐటీయు) యూనియన్, లెవెన్ నాట్‌ఫోర్ యూనియన్ ఆధ్వర్యంలో గోషామహల్ బేగంబజార్ డివిజన్ డీఈ కార్యాలయం ముందు తోటి ఉద్యోగుల కలిసి భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. దాడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. విద్యుత్ సౌత్ సర్కిల్ బేగంబజార్ డివిజన్ కార్వాన్ సెక్షన్‌లో విధులు నిర్వహిస్తున్న లైన్మెన్ శ్రీనివాస్‌పై దాడిపై ఆయన ఖండించారు. విధి నిర్వహణలో ఉన్న ఆయనపై వినియోగదారులు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచడం సరికాదన్నారు. పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బేగంబజార్ డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు మహేందర్, కృష్ణారెడ్డి , 1104 యూనియన్ కార్యదర్శి నరసింహ, రషీద్, వివిధ సంఘాల నాయకులు ఇంజనీర్లు పాల్గొని మద్దతు తెలిపారు.

నవతెలంగాణ మానవి
బుధవారం 30 అక్టోబరు 2024
హైదరాబాద్
www.navatelangana.com

సాఫీగా సాగాలంటే...



ఇటీవల స్టార్టప్‌లు, వ్యాపారాలు చేసేందుకు యువతులు, మహిళలు ముందుకొస్తున్నారు. పోటాపోటీగా కొత్త కొత్త ఉత్పత్తుల్ని వినియోగదారులకు చేరువ చేస్తున్నారు. వీరిలో ఎంతో మంది వివిధ సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ లాభాలు ఆర్జిస్తున్నారు. వ్యాపారవేత్తలుగా విజయం సాధిస్తున్నారు. అయితే ఈ వ్యాపార ప్రయాణంలో ఒత్తిళ్లు, ఆందోళనలు దరిచేరకుండా సాఫీగా ముందుకు సాగాలంటే కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలంటున్నారు మానసిక నిపుణులు. అవేంటో మనమూ తెలుసుకుందాం...

వ్యాపారం అంటేనే సవాళ్లతో కూడుకున్నది. ఎప్పుడు లాభాలొస్తాయో, ఏ క్షణం నష్టాలు ముంచేస్తాయో చెప్పలేం. దీనికి తోడు మార్కెట్లో పోటీని తట్టుకొని నిలదొక్కుకోవాలంటే నిత్య విద్యార్థిగా ఉండాల్సిందే. అయితే ఇలాంటి సవాళ్లతో కూడిన ప్రయాణంలో ఎంత ప్రణాళికతో వ్యవహరించినా ఒత్తిడి, ఆందోళనలు దరిచేరడం సహజం. నిజానికి ఇలాంటి మానసిక సమస్యల్ని అధిగమించినప్పుడే అటు వ్యాపారంలో, ఇటు జీవితంలోనూ రాణించగలం అంటున్నారు నిపుణులు.

ఆఫీసుకే అతుక్కుపోవద్దు

అనేక సందర్భాల్లో చాలా మంది 'పనిలో పడితే సమయమే తెలియదు' అంటుంటారు. వ్యాపారాలు, స్టార్టప్‌లు ప్రారంభించిన వారు కూడా ఎక్కువ సమయాన్ని ఆఫీసులోనే గడిపేస్తుంటారు. ఇంటికి వచ్చిన తర్వాత కూడా ఫైళ్ల పట్టుకొని కుస్తీ పడుతుంటారు. అయితే దీనివల్ల కూడా మానసిక సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. 'ఆఫీసు పనులకు, కుటుంబానికి సమప్రాధాన్యం ఇవ్వడం వల్లే ప్రశాంతంగా పని చేసుకోగలుగుతున్నాం. లాభాలు ఆర్జించగలుగుతున్నాం' అని కొంత మంది ప్రముఖులు కూడా చెబుతుంటారు. కాబట్టి పని రాక్షసుల్లా ఎప్పుడూ ఆఫీసుకే అతుక్కుపోకుండా ఇంటికీ కొంత సమయం వెచ్చించండి. భాగస్వామితో, పిల్లలతో కాసేపు గడపండి. దీనివల్ల మీరు ఎంత బిజీగా ఉన్నా వారికీ మిమ్మల్ని మిస్సయ్యామన్న భావన ఉండదు. అలాగే మీకూ మానసిక ప్రశాంతత సొంతమవుతుంది. ఒక సారి ప్రయత్నించి చూడండి.



అధ్యయనం చేయాల్సిందే

ఆఫీసు, వ్యాపార పనుల్లో పడిపోయి చాలా మంది చాలా విషయాలని నిర్లక్ష్యం చేస్తుంటారు. పఠనం కూడా అందులో ఒకటి. కానీ వ్యాపారాల్లో రాణించాలన్నా, ఒత్తిళ్లు దరిచేరకుండా ఉండాలన్నా దీన్ని అలవాటుగా మార్చుకోవాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే పుస్తకాలు, వార్తా పత్రికలు, మ్యాగజైన్లు వంటివి తరచూ ఫాలో అవడం వల్ల కొత్త ట్రెండ్స్‌పై అవగాహన పెంచుకోవచ్చు. దాన్ని బట్టి మన వ్యాపారాల్లో మార్పులు, చేర్పులు చేసుకుంటూ, సృజనాత్మక ఆలోచనల్ని జోడిస్తూ, వినియోగదారుల్ని ఆకర్షించవచ్చు. మనసుకు ఇంకా ప్రేరణ కావాలనిపిస్తే గొప్ప వ్యక్తుల స్ఫూర్తిదాయక కథల్ని, వారు అనుసరించే మార్గాల్ని మన వ్యాపారాలకు సోపానులుగా మలచుకోవచ్చు. దీనివల్ల మార్కెట్లో మన పోటీదారుల కంటే ఓ మెట్టు పైనే ఉండచ్చు.

పైన చెప్పిన సూచనలతో పాటు రోజూ ఉదయాన్నే 45 నిమిషాలు వ్యాయామం చేయడం వంటివీ సత్ఫలితాలను అందిస్తాయి. అలాగే తీసుకునే ఆహారం ఆరోగ్యకరమైనదైతే మనల్ని రోజూ ఉత్సాహంగా, ప్రశాంతంగా ఉండేందుకు దోహదం చేస్తుంది.



ప్లానింగ్ అవసరం

పనుపు వాయిదా వేయడం చాలా మందికి ఓ అలవాటుగా ఉంటుంది. సరైన ప్రణాళిక లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. ఒక వేళ ఆ రోజు చేయాల్సిన పనుల గురించి ఉదయాన్నే ప్లాన్ చేసుకున్నా కొంతమంది వాటిని పూర్తి చేయలేకపోతారు. అసాధ్యమైన పనుల్ని నిర్దేశించుకొని ఒత్తిళ్లకు గురవుతుంటారు. అయితే తమ విధులను సమర్థంగా నిర్వహించేవారు ఇలాంటి ఒత్తిళ్లను అధిగమించదానికి మరుసటి రోజు పనికి తగ్గ ప్రణాళికను ముందు రోజే సిద్ధం చేసుకుంటారని చెబుతున్నారు నిపుణులు. దాన్ని బట్టి ఆ రోజు ప్రాధాన్యమున్న పనుల్లో, ఆలోచనల్లో మార్పులు చేర్పులు చేసుకుంటారు. ఫలితంగా సకాలంలో పనులు పూర్తవుతాయి. మానసికంగానూ ప్రశాంతంగా ఉంటుంది. అందుకే సాధ్యమైనంత వరకు వ్యాపార ప్రణాళికల్ని ముందుగానే సిద్ధం చేసి పెట్టుకోవడం మంచిదన్నది నిపుణుల సలహా.

డ్రాగన్.. పోషకాల గని

డ్రాగన్ ఫ్రూట్. ఈ పండుకు ప్రస్తుతం మార్కెట్‌లో భలే డిమాండ్ ఉంది. ప్రతి ఒక్కరూ ఈ పండు గురించి తెలుసుకొని తినడం మొదలుపెట్టారు. సెంట్రల్ అమెరికాలో ఎక్కువగా లభించే ఈ పండును.. ఈ మధ్య కాలంలో మన దేశంలో విరివిగా పండిస్తున్నారు. అందుకే మార్కెట్లో కూడా దీని సేల్స్ అమాంతం పెరిగిపోయాయి. రెడ్, వైట్, పింక్, ఎల్లో కలర్స్‌లో లభించే ఈ పండుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వీటి గురించి తెలుసుకుందాం.

రోగనిరోధక శక్తి పెరుగుతుంది

డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉండడంతో జీర్ణక్రియను వేగవంతం చేసి, శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. ఈ పండులో ఎక్కువ మొత్తంలో నీరు ఉండడం వల్ల.. ఇది వెంటనే అరిగిపోతుంది. ఇది వృద్ధాప్య లక్షణాల నుంచి రక్షించడంతో పాటు రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తుంది.

బరువు తగ్గేందుకు...



డ్రాగన్ ఫ్రూట్‌లో చాలా తక్కువ మొత్తంలో క్యాలరీలు ఉంటాయి. అలాగే ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువ. ఈ పండు తినడం వల్ల ఆకలి తొందరగా వేయదు. దీంతో బరువు నియంత్రణలో ఉండడంతో పాటు బరువు తగ్గాలనుకునేవారు సులువుగా బరువు తగ్గొచ్చు. అలాగే ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు కొవ్వును కరిగిస్తుంది. దీంతో బరువు అదుపులో ఉంటుంది.

మధుమేహాన్ని నియంత్రిస్తుంది

ఈ డ్రాగన్ ఫ్రూట్‌లో బీటా-సానిన్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్, ఆస్కార్బిక్ యాసిడ్, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. కావున ఈ పండు తినడం ద్వారా డయాబెటిక్ రోగుల్లో ఉండే పోషకాల లోపాన్ని తగ్గించుకోవచ్చు. అలాగే ఈ పండు గ్లైసెమిక్ సూచిక చాలా తక్కువ. దీంతో ఈ ఫ్రూట్ తింటే డయాబెటిక్ రోగుల్లో షుగర్‌ను నియంత్రించవచ్చు. దీంతో పాటు ఇందులో పుష్కలంగా లభించే విటమిన్-సి కారణంగా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

గుండె ఆరోగ్యానికి..

గుండె జబ్బులకు ప్రధానమైన కొలెస్ట్రాల్ ఎల్‌డిఎల్. అయితే డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల.. గుండె జబ్బులకు ప్రధానంగా కారణమయ్యే ఈ ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. దీంతో గుండె సమస్యలకు చెక్ పెట్టొచ్చు.

ఎముకలు బలపడదానికి..

ఎముకలు బలంగా ఉండాలంటే క్యాల్షియం తప్పనిసరిగా ఉండాలి. దీంతో పాటు కొన్ని పోషకాలు కూడా అవసరం. అయితే ఈ డ్రాగన్ ఫ్రూట్‌లో కాల్షియం, ఫాస్పరస్, మెగ్నీషియం వంటి పోషక విలువలు చాలా ఉన్నాయి. ఇవి తినడం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి.

రక్తపోటు నియంత్రణకు...

ప్రస్తుతమున్న గజిబిజి కాలంలో రక్తపోటు అనేది ప్రధానమైన సమస్య. చాలా మంది అధిక రక్తపోటుతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వ్యక్తులు రోజూ ఈ డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల.. రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్త ప్రసరణ సాధారణంగా జరుగుతుంది.

రీయింబర్స్‌మెంట్ రాక.. సర్టిఫికెట్లు లేక

(మొదటిపేజీ తరువాయి)

కాలేజీ యాజమాన్యం చెబుతుండటం పేద విద్యార్థుల పాలిట శాపంగా మారింది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఫీజులు చెల్లించలేదు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమూ ఆ ఫీజులను చెల్లించకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. దాంతో ఆయా శాఖలకు వచ్చిన నిధులనే సర్దుబాటు చేస్తూ అధికారులు సాగదీస్తుండటంతో సకాలంలో డిగ్రీ పూర్తి చేసి ప్లేస్‌మెంట్ వచ్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు రాక ఉద్యోగాలు కోల్పోతున్నారు. విద్యార్థి సంఘాలు ఈ విషయంపై ఎన్నిసార్లు ఆందోళనలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం దాటవేత ధోరణిని అనుసరిస్తోంది. ఇప్పటివరకు స్పందించిన దాఖలాలు లేవు. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన బడ్జెట్ రాకపోవడంతో విద్యార్థులు కోర్సులు పూర్తి చేసినా కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. హన్మకొండ జిల్లాలో మైనార్టీ సంక్షేమ శాఖకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి ప్రతి ఏడాది సుమారు రూ.4 కోట్ల నిధులు అవసరం. 3 నెలలకోసారి ప్రభుత్వం ఈ బడ్జెట్‌ను విడుదల చేయాల్సి ఉన్నా, ఇవ్వడం లేదు. దాంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

జిల్లాలో సుమారు 249 కాలేజీలున్నాయి. మైనార్టీ విద్యార్థులకు ఈ ఏడాది రూ.1.69 కోట్లు అవసరం కాగా, రూ.1.19 కోట్లు విడుదల చేశారు. ట్యూషన్ ఫీజుకు సంబంధించి రూ.5.70 కోట్లకు గాను రూ.3.39 కోట్లు విడుదలయ్యాయి. ఈ నిధులన్నీ కాగితాలపై కనపడుతున్నా.. యాజమాన్యాల ఖాతాల్లో మాత్రం జమ కాకపోవడంతో యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వమని భీష్మించుకొని కూర్చున్నాయి.

కాలేజీల యాజమాన్యాలపై నియంత్రణేది..?

ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామంటున్న కాలేజీ యాజమాన్యాలపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. డిగ్రీ పట్టాను అందుకునేలోపే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉండగా, ఇందుకు భిన్నంగా ఏండ్ల తరబడి పెండింగ్‌లో పెడుతుండటంతో ప్లేస్‌మెంట్ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడానికి కాలేజీల యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయి. అంతేకాదు, ఫీజు రీయింబర్స్‌మెంట్ మంజూరైన విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజులు వసూలు చేయొద్దని, సర్టిఫికెట్లు ఎలాంటి షరతులు విధించకుండా ఇవ్వాలని ప్రభుత్వం, అధికారులు చెబుతున్నా కాలేజీ యాజమాన్యాలు మాత్రం ప్రభుత్వ ఆదేశాలను భేఖాతర్ చేస్తున్నాయి. దీని పర్యవసానంగానే అఫ్సర్ లాంటి పేద విద్యార్థులు ఉద్యోగాలు కోల్పోయి రోడ్డున పడుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించి విద్యార్థులను ఆదుకోవాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. ఈ సమస్యపైనే గత కొద్ది రోజులుగా ఎస్ఎఫ్ఐ ఆందోళనలు చేస్తోంది.

తక్షణమే పెండింగ్ ఫీజులు విడుదల చేయాలి

ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుంటే పేదలు చదివేది ఎలా?

- విద్యాశాఖ మంత్రి లేకుండా సమస్యలు ఎవరితో చర్చించాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష్య, కార్యదర్శులు ఆర్.ఎల్.మూర్తి, టి.నాగరాజు
- రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో "ఫీజు దీక్ష"

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్.మూర్తి, టి.నాగరాజు డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్‌మెంట్ ఇవ్వకుంటే పేదల ఉన్నత చదువులు ఎలా సాగుతాయని ప్రశ్నించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం 'ఫీజు దీక్ష', నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రూ.8300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పెండింగ్‌లో పెట్టడం అంటే పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయడమే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.



నవ తెలంగాణ-ముషీరాబాద్/విలేకరులు

హైదరాబాద్ చిక్కడపల్లిలోని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కె.అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన "ఫీజు దీక్ష" రాష్ట్ర అధ్యక్షులు మూర్తి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదేండ్లు ఫీజులు ఇవల్లేదని.. తాము అధికారంలోకి వస్తే విడుదల చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఒక్క రుపాయి విడుదల చేయలేదన్నారు. ప్రయివేటు యాజమాన్యాలు సమ్మె ప్రకటిస్తే చర్చలు జరిపిన ఉప ముఖ్యమంత్రి భట్టి ఇచ్చిన హామీ నెరవేరలేదని చెప్పారు. టోకెన్ ఇచ్చిన బిల్లులు కూడా విడుదల చేయలేదని తెలిపారు. రాష్ట్రంలో రూ. 8,214కోట్ల బకాయిలు తక్షణమే విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ.. విద్యార్థులను సమస్యలను చెప్పుకుందామంటే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేని దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షకు డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్, న్యూఏరా విద్యాసంస్థల కరస్పాండెంట్ శ్రవణ్ కుమార్, టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఎ.విజయ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.జావేద్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు హస్మిబాబు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.రజనీకాంత్, జిల్లా అధ్యక్షులు లెనిన్ గువేరా, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.రమేష్, రమ్య చౌహన్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమాన్, చరణ్ శ్రీ, సహాయ కార్యదర్శి నాగేందర్, నాయకులు విఘ్నేష్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాల నుంచి తెలంగాణ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి.. అనంతరం అక్కడే ధర్నా చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఫీజు దీక్ష చేపట్టారు. ప్రముఖ న్యాయవాది క్యాతం సిద్ధిరాములు, టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు వేణుగోపాల్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కె.చంద్రశేఖర్, సీఐటీయూ నాయకులు వెంకట్‌గౌడ్, తెలంగాణ రైతు సంఘం నాయకులు మోతీరామ్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొత్త నరసింహులు ఈ దీక్షను ప్రారంభించారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఫీజుదీక్షలు చేపట్టారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట చేపట్టిన దీక్షలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు చొప్పరి రవికుమార్ పాల్గొన్నారు. మెదక్ కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థులు పెద్దఎత్తున ధర్నా చేపట్టారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో నిరసన తెలిపారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ పార్థసారధికి వినతిపత్రం అందజేశారు.

ఆ రాజకీయ బాంబు పేలేది నేడేనా?

- గాంధీ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించనున్న సీఎం
- అందుబాటులో ఉండాలంటూ మంత్రులు, ఉన్నతాధికారులకు ఆదేశాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'దీపావళి టపాసుల కంటే ముందే రాష్ట్రంలో రాజకీయ బాంబులు పేలబోతున్నాయి...' అంటూ ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీపావళి కంటే ఒక్క రోజు ముందు (బుధవారం) ఆ బాంబును పేల్చనున్నారా? అంటే అవుననే అంటున్నాయి కాంగ్రెస్ వర్గాలు. మంగళవారం కొనసాగిన పరిణామాలు సైతం ఇదే విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. పండగను జరుపుకునేందుకు ఖమ్మం వెళ్లిన మంత్రి పొంగులేటిని వెంటనే హైదరాబాద్‌కు రావాలంటూ సీఎం ఆదేశించారు. దీంతో ఆయన మంగళవారం రాత్రికి నగరానికి చేరుకున్నారు. ఆయనతో పాటు మిగతా మంత్రులు, ఉన్నతాధికారులందరూ అందుబాటులో ఉండాలంటూ సీఎం సూచించారు.

ఇదే సమయంలో నెలరోజులపాటు హైదరాబాద్‌లో 144 సెక్షన్‌ను విధించారు. రాజధాని నగరంలో ఆ సెక్షన్‌ను ఇన్ని రోజులపాటు విధించిన దాఖలాలు ఇటీవల కాలంలో లేనేలేవు. సీఎం నోటి నుంచి రాజకీయ బాంబులు పేలిన మరుక్షణమే ప్రతిపక్షానికి చెందిన ఓ కీలక నేతను అరెస్టు చేసే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అందుకోసమే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగానే 144 సెక్షన్‌ను విధించారనే వార్తలు గుప్పుమంటున్నాయి. ఏదేమైనా హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో 'సామాజిక, ఆర్థిక, రాజకీయ, కులగణన'పై బుధవారం నిర్వహించబోయే సమావేశం రాజకీయ రంగు పులుముకుంటోంది. దాని తర్వాత సీఎం నిర్వహించబోయే మీడియా సమావేశంపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది.

ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్‌రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

"దేవుండ్ల మీద ఒట్టు.. అడిగినోళ్లకు తిట్లు" అన్నట్టు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. పది నెలల కాలంలోనే ప్రజాగ్రహానికి గురైన ప్రభుత్వం ఏదీ లేదని, అది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. అన్నదాతను అరిగోస పెడుతూ.. రైతులను చెప్పుతో కొడతామన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప చెళ్లుమనిపించాలని చెప్పారు. రైతాంగ ప్రజా నిరసన సదస్సుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై జంగు సైరన్ మోగిందన్నారు. నిరంజన్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు వ్యవసాయం పండుగలాగ సాగిందని గుర్తు చేశారు. లక్ష పదివేల ఎకరాలకు నీరిచ్చిన ఘనత నిరంజన్‌రెడ్డిదని చెప్పారు.

ప్రస్తుతం రుణమాఫీ కాక, రైతు భరోసా రాక, మద్దతు ధర లేక, రైతు బీమా రాక నానా అవస్థలు పడుతున్న రైతులు రాష్ట్ర ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, రైతులు, మహిళలు, వయోవృద్ధులకు ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. తమ పార్టీ నాయకులను, కార్యకర్తలను వేధిస్తున్నారని, వాళ్ల సంగతి తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత తేలుస్తామని అన్నారు.

తల తాకట్టు పెట్టయినా రుణమాఫీ చేసి తీరుతాం

(మొదటిపేజీ తరువాయి)

ఎకరాల్లో పత్తి సాగు చేశారని, రైతులకు అనుగుణంగా జిల్లాలో 9 సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రతి రైతు సీసీఐ కొనుగోలు కేంద్రానికి పత్తి విక్రయించేందుకు తీసుకొస్తే అరకేజీ తరుగు కూడా తీయొద్దని ఆదేశించారు. తరుగు తీస్తే తాట తీస్తానని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కల్పించాలని సూచించారు. రైతులను మోసం చేస్తే క్రిమినల్ కేసులు పెడతామన్నారు. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మెన్ ముప్పా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఈఈ పుష్పలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ హరినాథబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు

అదానీ ప్రయోజనాల కోసమే..

- సెబీ చైర్‌పర్సన్ మాధవి బచ్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ ఆరోపణలు

న్యూఢిల్లీ : సెబీ చైర్‌పర్సన్ మాధవి బచ్‌పై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ మరోసారి ఆరోపణలు గుప్పించారు. అదానీ ప్రయోజనాల కోసం ఆమె పని చేస్తున్నారని అన్నారు. ఈ మేరకు రాహుల్ ఒక వీడియోను విడుదల చేశారు. "చిన్న ఇన్వెస్టర్లకు రక్షణగా నిలవాల్సిన మాధవి బచ్.. అక్రమాలకు పాల్పడుతూ అదానీ ప్రయోజనాలను పరిరక్షిస్తున్నారు. అదానీ సంస్థల విలువలను అమాంతం పెంచేందుకు ఉపయోగ పడటమే కాకుండా.. ఆ సంస్థల విస్తరణకూ మాధవి బచ్ పూర్తి సహకారాన్ని అందిస్తున్నారు. ఆమె అక్రమాలు ఊహించిన దాని కన్నా.. చాలా అధికంగా ఉన్నాయి. మోడీ సర్కారు దేశ సంపదంతా కొందరి వద్దే పోగుపడేలా చేసింది. వ్యవస్థల విధ్వంసమే మరింత ప్రమాదకర రూపంలో ఆశ్రిత పెట్టుబడిదారులకు అవకాశాలను కల్పిస్తున్నది. మాధవి బచ్‌ను శిక్షించకుండా రక్షిస్తున్నది ఎవరు?" అని రాహుల్ ప్రశ్నించారు. మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాల కారణంగానే ఆమె సెబీ చైర్‌పర్సన్ పదవీలో ఉన్నారని తెలిపారు. ఆమె అక్రమాలపై దర్యాప్తు సంస్థలు దృష్టి సారించటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, మీడియా ప్రశ్నించటం లేదనీ, ఇటు ప్రభుత్వమూ ఆమెపై చర్యలు తీసుకోవటం లేదని అన్నారు. మాధవీ బచ్ లక్ష్యంగా కాంగ్రెస్ నేతలు సైతం ఆరోపణలు చేస్తున్న విషయం విదితమే.

సెబీ చైర్మెన్‌ను రక్షిస్తున్నారు : ఖర్గే

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) దర్యాప్తునకు ఆయన పిలుపునిచ్చారు. " మీ ప్రియమైన మిత్రుడు అదానీకి మీరు గుత్తాధిపత్యాన్ని ఎలా రూపొందించారో కూడా ఇది(దర్యాప్తు) బహిర్గతం చేస్తుంది. ఈ సిండికేట్‌లో ప్రతి కోణంలో జేపీసీ సమగ్రంగా దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉన్నది.

కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా సైతం అంతకముందు ఎన్డీయే ప్రభుత్వంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాధవి పూరీ బచ్‌ను 'రక్షిస్తున్నది' అని అన్నారు. "ఈ రోజు సెబీ చీఫ్‌కు సంబంధించిన మరొక అంశం బహిర్గతమైంది. మాధవి బచ్‌ను రక్షించటానికి ప్రభుత్వంపై ఉన్న నిర్బంధం ఏమిటనీ రాహుల్ గాంధీ తన వీడియోల ద్వారా ప్రశ్నిస్తున్నారు. 'ఆమె ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నదా?' అని ప్రశ్నించారు. నిశ్చయాత్మక సాక్ష్యం, వాస్తవాలు ప్రజా క్షేత్రంలో ఉన్నపుడు తప్పు చేసిన వ్యక్తిని రక్షించటం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఏ ప్రభుత్వానికీ సాధ్యం కాదు" అని ఆయన తెలిపారు. సెబీ చైర్మెన్‌కు వ్యతిరేకంగా వస్తున్న ఆరోపణలను పవన్ ఖేరా వివరిస్తున్న ఒక వీడియోను అంతకముందు రోజు రాహుల్ తన యూట్యూబ్ ఛానెల్‌లో అప్‌లోడ్ చేసిన విషయం విదితమే.

నవచిత్రం

నిర్మాతగా నా లక్ష్యాన్ని నెరవేర్చే సినిమా

'మంచి సినిమాలు తీయాలనే తపన, లక్ష్యంతోనే పరిశ్రమలోకి అడుగుపెట్టాను. ఆ ప్రయత్నంలో భాగంగానే తీసిన సినిమా 'క' అని నిర్మాత చింతా గోపాల కృష్ణారెడ్డి అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం నటించిన భారీ పీరియాడిక్ థ్రిల్లర్ 'క'. నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్లు. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మించారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ తెరకెక్కించారు. దీపావళి పండుగ సందర్భంగా ఈ సినిమా ఈనెల 31న రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో నిర్మాత చింతా గోపాలకృష్ణారెడ్డి మీడియాతో చిత్ర విశేషాలను షేర్ చేసుకున్నారు.


● మాది రాజమండ్రి. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చాను. నాకు చిన్నప్పటి నుంచి పాటలు వినడం ఇష్టం. అలా సినిమాల మీద ఆసక్తి ఏర్పడింది. వృత్తిపరంగా వ్యాపారవేత్తగా మారినా, సినిమాల మీద ఇంట్రెస్ట్ అలానే ఉండిపోయింది. లాక్‌డౌన్ టైమ్‌లో 'ఇప్పుడు కాక ఇంకెప్పుడు' అనే సినిమా చేశాను. ఆ తర్వాత సమంత నటించిన 'యశోద' సినిమాకు కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించాను. ఆ సినిమాతో ఇండస్ట్రీలో కొద్దిగా గుర్తింపు తెచ్చుకున్నా.



చింతా గోపాల కృష్ణారెడ్డి

● హీరో కిరణ్ అబ్బవరం పై నాకు మంచి అభిప్రాయం ఉంది. ఆయన ద్వారా ఈ ప్రాజెక్ట్ నా దగ్గరకు వచ్చింది. ఈ కథ విన్నప్పుడు కంటెంట్ చాలా కొత్తగా ఉంది అనిపించింది. ఇందులో సస్పెన్స్, సెంటిమెంట్ ఉన్నాయి. ఇద్దరు దర్శకులు సుజీత్, సందీప్ స్క్రిప్ట్ బాగా నెరేట్ చేశారు. వాళ్లు చెబుతుంటే బాగా చేయగలరు అనే నమ్మకం కుదిరింది. షూటింగ్ తర్వాత అవుట్‌పుట్ చూసి ఇంప్రెస్ అయ్యాను. కథను వాళ్లు మలుపు తిప్పిన విధానం బాగా నచ్చింది. అలాగే వాళ్ళు రాసిన డైలాగ్స్ చాలా అర్థవంతంగా ఉన్నాయి. దీనికి సీక్వెల్ కూడా చేసుకోవచ్చు.

● టీజర్, ట్రైలర్, పాటలు బాగా బజ్ క్రియేట్ చేశాయి. దీంతో నిర్మాత వంశీ నందిపాటి ఈ సినిమాని ఏపీ, తెలంగాణలో రిలీజ్ చేసేందుకు ముందుకొచ్చారు. 350కి పైగా థియేటర్స్‌లో విడుదలవుతోంది. మా సంస్థ నుంచి కొత్త ప్రాజెక్ట్ జనవరిలో ఫైనల్ చేస్తాను. చింతా గోపాలకృష్ణ రెడ్డి సినిమా వస్తుందంటే అది మంచి సినిమానే అయి ఉంటుందనే పేరు తెచ్చుకోవాలనేదే నిర్మాతగా నా లక్ష్యం. నా లక్ష్యాన్ని 'క' కచ్చితంగా నెరవేస్తుంది.



రామ్‌చరణ్

భారీ స్థాయిలో ప్రీ రిలీజ్ బిజినెస్

రామ్ చరణ్, దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. సంక్రాంతి కానుకగా జనవరి 10వ తేదీన ఈ సినిమా విడుదల కానుంది. సినిమా రిలీజ్ సందర్భంగా భారీ స్థాయిలో జరుగుతున్న ప్రీ రిలీజ్ బిజినెస్ అందర్నీ సర్‌ప్రైజ్ చేస్తోంది.

ఈ సినిమా నార్త్ ఇండియా డిస్ట్రిబ్యూషన్ రైట్స్ ఫ్యాన్సీ మొత్తానికి అమ్ముడయ్యాయి. ఇది రామ్ చరణ్ కెరీర్‌లోనే హయ్యస్ట్. ఈ మూవీని నార్త్‌లో అనిల్ తడాని తమ 'ఏ' ఫిల్మ్స్ ద్వారా రిలీజ్ చేయబోతున్నారు. ఉత్తర భారతదేశ పంపిణీ హక్కులను ఆయన భారీ మొత్తానికి కొనుగోలు చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అలాగే నార్త్‌లో ఈ చిత్రాన్ని ఎక్కువ థియేటర్లలో రిలీజ్ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

ఇటీవల విడుదలైన 'జరగండి', 'రా రా మచ్చ' పాటలు సంగీత ప్రియులను విశేషంగా అలరిస్తున్నాయి. ఇందులో రామ్ చరణ్ హానెస్ట్ ఐఏఎస్ అధికారిగా, అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాడే రాజకీయ నాయకుడిగా కనిపించబోతోన్నారు. బాలీవుడ్ నటి కియారా అద్వానీ కథానాయికగా, తెలుగు నటి అంజలి కీలక పాత్రలో నటిస్తున్నారు.

అద్భుత మెలోడీగా 'నీతో ఇలా..'

"అప్పుడో ఇప్పుడో ఎప్పుడో" అంటూ హీరో నిఖిల్ సిద్దార్థ్ ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడానికి త్వరలోనే రాబోతున్నారు. వైవిధ్యభరితమైన చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న సుధీర్ వర్మ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. 'స్వామి రారా, కేశవ' తర్వాత నిఖిల్, సుధీర్ వర్మ కలయికలో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ లక్ష్యంగా ఈ సినిమా రూపొందింది అని మేకర్స్ తెలిపారు.

రీసెంట్‌గా రిలీజ్ చేసిన టీజర్, ఫస్ట్ సింగిల్ 'హే తార'కు మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ఈ సినిమాలోని సెకండ్ సింగిల్ 'నీతో ఇలా'ని మంగళవారం రిలీజ్ చేశారు. ఈ మెలోడియస్ ట్రాక్‌లో నిఖిల్, దివ్యాంశ కెమిస్ట్రీ అందర్నీ ఆకట్టుకునేలా ఉంది. సింగర్ కార్తీక్ అందించిన బాణీ, రాకేందు మౌళి సాహిత్యం, కార్తీక్, నిత్యశ్రీ గాత్రం ఈ మెలోడీ గీతాన్ని మరింత ప్రత్యేకంగా, అద్భుతమైనదిగా చేశాయి. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పి పతాకంపై నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యోగేష్ సుధాకర, సునీల్ షా, రాజా సుబ్రమణ్యం ఈ చిత్రానికి సహ నిర్మాతలు. కన్నడ నటి రుక్మిణీ వసంత్ ఈ చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతోంది. బాపినీడు బి సమర్పిస్తున్న ఈ చిత్రం నవంబర్ 8న రిలీజ్ కానుంది.



నిఖిల్, దివ్యాంశ



రాఘవ లారెన్స్

రూ.200 కోట్లతో 'కాలభైరవ'

రాఘవ లారెన్స్ హీరోగా రమేష్ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా సూపర్ హీరో ఫిల్మ్ 'కాల భైరవ'. ఏ స్టూడియోస్ ఎల్‌ఎల్‌పి, గోల్డ్ మైన్ టెలీ ఫిల్మ్స్, నీలాద్రి ప్రొడక్షన్స్, హవీష్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి. 'రాక్షసుడు, ఖిలాడి' వంటి చిత్రాలను రూపొందించిన నిర్మాత కోనేరు సత్యనారాయణ తాజాగా ఈ చిత్రాన్ని భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కిస్తున్నారు.

లారెన్స్ కెరీర్‌లో హీరోగా ఇది 25వ చిత్రం కావడం విశేషం. ఈ యాక్షన్ అడ్వెంచరస్ మూవీ ఫస్ట్ లుక్, టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేయగా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి రాఘవ లారెన్స్ లుక్ అందరిలో ఆసక్తిని పెంచుతోంది. రూ.200 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని కోనేరు సత్యనారాయణ, మనీష్ షా అత్యంత భారీగా రూపొందిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. నవంబర్ నుంచి సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుంది. వచ్చే ఏడాది వేసవిలో విడుదల చేయబోతున్నారు.

'జాతర' ట్రైలర్ విడుదల

గల్లా మంజునాథ్ సమర్పణలో మూవీటెక్ ఎల్‌ఎల్‌పితో కలిసి రాధాకృష్ణ ప్రొడక్షన్ కంపెనీ పతాకంపై రాధాకృష్ణారెడ్డి, శివశంకర్ రెడ్డి 'జాతర' చిత్రాన్ని నిర్మించారు. సతీష్ బాబు రాటకొండ నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్నారు.

చిత్తూరు జిల్లా బ్యాక్ డ్రాప్‌లో జరిగే జాతర నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా నవంబర్ 8న థియేటర్లోకి రాబోతోంది.

ఈ నేపథ్యంలో చిత్ర ట్రైలర్‌ను నిర్మాత రాజ్ కందుకూరి రిలీజ్ చేసి, చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలిపారు.



సతీష్‌బాబు, దీయా రాజ్

'అమ్మోరు తల్లి ఊరు వదిలి వెళ్లిపోయిందహో' అంటూ దండోరా వేస్తున్నట్టుగా మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది.

'నువ్వు ఎక్కడ పడితే అక్కడ కట్టేసుకోవడానికి అమ్మోరు నీ ఇంట్లో గొడ్డు అనుకున్నావారా?', 'తోలేసుకుని బతికే వాళ్లమే కానీ తోలు అమ్ముకుని బతికే వాళ్లం కాదు' అనే డైలాగ్స్ అదిరిపోయాయి. టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో ఉంది. విజువల్స్, ఆర్ఆర్, యాక్షన్ సీక్వెన్స్ అన్నీ అదిరిపోయాయి. మరీ ముఖ్యంగా ట్రైలర్ లాస్ట్ షాట్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటివరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకున్నాయి.

ఇంత వరకు ఎవ్వరూ టచ్ చేయని పాయింట్‌తో రగ్గ్‌గా, ఇంటెన్స్ డ్రామాతో ఈ చిత్రం రాబోతోంది అని చిత్ర యూనిట్ తెలిపింది. ఈ చిత్రంలో దీయా రాజ్ కథానాయిక.

నేటి తరం మెచ్చేలా..

సైన్స్ ఫిక్షన్, మైథలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న చిత్రం 'రహస్యం ఇదం జగత్'. రాకేష్ గలేబి, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని సింగిల్ సెల్ యూనివర్స్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతుల, హిరణ్య రావినూతుల నిర్మిస్తున్నారు. నవంబరు 8న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మంగళవారం ఈ చిత్ర ట్రైలర్‌ను దర్శకుడు చందు మొండేటి విడుదల చేశారు.

ఆయన మాట్లాడుతూ 'ఈ టీజర్ చూసి ఎగ్జైట్ ఫీలయ్యాను. ఇందులో వామ్‌హోల్ అనే కాన్సెప్ట్‌కి బాగా కనెక్ట్ అయ్యాను. మన సనాతన ధర్మానికి ఇది రిలేటెడ్‌గా అనిపించింది. తప్పకుండా ఈ చిత్రం అందర్నీ అలరిస్తుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు.

'నాకు 'కార్తికేయ' సినిమా స్ఫూర్తి. భారతీయ చరిత్రను ఆ సినిమా ద్వారా దర్శకుడు చందు అందరికీ చాటి చెప్పారు. ఈ సినిమా కేవలం మైథాలజీ మాత్రమే కాదు.. రాముడు, హనుమంతుడుకేనా మనకు కూడా జరుగుతుందా అని వేసే ఓ చిన్న పిల్ల ప్రశ్నకు సమాధానంగా ఉంటుంది. నేటి తరం ప్రేక్షకుల మెప్పు పొందే విధంగా ఈ చిత్రాన్ని రూపొందించాం. తప్పకుండా ఈ చిత్రం అందర్నీ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లి సర్‌ప్రైజ్ చేస్తుందనే నమ్మకం ఉంది' అని దర్శకుడు కోమల్ ఆర్. భరద్వాజ్ అన్నారు.



స్రవంతి పత్తిపాటి, చందు మొండేటి

ఆటలు

భారత్, న్యూజిలాండ్ టెస్టు సిరీస్ ఎవరూ ఊహించని మలుపు తీసుకుంది. బెంగళూర్‌లో పేస్, పుణెలో స్పిన్ మ్యాజిక్‌తో న్యూజిలాండ్ మెరుపు విజయాలు నమోదు చేసింది. 2-0తో టెస్టు సిరీస్ విజయాన్ని లాంఛనం చేసుకుంది. సిరీస్ ఫలితం తేలినా.. ఐసీసీ డబ్ల్యూటీసీ పాయింట్ల వేటలో ముంబయిలో జరుగనున్న మూడో టెస్టుపై ఆసక్తి ఏమాత్రం సన్నగిల్లలేదు. నవంబర్ 1 నుంచి మూడో టెస్టు ఆరంభం కానుండగా.. క్రికెటర్లు, అభిమానుల ఫోకస్ వాంఖడె పిచ్‌పై నెలకొంది.

బ్యాటింగ్ పిచ్ సిద్ధం!

- రెండో రోజు నుంచి స్పిన్‌కు అనుకూలం
- ముంబయి వాంఖడే పిచ్‌పై ఫోకస్



నవతెలంగాణ-ముంబయి

భారత్, న్యూజిలాండ్ మూడో టెస్టు మ్యాచ్ నవంబర్ 1 నుంచి ముంబయిలో జరుగనుంది. ఇరు జట్లు ఇప్పటికే దేశ ఆర్థిక రాజధానికి చేరుకున్నాయి. తొలి రెండు టెస్టుల్లో ఓటమితో సిరీస్‌పై టీమ్ ఇండియా ఆశలు గల్లంతు కాగా.. ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో ఆఖరు టెస్టులో విజయం భారత జట్టుకు ఇప్పుడు అవసరం. టెస్టు క్రికెట్ చరిత్రలో భారత్‌లో ఎన్నడూ ఐదు రోజుల ఫార్మాట్‌లో సిరీస్ విజయం సాధించని న్యూజిలాండ్ 2024లో ఆ ఘనత దక్కించుకుంది. సిరీస్ విజయం దక్కటంతో ఇప్పుడు కివీస్ దృష్టి క్లీన్‌స్వీప్‌పైకి మళ్లగా.. భారత్ వైట్‌వాష్ ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు అన్ని అస్త్రాలు ప్రయోగించేందుకు సిద్ధమైంది.

బ్యాటింగ్‌కు అనుకూలం!

బెంగళూర్‌లో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారగా.. పుణెలో స్పిన్ వ్యూహమే బెడిసికొట్టింది. ప్రత్యర్థి కోసం స్పిన్ వల వేయగా.. అందులో టీమ్ ఇండియానే చిక్కుకుని విలవిల్లాడింది. దీంతో వాంఖడెలో పిచ్ ఏ విధంగా ఉండబోతుందనే ఉత్కంఠ అందరిలోనూ కనిపిస్తుంది. ముంబయిలో సాధారణంగా ఎర్రమట్టి పిచ్‌లనే వాడతారు. ఇక్కడ నల్లమట్టితో చేసిన పిచ్‌లు అందుబాటులో లేవు. ఎర్రమట్టి పిచ్‌లు సాధారణంగా బ్యాటింగ్‌కు సహా పేసర్లకు అనుకూలం. పిచ్‌పై పచ్చికను ఉంచితే పేసర్లు చెలరేగేందుకు వీలుంటుంది. పిచ్‌పై పచ్చిక తొలగిస్తే బ్యాటర్లు పరుగుల వరద పారిస్తారు. దీంతో వాంఖడే పిచ్ రూపకల్పనపై మూడో టెస్టు ముంగిట ఆసక్తి ఉంది. అయితే, తొలి రోజు పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌ను తయారు చేస్తున్నట్టు వాంఖడె వర్గాలు చెబుతు న్నాయి. పుణెలో తొలి సెషన్లోనే స్పిన్నర్లు వికెట్ల వేట మొదలెట్టగా.. చిన్నస్వామిలో పేసర్లు నిప్పులు చెరిగారు. ఆ రెండు పిచ్‌లకు భిన్నంగా బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌ను సిద్ధం చేస్తున్నారు. ఎర్రమట్టి పిచ్ కావటంతో పేసర్లకూ, స్పిన్నర్లకు ఆఖరు వరకు పిచ్ నుంచి సహకారం ఉండనుంది. ఎండ మరీ ఎక్కువగా ఉంటే మూడో రోజు నుంచి టర్న్‌ను కాచుకోవటం కత్తిమీద సాము కానుంది. 'వాంఖడెలో స్పోర్టింగ్ పిచ్ ఉండనుంది. ప్రస్తుతానికి పిచ్‌పై పచ్చిక ఉంది. తొలి రోజు బ్యాటింగ్‌కు అనుకూలమని చెప్ప వచ్చు. రెండో రోజు నుంచి స్పిన్‌కు పిచ్ సహకరించనుంది' అని వాంఖడె వర్గాలు తెలిపాయి.

వైట్‌వాష్ ప్రమాదం

ముంబయిలో భారత్‌కు మరో సవాల్ ఎదురు కానుంది. తొలి రెండు టెస్టుల్లో ఓడిన రోహిత్‌సేన ఇప్పుడు వైట్‌వాష్ ప్రమాదంలో పడింది. న్యూజిలాండ్‌తో స్వదేశంలో ఇప్పటివరకు 12 టెస్టు సిరీస్‌లలో పోటీపడిన భారత్ రెండింటిని డ్రా చేసుకోగా.. పది సిరీస్‌లలో విజయాలు సాధించింది. 1969లో రెండు మ్యాచుల సిరీస్ 1-1తో సమం కాగా.. 2003-04 సిరీస్ 0-0తో సమమైంది. నిజానికి గతంలో భారత్‌పై రెండు టెస్టుల్లోనే కివీస్ గెలుపొందింది. 1969 నాగ్‌పూర్, 1988 ముంబయి టెస్టులో న్యూజిలాండ్ విజయం సాధించింది. ఆ తర్వాత మొన్న బెంగళూర్‌లో సాధించిన విజయమే. 1933-34లో భారత్‌లో జరిగిన తొలి టెస్టు సిరీస్‌ను 0-2తో ఇంగ్లాండ్‌కు కోల్పోయిన భారత్.. ఆ తర్వాత 1999-2000లో దక్షిణాఫ్రికా చేతిలో 0-2తో పరాజయం చవి చూసింది. ఆ రెండు మినహా స్వదేశంలో టీమ్ ఇండియా ఎన్నడూ ప్రతి మ్యాచ్‌లోనూ పరాజయం చవిచూడలేదు. 12 ఏండ్ల అజేయ రికార్డును బ్రేక్ చేసిన న్యూజిలాండ్.. ఇప్పుడు కొత్తగా వైట్‌వాస్ ఓటమిని సైతం ఇవ్వగలదా? చూడాలి.

ఆ ఇద్దరిపైనే ఫోకస్

భారత్, న్యూజిలాండ్ టెస్టు సవాల్ ముంబయికి చేరుకోవటంతో.. సహజంగానే ఇరు శిబిరాల నుంచి ఇద్దరు స్టార్ స్పిన్నర్లపై ఫోకస్ కనిపిస్తుంది. ఈ రెండు జట్లు చివరగా ఇక్కడ 2021 డిసెంబర్‌లో టెస్టు మ్యాచ్‌లో పోటీపడ్డాయి. ఆ మ్యాచ్‌లో భారత్ 372 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. కానీ న్యూజిలాండ్ స్పిన్నర్ అజాజ్ పటేల్ భారత తొలి ఇన్నింగ్స్‌లో పదికి పది వికెట్లు ఖాతాలో వేసుకుని అందరి దృష్టిని ఆకర్షించాడు. భారత రెండో ఇన్నింగ్స్‌లోనూ అజాజ్ పటేల్ నాలుగు వికెట్లు కూల్చాడు. భారత ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 42 పరుగులకే 8 వికెట్లు పడగొట్టాడు. భారత్ వరుస ఇన్నింగ్స్‌ల్లో 325, 276/7 పరుగులు చేయగా.. న్యూజిలాండ్ 62, 167 పరుగులకే కుప్పకూలింది . కివీస్ నుంచి ఈసారి అజాజ్ పటేల్‌కు మిచెల్ శాంట్నర్ జతకలువగా.. భారత్ శిబిరంలో అశ్విన్‌కు,జడేజా తోడుగా ఉన్నాడు. రెండో రోజు నుంచి స్పిన్‌ను అనుకూలించే పిచ్‌పై స్పిన్నర్ల వికెట్ల వేటనే మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేయనుంది.

హర్షిత్ రానా ఇన్

మూడో టెస్టుకు భారత జట్టులో మరో బౌలర్ జతకలిశాడు. పుణె టెస్టుకు వాషింగ్టన్ సుందర్‌ను తీసుకున్న జట్టు మేనేజ్‌మెంట్.. తాజాగా యువ పేసర్ హర్షిత్ రానాను ఎంపిక చేసింది. పేస్ విభాగంలో బుమ్రా, సిరాజ్, ఆకాశ్ దీప్‌లలో ఎవరికైనా గాయమైందా? లేదంటే పిచ్ స్వభావం రీత్యా హర్షిత్ రానాను జట్టులోకి తీసుకున్నారా అనే అంశంపై బోర్డు స్పష్టత ఇవ్వలేదు. ఇక న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ మూడో టెస్టుకు సైతం అందుబాటులో ఉండటం లేదు.

నవంబర్ 28 నుంచి స్వదేశంలో ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ నేపథ్యంలో విలియమ్సన్ అంశంలో ముందుజాగ్రత్తలు తీసుకుంటున్నట్టు న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు తెలిపింది.

హైదరాబాద్ భారీ విజయం

ఇన్నింగ్స్ 50 పరుగులతో పుదుచ్చేరిపై గెలుపు



నవతెలంగాణ-హైదరాబాద్ : ఈ ఏడాది రంజీ ట్రోఫీలో హైదరాబాద్ తొలి విజయం సాధించింది. ఎలైట్ గ్రూప్-బిలో ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో పుదుచ్చేరిపై హైదరాబాద్ ఇన్నింగ్స్ 50 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో 383 పరుగుల భారీ వెనుకంజలో నిలిచిన పుదుచ్చేరి ఫాలోఆన్‌లో తీవ్రంగా ప్రతిఘటించింది. ఓపెనర్ శ్రీధర్ రాజు (106) సెంచరీతో మెరువగా..అజయ్ (69), ఆకాశ్ (31), మారిముత్తు (21), అంకిత్ (22 నాటౌట్) హైదరాబాద్ బౌలర్లను విసిగించారు. ఫాలోఆన్‌లో 119.3 ఓవర్లలో 333 పరుగులకు పుదుచ్చేరి కుప్పకూలింది. స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ (7/106) ఏడు వికెట్ల ప్రదర్శనతో మాయ చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ 536/8 పరుగుల భారీ స్కోరు చేసిన సంగతి తెలిసిందే. మ్యాచ్‌లో 9 వికెట్లు సహా అర్థ సెంచరీతో రాణించిన తనయ్ త్యాగరాజన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఇన్నింగ్స్ విజయంతో హైదరాబాద్ బోనస్ పాయింట్‌ను సైతం దక్కించుకుంది.

బెంగాల్, పుణెరి పోరు టై

ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 11



నవతెలంగాణ-హైదరాబాద్ : ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో మరో మ్యాచ్ టైగా ముగిసింది. ఆఖరు కూత వరకు ఉత్కంఠరేపిన బెంగాల్ వారియర్స్, పుణెరి పల్టాన్ పోరు 32-32తో టై అయ్యింది. మాజీ చాంపియన్ల సమరంలో ప్రథమార్థం ఆటలో పుణెరి పల్టాన్ మూడు పాయింట్ల ఆధిక్యం సాధించినా.. ద్వితీయార్థంలో బెంగాల్ వారియర్స్ లెక్క సమం చేసింది. పీకేఎల్ సీజన్ 11లో ఇది మూడో టై కావటం విశేషం. బెంగాల్ వారియర్స్ ఆటగాళ్లలో రెయిడర్ సుశీల్ (10 పాయింట్లు) సూపర్ టెన్ ప్రదర్శనతో మెరువగా..నితిన్ కుమార్ (6 పాయింట్లు), నితేశ్ కుమార్ (4 పాయింట్లు) రాణించారు. పుణెరి పల్టాన్ తరఫున ఆకాశ్ షిండె (8 పాయింట్లు), పంకజ్ మోహిత్ (8 పాయింట్లు) ఆకట్టుకున్నారు. ఐదు మ్యాచుల్లో మూడు విజయాలు,ఓ టైతో పాయింట్ల పట్టికలో పుణెరి పల్టాన్ అగ్రస్థానం నిలుపుకోగా.. బెంగాల్ వారియర్స్ నాలుగు మ్యాచుల్లో ఒక్క విజయమే సాధించింది.

ఎట్టకేలకు బెంగళూర్‌కు ఓ విజయం

34-33తో దబంగ్ ఢిల్లీపై పైచేయి

ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 11



హైదరాబాద్: ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్లో వరుసగా నాలుగు మ్యాచుల్లో పరాజయాలు చవిచూసిన బెంగళూర్ బుల్స్ ఎట్టకేలకు గెలుపు బాట పట్టింది. మంగళవారం హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో దబంగ్ ఢిల్లీపై 34-33తో పైచేయి సాధించిన బెంగళూర్ బుల్స్.. ఒక్క పాయింట్ తేడాతో ఉత్కంఠ విజయం నమోదు చేసింది. దబంగ్ ఢిల్లీకి ఇది ఐదు మ్యాచుల్లో రెండో ఓటమి కాగా, బెంగళూర్ బుల్స్‌కు ఇది ఐదు మ్యాచుల్లో తొలి విజయం కావటం గమనార్హం. బెంగళూర్ బుల్స్ తరఫున 11వ నిమిషంలో సబ్‌స్టిట్యూట్‌గా మ్యాట్‌పై అడుగుపెట్టిన జై భగవాన్ (11 పాయింట్లు) సూపర్ టెన్ ప్రదర్శనతో బుల్స్‌కు విజయాన్ని అందించాడు. దబంగ్ ఢిల్లీ ఆటగాళ్లలో ఆషు మాలిక్ (13 పాయింట్లు) సూపర్ టెన్‌తో మెరిసినా ఆ జట్టుకు పరాజయం తప్పలేదు.

ఆ ఇద్దరు ఉగ్రవాదులు మృతి

- జమ్మూకాశ్మీర్‌లో మట్టుబెట్టిన భద్రతా బలగాలు

శ్రీనగర్ : జమ్మూకాశ్మీర్‌లోని అఖ్నూర్ సెక్టార్‌లో మంగళవారం ఉదయం అటవీ ప్రాంతంలో దాగి ఉన్న ఇద్దరు ఉగ్రవాదులు భద్రతా దళాల కాల్పుల్లో మరణించారు. నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) సమీపంలో 27 గంటల పాటు జరిగిన కాల్పుల్లో మరణించిన ఉగ్రవాదుల సంఖ్య మూడుకు చేరుకున్నదని అధికారులు తెలిపారు. సోమవారం ఉదయం నియంత్రణ రేఖ సమీపంలో ఆర్మీ కాన్వాయ్‌లో భాగమైన అంబులెన్స్‌పై ఉగ్రవాదులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ప్రత్యేక దళాలు, ఎన్ఎస్‌జీ కమాండోలు, బీఎంపీ - 11 పదాతిదళాలు జరిపిన జాయింట్ ఆపరేషన్‌లో ఓ ఉగ్రవాది మరణించినట్టు అధికారులు తెలిపారు. మరో ఇద్దరు ఉగ్రవాదుల కోసం అఖ్నూర్ సెక్టార్‌లోని జోగ్వాన్ గ్రామం సమీపంలో ఆర్మీ, పోలీస్ బృందాలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించాయని చెప్పారు. రెండు గంటల అనంతరం కాల్పుల్లో ఆ ఇద్దరు ఉగ్రవాదులు మరణించటంతో ఎన్‌కౌంటర్ ముగిసిందన్నారు. జమ్మూ ప్రాంతంలో ఇటీవల తీవ్రవాద కార్యకలాపాలు పెరిగాయనీ, గత రెండు వారాల్లో ఏడు ఎన్‌కౌంటర్‌లు జరిగాయని అధికారులు తెలిపారు. ఇద్దరు సైనికులతో పాటు 13 మంది మరణించారని అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

250 బ్యాంక్ శాఖలను తెరుస్తాం

- కెనరా బ్యాంక్ సీఎండీ వెల్లడి



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని కెనరా బ్యాంక్ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 11 శాతం వృద్ధితో రూ.4,015 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.3,606 కోట్ల లాభాలు ఆర్జించింది. గడిచిన క్యూ2లో కెనరా బ్యాంక్ గ్లోబల్ బిజినెస్ 9.42 శాతం పెరిగి రూ.23,59,344 కోట్లకు చేరింది. గ్లోబల్ డిపాజిట్లు 9.34 శాతం వృద్ధితో రూ.13,47,347 కోట్లుగా చోటు చేసుకుంది. మంగళవారం కెనరా బ్యాంక్ ఆర్థిక ఫలితాలను ఆ బ్యాంక్ ఎండీ, సీఈఓ సత్యనారాయణ రాజు వెల్లడించారు. గతేడాది 200 కొత్త శాఖలను ప్రారంభించామన్నారు. ఈ ఏడాదిలో 250 కొత్త శాఖలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటికే 45 శాఖలను తెరిచామన్నారు. బ్యాంక్ స్థూల నిర్థక ఆస్తులు 42 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 0.99 శాతానికి పరిమితమయ్యాయన్నారు. 2023 ఇదే సెప్టెంబర్ త్రైమాసికంలో 1.41 శాతం నికర ఎన్‌పీఏలు చోటుచేసుకున్నాయన్నారు. ప్రస్తుతం తమ బ్యాంక్ 9,658 శాఖలు, 9,881 ఏటీఎం కేంద్రాలను కలిగి ఉందన్నారు. విదేశాల్లో లండన్, న్యూయార్క్, దుబాయ్, ఐబీయూ గిఫ్ట్ సిటీల్లోనూ కార్యకలాపాలు కలిగి ఉందన్నారు.

అదానీ ఎంటర్‌ప్రైజెస్ లాభాలు 664 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ నికర లాభాలు 664 శాతం పెరిగి రూ.1,742 కోట్లకు ఎగిశాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.228 కోట్ల లాభాలు ప్రకటించింది. అదే సమయంలో రూ.19,546 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ2లో 16 శాతం పెరిగి రూ.22,608 కోట్లకు చేరింది. మంగళవారం జరిగిన కంపెనీ బోర్డు మీటింగ్‌లో రూ.2,000 కోట్ల నిధుల సమీకరణ కోసం గాను నాన్ కన్వర్టేబుల్ డిబెంచర్లు (ఎన్‌సిడి)లు జారీ చేయాలని నిర్ణయించింది.

ఎస్‌బిఐ కార్డ్ లాభాలో తగ్గుదల

న్యూఢిల్లీ :ఎస్‌బీఐ కార్డ్స్ అండ్ పేమెంట్ సర్వీసెస్ లాభాల్లో తగ్గుదల చోటు చేసుకుంది. 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 33 శాతం పతనంతో రూ.603 కోట్ల లాభాలు ప్రకటించింది. సంస్థ రెవెన్యూ 8 శాతం పెరిగి రూ.4,421 కోట్లకు చేరింది. వడ్డీ ఆదాయం 15.2 శాతం వృద్ధితో రూ.2,289.74 కోట్లుగా నమోదయ్యింది. స్థూల ఎన్‌పీఏలు 84 బేసిస్ పాయింట్లు పెరిగి 3.27 శాతానికి.. నికర ఎన్‌పీఏలు 31 బేసిస్ పాయింట్లు పెరిగి 1.19 శాతంగా చోటు చేసుకున్నాయి. గడిచిన త్రైమాసికంలో రూ.1,106 కోట్ల మొత్తాలను రద్దు చేసినట్లు వెల్లడించింది. గతేడాది ఇదే సమయంతో పోల్చితే 63 శాతం బాకీలను రద్దు చేసింది.

సిగ్నేచర్ గ్లోబల్‌కు రూ.1203 కోట్ల కాంట్రాక్టు

న్యూఢిల్లీ : రియల్ ఎస్టేట్ డెవలపర్ కంపెనీ సిగ్నేచర్ గ్లోబల్ తాజాగా రూ.1,203 కోట్ల కాంట్రాక్టును పొందినట్లు తెలిపింది. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ గూర్‌గావ్‌లో చేపడుతున్న టైటానియం ఎస్‌పీఆర్ నివాస ప్రాజెక్టును దక్కించుకున్నట్లు పేర్కొంది. ఈ ప్రాజెక్టు మొత్తం విలువ రూ.2,700 కోట్ల మేర ఉండొచ్చని పేర్కొంది.

ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ విజేతల ఎంపిక

హైదరాబాద్ : ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా హైదరాబాద్‌లో తన "ఇండియా కా సెలబ్రేషన్" ప్రచారం విజేతలను ప్రకటించింది. ఈ ప్రచారంలో భాగంగా ఎల్‌జీ ఉత్పత్తులు కొనుగోలు చేసే కస్టమర్లకు ప్రత్యేకమైన ఎల్‌జీ డ్రీమ్ హోమ్ ప్యాకేజీ గెలుచుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొంది. ఇందులో దేశ వ్యాప్తంగా 44 మంది బహుమతిని గెలుచుకోగా.. హైదరాబాద్ నుంచి ఆరుగురు ఎంపికయ్యారని తెలిపింది.

జియో పేమెంట్స్‌కు అగ్రిగేటర్ లైసెన్స్

ముంబయి : జియో ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు చెందిన జియో పేమెంట్ సొల్యూషన్స్ లిమిటెడ్ (జేపీఎస్ఎల్) ఆన్‌లైన్ పేమెంట్స్ అగ్రిగేటర్‌గా సేవలందించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) అనుమతులు జారీ చేసింది. అక్టోబర్ 28 నుంచి సర్టిఫికేషన్ చెల్లుబాటు అవుతుందని ఆ కంపెనీ మంగళవారం స్టాక్ మార్కెట్లకు సమాచారం ఇచ్చింది. జియో ఫైనాన్షియల్, బ్లాక్‌రాక్ కలిసి రెండు జాయింట్ వెంచర్ కంపెనీలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాయి. జియో బ్లాక్‌రాక్ అసెట్ మేనేజ్‌మెంట్, జియో బ్లాక్‌రాక్ ట్రస్టీ కంపెనీలను ఏర్పాటు చేశాయి. అవి నియంత్రణ సంస్థల ఆమోదానికి లోబడి మ్యూచువల్ ఫండ్ కార్యకలాపాలను త్వరలో ప్రారంభించనున్నాయి.

ఎల్సిడ్ షేర్ ధర రూ.2.36 లక్షలు పైనే

- స్టాక్ మార్కెట్‌లో సరికొత్త రికార్డ్

ముంబయి : ఎల్సిడ్ ఇన్వెస్ట్‌మెంట్ షేర్ స్టాక్ మార్కెట్ చరిత్రలోనే అత్యంత ఖరీదైనదిగా నిలిచింది. ఒక్క రోజులోనే రూ.3.5 నుంచి ఏకంగా రూ.2.36,250కు పెరిగింది. దీంతో ఆ కంపెనీ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.4,725 కోట్లకు చేరింది. దీంతో దేశంలో ఇప్పటి వరకు రూ.1,22,577 ధరతో అత్యధిక విలువ కలిగిన ఎంఆర్ఎఫ్‌ను ఎల్సిడ్ అధిగమించినట్లయ్యింది. గతేడాది నుంచి ఎల్సిడ్ షేర్లు రూ.3.21 వద్ద నిలిచిపోయి ఉన్నాయి. మంగళవారం రీలిస్టింగ్ అయ్యింది. సెబీ ఆదేశాల మేరకు నిర్వహించిన స్పెషల్ కాల్ యాక్షన్‌లో ఒక్క పూటలోనే 73,600 రెట్లు పెరిగింది. ఏసియన్ పెయింట్స్‌లో ఎల్సిడ్‌కు 2.95 శాతానికి సమానమైన రూ.8,500 కోట్ల విలువ చేసే 2 లక్షల పైగా షేర్లను కలిగి ఉంది. రూ. 2,25,000 వద్ద షేరు ధర ప్రారంభమైనప్పటికీ వెంటనే 5 శాతం అప్పర్ సర్క్యూట్‌ను తాకి రూ. 2,36,250 వద్ద ముగిసింది. ఒక్క రోజులో కేవలం 278 షేర్లు మాత్రమే ట్రేడింగ్ అయ్యాయి.



సెంట్రల్ బ్యాంక్ విజిలెన్స్ 'వాకథాన్'

నవ తెలంగాణ - హైదరాబాద్

ప్రభుత్వ రంగంలోని సెంట్రల్ బ్యాంక్ విజిలెన్స్ అవర్‌నెస్ వారోత్సవాలు నిర్వహిస్తోంది. అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3వరకు చేపట్టనున్న ఈ వారోత్సవాల్లో భాగంగా బ్యాంకింగ్ రంగంలో పారదర్శకత పెంచడానికి సాధారణ ప్రజానానికి పలు అంశాల్లో అవగాహన పెంచుతున్నట్లు తెలిపింది. ఇందులో భాగంగానే మంగళవారం కోటి బ్యాంక్ స్ట్రీట్‌లో వాకథాన్ ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో ఆ బ్యాంక్ జనరల్ మేనేజర్ ధారాసింగ్ నాయక్, డీజడ్‌హెచ్ కనక రాజు, రీజినల్ హెడ్ రామక్రిష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అధికారులు

- భద్రాద్రి కొత్తగూడెంలో మెడికల్ కాలేజీలో జూనియర్ అసిస్టెంట్ రూ.3 లక్షలు
- రంగారెడ్డి జిల్లాలో ఏఈ రూ.50వేలు



నవతెలంగాణ-కొత్తగూడెం/రాజేంద్రనగర్

భద్రాద్రి కొత్తగూడెం, రంగారెడ్డి జిల్లాల్లో మంగళవారం ఏసీబీ నిర్వహించిన దాడుల్లో లంచం తీసుకుంటూ ప్రభుత్వ అధికారులు పట్టుబడ్డారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెం మెడికల్ కళాశాలలో 49 ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల 6 నెలల జీతాల బిల్లు చేసేందుకు మెడికల్ కళాశాల ఏవో ఖలీలుల్లా, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ ఏజెన్సీ వారిని రూ.15 లక్షలు లంచం డిమాండ్ చేశారు. అంత ఇవ్వలేమని రూ.7 లక్షలకి బేరం కుదుర్చుకున్నారు. అందులో రూ.3లక్షలు.. బాధితుల నుంచి మెడికల్ కళాశాలలో ఖలీలుల్లా, సుధాకర్ తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న పలువురు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల 8 నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని గతంలో ఏజెన్సీ వాళ్ళు జిల్లా ఉన్నతాధికారులను కలిశారు. ఈ నేపథ్యంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రెండున్నర నెలల జీతాలే బిల్లు చేశారు. 49 మంది ఉద్యోగుల్లో 23 మందికి అర్హత లేదని, వారిని ఇటీవల కాలేజీ నుంచి బయటికి పంపించారు. దాంతో ఏజెన్సీతో బేరం కుదుర్చుకుని 49 మందికీ మిగిలిన మూడున్నర నెలల జీతం చెల్లించేందుకు ఏవో, జూనియర్ అసిస్టెంట్ లంచం డిమాండ్ చేసినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. కాగా, గతంలో పనిచేసిన ప్రిన్సిపల్.. అర్హత లేకున్నప్పటికీ పలువురుని విధుల్లోకి తీసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ మాట్లాడుతూ.. ఎవరైనా లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నెంబర్‌కి సమాచారం అందజేయాలని కోరారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఏఈగా పనిచేసిన ఎంకోబా కాంట్రాక్టర్ దగ్గర రూ.50వేలు లంచం తీసుకుంటూ మంగళవారం ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. ప్రస్తుతం ఖైరతాబాద్ సర్కిల్ కార్యాలయంలో ఏఈగా పనిచేస్తున్న ఎంకోబా.. గతంలో రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఏఈగా పనిచేశారు. ఆ సమయంలో రాజేంద్రనగర్‌లో ఓ కాంట్రాక్టర్ పెండింగ్ బిల్లు విషయంలో ఫైల్ కంప్లీట్ చేయడానికి కాంట్రాక్టర్‌ను ఎంకోబా రూ.50వేలు అడిగారు. కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులకు సమాచారం ఇచ్చారు. నగరంలోని ఓ హోటల్‌లో ఎంకోబాకు కాంట్రాక్టర్ రూ.50వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గీఆ పట్టుకున్నారు. అతన్ని అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరిచినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు.

మొడెం వంశీకి సీఎం అభినందనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భారత్ తరపున బంగారు పతకం సాధించిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మొడెం వంశీని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందించారు. మంగళవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నివాసంలో భద్రాచలంకు చెందిన వంశీ సీఎంను కలిశారు. భద్రాచలంకు చెందిన వంశీ ఇటీవల జరిగిన సౌత్ ఆఫ్రికా కామన్ వెల్త్ క్రీడల్లో పవర్ లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో వంశీతో పాటు శాట్స్ చైర్మెన్ శివసేనా రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తదితరులున్నారు.

ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పద్మశ్రీ కిదాంబి శ్రీకాంత్ తన వివహానికి హాజరు కావాలని సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. మంగళవారం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్ పెంటాల హరికృష్ణ కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎన్నికల మ్యానిఫెస్టో అమలు చేయాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వస్తువుల్లేవ్.. : టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి



నవతెలంగాణ-హాలియా

కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. నల్లగొండ జిల్లా హాలియా పట్టణ కేంద్రంలోని పెన్షనర్స్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన యూటీఎఫ్ పెద్దవూర, హాలియా, తిరుమలగిరి సాగర్ మండలాల మహాసభలో ఆయన మాట్లాడారు. పదేండ్లుగా విద్యారంగం నిర్లక్ష్యానికి గురైందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొచ్చిన తర్వాత విద్యారంగంలో కొన్ని రకాల ప్రయోజనాలు జరిగాయన్నారు. టీచర్ల బదిలీలు, ప్రమోషన్లు, నూతన నియామకాలు జరిగాయని తెలిపారు. ప్రతి మండలానికీ రెగ్యులర్ ఎంఈఓని నియమించాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. జీపీఎఫ్‌లో ఉన్న పెండింగ్‌లను విడుదల చేయాలని, పీఆర్‌సీని ప్రకటించాలని, సీపీఎస్ రద్దు చేయాలని, ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల విషయంలో నాణ్యమైన సేవలు అందించాలని డిమాండ్ చేశారు. 317 జీవోతో స్థానికత కోల్పోయిన టీచర్లకు న్యాయం చేయాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వస్తువులు లేక ఈ విద్యా సంవత్సరంలో 2 లక్షల 50 వేల మంది విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ తక్కువ అయిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులకు నమ్మకం కలిగించే విధంగా ప్రభుత్వాలు పనిచేయాలన్నారు. ఇటీవల ఐదు డీఏలలో ఒక డీఏ మాత్రమే విడుదల చేయడం దారుణమన్నారు. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులంతా ఏకమై ఉద్యమాలు చేయకముందే ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం "ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్- ఉపాధ్యాయుల పాత్ర" అనే అంశంపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎం.రాజశేఖర్ రెడ్డి, జి.నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమాల వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షులు బక్క శ్రీనివాసచారి, జిల్లా కార్యదర్శులు వి.రాజు, ఆర్.రమాదేవి, ఎస్.వెంకన్న, కె.విజయలక్ష్మి, ఏ.చిన్న వెంకన్న, అనుముల, పెద్దవూర, తిరుమలగిరి సాగర్ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మన్నెం వెంకటేశ్వర్లు, చింతపల్లి రవీందర్, ఎస్.కె సయ్యద్ మియాత్, రామావత్ కృష్ణ, ఏర నాగుల సైదులు, గంజి శ్రీదేవి పాల్గొన్నారు.

ఓ మత సంస్థ నిర్మాణం ధ్వంసం

- అనుమానితుల అరెస్టు
- బీజేపీ నాయకులను రిమాండ్ ఎలా చేస్తారంటూ డీసీపీపై ఎంపీ రఘునందన్ రావు ఆగ్రహం
- కుకునూర్‌పల్లి పీఎస్‌లో బైఠాయింపు



నవ తెలంగాణ-కొండపాక

సిద్దిపేట జిల్లా కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామ పరిధిలోని సార్లపల్లి గ్రామంలో ఓ మతానికి చెందిన నిర్మాణం జరుగుతుండగా ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దాన్ని ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సోమవారం అర్ధరాత్రి కుకునూరు పల్లి పోలీస్‌స్టేషన్‌లో బైఠాయించారు. ఈ సందర్భంగా ఏసీపీతో ఎంపీ మాట్లాడుతూ.. వారేమైనా ఉగ్రవాదులా, రాజద్రోహం చేశారా.. వారిపై నాన్ బెయిలబుల్ కేసు ఎలా పెడతారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాత్రి పదకొండు గంటల వరకు పోలీసులతో, గజ్వేల్ ఏసీపీ, ఆర్డీవోతో ఎంపీ మాట్లాడారు. అయినా పోలీసులు వినకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఉదయం నాలుగు గంటల వరకు అలాగే భీష్మించుకు కూర్చున్నారు. చివరకు డీసీపీ మల్లారెడ్డి, గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి.. పీఎస్‌కు వచ్చి హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణం చేపట్టిన వ్యక్తిపై, అందుకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపీ డిమాండ్ చేశారు. పీఎస్ నుంచి బయటకు వచ్చిన అయన మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ నాయకులపై కక్ష పూరితంగా కేసు నమోదు చేశారని, వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని, రిమాండ్ సెక్షన్లు లేకున్నా ఎలా రిమాండ్ చేస్తారని పోలీసులను ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు.

పెరుగుతున్న గ్రీన్‌హౌస్ వాయువులు

గ్లోబల్ వార్మింగ్ ముప్పు తప్పదంటున్న వాతావరణ విభాగం



న్యూఢిల్లీ : వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువుల (జీహెచ్‌జీలు) స్థాయి పెరిగిపోతోంది. ఇది గత సంవత్సరం రికార్డు సృష్టించింది. దీని ప్రభావంతో దీర్ఘకాలంలో వాతావరణం వేడెక్కుతుందని ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) హెచ్చరించింది. వాతావరణంలో ఉండే గ్రీన్‌హౌస్ వాయువులు భూమి వంటి గ్రహాల ఉష్ణోగ్రతలను పెంచుతాయి. సూర్యరశ్మి కారణంగా భూమి వేడెక్కుతుందన్న విషయం తెలిసిందే. భూమి ఉపరితలం ప్రసరింపజేసే వేడి ఎక్కువగా గ్రీన్‌హౌస్ వాయువుల ద్వారానే గ్రహించబడుతుంది.

గత సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరిగి రికార్డు సృష్టించాయి. మరో రికార్డు ఏమంటే జీహెచ్‌జీల స్థాయి కూడా పెరగడం. ఈ కారణంగా రాబోయే సంవత్సరాలలో భూమిపై ఉష్ణోగ్రతలు పెరుగుతూనే ఉంటాయని డబ్ల్యూఎంఓ విడుదల చేసిన వార్షిక బులెటిన్ తెలిపింది. మానవుల ఉనికి ఉన్నంత కాలం వాతావరణంలో కార్బన్‌డయాక్సైడ్ (సీఓ2) వేగంగా కలిసిపోతుంది. ఇతర సమయాలలో కంటే మానవ సంచారం ఉన్నప్పుడే ఇది అత్యంత వేగంగా కలుస్తుంది.

గత 20 సంవత్సరాల కాలంలో సీఓ2 వాతావరణంలో 11.4 శాతం మేర పెరిగింది. చిట్టచివరి సారిగా 30-50 సంవత్సరాల క్రితం ఉష్ణోగ్రత ఇప్పటి కంటే 2-3 డిగ్రీలు వేడిగా, సముద్ర మట్టం 10-20 మీటర్లు ఎక్కువగా ఉన్నప్పుడు భూమిపై సీఓ2 ఈ స్థాయిలో పెరిగింది. ఈ పరిణామం పాలకులకు ఆందోళన కలిగించే విషయమేనని డబ్ల్యూఎంఓ తెలిపింది. పారిస్ ఒప్పందం ప్రకారం గ్లోబల్ వార్మింగ్‌ను రెండు డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగానే ఉంచాల్సి ఉంటుందని, ఆ లక్ష్య సాధనలో మనం దారి తప్పుతున్నామని చెప్పింది. ఉష్ణోగ్రత ఏ కొంచెం పెరిగినా అది మన జీవితాలపై, భూగోళంపై ప్రభావం చూపుతుందని హెచ్చరించింది. గత సంవత్సరం భూ ఉపరితలంపై సీఓ2, మిథేన్, నైట్రస్ ఆక్సైడ్ వాయువులు ఆందోళన కలిగించే స్థాయిలో ఉన్నాయి. వీటిలో సీఓ2 చాలా ముఖ్యమైనది. వాతావరణం వేడెక్కడంలో దీని ప్రభావం 64 శాతం మేర ఉంటుంది. శిలాజ ఇంధనాలను తగలబెట్టడం వల్లనే సీఓ2 పెరుగుతోంది. అయితే వాతావరణంపై ఎల్‌నినో ప్రభావాన్ని కూడా తోసిపుచ్చలేము.

శక్తివంతమైన గ్రీన్‌హౌస్ వాయువు మిథేన్ గత దశాబ్ద కాలంగా వాతావరణంలో ఉండిపోయింది. గ్లోబల్ వార్మింగ్‌లో దీని ప్రభావం 16 శాతం ఉంటుంది. నైట్రస్ ఆక్సైడ్ కూడా శక్తివంతమైన గ్రీన్‌హౌస్ వాయువే. అంతే కాదు...ఇది ఓజోన్ పొరను కరిగించే రసాయనం కూడా. వాతావరణం వేడెక్కడంలో దీని ప్రభావం 6 శాతం మేర ఉంటుంది. గ్లోబల్ వార్మింగ్‌పై మిగిలిన 14 శాతం ప్రభావం ఇతర కాలుష్య కారక వాయువుల కారణంగా కలుగుతోంది.

టెస్టులతో వాస్తవం తెలుస్తుంది

- బీఆర్ఎస్‌వి తప్పుడు వాదనలు : టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లింగం యాదవ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

డ్రగ్స్ కేసుల్లో టెస్టులు చేస్తేనే వాస్తవాలు తెలుస్తాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లింగం యాదవ్ అన్నారు. డ్రగ్స్ కేసుల విషయంలో బీఆర్ఎస్ నాయకుల అది తప్పుడు కేసు అంటూ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వెంటనే టెస్టులు చేయించుకుని నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా చేయాలని చూస్తున్నారని చెప్పారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో డ్రగ్స్ విచ్చలవిడిగా వ్యాపించిందని గుర్తు చేశారు. జన్వాడ ఫామ్‌హౌస్‌లో అర్ధరాత్రి పార్టీ చేసుకుని, దీపావళి పండుగ అని ఒకసారి, గృహ ప్రవేశం ఫంక్షన్ అని మరోసారి చెబుతున్నారని ఎద్దేవా చేశారు. దీపావళి పండుగే నిజమైతే రాత్రి రెండు గంటల వరకు ఫంక్షన్ జరుగుతుందా? అని ప్రశ్నించారు. కేటీఆర్ బామ్మర్ది సన్నిహితుడు విజయ్ మద్దూరికి పాజిటివ్ ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు.

ఉన్మాదానికి పరాకాష్ట లైంగిక దాడులు

- మణిపూర్ నుంచి హైదరాబాద్ వరకు ఘటనలన్ని ఆ కోవలోనివే
- 'బృహన్నలపేట' ఆవిష్కరణలో ప్రముఖ రచయిత్రి కుప్పిలి పద్మ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్త్రీలపై నిత్యకృత్యంగా మారిన లైంగిక దాడులు పురుషుల ఉన్మాదానికి పరాకాష్ట అని ప్రముఖ రచయిత్రి కుప్పిలి పద్మ వ్యాఖ్యానించారు. మహిళలపై జరుగుతున్న లైంగిక దాడుల ఇతివృత్తంతో ప్రముఖ సంపాదకులు సతీష్‌చందర్ రచించిన బృహన్నలపేట వ్యంగ్య నవలను మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సన్నిధానం నర్సింహశర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ అధ్యక్షులు జూలురు గౌరిశంకర్ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ మహిళల వస్త్ర ధారణ, వేషభాషలు, వ్యవహారికం ఇలా ఉండాలనే చట్రంలో వారిని పురుషులు నియంత్రిస్తున్నారని విమర్శించారు. స్త్రీల బాధలు తెలియాలంటే పురుషులు కూడా వారిలా మారితేనే అవగతమవుతుందని వ్యాఖ్యానించారు. మణిపూర్ నుంచి హైదరాబాద్ వరకు మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, సమాజం యొక్క పాత్ర, కుల, మత, వర్గాలుగా చీలిపోతున్న సంఘటనలు, రాజకీయ కోణం తదితర అంశాలను స్పృశిస్తూ రాసిన వ్యంగ్య నవల బృహన్నలపేట అని ప్రశంసించారు. ఇలాంటి రచనలు సమకాలీన సాహిత్యంలో అరుదుగా కనిపిస్తాయని చెప్పారు. సతీష్ చందర్ ఎంతో సాహసంతో పాఠకులను తనతో పాటు చివరి వరకు నడిపిస్తూ రాసిన ఈ నవల సమాజానికి గొప్ప సందేశాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రచయితలు, కవులు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

జపాన్ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీకి 8 సీట్లు

టోక్యో : తాజా పార్లమెంట్ ఎన్నికల్లో జపాన్ కమ్యూనిస్టు పార్టీ 8 సీట్లు గెలుచుకుంది. గత పార్లమెంట్‌లో 10సీట్లు గెలుచుకున్న పార్టీ ఈసారి రెండు సీట్లను కోల్పోయింది. అయితే మొత్తమ్మీద ఈ ఎన్నికల ఫలితాన్ని "చారిత్రక ఓటు"గా పార్టీ స్వాగతించింది. జపాన్‌లో పరిస్థితి నాటకీయంగా మారి పోయిందని పార్టీ వ్యాఖ్యానించింది. "ఎల్‌డిపి రాజకీయాల స్థానే కొత్త రాజకీయాలను అన్వేషించేందుకు ప్రజలకు కొత్త రాజకీయ క్రమం ప్రారంభమైందని ఇది రుజువు చేస్తోంది." అని పేర్కొంది. కార్పొరేట్ ప్రయోజనాలకు ప్రభుత్వ ప్రాధాన్యతను సవాలు చేయడంపై తాము దృష్టి కేంద్రీకరిస్తామని పేర్కొంది. అమెరికాతో బేషరతు పొత్తు ప్రాతిపదికగా యుద్ధ రాజ్యాన్ని అనుసరించడాన్ని కూడా సవాలు చేయనున్నట్లు జపాన్ కమ్యూనిస్టు పార్టీ పేర్కొంది.

ప్రజా ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ బద్‌నాం చేసే కుట్ర

టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రజా ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్‌రావు బద్‌నాం చేసే కుట్ర చేస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరిసతీష్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ ప్రభుత్వం అంటున్నారని విమర్శించారు. తొమ్మిదిన్నరేండ్లలో ఒక్క ఉద్యోగానికి కూడా నోటిఫికేషన్ వేయని అసమర్థ ప్రభుత్వం బీఆర్ఎస్‌ది కాదా? అని హరీశ్‌రావును ప్రశ్నించారు. తెలంగాణ రైతుల పట్ల నీటి బుడగల్లాంటి మాటల చెప్తే ఎవ్వరూ నమ్మబోరని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మోసాన్ని రైతులు ఎప్పటికీ మర్చిపోరని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో రైతు రుణమాఫీ చేసిందని ఆయన తెలిపారు.



టికెట్ నిరాకరణ

కనిపించకుండా పోయిన షిండే శివసేన ఎమ్మెల్యే

- పాల్ఘర్ స్థానం వేరొకరికి కేటాయించటంతో మనస్తాపం
- అప్పట్లో ఉద్ధవ్‌కు వ్యతిరేకంగా షిండే వర్గంలో చేరిన మొదటి ఎమ్మెల్యే ఈయనే
- ఆ నిర్ణయానికి పశ్చాత్తాపపడుతున్నా.. నేను మోసపోయాను : శ్రీనివాస్ వంగా స్పష్టీకరణ

ముంబయి : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. రాజకీయ పార్టీలు అభ్యర్థులకు టికెట్లు కేటాయించటంతో దక్కినవారు ఆనందంలో మునిగి తేలుతుంటే.. దక్కనివారు రెబల్‌గా మారటమో, వేరే పార్టీలో చేరటమో, ఎవరికీ అందుబాటులో లేకుండా పోవటమో వంటివి జరుగుతున్నాయి. తాజాగా ఏక్‌నాథ్ షిండే శివసేనలో ఇదే జరిగింది. ఆ పార్టీకి చెందిన పాల్ఘర్ సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీనివాస్ వంగాకు ఈసారి టికెట్ దక్కలేదు. పార్టీ.. ఆ టికెట్‌ను వేరొకరికి కేటాయించింది. అయితే, తనను కాదని.. ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వ్యక్తికి టికెట్ కేటాయించటం పట్ల తీవ్ర మనస్తాపానికి గురైన శ్రీనివాస్.. ఎవరికీ కనిపించకుండా పోయాడు. ఆయన అదృశ్యం కావటానికి ముందు మీడియాతో మాట్లాడుతూ తన బాధను వెళ్లగక్కారు. షిండే వర్గంలో చేరినందుకు తాను చింతిస్తున్నానని చెప్పాడు. ఆయన ఉద్ధవ్ థాక్రేను కలిసి వ్యక్తిగతంగా క్షమాపణ చెప్పాలనుకున్నాడని శ్రీనివాస్ భార్య వెల్లడించింది.

సోమవారం సాయంత్రం ఏడు గంటలకు ఇంటిని విడిచి వెళ్లిన ఎమ్మెల్యే.. అప్పటి నుంచి ఎవరికీ అందుబాటులోకి రాలేదు. సీటును ప్రకటించినప్పటి నుంచి ఆయన తీవ్ర నిరాశలో ఉన్నారని శ్రీనివాస్ కుటుంబసభ్యులు తెలిపారు. అయితే, ఎమ్మెల్యే మిస్సింగ్‌పై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే స్పందించారు. శ్రీనివాస్ భార్యతో సీఎం ఫోన్లో మాట్లాడారు.

ఉద్ధవ్ థాక్రే నేతృత్వంలోని శివసేనలో 2022లో చీలిక వచ్చి రెండు వర్గాలుగా విడిపోయిన విషయం విదితమే. ఒక వర్గం ఉద్ధవ్ థాక్రేకు, మరో వర్గం ఏక్‌నాథ్ షిండేకు మద్దతిచ్చాయి. ఆ సమయంలో ఉద్ధవ్ థాక్రేకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి ఏక్‌నాథ్ షిండే వర్గంలో చేరిన తొలి ఎమ్మెల్యే శ్రీనివాస్ కావటం గమనార్హం. అయితే, ఆ నిర్ణయానికి తాను పశ్చాత్తాపపడుతున్నానని శ్రీనివాస్ స్పష్టం చేశారు.

'ఉద్ధవ్ థాక్రే దేవుడి లాంటి వ్యక్తి'

ఎవరికీ కనిపించకుండా పోవటానికి ముందు శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. " నేను షిండే కోసం 'దేవుడి లాంటి వ్యక్తి (ఉద్ధవ్ థాక్రే)'ని విడిచిపెట్టాను. ఇప్పుడు నేను మోసపోయాను. ఈ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేందరినీ బరిలో ఉంచుతారన్న హామీ పార్టీ గతంలో నాకు ఇచ్చింది" అని ఆయన చెప్పారు. అయితే, పాల్ఘర్ టికెట్‌ను.. ఎన్నికలకు ముందు బీజేపీని వీడి షిండే శివసేనలో చేరిన మాజీ ఎంపీ రాజేంద్ర గవిత్‌కు షిండే శివసేన ఇచ్చి, శ్రీనివాస్‌కు షాకిచ్చింది. అదీ కాకపోయినా.. పాల్ఘర్‌లోని దహను సీటు ఎమ్మెల్యే టికెట్ అయినా తనకు కేటాయిస్తారని శ్రీనివాస్ ఆశించాడు. కానీ, పార్టీ ఆయన ఆశలపై నీళ్లు చల్లింది. ఎమ్మెల్యేకు బదులు.. ఆయనకు ఎమ్మెల్సీ సీటును ఆఫర్ చేసింది. ఆ ఆఫర్‌ను శ్రీనివాస్ లాలీపాప్‌తో పోల్చి తిరస్కరించాడు. తాను నిజాయితీగా ఉన్నందుకు మూల్యాన్ని చెల్లించుకుంటున్నానని మీడియాతో మాట్లాడుతున్న సందర్భంలో కన్నీటిని కార్చుతూ చెప్పారు.